# ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యకలాపాలు

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

OFFICIAL REPORT

బుధవారము, మార్చి 11, 2015

**WEDNESDAY, THE 11TH MARCH, 2015**

14వ శాసన సభ 4వ సమావేశం, వాల్యూం- 6 నంబరు-- 4

**14TH L.A. IV– SESSION, VOL— 6 NO.-4**

శక సంవత్సరం-1936, ఫాల్గుణ-21

**21- Phalguna, 1936 – S.E.**

శాసన సభ సచివాలయం
పబ్లిక్ గార్డెన్స్
హైదరాబాదు- 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS, NAMPALLY**
**HYDERABAD - 500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసన సభ
### ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | ః | డా. కోడెల శివప్రసాదరావు |
| ఉప సభాపతి | ః | శ్రీ మండలి బుద్ధప్రసాద్ |
| కార్యదర్శి(ఇంచార్జ్) | ః | శ్రీ కె.సత్యనారాయణ రావు |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీ పి.బాలకృష్ణమాచార్యులు<br>శ్రీ ఎం. విజయరాజు |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీ పి.వి.సుబ్బారెడ్డి<br>శ్రీ కె.రాజకుమార్<br>శ్రీమతి ఆర్.వనితారాణి<br>శ్రీ పి.నరసింహ<br>శ్రీ బి.కమలాకర్<br>డా.వై.కామేశ్వరి<br>శ్రీ ఇ. సంజీవరావు<br>శ్రీ కె.వెంకటేశ్వరరావు<br>శ్రీ డి.జగన్‌మోహన్‌రావు<br>శ్రీ బి.ప్రభాకర్‌రావు |
| చీఫ్ రిపోర్టర్ | ః | శ్రీ శ్రీనివాస్ అల్లాడి |

– – –

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

## అధికార నివేదిక

(14వ శాసన సభ)
(నాల్గవ సమావేశము: మూడవ రోజు )

**బుధవారం, మార్చి 11, 2015**
సభ గం.09.00లకు లకు ప్రారంభమైనది
(గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)

--------------

## విషయ సూచిక


| | | | పుట సంఖ్య |
|---|---|---|---|
| 1. | సభ సమావేశం (ఉ.గం.9.00.) వాయిదా తీర్మానం–తిరస్కృతి (ఉద్యోగాల భర్తీ, నిరుద్యోగ భృతి, కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ గురించి) | .... | 5–7 |
| 2. | నక్షత్రపు గుర్తు గల ప్రశ్నలు మరియు సమాధానములు | .... | 7–13 |
| 3. | సభా సమక్షంలో ఉంచబడిన పత్రాలు | .... | 13 |
| 4. | జీరో అవర్ | .... | 13–20 |
| 5. | గవర్నర్ గారి ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానం మీద చర్చ కొనసాగింపు | .... | 20–109 |
| 6. | గవర్నర్ గారి ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానాన్ని సభ ఏకగ్రీవంగా ఆమోదించడం | .... | 109 |
| 7. | సభ వాయిదా (మ. గం.2.42 ని.లకు) | .... | 109 |

# ఆంధ్ర ప్రదేశ్ శాసన సభ

## 14వ శాసన సభ 4వ సమావేశము

## బుధవారం, 11వ తేది, మార్చి, 2015

**(సభ ఉదయం 9.00 గంటలకు సమావేశమయింది. గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)**

## వాయిదా తీర్మానం

**మిస్టర్ స్పీకర్ః ఉద్యోగాల భర్తీ, నిరుద్యోగ భృతి మరియు కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణపై శ్రీ జి.శ్రీకాంత్‌రెడ్డి మరియు ఇతరులు ఇచ్చిన వాయిదా తీర్మానం తిరస్కరించడమైనది.**

( ఆ సందర్భంగా వైఎస్సార్సీపీ సభ్యులు "కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి" ... "మీకు ఉద్యోగం విద్యార్థులకు నిరుద్యోగం"... "బాబు వచ్చే జాబు పాయే".... "ఉద్యోగం లేదు నిరుద్యోగ భృతి లేదు".... అని రాసి ఉన్న ప్లకార్డులను ప్రదర్శిస్తూ పోడియం వద్దకు చేరుకుని సభకు అంతరాయం కలిగించసాగారు.)

నెహ్రూ గారూ, ప్లీజ్ వినండి... సభలో ప్లకార్డులు ప్రదర్శించడమనేది అసెంబ్లీ నిబంధనలకు విరుద్ధం. ఏదైనా ఒక సందర్భంలో తీవ్రమైన మీ ఆందోళనను తెలియ చెప్పటానికయితే సరే. కానీ దీన్నొక సంప్రదాయంగా ప్రతి రోజూ ప్రదర్శించటమనేది విరుద్ధమైన పని. రెండోది, సభలో మీరు అడ్జర్న్‌మెంట్ మోషన్ తీసుకొచ్చారు. మీలో చాలా మంది అనుభవమున్న లెజిస్లేటర్లున్నారు. గతంలో వాయిదా తీర్మాన ప్రతిపాదన వస్తే దానిని తిరస్కరించిన తరువాత దాని గురించి చెప్పటం సహజమే కానీ ఈ విధంగా చేస్తుంటే అసెంబ్లీ బిజినెస్ మొత్తం నష్టపోతారు. అందుకని మీ వాయిదా తీర్మానాన్ని ప్రాపర్ ఫార్మ్‌లో తీసుకొస్తే దానిని రెగ్యులర్ అజెండాలో డిస్కస్ చేద్దాం. ప్రభుత్వం ఆన్సర్ చేస్తుంది. కాబట్టి మీ వాయిదా తీర్మానాన్ని రెగ్యులర్ అజెండా కింద చేపట్టడానికి వీలుగా ప్రాపర్ ఫార్మ్‌లో తీసుకురండి. తప్పకుండా మీ సబ్జెక్ట్‌ని రెగ్యులర్ అజెండా కింద డిస్కస్ చేద్దాం. దయచేసి కూర్చోండి. లెటజ్ గో టుది అజెండా. నిన్న క్వశ్చన్ అవర్ పోయింది. ఇవ్వాళ కూడా మీరిలా చేస్తే క్వశ్చన్ అవర్ నష్టపోతాం. దయచేసి కూర్చోండి. ఈ సబ్జెక్ట్ మీద మీరు నోటీసివ్వండి. ప్రాపర్ ఫార్మ్‌లో అజెండా కింద తీసుకుందాం.

(పోడియం వద్ద వున్న వైఎస్సార్సీపీ సభ్యులు బాబు వచ్చె జాబు పాయే.... నిరుద్యోగ భృతి వెంటనే చెల్లించాలి.... అంటూ గట్టిగా నినాదాలు చేయసాగారు.)

శ్రీ జి.శ్రీకాంత రెడ్డి (రాయచోటి)(మైకు లేకుండా): మేం సరైన ఫార్మాట్‌లో ఇస్తున్నా చర్చకు రావడం లేదు సార్ అని అన్నారు.

నో మీరు అప్రాప్రియేట్ ఫార్మ్‌లో యిస్తే తప్పకుండా వస్తుంది. అయినా ఈ నెల 27 వరకు టైమ్ వుంది కాబట్టి ఎప్పుడైనా వచ్చే అవకాశముంది. ఏ రూల్ కింద మీరు డిస్కషన్ అడుగుతున్నారో చెప్పండి. నిన్న అడ్జర్న్‌మెంట్ మోషన్‌పై రూల్ పొజిషన్ చెప్పాను. ఏ రూల్ ప్రకారం మాట్లాడాలో మీరు చెప్పండి. We will discuss. ఏమీ లేకుండా ఈ విధంగా సభను అడ్డుకోవడం సమంజసం కాదు. దయచేసి వెళ్లి కూర్చోండి.

శ్రీ కాలువ శ్రీనివాసులు (రాయదుర్గం): స్పీకర్ సర్, గత మూడు రోజులుగా ప్రతి రోజూ ఒక వాయిదా తీర్మానం ఇస్తున్నారు. మాకేమీ అవకాశమివ్వటం లేదు, అజెండాలో చేర్చటం లేదంటున్నారు. గవర్నరుగారి ప్రసంగం మీద ధన్యవాదాలు తెలిపే తీర్మానం మీదనే చర్చ జరగాలి, మాకిచ్చిన టైమంతా దానిపైనే చర్చిస్తామని, అంత వరకు దేన్నీ పోస్ట్ చేయవద్దని స్వయంగా ప్రతిపక్ష నాయకులే చెప్పి మళ్లీ ఈరోజు ఏదీ చర్చకు రావటం లేదన్న నెపాన్ని స్పీకర్ గారి మీద వేయటం చాలా దుర్మార్గం. ప్రతిపక్షానికి ఈ విధంగా రోజూ అసత్యాలు చెప్పడం, సాక్షి పత్రికలో వచ్చిన ఏదో ఒక అంశం మీద ప్లకార్డులు ప్రదర్శిస్తూ ఇక్కడ బిజినెస్‌ను డిస్టర్బ్ చేయటం సరైంది కాదు. మీరు సరైన రీతిలో నోటీసివ్వండి. దానిపై చర్చించటానికి సభ సిద్ధంగా వుంది. సమాధానం చెప్పటానికి ప్రభుత్వం కూడా సిద్ధంగా వుంది. అన్ని అంశాలనూ కచ్చితంగా ఈ సభలో చర్చించాలన్నదే మా ఉద్దేశం కూడా. దయచేసి మీరు ప్రాపర్ ఫార్మ్‌లో వస్తే చర్చిద్దాం. ఇలా రోజూ గొడవ చేయడం సమంజసం కాదు. దయచేసి మీరు మీ మీ సీట్లలోకి వెళ్లి సభ సజావుగా నడవడానికి సహకరించమని విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రతిపక్ష నాయకులు ఈ సభలో ప్రజల గురించి ఎంత సేపు మాట్లాడారూ, ఎంత సేపు దూషణలకు వినియోగించారన్నది కూడా మేం ప్రజలకు తెలియజేయాల్సిన అవసరముంది. వీళ్లు ఈ సభను ఏ మాత్రం సద్వినియోగం చేసుకోవడం లేదు. రాజకీయ ప్రయోజనాలకే వినియోగించుకుంటున్నారు.

(మైకు ఆగిపోయింది.)

(పోడియం వద్ద వున్న వైఎస్సార్సీపీ సభ్యులచే నినాదాల కొనసాగింపు......)

MR. SPEAKER: I request the Leader of the Opposition to see that the House is in order. Now, please go back to your seats. ఇది పద్ధతి కాదు. దయచేసి మీ సీట్లకు వెళ్లండి.

(పోడియం వద్ద వున్న వైఎస్సార్సీపీ సభ్యులచే నినాదాల కొనసాగింపు......)

శ్రీ కింజరపు అచ్చెన్నాయుడు (టెక్కలి)ః అధ్యక్షా, గౌరవ సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను. గవర్నరుగారి ప్రసంగంపై చర్చించటానికి ఈ రోజే చివరి రోజు. గత మూడు రోజులుగా గవర్నరు గారి ప్రసంగంపై సభ్యులు ప్రస్తావించిన అంశాలపై సమాధానాలు చెప్పడానికి ముఖ్యమంత్రి గారు సిద్ధంగా ఉన్నారు. మీరు కూడా మాట్లాడడానికి అవకాశముంది. ఏదైనా సరే డెమోక్రటిక్ పద్ధతిలో ప్రస్తావించండి. దానికి ప్రభుత్వం సమాధానాలు చెప్పటానికి అన్ని విధాలుగా సంసిద్ధంగా ఉంది. ఈ రోజు గవర్నరు గారి ప్రసంగం మీద ముఖ్యమంత్రి గారి సమాధానం కోసం రాష్ట్ర ప్రజానీకం అంతా ఎదురుచూస్తుంది. ప్రభుత్వం మంచి నిర్ణయాలు తీసుకుని, ప్రజలకు మేలు జరుగుతుందన్న ఆశతో ప్రజలున్నారు. కాబట్టి దయచేసి సభ్యులందరూ సహకరించి వాళ్ల స్థానాలలో వాళ్లు కూర్చొని సభ సజావుగా నడవడానికి అవకాశం కల్పించాలని కోరుతున్నాను. ఈ రోజు మన అదృష్టం. ఇదే ప్రాంగణంలో రెండు సభలు జరుగుతున్నాయి. మన సభ చాలా చక్కటి సభగా అత్యుత్తమ స్థాయిలో ప్రొసీడింగ్స్ జరుపుకుంటున్న సభగా ప్రతిఒక్కరూ చెప్పుకుంటున్న సమయంలో మీరు ఈ రకంగా ప్రతి రోజూ సమయాన్ని వృథా చేయకుండా డెమోక్రటిక్ పద్ధతిలో, అవసరమైతే ఒక గంట ఎక్కువ కూర్చొని అన్ని విషయాలూ చర్చించుకుందాం. అందుకు ప్రభుత్వపరంగా సిద్ధంగా ఉన్నాం. అందుకే ప్రభుత్వ పక్షాన ప్రతిపక్షనాయకునికి, వారి సభ్యులకు సహకరించమని కోరుతున్నాను.

(పోడియం వద్ద వున్న వైఎస్సార్సీపీ సభ్యులచే నినాదాల కొనసాగింపు......)

మిస్టర్ స్పీకర్ః మీరు సభా సమయాన్ని వృథా చేస్తున్నారు. This is not correct. Now let us take up the question hour.

క్వశ్చన్ నెం.858, మినిస్టర్ ఫర్ మైనింగ్ ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్.....

**ప్రశ్న నెం.858 (21)**

**సర్వశ్రీ**
**ముప్పిడి వెంకటేశ్వర రావు,**
**మొడియం శ్రీనివాస రావు, – ఎమ్మెల్యేలు**

**గౌరవనీయులైన మహిళాభ్యుదయ, శిశు సంక్షేమ, గనులు, భూగర్భ శాస్త్ర శాఖ మంత్రి గారూ, దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః**

అ) పశ్చిమ గోదావరి జిల్లాలో చైనామట్టి గనులలో అక్రమ త్రవ్వకాలు చోటు చేసుకున్న విషయం మరియు ప్రభుత్వానికి అధిక మొత్తాన్ని ఎగవేస్తున్న విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా;

ఆ) అయితే, ఆ వివరాలేమిటి ;

ఇ) ఈ విషయంలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్య ఏమిటి ?

**గౌరవనీయులైన మహిళాభ్యుదయ, శిశు సంక్షేమ, గనులు, భూగర్భ శాస్త్ర శాఖ మంత్రి (శ్రీమతి పీతల సుజాత):**

అ) లేదండీ, పశ్చిమ గోదావరి జిల్లాలో ఎటువంటి చైనా మట్టి ఖనిజాలు లభ్యంగా లేవు.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ మొడియం శ్రీనివాస రావు (పోలవరం): అధ్యక్షా, పశ్చిమ గోదావరి జిల్లాలోని గోపాలపురం నియోజకవర్గంలోని గోపాలపురం మండలంలో ఇసుకరాయికి సంబంధించిన గనులున్నాయి. అందులో ప్రభుత్వ భూమి సుమారుగా 250 ఎకరాలుంది. అందులో ఏడుగురు మాత్రమే ప్రభుత్వ అనుమతితో గనులు నిర్వహిస్తున్నారు.

(పోడియం వద్ద వున్న వైఎస్సార్సీపీ సభ్యులచే నినాదాల కొనసాగింపు......)

...

(బాబు వచ్చె, జాబ్ పోయె, బాబు వచ్చె, కరవు వచ్చె అంటూ వైఎస్సార్ సీపీ సభ్యులు పోడియం వద్ద నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు)

అక్కడ ఏడు గనులకు మాత్రమే క్వారీయింగ్‌కు అనుమతి ఉంది.

(నినాదాల కొనసాగింపు)

దాదాపు 30 క్వారీలలో ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా గనులలో తవ్వకాలు జరుపుతున్నందున ప్రభుత్వానికి వచ్చే రాయల్టీ ద్వారా వచ్చే ఆదాయం కూడా రాకుండా పోతున్నది. ఆ విషయంపై గతంలో పలుమార్లు పత్రికల్లో కథనాలు, వార్తలు వచ్చాయి. ఖనిజం, మెటల్ వెలికితీత వలన ప్రభుత్వానికి రాయల్టీ రూపంలో రావలసిన మొత్తం రావడం లేదు.

(అంతరాయం)

అక్రమంగా గనులలో తవ్వకాలు జరుపుతున్నందున ప్రభుత్వం ఈ విషయంలో సమగ్ర విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. అంతేకాకుండా దేవరపల్లి మండలంలో ఇళ్ల నిర్మాణానికి, రోడ్ల నిర్మాణానికి వాడే బ్లాక్‌మెటల్ కూడా ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా అక్రమ తవ్వకాలు జరపడమే కాకుండా తవ్వకాలలో ఎటువంటి నియమ నిబంధనలు పాటించడం లేదు.

(అంతరాయం కొనసాగింపు)

వందలాది వాహనాలు ఆ రోడ్ల మీద తిరుగుతున్నందున విపరీతంగా దుమ్ము, ధూళి రేగడంతో ఆటోలు, మోటారుసైకిళ్లపై ప్రయాణించేవారికి రోడ్డు సరిగా కనిపించక అనేక ప్రమాదాలు జరిగి చాలామంది చనిపోతున్నారు. కాబట్టి గనులలో అక్రమ తవ్వకాలపై, మెటల్ తరలింపుపై తగు చర్యలు తీసుకొని అక్కడి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని, రోడ్డు ప్రమాదాలను నివారించాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని, ప్రత్యేకంగా మంత్రిగారిని కోరుతున్నాను. అక్కడ ఖనిజ తవ్వకాలపై సమగ్ర విచారణ జరిపి అక్రమంగా ఖనిజం తవ్వుతున్నవారిపై ఖచ్చితంగా తగు చర్యలు తీసుకోవాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

(అంతరాయం కొనసాగింపు)

శ్రీమతి పీతల సుజాత (చింతలపూడి)ః అధ్యక్షా, గౌరవసభ్యులు తమ ప్రశ్నలో చైనా క్లే గురించి అడిగారు. చైనా క్లే పశ్చిమ గోదావరి జిల్లాలో లభ్యం కావడం లేదు. ఆ జిల్లాలో బ్లాక్ క్లే ఉంది. బ్లాక్ క్లేకు సంబంధించి పట్టా భూముల్లో 21 లైసెన్స్‌లు, ప్రభుత్వ భూముల్లో 5 లైసెన్సులు ఉన్నాయి. ఫైర్ క్లే వెలికితీతకు 6 రీచ్‌లు ఉన్నాయి. బ్లాక్ మెటల్‌తోబాటు ఇతర మెటల్స్ తరలిస్తున్నందున రోడ్లు పాడవుతున్నాయని, పలు ఇబ్బందికర పరిస్థితులున్నాయని, ప్రమాదాలు జరుగుతున్నాయని గౌరవసభ్యులు చెబుతున్నారు.

(అంతరాయం కొనసాగింపు)

బ్లాక్ మెటల్, గ్రావెల్‌తోబాటు ఇతర అక్రమ మైనింగ్ రవాణా వలన రోడ్లు దెబ్బతింటున్నాయని, రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని చెబుతున్నారు. అటువంటి విషయాలు నిర్ధిష్టంగా మా దృష్టికి తీసుకొస్తే ప్రభుత్వపరంగా తగు చర్యలు తీసుకుంటాం. అలాగే రవాణా, రోడ్లు, భవనాల శాఖలతో సంప్రదించి ఆయా రోడ్ల అభివృద్ధికి తగిన చర్యలు తీసుకుంటామని మీ ద్వారా గౌరవసభ్యులకు సభాముఖంగా తెలియజేస్తున్నాను.

(నిరుద్యోగ భృతి వెంటనే ఇవ్వాలని వైఎస్సార్ సీపీ సభ్యులు పోడియం వద్ద నినాదాలు చేస్తూ సభకు అంతరాయం కలిగించసాగారు)

(అంతరాయం కొనసాగింపు)

**MR. SPEAKER: Question No.789, Minister for Human Resource Development.**

**ప్రశ్న నెం.789 (22)** **శ్రీ అమ్జత్ బాషా షేక్ బేపారి, ఎం.ఎల్.ఎ.**

**గౌరవ నీయులైన మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?**

అ) యోగి వేమన విశ్వ విద్యాలయంలో భవనాల నిర్మాణాన్ని పూర్తి చేయడానికి ప్రభుత్వం ఏమైనా చర్యలు చేపట్టిందా?

ఆ) అయితే, మంజూరు చేసిన మొత్తం ఎంత? ఎప్పటిలోగా ఆ మొత్తాన్ని విడుదల చేయడమవుతుంది?

ఇ) ఎప్పటిలోగా భవనాల నిర్మాణాన్ని పూర్తి చేయడమవుతుంది?

**గౌరవనీయులైన మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ గంటా శ్రీనివాసరావు):**

అ) అవునండీ.

ఆ) రూ.42.25 కోట్ల మొత్తాన్ని మంజూరు చేయడమయింది.

ఇ) పనులు పురోగతిలో ఉన్నాయి.

**MR.SPEAKER: Question No.801, Minister for Agriculture.**

**ప్రశ్న నెం.801(23)** **శ్రీ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్, ఎం.ఎల్.ఏ.**

గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) పశ్చిమ గోదావరి జిల్లా పెదవేగిలోని పామాయిల్ ఫ్యాక్టరీని నవీకరించని కారణంగా రైతులు అధికంగా నష్టపోతున్న విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా;

ఆ) పామాయిల్ రైతులకు గిట్టుబాటు ధరలను ఇవ్వడానికి ప్రస్తుతం ప్రభుత్వం చేపడుతున్న విధానాలు ఏమిటి;

ఇ) రాష్ట్రంలో ప్రైవేటు రంగం నుండి తిరిగి దిగుబడి రాబట్టుకుంటున్న పామాయిల్ సగటు ఫ్యాక్టరీ వారీ ఎంత;

ఈ) పెదవేగి పామాయిల్ ఫ్యాక్టరీ నవీకరణకు మరియు రైతులకు గిట్టుబాటు ధరను అందించడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటి?

**గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రి (శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు):**

అ) లేదండీ, పెదవేగి ఆయిల్ ఫ్యాక్టరీలో ఓఇఆర్‌పై మాత్రమే ఫ్రెష్ ఫ్రూట్ బంచ్ (ఎఫ్ఎఫ్‌బి) ధరను నిర్ణయించడం లేదు. 18-02-2015 తేదీగల వ్యవసాయ, సహకార (ఉద్యానవన) శాఖ, జి.ఓ.ఎం.ఎస్.నెం.2 ద్వారా అశ్వారావుపేట ఆయిల్ ఫ్యాక్టరీ నిర్ణయించిన 17.55 శాతం ఓఇఆర్ ఆధారంగా ఓఇఆర్‌ను నిర్ణయించడమవుతున్నది. ఆ విధంగా పెదవేగి ఫ్యాక్టరీకి కేటాయించిన రైతులకు ఎటువంటి నష్టం వాటిల్లలేదు.

ఆ) కేంద్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారంగా సగటు ఓ.ఇ.ఆర్ ఆధారంగా ఎఫ్ఎఫ్‌బి ధరను నిర్ణయించడమవుతున్నది.

- పామాయిల్ తోటలను పెంచుతున్న రైతులకు ప్రాంత విస్తీర్ణం, నాలుగు సంవత్సరాలకు నిర్వహణ, అంతర్గత పంటలు, బిందు సేద్య యంత్రపనిముట్లు మొదలైనటువంటి వివిధ అంశాల కోసం ఎన్ఎంఓఓపి కింద ప్రభుత్వం 50 శాతం చొప్పున సబ్సిడీలను అందిస్తుంది.

ఇ) కంపెనీవారి వివరాలను చూపే పట్టికను సభా సమక్షంలో ఉంచడమయింది.

ఈ) నాజల్ సపరేటర్స్, క్లాసిఫైయర్స్ స్టోరేజి ట్యాంకులను ఏర్పాటు చేయడం ద్వారా మెరుగైన ఆయిల్‌ను ఫెడ్ పరిశీలిస్తున్నది. ఈ అంశం పరిశీలనలో ఉంది.

**ప్రశ్న నెం. 801 లోని 'సి' ఖండానికి సమాధానం**

**2013, నవంబరు నుండి 2014, అక్టోబరు వరకు గల ఆయిల్ సంవత్సరంలో కంపెనీ వారీగా రాబట్టిన సిపిఓ**

| వరుస సంఖ్య | కంపెనీ పేరు | రాబట్టిన సిపిఓ మొత్తం మెట్రిక్ టన్నులు | ప్రాసెస్ చేసిన ఎఫ్.ఎఫ్.బి మెట్రిక్ టన్నులు | ఓఈఆర్ శాతం |
|---|---|---|---|---|
| 1 | మెసర్స్ ఆంధ్రప్రదేశ్ ఆయిల్ ఫెడ్ (పెదవేగి) | 12403.29 | 74872.51 | 16.57 |
| 2. | మెసర్స్ రుచి సోయా ఇండస్ట్రీస్, అంపాపురం (మునుపటి మెసర్స్ ఎంఎసి ఆయిల్ పాం) | 19840.35 | 120048.16 | 16.527 |
| 3. | మెసర్స్ రుచి సోయ ఇండస్ట్రీస్, పెద్దాపురం (మునుపటి మెసర్స్ పాంటెక్ ఇండియా లిమిటెడ్) | 31667.27 | 184027.50 | 17.21 |
| 4. | మెసర్స్ నవభారత్ ఆగ్రో లిమిటెడ్ | 24574.11 | 145523.79 | 16.89 |
| 5. | మెసర్స్ లక్ష్మి బాలాజీ ఆయిల్స్ | 2058.40 | 12395.15 | 16.61 |
| 6. | మెసర్స్ శ్రీనివాస పామాయిల్ మిల్ | 1069.88 | 6961.41 | 15.37 |
| 7. | మెసర్స్ రాధిక వెజ్ ఆయిల్స్ | 5688.75 | 34221.82 | 16.62 |
| 8. | మెసర్స్ ఆగ్రో సహకార సంస్థ | 1202.31 | 6756.87 | 17.79 |
| 9. | మెసర్స్ గోద్రెజ్ ఆగ్రో వెట్ లిమిటెడ్ | 59116.50 | 337941.95 | 17.49 |
| 10. | మెసర్స్ 3 ఎఫ్ పామాయిల్ ఆగ్రోటెక్ లిమిటెడ్ | 18607.35 | 112881.45 | 16.48 |
| | **మొత్తం** | **176228.21** | **1035630.61** | **17.017** |

**రిమార్కులు :**

1. మెసర్స్ సుబ్రహ్మణ్యేశ్వర ఆగ్రో ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ మరియు మెసర్స్ సింహపురి ఆగ్రో ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్‌లు (2013, నవంబరు నుండి 2014, అక్టోబరు వరకు గల ఆయిల్ సంవత్సరంలో) లను ప్రాసెస్ చేయలేదు.
2. మెసర్స్ గోద్రేజ్ ఆగ్రో వెట్ లిమిటెడ్‌లో చూపిన అంకెలలో పశ్చిమ గోదావరి జిల్లాలోని సిహెచ్.పోతిపల్లి మరియు చింతపల్లిలలో ఏర్పాటుచేసిన ఫ్యాక్టరీల రెండింటిలో ప్రాసెస్ చేసిన ఎఫ్.ఎఫ్.బిల పరిమాణాలు చేరి ఉన్నాయి.

(అంతరాయం కొనసాగింపు)

**MR.SPEAKER: The House is adjourned for 5 minutes.**

**(The House then adjourned at 9-18 am.)**

...

(విరామానంతరం సభ తిరిగి ఉ.10.04 గం.లకు ప్రారంభమైంది – గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

* * *

**MR.SPEAKER: Questions not answered are postponed.**

**All the papers included in the agenda are deemed to have been laid on the Table.**

## PAPERS LAID ON THE TABLE

1. "A copy of Annual Report of Andhra Pradesh Power Generation Corporation Limited for the year 2012-2013 as required under Section 619-A(3) of the Companies Act, 1956.

2. "A copy in each of Annual Reports of Andhra Pradesh Power Development Company Limited for the years 2012-2013 and 2013-2014, as required under Section 619-A(3) of the Companies Act, 1956."

**MR. SPEAKER : Now, let us take up the Zero Hour.**

## ZERO HOUR

శ్రీ గొల్లపల్లి సూర్యారావు (రాజోలు)ః స్పీకర్ సార్, తూర్పుగోదావరి జిల్లా రాజోలు నియోజక వర్గంలోని కడలి ప్రాంతానికి చెందిన శ్రీ వై. సుమితా రామారావు, S/o. రమేష్ అనే విద్యార్థి నారాయణ కాలేజీలో మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్ బైపీసీ చదువుతున్నారు. మొదటి సంవత్సరం అయిపోయింది. రెండవ సంవత్సరంలోకి రాబోతున్నాడు. ఒక రాత్రి సమయంలో చంపేయడమే కాకుండా, తను ఉన్న రూములో చనిపోయినట్లుగా ఉరివేసి అతి దారుణంగా ఈ రామారావు అనే విద్యార్థిని చంపేయడం జరిగింది. అదేరోజు రాజోలులోని వాళ్ల తల్లిదండ్రులకి కళాశాల యాజమాన్యం వారు వర్తమానం పంపించారు. వెంటనే వారి

తల్లిదండ్రులు అక్కడకు చేరుకోవడం జరిగింది. ఇది నాగార్జున క్యాంపస్‌లోని నారాయణ జూనియర్ కాలేజీ సిద్ధిపేటలో ఉంది. చనిపోయిన ఆ అబ్బాయి తండ్రి కూడా లాయరు. అక్కడున్న పోలీస్ స్టేషన్‌లో రిపోర్టు చేయగానే ఆ పోలీసులు వెంటనే కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఈ విద్యార్థి తెలంగాణ రాష్ట్రంలోని కాలేజీలో చదువుతున్నందున ఈ విద్యార్థి మరణం వెనుక ఉన్న ఆంతర్యాన్ని, కుట్రను వెలికితీయడానికి ఆంధ్రప్రదేశ్‌లోని మన రాష్ట్రానికి చెందిన పోలీసుల ద్వారా విచారణ చేయించి శోకతప్త హృదయాలతో ఉన్న తల్లిదండ్రులను ఓదార్చడమే కాకుండా, యథార్థంగా ఏమి జరిగిందనే విషయాన్ని ఆ తల్లిదండ్రులకు తెలుసుకునే అవకాశం కల్పించాలని ఈ దరఖాస్తుని మీద్వారా పంపిస్తున్నాను.

**శ్రీ గంటా శ్రీనివాసరావు (భీమిలి): అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. దాని మీద తగు చర్యలు తీసుకుంటాము.**

శ్రీ గౌతు శ్యాంసుందర్ శివాజి (పలాస): అధ్యక్షా, నేను అడగబోయే విషయం ఆరోగ్య శాఖా మంత్రివర్యులకు సంబంధించిన విషయం. మా జిల్లాలోని వికలాంగులకు సంబంధించిన సదరం క్యాంపులు హెడ్‌క్వార్టర్స్‌లో ఉన్న రిమ్స్‌లోనే జరుగుతున్నాయి. మా జిల్లాకు చివరి ఎండ్ 150 కిలోమీటర్లుంటుంది. ముఖ్యంగా మానసిక వికలాంగులను అక్కడకు తీసుకువెళ్లడానికి చాలా ఇబ్బందులు పడుతున్నారు. వచ్చిన వెంటనే ఇక్కడ కూడా సంబంధిత డాక్టర్లు లేరు, మరలా రండని ఒక్కొక్కసారి తిప్పి పంపిస్తున్నారు. నేను మీద్వారా మంత్రి గారికి సూచించేదేమంటే కనీసం కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు ఉన్నచోట రెండు నెలలకు ఒక్కసారైనా ఒక తారీఖు నిర్ణయించి సదరం క్యాంపులని నిర్వహిస్తే నిజమైన లబ్ధిదారులకు చాలా లాభదాయకంగా ఉంటుంది.

**డా. కామినేని శ్రీనివాస్ (కైకలూరు): అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. తప్పనిసరిగా చర్య తీసుకుంటాను.**

శ్రీ మొహమ్మద్ ముస్తఫా షేక్ (గుంటూరు): అధ్యక్షా గుంటూరు నగరంలో గత 8 సంవత్సరాల నుంచి ఆస్థి పన్నుకు సంబంధించి పన్ను కట్టేటప్పుడు వడ్డీ మాఫీ చేస్తున్నారు. కానీ అలా కాకుండా గతంలో నుంచి పరిపాలన చేస్తున్న వాళ్లు ఇంటి పన్నును వసూలు చేయలేదు. కానీ ఈరోజు ఒకేసారి ఇంటి పన్నుని వసూలు చేస్తూ అధిక వడ్డీ వేసి కట్టాలని ఒత్తిడి తెస్తూ గుంటూరు నగరంలో పేద ప్రజలను అతలాకుతలం చేస్తున్నారు. కాబట్టి వెంటనే వడ్డీ మాఫీ చేసేలా ఉత్తర్వులు ఇవ్వాలని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ పల్లె రఘునాథ రెడ్డి (పుట్టపర్తి)ః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రి గారికి తెలియచేస్తాను.

...

డా.జి. శ్రీనివాసరెడ్డి (నరసరావుపేట)ః అధ్యక్షా, జెఎన్‌టియు కళాశాల వాళ్లు నర్సరావుపేట సమీపంలో ఉన్న కాకాని గ్రామంలో దాదాపు 100 ఎకరాల భూమిని గుర్తించి, జెఎన్‌టియు క్రొత్త క్యాంపస్‌ని ఏర్పాటు చేయడానికి సంబంధిత ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపించడం జరిగింది. దాదాపు ఎనిమిది జిల్లాలలకు, శ్రీకాకుళం నుంచి ప్రకాశం జిల్లా వరకు రెండే రెండు జెఎన్‌టియు కళాశాలలు ఉన్నాయి. ఈ రెండు కళాశాలల్లో చదివే విద్యార్థులను మనం గమనించినట్లయితే దాదాపు 50 శాతం మంది విద్యార్థులు కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాలకు చెందిన వారు ఉన్నారు. మరొక ముఖ్యమైన విషయమేమంటే, ఈ జెఎన్‌టియు క్యాంపస్‌లు సరిపోయినన్ని మనకు అందుబాటులో లేకపోవడం వలన ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్స్, ట్యాలెంట్ ఉన్న మెరిట్ స్టూడెంట్స్ అందరూ కూడా డీమ్డ్ యూనివర్శిటీలో చేరడానికి వెళ్తున్నారు. ముఖ్యంగా గీతం అట్లాగే కె.ఎల్ యూనివర్శిటీ, విజ్ఞాన్ యూనివర్శిటీలో దాదాపు 4000 మంది ప్రతి సంవత్సరం మెరిట్ స్టూడెంట్స్ జాయిన్ కావడం జరుగుతోంది. కాబట్టి మనకు జెఎన్‌టియు కళాశాలను నూతనంగా ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాలకు అందుబాటులో ఉండే విధంగా నూతన క్యాంపస్‌ను ఏర్పాటు చేయడం కొరకు ఆల్‌రెడీ 100 ఎకరాల భూమిని నర్సరావు పేట దగ్గర గుర్తించడం, దానికి సంబంధించిన ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపించడం జరిగిన నేపథ్యంలో ఆ ప్రతిపాదనలు ఏ స్థితిలో ఉన్నాయో ఈ 2015-16 ఆర్థిక సంవత్సరం వరకైనా ప్రారంభించడానికి అవకాశం ఉందా లేదా తెలియజేయాల్సిందిగా తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

**శ్రీ గంటా శ్రీనివాసరావు (భీమిలి)ః అధ్యక్షా గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. తప్పకుండా పరిశీలించి తగు చర్యలను తీసుకుంటాము.**

శ్రీ పి.శ్రీనివాసులురెడ్డి (కోవూరు)ః అధ్యక్షా నెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గంలో ఉన్న బుచ్చిరెడ్డి పాలెం మండలంలో పని చేస్తున్న ప్రభుత్వ జూనియర్ కళాశాలకు డిగ్రీ కళాశాలను మంజూరు చేయాల్సిందిగా తమరి ద్వారా గౌరవ మంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను. బుచ్చిరెడ్డిపాలెం మండలం దాదాపు ఇరవైముప్పై గ్రామాలకు కూడలిగా ఉంది. బుచ్చిరెడ్డి పాలెం అంటే ఎంతో మంది పెద్దలు నివసిస్తున్న గ్రామం. ఎన్నో సంవత్సరాల క్రితం ప్రభుత్వ జూనియర్ కళాశాలను అక్కడ ఏర్పాటు చేయడం జరిగింది. అక్కడ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాల్సిందిగా తమరి ద్వారా గౌరవ మంత్రి గారిని, అట్లాగే ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఎందుకంటే గ్రామీణ ప్రాంతం, ఎంతో మంది రైతు కుటుంబాల వాళ్లు, నిరుపేదలు నివసించే ప్రాంతం కాబట్టి తప్పనిసరిగా ప్రభుత్వం బుచ్చిరెడ్డి పాలెం మండల కేంద్రంలో ప్రభుత్వ

జూనియర్ కళాశాలను డిగ్రీ కళాశాలగా మంజూరు చేయాల్సిందిగా తమరి ద్వారా గౌరవ మంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

**శ్రీ గంటా శ్రీనివాసరావు (భీమిలి)ః అధ్యక్షా గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. తప్పకుండా పరిశీలించి తగు చర్యలను తీసుకుంటాము.**

శ్రీ శెట్టిపల్లి రఘురామిరెడ్డి (మైదుకూరు)ః అధ్యక్షా, కడప జిల్లా, కాజీపేట మండలంలో దుంపలగట్టు అని కేసీ కెనాల్ సిస్టం ట్యాంక్ ఒకటి ఉంది. ఈనాడు ప్రభుత్వం "నీరు-చెట్టు'' అనే కార్యక్రమం ద్వారా చెరువులన్నింటినీ పునరుద్ధరిస్తుంది. ఇక్కడ ఉన్న చెరువు మొత్తం అన్యాక్రాంతమైపోయింది. ఆ చెరువు క్రింద దాదాపు 400 ఎకరాల ఆయకట్టు ఉంది. ఆ చెరువు అలుగును పగలగొట్టి ఆ నీటితో ఆ 400 ఎకరాల ఆయకట్టును సాగు చేసుకొంటూ బోర్లు వేసుకొని పంటలు పండించుకొంటున్నారు. మరి ఆ రైతులంతా చాలాసార్లు జిల్లా అధికారుల దృష్టికి తీసుకురావడం జరిగింది. నేను కూడా చెప్పడం జరిగింది. ఆ అంశం క్రింద నంబరాఫ్ రిఫరెన్సులు కూడా ఉన్నాయి. సంబంధిత ఎమ్మార్వోని యాక్షన్ తీసుకోమని కేసీ కెనాల్ ఇంజనీర్లు కూడా లేఖలు రాశారు. కలెక్టర్ గారు, జాయింట్ కలెక్టర్, పీడీ డ్వామా కూడా లేఖలు రాశారు. స్పష్టంగా లేఖలు రాసినప్పటికీ సంబంధిత ఎమ్మార్వో మాత్రం ఏ పరిస్థితుల్లో కూడా చేయనంటున్నాడు. మరి ఎందుకో నాకు అర్థం కావడం లేదు. ఈ విషయమై వెంటనే చర్యలు తీసుకోవాలని జిల్లా పరిషత్తులో కూడా యునానిమస్‌గా రిజల్యూషన్ పాస్ చేయడం జరిగింది. అన్యాక్రాంతమైన ఆ భూమి మొత్తాన్ని క్లియర్ చేసి, ఆ చెరువును పునరుద్ధరించి, దాని క్రింద ఉన్న 400 ఎకరాల ఆయకట్టుకు నీరు అందించాలని అక్కడి రైతులంతా చాలాసార్లు ఆందోళనలు కూడా చేశారు. ఇది రెవెన్యూ, ఇరిగేషన్ రెండు శాఖలకు సంబంధించిన సమస్య కాబట్టి, తప్పకుండా చర్య తీసుకొని కనీసం రేపు రాబోయే మాన్‌సూన్‌లోపైనా ఆ చెరువుకు నీరిచ్చి, దానిని రిపేరు చేసి ఆ అలుగును పునరుద్ధరించి ఆ 400 ఎకరాల ఆయకట్టుకు నీరు అందేవిధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా రెండు శాఖల మంత్రివర్యులను కోరుతున్నాను.

**శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు (మైలవరం)ః అధ్యక్షా గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. తప్పకుండా చర్యలు తీసుకుంటాము, చెరువును పునరుద్ధరిస్తాం.**

శ్రీ వి. ప్రభాకర్ చౌదరి (అనంతపూరు అర్బన్)ః అధ్యక్షా, గత పది సంవత్సరాలుగా ఆర్థిక నేరగాళ్ల ఆగడాలు బాగా అధికమైపోయాయి. అందులో భాగంగా వివిధ ప్రైవేటు కంపెనీలను ఏర్పాటు చేసుకొని, మా నియోజకవర్గానికి సంబంధించిన వాళ్లు కూడా అందులో చాలా మంది ఇన్వాల్వ్ అయ్యారు. ఈ అభయాగోల్డ్, అగ్రీగోల్డ్ లాంటి పేర్లతో ప్రైవేటు కంపెనీలను

ఏర్పాటు చేసుకొని వేలాది రూపాయలను డిపాజిట్లుగా సేకరించి బోర్డులు తిప్పేసిన పరిస్థితి ఉంది. చాలా మంది ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఏజెంట్లు, ఖాతాదారులుగా ఉన్న వారు కూడా రోడ్డున పడ్డారు. దయచేసి ప్రభుత్వానికి తమరి ద్వారా అభ్యర్థిస్తున్నాను. వెంటనే ఈ ఆర్థిక నేరగాళ్లను నియంత్రించడం, అందులో భాగంగా వాళ్లందరినీ కఠినంగా శిక్షించి, రికవరీ చేసి ఆ సంబంధిత బాధితులకు ఆ డబ్బును అందజేయాల్సిందిగా కోరుతున్నాను.

**శ్రీ పల్లె రఘునాథరెడ్డి (పుట్టపర్తి): అధ్యక్షా గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. సంబంధిత శాఖా మంత్రి గారికి తెలియజేస్తాము.**

శ్రీ జె. వెంకట్‌రెడ్డి (మార్కాపూర్): అధ్యక్షా, మా నియోజకవర్గంలోని పొదిలి, కొనకనమిట్ల, మర్రిపూడి మండలాల్లోని రైతులు పొగాకు బ్యారన్‌లు కాలిపోయి ఎంతో మంది రైతులు నష్టపోతున్నారు. కొన్ని కోట్ల రూపాయల విలువ చేసే పొగాకు బూడిదపాలైపోవడం వలన రైతులందరూ మాకు ఒక ఫైర్ స్టేషన్‌ను ఏర్పాటు చేయలేరా అని అడుగుతున్నారు. పొదిలి మండలం జిల్లాకు మధ్య స్థానంలో ఉంది కాబట్టి, అక్కడ ఒక అగ్ని మాపక కేంద్రాన్ని ఏర్పాటు చేయాల్సిందిగా తమరి ద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారికి ఒక వినతిపత్రాన్ని పంపిస్తున్నాను. దయతో దీనిని పరిశీలించి న్యాయం చేయాల్సిందిగా కోరుతున్నాను.

**శ్రీ ప్రతిపాటి పుల్లారావు (చిలకలూరిపేట): అధ్యక్షా గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. సంబంధిత శాఖా మంత్రి గారికి తెలియజేస్తాము.**

శ్రీ పి. నారాయణమూర్తి (గన్నవరం): అధ్యక్షుల వారికి నమస్కారం. నాకంటే ముందుగా మాట్లాడిన సోదరుడు కూడా ఈ సదరం క్యాంప్ విషయం మీద మాట్లాడారు. మా నియోకవర్గం నుండి సుమారు 70 కిలోమీటర్లు వెళ్లవలసివస్తోంది. కుంటివాళ్లు, గ్రుడ్డివారు, అంగవైకల్యం కలిగిన వాళ్లందరూ వెళ్లలేని పరిస్థితుల్లో ఉన్నారు. ఈ సదరం క్యాంప్ అన్నది నెలకు గానీ రెండు నెలలకు ఒకసారి గానీ మా పి. గన్నవరం నియోజకవర్గంలో ఏర్పాటు చేయాల్సిందిగా గౌరవ ఆరోగ్యశాఖా మంత్రి గారిని తమరి ద్వారా కోరుతున్నాను. మాకు అమలాపురం డివిజన్ నడిబొడ్డున ఉన్నప్పటికీ ఎటు చూసినా, ఏ ఆసుపత్రికి వెళ్లాలన్నా 20 కిలోమీటర్లు ప్రయాణం చేయాలి. ఎవరికైనా యాక్సిడెంటు జరిగినట్లయితే పోస్ట్‌మార్టం కార్యక్రమాలను నిర్వహించడానికి ఇరుపక్కల అమలాపురంగానీ, కొత్తపేటగానీ సుమారు 30 కిలోమీటర్లు వెళ్లవలసివస్తోంది. అక్కడికి తీసుకెళ్లేసరికి మూడు గంటల సమయం పట్టడం వలన, పోస్ట్‌మార్టం చేయడానికి అవకాశం లేదని వెనక్కు పంపిస్తున్నారు. మా గన్నవరం నియోజకవర్గంలో కూడా 30 పడకల ఆసుపత్రి ఉంది. ఆ ఆసుపత్రిలో కూడా రెండు మూడు రూములు ఖాళీగా ఉన్నాయి. అందులో మార్చురీని ఏర్పాటు చేసి, పోస్ట్‌మార్టం కార్యక్రమాలను చేయడానికి డాక్టర్లను కూడా ఏర్పాటు చేయాల్సిందిగా తమరి ద్వారా ఆరోగ్యశాఖా మంత్రి గారికి తెలియజేస్తున్నాను.

**శ్రీ పల్లెరఘునాథరెడ్డి (పుట్టపర్తి): అధ్యక్షా గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. సంబంధిత శాఖా మంత్రి గారికి తెలియజేస్తాము.**

...

శ్రీ ఏలూరు సాంబశివరావు (పర్చూరు): స్పీకర్ సార్, నాగార్జునసాగర్ ఆయకట్టు పరిధిలో ప్రకాశం జిల్లాలో చిట్టచివర ఆయకట్టు భూములున్నాయి. అందులో పర్చూరు నియోజకవర్గంలోని ఆయకట్టులోని చిట్టచివరి భూములకు ఎప్పుడు కూడా సాగునీటి సమస్య ఉంది. రైతాంగం సాగునీటికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కానీ, ఈ సంవత్సరం గౌరవ నీటిపారుదల శాఖామాత్యులు చూపిన చొరవతో కొంత వరకు సాగునీటికి ఇబ్బందులు లేకుండా చూడగల్గారు. ఇంకో పదిహేను రోజుల పాటు నాగార్జునసాగర్ నుంచి సాగునీటిని పర్చూరు నియోజకవర్గంలో అందించినట్లైతే పంట పొలాలకు ప్రయోజనం చేకూరుతుంది. ఈనెల 15వ తేది నుంచి నాగార్జునసాగర్ డ్యామ్ నుంచి కుడికాలువకు ఇచ్చే నీటిని నిలుపుదల చేయడం జరుగుతుందనే ఒక ప్రతిపాదన ప్రభుత్వం వద్ద ఉన్నట్టుగా తెలుస్తోంది. నీటి నిలుపుదలకు ప్రయత్నం చేయకుండా మరో పదిహేను రోజుల పాటు ప్రస్తుతం ఇస్తున్న ఐదు వేల క్యూసెక్కుల నీటికి గాను మరో రెండు వేల క్యూసెక్కుల నీటి సామర్థ్యాన్ని పెంచి, మొత్తం రోజుకు ఏడు వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేసినట్లైతే దాదాపు ప్రకాశం జిల్లాలోని 80 వేల ఎకరాల వరకు వరి పంటకు, 1 లక్ష 60 వేల వరకు ఐడి క్రాప్‌కు ప్రయోజనం చేకూరుతుంది. పంటలన్నీ ప్రస్తుతం కీలక దశకు చేరుకున్నాయి. అందులో ముఖ్యంగా మొక్కజొన్న, మిరప తదితర పంటలన్నీ చాలా కీలక దశలో ఉన్నాయి. మరో పదిహేను రోజుల పాటు నాగార్జునసాగర్ కుడి కాలువకు ఏడు వేల క్యూసెక్కుల నీటి విడుదలను కొనసాగిస్తే పంటలన్నీ రైతాంగం చేతికి వచ్చే అవకాశం ఉంది. కాబట్టి మీ ద్వారా ఈ విషయాన్ని ప్రభుత్వానికి విన్నవించుకుంటున్నాను.

**శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు (మైలవరం): అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. కాకపోతే నాగార్జునసాగర్ జలాలు ఈనాడు గుంటూరు, ప్రకాశం మరియు కృష్ణా జిల్లాల్లోని సాగునీటికి, తాగునీటికి ఉపయోగించడం జరుగుతోంది. అదే విధంగా కృష్ణా డెల్టాలోని భూములకు కూడా సాగునీటిని అందించడం జరుగుతుంది. తప్పకుండా సాగునీటి అవసరాలను, తాగునీటి అవసరాలను దృష్టిలో పెట్టుకుని ప్రస్తుతం ఉన్న పంటలను కాపాడటం కూడా జరుగుతుంది. సభ్యులు చెప్పిన అంశాన్ని ప్రత్యేకంగా దృష్టిలో ఉంచుకుని తప్పకుండా పంటలకు సాగునీటిని అందించడం జరుగుతుంది.**

శ్రీ పి. రవీంద్రనాథ రెడ్డి (కమలాపురం): అధ్యక్షా, ప్రస్తుతం నేను చెప్పబోతున్న అంశం ఈరోజున ప్రశ్నోత్తరాల సమయంలో ప్రశ్న రూపంలో కూడా చర్చకు వచ్చింది. కానీ, ఆ సమయంలో మేం మాట్లాడలేకపోయాం. మీద్వారా ప్రభుత్వానికి వినతి పత్రం సమర్పించబోతున్నాను. వై.ఎస్.ఆర్. కడప జిల్లాలో యోగి వేమన యూనివర్శిటీ ఏర్పాటు

కాబడింది. యోగి వేమన యూనివర్శిటీ నందు  భవన నిర్మాణాల మంజూరుకు సంబంధించిన అంశం  ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉంది. అందు నిమిత్తం గత 2013వ సంవత్సరం నుండి రూ.36 కోట్లకు సంబంధించిన భవన నిర్మాణ పనుల ప్రతిపాదనలు ప్రభుత్వానికి యూనివర్శిటి నుండి పంపడం జరిగింది.  భవన నిర్మాణాలకు సంబంధించిన అంచనాలు కూడా ప్రభుత్వానికి పంపడం జరిగింది. వెనుకబడిన వై.ఎస్.ఆర్. కడప జిల్లాలో మంచి ఉద్దేశంతో యోగి వేమన యూనివర్శిటీని గత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఆ యూనివర్శిటీని అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ప్రభుత్వానికి ఉంది. అందు నిమిత్తం సత్వర చర్యలు చేపట్టవల్సిందిగా తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.  యూనివర్శిటీ పరిధిలో జిల్లాలోని ప్రొద్దుటూరు పట్టణంలో కూడా ఒక ఇంజనీరింగ్ కాలేజీ ఏర్పాటు కాబడింది. ఆ కాలేజీకి సంబంధించిన భవన నిర్మాణాలకు కూడా రూ.34 కోట్లకు ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపడం జరిగింది.  అత్యధిక ప్రాధాన్యతను భవన నిర్మాణాలకు ఇచ్చి సత్వర చర్యలు తీసుకోవాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అధ్యక్షా, యోగి వేమన యూనివర్శిటీకి డ్రింకింగ్ వాటర్ పెన్నా రివర్ నుంచి అందుతోంది. పెన్నా రివర్‌కు సంబంధించిన డ్రింకింగ్ వాటర్ స్కీమ్ ఒకటి ఉంది. ఆ స్కీమ్ ద్వారా కేవలం యోగి వేమన యూనివర్శిటీకి మాత్రమే గాకుండా, జిల్లాలోని కమలాపురం నియోజకవర్గంలోని పెండ్లిమర్రి మండలంలోని కొన్ని గ్రామాలు, వల్లూరు మండలంలోని కొన్ని గ్రామాలకు కూడా తాగునీటిని అందించాలి.  ఎందుకంటే,  ఇప్పటికే కంబైండ్ చేసి పెట్టడం జరిగింది కాబట్టి ఆయా గ్రామాలకు తాగునీటిని స్కీమ్ ద్వారా అందేట్టుగా చూడాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.  అందుకు సంబంధించిన ప్రతిపాదన కూడా ప్రభుత్వం వద్ద ఉంది. వల్లూరు మండలంలోని చెరువు కిందిపల్లె అనే గ్రామంలో ఒక ఇసుక క్వారీని కూడా ఓపెన్ చేసేందుకు గాను పనులు జరుగుతున్నాయి. తద్వారా యోగి వేమన యూనివర్శిటీకే తాగునీరు అందే పరిస్థితి ఉండదు. అంతేగాకుండా పెండ్లిమర్రి మరియు వల్లూరు మండలాల్లోని కొన్ని గ్రామాలకు అసలు తాగునీరే అందనటువంటి ప్రమాదం భవిష్యత్తులో పొంచి ఉంది.  కాబట్టి ఇసుక క్వారీని రద్దుచేయించే కార్యక్రమాన్ని కూడా చేపట్టవల్సిందిగా ప్రభుత్వాన్ని తమరి ద్వారా వేడుకుంటున్నాను.

అధ్యక్షా, యోగి వేమన యూనివర్శిటీలో దాదాపు 27 డిపార్టుమెంట్లు ఉన్నాయి. అందులో దాదాపు 1,500 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు.  తప్పకుండా భవన నిర్మాణాలకు సంబంధించిన నిధులను ప్రభుత్వం మంజూరు చేయవల్సిందిగా తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

**శ్రీ గంటా శ్రీనివాసరావు (భీమిలి):  అధ్యక్షా,  గౌరవ సభ్యులు చెప్పిన అంశం ఈరోజు ప్రశ్నోత్తరాల సమయంలో కూడా ప్రశ్న రూపంలో వచ్చింది. అందుకు సమాధానం కూడా చెప్పడం**

**జరిగింది. కానీ, పూర్తి వివరంగా గౌరవ సభ్యులు చెప్పేందుకు అవకాశం కల్గలేదు. కాబట్టి గౌరవ సభ్యులు ప్రస్తుతం చెప్పిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. తప్పకుండా పరిశీలించి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.**

* * *

MR SPEAKER: Now, let us take up the discussion on Motion of Thanks to Governor's address. Yes, Rajendranath Reddy garu.

* * *

## గవర్నర్ గారి ప్రసంగం పై ధన్యవాదాలు తెలిపే తీర్మానం మీద చర్చ(కొనసాగింపు)

శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి (డోన్): అధ్యక్షా, నిన్న సభలో అంత ముఖ్యమైన చర్చ జరిగేటప్పుడు మనం గమనించాం. నేను ప్రసంగించే సమయంలో చాలా అవరోధాలు కలిగాయి. ముఖ్యంగా చెప్పాలంటే సబ్జెక్ట్‌కు సంబంధం లేనటువంటి అనవసర అవరోధాలు కలిగాయి. అయినా కూడా నాకు మన ఆర్థిక శాఖామాత్యులంటే గౌరవం ఉంది. ఎందుకంటే ఆయన సామర్థ్యం గురించి నాకు తెలుసు. గతంలో కొన్ని సంవత్సరాలపాటు మంత్రిగా, గౌరవ శాసనసభ సభాపతిగా పనిచేసిన అనుభవం వారికి ఉంది. కాకపోతే, నిన్న తాను చేసిన ఒక అబ్జర్వేషన్ గురించి ప్రధానంగా చెప్పుకోవాలి. నాకు స్పెషల్ క్యాటగిరి స్టేటస్ అనేది తెలియదని, అక్కడ యాక్ట్‌లో కేవలం మూడు చోట్ల మాత్రమే డెవలప్‌మెంట్ ప్యాకేజీ గానీ, లేదా బ్యాక్‌వర్డ్ ఏరియా డెవలప్‌మెంట్ గానీ ఉన్నాయని చెబుతున్నారు. నేను ఈరోజున ఒక విషయాన్ని అడుగుతున్నాను. మనం రాష్ట్ర విభజన చట్టాన్ని చదివినట్లైతే, Part V, Section 46 (2) and (3) నందు చాలా క్లియర్‌గా Backward Area Development గురించి పేర్కొనబడింది. అదే విధంగా విభజన చట్టంలోని Part X నందు, Section 94 (1) and (3)లో Backward Area Development గురించి గానీ, Special incentive packages గురించి గానీ చాలా క్లియర్‌గా పేర్కొనబడింది.

అధ్యక్షా, ఈరోజున నేను అడుగుతున్నాను. నిన్న ఆర్థిక శాఖామాత్యుల వారు ఏమన్నారంటే స్పెషల్ క్యాటగిరి స్టేటస్, బ్యాక్‌వర్డ్ ఏరియా డెవలప్‌మెంట్, ఇన్సెంటివ్ ప్యాకేజీ కూడా యాక్ట్‌లో ఉన్నాయని చెప్పారు. ఈ మూడు అంశాలు రాష్ట్ర విభజన చట్టంలో పేర్కొనబడి ఉన్నట్లైతే మన పని సులభంగా పూర్తవుతుంది కదా! స్పెషల్ కేటగిరి స్టేటస్ అంశం విభజన చట్టంలో పొందుపర్చబడి ఉన్నప్పుడు మనం ఎందుకు ఇంత తిప్పలు పడుతున్నాం? ఎందుకు ఇంత మంది మంత్రులు కేంద్ర ప్రభుత్వంలో కష్టపడుతున్నారు? ఎందుకు ఇంత మంది ప్రయత్నం

చేస్తున్నారు? కానీ, మనం చెప్పేదంతా కూడా ఏమిటంటే, స్పెషల్ కేటగిరి స్టేటస్ అనేది కేవలం భారత ప్రధాన మంత్రి గారు ఆరోజున అంటే 20వ తేది, ఫిబ్రవరి మాసం 2014న రాజ్యసభలో తాను ఇచ్చిన హామీ మేరకు, ఆ తరువాత మరొకసారి కేంద్ర క్యాబినెట్‌లో 02వ తేది మార్చి మాసం, 2014న తీసుకున్న నిర్ణయం మేరకు ఆనాటి కేంద్ర మంత్రివర్యులు శ్రీ జైరాం రమేష్ గారు ఏమని డైరెక్ట్ చేశారంటే పదమూడు జిల్లాలు కల్గిన సీమాంధ్ర ప్రాంతానికి తప్పనిసరిగా స్పెషల్ క్యాటగిరి స్టేటస్ ఇవ్వాలనే విషయాన్ని శ్రీ జైరాం రమేష్ డైరెక్ట్ చేస్తూ అదే డైరెక్షన్స్ ప్లానింగ్ కమీషన్‌కు కూడా ఇవ్వడం జరిగింది. అలాంటప్పుడు ఇంత రెస్పాన్సిబుల్ పోస్ట్‌లో ఉండే ఆర్థికశాఖామాత్యులు నాకు సబ్జెక్ట్ తెలియనట్టుగా నిన్న సభలో చెక్ చేయడం ఎంతవరకు సబబు అని అడుగుతున్నాను. ఎందుకంటే మీరు మంత్రివర్యులు, అనుభవం కల్గిన వ్యక్తులు, అన్ని రకాలుగా సమర్ధవంతులు, మీకు ఏదైనా చిన్న సమాచారం కావాలన్నా అందించేందుకు అధికారులుంటారు. కానీ, మాకు మేమే పుస్తకాలు చదువుకోవాలి, కంప్యూటర్ మేమే ఆన్ చేసుకోవాలి, అన్ని విషయాలనూ మేమే స్వయంగా చూసుకోవాల్సి ఉంటుంది. ఇన్ని విషయాలను మనం చూసుకుంటున్నప్పుడు పొరపాటు జరుగుతుంది. పోనీ ఏదైనా అంశంలో వారికి క్లారిటీ లేనప్పుడు తరువాత క్లారిటీ ఇవ్వొచ్చు గానీ అనవసరంగా "ఆయనకు తెలియదేమో" అని సభలో చెప్పడం ఎంతవరకు కరెక్ట్ అని అడుగుతున్నాను.

అదే విధంగా మన A.P.Re-Organization Act, 2014 నందు Special Category Status అనేది లేదు. కాకపోతే, A.P.Re-Organization Act, 2014 ఇప్పటికే ఒకసారి అమెండ్ అయింది. మళ్లీ రెండవసారి కూడా అమెండ్‌మెంట్‌కు వచ్చింది. మొదటిసారి అమెండ్‌మెంట్‌కు ఎప్పుడు వచ్చిందంటే, పోలవరం ప్రాజెక్టుకు సంబంధించిన ఏడు ముంపు మండలాల గురించి మొదటిసారిగా యాక్ట్ అమెండ్‌మెంట్ అయింది. అదే విధంగా ఇప్పుడు ఎమ్మెల్సీల సంఖ్యను 50 నుంచి 58 సంఖ్యకు పెంచే విషయంలో రెండవసారి యాక్ట్ అమెండ్‌మెంట్ అయింది. ఆ విధంగా రెండు పర్యాయాలు విభజన చట్టం అమెండ్‌మెంట్ జరిగేటప్పుడు మనం ఆల్‌రెడి కేంద్రంలో అలయెన్స్ పార్ట్‌నర్స్‌గా ఉన్నాం, తద్వారా కేంద్ర మంత్రి వర్గంలో మన వాళ్లు మంత్రులుగా ఉన్నారు కాబట్టి అమెండ్‌మెంట్ జరిగే సమయంలోనే మనకు " స్పెషల్ క్యాటగిరి స్టేటస్'' అంశాన్ని పొందుపర్చడానికి మనకు ఏం అడ్డం వచ్చిందనే విషయాన్ని అడుగుతున్నాను. ఇవన్నీ చూసినట్లైతే, ఎంత సేపు కూడా ఇక్కడ రాష్ట్రంలోనేమో మనకు స్పెషల్ కేటగిరి స్టేటస్ లేదు, స్పెషల్ కేటగిరి స్టేటస్‌ను కేంద్రం ఇవ్వడం లేదు, కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి సహకరించడంలేదనే విధంగా ఇండికేషన్ ఇస్తున్నారు. కానీ, అక్కడేమో ఎంత వరకు కేంద్రం పైన వత్తిడి తీసుకువస్తున్నారు, ఎంత వరకు కేంద్రానికి రెప్రజెంట్ చేస్తున్నారనే విషయం కూడా మనకు అర్ధం కాని పరిస్థితి కనబడుతోంది.

శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు (మైలవరం): అధ్యక్షా...........

మిస్టర్ స్పీకర్: రాజేంద్రనాథ్ రెడ్డి గారు దయచేసి కూర్చోండి. ఇరిగేషన్ మినిస్టర్ గారు మాట్లాడతారు. ఉమామహేశ్వరరావు గారు మాట్లాడండి.

శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు (మైలవరం): అధ్యక్షా, రాష్ట్ర విభజన జరిగిన సమయంలో గానీ, అంతకు ముందు అధికారంలో ఉన్న ప్రభుత్వం గానీ, పోలవరం ప్రాజెక్టు ముంపు గ్రామాలకు సంబంధించిన ఆర్డినెన్స్ ఇవ్వకుండా ఉన్న పరిస్థితుల్లో, శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయకముందే ఆ అంశాన్ని భారత ప్రధాని శ్రీ నరేంద్రమోదీ గారి దృష్టికి తీసుకువచ్చి తద్వారా కేబినెట్ ముందుకు తీసుకువచ్చి, భారత రాష్ట్రపతి గారిని సంప్రదించి ఆర్డినెన్స్ పైన సంతకం పెట్టించి రాజ్యసభకు, లోక్‌సభ ముందుకు తీసుకువెళ్లి ఇమ్మీడియట్‌గా పోలవరం ప్రాజెక్టు క్రింద ఉన్న ఏడు మండలాలతోపాటుగా సీలేరును మన ప్రాంతంలో, మన రాష్ట్రంలో కలపడం వల్లే గోదావరి జిల్లాల్లో ఈరోజున రెండో పంటను పండించుకోగల్గుతున్నాం. గౌరవ సభ్యులు ఆ వాస్తవాన్ని మరచిపోయి, అది ఎందుకు తీసుకురాలేదు, ఇది ఎందుకు తీసుకురాలేదనే విధంగా సభలో ప్రసంగిస్తున్నారు. గతంలో తల్లి కాంగ్రెస్, పిల్ల కాంగ్రెస్ రెండు పార్టీలు కలిసి భ్రష్టు పట్టించి రాష్ట్రాన్ని సర్వనాశనం చేసి మళ్లీ ఈరోజున దెయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్టుగా మాట్లాడుతున్నారు. అవాస్తవాలు సభలో మాట్లాడటం సబబుగా లేదని నేను తమరిద్వారా గౌరవ ప్రతిపక్షపార్టీ సభ్యులను కోరుతున్నాను.

శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి (డోన్): అధ్యక్షా, నిన్నటి నుంచి నేను గమనిస్తున్నాను. నిన్నటి నుంచి కూడా సభలో ఒకటే జరుగుతోంది. ప్రతి పాయింట్ కూడా "Is it double two, double two, double two" అంటే కూడా అక్కడ నుంచి "no, no wrong number" అని అంటున్నారు. మరేమని నేనంటే "triple two, triple two" అనే సమాధానం అక్కడి నుంచి వస్తోంది. మనం అడిగే సబ్జెక్ట్ ఏమిటి? సబ్జెక్ట్ అంతా కూడా అమెండ్‌మెంట్ గురించే. రెండు పర్యాయాలు అమెండ్‌మెంట్ జరిగింది కదా! రెండు సార్లు యాక్ట్ అమెండ్‌మెంట్ చేశారు. చేయించారు. ఆ ఘనత మీదే అని మేం చెబుతున్నాం. కాదనడం లేదే. ఆ అమెండ్‌మెంట్‌లోనే ఈ స్పెషల్ కేటగిరి స్టేటస్ అంశాన్ని కూడా ఎందుకు చేర్చలేదని మేం చెబుతుంటే, అసలు సబ్జెక్ట్‌ను మరచి ఎక్కడికెక్కడికో టాంజెంట్‌లోకి వెళ్లిపోతున్నారు. మనకు స్పెషల్ కేటగిరి స్టేటస్ తెచ్చుకోవడానికి గాను మనం ఎంతవరకు ప్రయత్నం చేశాం, ఎంతవరకు మనం సక్సెస్ అయ్యాం, ఏమైన అవసరమైతే మేం కూడా మాపార్టీ తరఫున ప్రభుత్వానికి సహకరిస్తామని మేం చెబుతుంటే, అధికారపక్షం ఎక్కడికెక్కడికో వెళ్లిపోతోంది. మేం స్పెషల్ కేటగిరి స్టేటస్ అంటేనే అధికార పక్షానికి ఉలికిపాటు ఎందుకు?

…

ఇవన్నీ చూస్తుంటే కర్నూలులో జరిగిన విషయం గుర్తుకొస్తోంది. కర్నూలులో తురుమ్‌ఖాన్ అనే పహిల్వాన్ ఒకాయన ఉండేవారు. ఈ తురుమ్‌ఖాన్ ఒకసారి ప్రజలవద్దకు వెళ్లి నాకు సరిపడా పోషకాహారం లేనందున నేను కొద్దిగా బలహీనంగా ఉన్నాను, అందరూ కలిసి నాకు పోషకాహారాలు అందించినట్లైతే కొండారెడ్డి బురుజును మోయగలుగుతానని అంటే అక్కడ వాసుల్లో కొంతమంది వచ్చి అదెలా వీలౌతుందంటే, ఎందుకు వీలుకాదు, మనవాడు కదా మనవాడికి మనం సహకరించుకుంటే మనం గొప్పగా, గర్వంగా చెప్పుకోవచ్చని మరికొందరు అన్నారంట. అటు తరువాత వారందరూ ఒక సంవత్సరంపాటు ఆ తురుంఖాన్‌కు మాంసం, కోడిగుడ్లు, చికెన్, మా కర్నూలు వెనుకబడిన ప్రాంతం కాబట్టి రొట్టెలు వంటి పోషకాహారం తినిపించారు. సంవత్సరం తరువాత చివరకు కొండారెడ్డి బురుజు మోసే రోజు వచ్చిందంట ఆరోజున కొండారెడ్డి బురుజు మోసేందుకు తురుంఖాన్ తొడగొట్టి, గట్టిగా గర్జించిన తరువాత తీరా కొండారెడ్డి బురుజు మోసేందుకు ఒంగి, కొండారెడ్డి బురుజును తీసుకొచ్చి నా బుజాలపై పెట్టండి నేను మోస్తాను అన్నాడట.

(ఈ దశలో ప్రతిపక్ష పార్టీ సభ్యులచే చప్పట్లు )

అక్కడ ప్రజలతో తురుమ్‌ఖాన్ నేను ఇప్పటికీ చెబుతున్నాను కొండారెడ్డి బురుజు తెచ్చి నాపై ఉంచండి నేను మోస్తాను అని అన్నాడట. అలాగే, మీరు విడిపోయిన ఈ రాష్ట్రాన్ని ఎంత చక్కగా కాపాడతారు అంటే.. ఢిల్లీ ఫండ్స్ ఇవ్వలేదు, ఢిల్లీ ఫండ్స్ ఇవ్వలేదు అంటే ఢిల్లీ నుండి ఫండ్స్ అంత సులువుగా వచ్చేటట్లైతే అందరూ చేయరా ఈపని.

అధ్యక్షా, నాకు అర్థంగాక అడుగుతున్నాను. ఇకపోతే గత సంవత్సరపు రాష్ట్ర బడ్జెట్ వివరాలలోకి వెలితే, గత సంవత్సరం Appropriation Bill పై మనం చర్చించలేదు. క్షుణ్ణంగా వివరిస్తాను, briefly, revised estimation ప్రకారం 2013-14లో actualగా మనకున్న CAG reports ప్రకారం చూసుకున్నట్లైతే రూ.93,305కోట్లు. అన్ని రకాలుగా 15.54 శాతం మనకు increase కనపడుతోంది. అదీకూడా PRC ఇచ్చినందుకు. లేకుంటే 10-11శాతమే రావాలి. ఆ ప్రకారం లెక్కేస్తే మనకు రూ.1,07000కోట్లు రావాలి. అందులో మనకు రాష్ట్రవిభజన జరిగింది కాబట్టి మన రాష్ట్రం వాటగా 58 శాతం ప్రకారం చూసుకున్నట్లైత్లే రూ.62,500 కోట్లు actualగా మనకు రావాలి. కాకపోతే surprising గా మనం ఎంత చూపించామంటే రూ.85100కోట్లు (non plan expenditure) చూపించాం. దాదాపు రూ.25,000కోట్లు తేడా కనిపిస్తోంది. బడ్జెట్ ఎంతైనా పెట్టుకోవచ్చు. వాస్తవానికి మన రెవెన్యూ ఎంత, ఎంత పర్మిట్ చేస్తుంది, అనేది చూసుకుంటే, realistic గా ఉంటే బాగుంటుంది. అలాకాకుండా పబ్లిక్ అందరికీ ఏవేవో అపోహలు కల్పించరాదు. మనం ఏదైతే చేయగలుగుతామో అదే చేయాలి. అందుకు సమాధానం ఏమి వస్తుందంటే, మనకు గ్రాంట్ ఇన్ ఎయిడ్ వస్తుందంటున్నారు. గ్రాంట్ ఇన్ ఎయిడ్ అనేది అంతకు మునుపటి సంవత్సరం చూసినట్లైతే మనకు

రూ.7,700కోట్లు వచ్చింది. ఒకవేళ ఆ గ్రాంట్ ఇన్ ఎయిడ్‌లో అన్ని రకాలుగా అదనపు రాబడులు చూసినట్లైతే, రూ.9వేల కోట్ల పైచిలుకు వచ్చేందుకు అవకాశం ఉంది. అసలు రూ.20,000 కోట్లు ఎక్కడనుంచి వచ్చిందని చూస్తే అందుకు వివరణ లేదు. రూ.20,000కోట్ల తేడా 1,10,000మీద ఇంత తేడా వస్తుందంటే ఎంత ఫిగర్స్ manipulation అనేది మనం గమనించాలి. అదేవిధంగా టోటల్ బడ్జెట్ చూసినట్లైతే దగ్గర దగ్గర రూ.1,12,000 కోట్లు కనపడుతోంది. అందులో నాన్‌ప్లాన్ రూ.85,000కోట్లు, ప్లాన్ రూ.26,000కోట్లు. ఆ ప్రకారం చూసినట్లైతే రెవెన్యూ డెఫిసిట్ రూ.6,000కోట్లు, ఫిస్కల్ డెఫిసిట్ రూ.12,000కోట్లు కనిపిస్తోంది. అక్కడ కూడా రూ.14,500కోట్లు గ్రాంట్ ఇన్ ఎయిడ్ అంటున్నారు. రూ.14,500కోట్లు వస్తున్నట్లు సెంట్రల్ గవర్నమెంట్ ఏమైనా కమిట్‌మెంట్ ఇచ్చిందా? లేదా మనకేమైన తెలియపరచిందా? ఏరకమైన ఇండికేషనూ లేదు.

ఏమీ లేకుండా, రాకుండా రెవెన్యూ డెఫిసిట్ ఎంతకు వచ్చిందంటే రూ.25,000 కోట్లు పైచిలుకుకు గాను, ఫిస్కల్ డెఫిసిట్ రూ.35,000పై చిలుకు చేరుతుంది. ఎఫ్ఆర్‌బిఎం యాక్ట్ ప్రకారం కొంత శాతం రెవిన్యూ డెఫిసిట్, కొంత శాతం ఫిస్కల్ డెఫిసిట్ ఉంటుంది. అంటే దాదాపు ఈ రూ.20-25వేలకోట్లు how are we going to bridge this gap? ఎవరు ఇవ్వబోతున్నారు? అప్పులు ఎవరు ఇవ్వబోతున్నారు? అప్పు ఇచ్చినప్పటికీ తిరిగి ఆ అప్పు చెల్లించే పద్ధతేమిటి అనేది జాగ్రత్తగా చూసుకోవాలి కదా!

అధ్యక్షా, ప్రతిపక్ష పార్టీ నుండి మా మనవి ఏమంటే, బడ్జెట్‌లో మీరు సూచించే అంకెలు realistic గా ఉంచండి. కంటికి కనిపించే లక్ష కోట్లు కన్నా కూడా ఆమొత్తం implementable అవునా కాదా చూసుకోవాల్సిందిగా కోరుతున్నాం. అదేవిధంగా లయబిలిటీస్ 1991లో మనకు outstanding Debts to the percentage of GSDP 21% వుండగా అది 2004 వ సంవత్సరానికి 32శాతంగా ఉంది. అంటే 1991 నుండి 2004 వరకు అధికారంలో వున్న అప్పటి ప్రభుత్వాలు మనకు ఆ 14సంవత్సరాల కాలానికి అప్పును 12 నుండి 14శాతం వరకు పెంచగలిగాయి. 2004 నుండి 20014 వరకు 22శాతానికి తీసుకువచ్చాయి. Successive Government మనకు మళ్లీ 10 సంవత్సరాలు కాలానికి 10శాతానికి తగ్గించింది. మనం జాగ్రత్తగా చూసినట్లైతే 2004లో ప్రభుత్వం ఏర్పాటు చేసే వారికి ఆస్తిగా ఏమి వచ్చిందంటే 21శాతం నుండి 32శాతానికి పెరిగిన అప్పు వచ్చింది. 2014వ సంవత్సరంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే వారికి ఏమి వచ్చిందంటే, అందులో 10శాతం తగ్గించి ఇచ్చారన్న విషయాన్ని మనం గమనించుకోవాలి. When translated into figures, మనకు 2004వ సంపత్సరంలో రూ.21,000కోట్ల రెవెన్యూ డెఫిసిట్ ఉండగా, ఇక్కడకొచ్చేసరికి అనగా 2014వ సంవత్సరంలో రూ.11,000కోట్ల రెవెన్యూ సర్‌ప్లస్ వచ్చిందని కూడా తమరి ద్వారా తెలియపరచుకుంటున్నాను. నేను చెబుతున్నవన్నీ కూడా పేపర్ క్లిపింగ్స్ కాదు, ఆర్‌బిఐ డాక్యుమెంట్స్. Flagship Programmes of the Government.

(ఈ దశలో ప్రభుత్వ చీఫ్ విప్ శ్రీ కాలువ శ్రీనివాసులు తమ స్థానం నుండి లేచి మాట్లాడేందుకు మైకు ఇవ్వాల్సిందిగా గౌరవ సభాపతిని కోరారు. )

శ్రీ కాలువ శ్రీనివాసులు (రాయదుర్గం): అధ్యక్షా, రాజేంద్రనాథ్‌రెడ్డిగారు వారి ఎకానమిస్టో లేదా సాక్షి పేపర్ వారు ఇచ్చిన లెక్కలో అద్భుతంగా చెబుతున్నారు. మేము వారిని అడిగేది ఒక్కటే 2004వ సంవత్సరంలో ప్రభుత్వం నారాచంద్రబాబునాయుడు గారి చేతులమీద నుండి కాంగ్రెస్ హస్తగతమైనప్పుడు అప్పులెంత ఉన్నాయి, గత పది సంవత్సరాల కాలంలో కాంగ్రెస్ పార్టీ ఎంత అప్పులు చేసింది, ఎంత ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసింది, 86 వేల ఎకరాల రైతుల భూముల్ని ఎస్ఈజడ్‌ల పేరుతో ఎలా కట్టబెట్టింది, ఆ పది సంవత్సరాల కాలంలో జరిగిన ప్రజల సొమ్ము దోపిడీ గురించి కూడా ఆయన చెబితే బాగుంటుంది. 2004వ సంవత్సరంలో మీకు అప్పులతో ప్రభుత్వాన్ని అప్పగిస్తే, 2014వ సంవత్సరం నాటికి బ్రహ్మాండంగా ప్రభుత్వాన్ని అప్పగించామన్నట్లు చెబుతున్నారు.

శ్రీ బి.రాజేంద్రనాథ్‌రెడ్డి (డోన్): అధ్యక్షా, రాష్ట్రం అంతా గమనిస్తున్నారు, నేను విషయాలపై మాట్లాడితే గర్వం అంటారు. ఇంగ్లీష్ మాట్లాడితేనేమో మీకేనా ఇంగ్లీష్ వచ్చేది అంటారు, ఇది ఏ విధంగా ఉందంటే నిన్న సాయంత్రం బయట గమనించిన వారిలో ఒకరు చెప్పారు. వారు చెప్పిన విధానాన్ని చూడండి అధ్యక్షా, అసమర్థులను క్షమిస్తారట, అమాయకులను భరిస్తారట, కాకపోతే అహంకారాన్ని ఎవరూ సహించరట. ఈరోజు అది కనిపిస్తోంది.

(ఈదశలో ప్రతిపక్ష సభ్యులచే చప్పట్లు )

Flagship Programmes విషయానికొచ్చేసరికి నాకు ఒకటి గుర్తుకొస్తుంది రైతుల రుణమాఫీ, డ్వాక్రామహిళల రుణాల మాఫీ, చేనేత కార్మికుల రుణాల మాఫీ, గుడిసెలు లేని ఆంధ్రప్రదేశ్, 9గంటల వ్యవసాయ విద్యుత్. ఇవి చూస్తే, నిజంగా ఇంప్లిమెంటేషన్‌కు వచ్చేసరికి నాకొక విషయం గుర్తుకొస్తోంది. ఒక కవి ఉన్నాడట. ఆ కవి రాజు దగ్గరకు వెళ్లి..

...

(అధికార పార్టీ సభ్యుల నుండి అభ్యంతరం)

వినండి. వినండి. నేను ఫిగర్స్ గురించి చెబుతున్నాను. పార్లమెంటరీ డెమొక్రసీలో ఎవరినీ కించపరచటం లేదు. కాకపోతే కథ రూపంలో చెబితే అందరికీ అర్థమవుతుందనే ఉద్దేశంతోనే చెబుతున్నాను. ఎవరినీ కించపరచటం లేదు. కొంచెం వినే ఓపిక కూడా ఉండాలి. నిన్న గౌరవ సభ్యులు శ్రీ తెనాలి శ్రావణ్‌కుమార్ ఎన్నో కథలు చెప్పారు. మేం కూడా ఓపిగ్గా విన్నాము.

ఒక కవి ఉన్నాడట. ఆ కవి రాజు దగ్గరకు వెళ్లి, కవిత్వం చెప్పే కొద్దీ ఆ రాజు సంతోష పడ్డాడట. సంతోషపడ్డ తర్వాత ఆ కవి రాజుని కొంచెం పొగిడాడట. రాజు సంతోషపడి వెంటనే ఆ కవికి బంగారు నాణేలు ఇవ్వండీ అన్నాడట. ఆ తర్వాత మళ్లీ ఇంకా కొద్దిగా పొగిడితే వజ్రాలు ఇవ్వండీ అన్నాడట. మళ్లీ ఇంకొంచెం పొగిడితే వైఢూర్యాలు ఇవ్వండీ అని, మళ్లీ ఇంకొంచెం పొగిడితే మణులు, మాణిక్యాలు, జమీను, జాగీర్లు అన్నీ ఇవ్వండీ అన్నాడట. ఇవన్నీ అన్న తర్వాత పాపం కవి ఇంటికి వెళ్లాడట. ఆ కవి సంతోషంతో భార్యతో ఇలా అన్నాడట. మనకు ఇక మంచికాలం వచ్చింది. హాయిగా మనం, మన పిల్లలు బతకొచ్చు అని. నేను చెప్పిన కవిత్వానికి రాజు మెచ్చి, సంతోషపడి మనకు బంగారు నాణేలు, వజ్రాలు, వైఢూర్యాలు మణులు, మాణిక్యాలు, భూమి, జమీను, జాగీరు అన్నీ ఇవ్వమని చెప్పిన తర్వాత రెండు రోజులు, మూడు రోజులు అయ్యింది రాజు చెప్పినవేమీ రాలేదట. చివరికి వారం రోజుల తర్వాత కవి తెలివిగలవాడు కాబట్టి రాజు వద్దకు వెళ్లి అయ్యా మీరు ఇవ్వలేదు అని అనకుండా మీరైతే చెప్పారు కానీ మీ కిందివాళ్లు మరిచిపోయినట్టున్నారు అని రాజుతో అన్నాడట. అప్పుడు రాజావారు కవితో ఇలా అన్నారట అయ్యా కవీ నువ్వు నా గురించి పొగిడావు నేను సంతోషపడ్డాను. నేను ఇవన్నీ ఇస్తానని నువ్వూ సంతోష పడ్డావు ఇక ఇద్దరం సంతోష పడ్డాం. కానీ ఈ ఇచ్చుకోవడం పుచ్చుకోవడం ఎక్కడినుంచి వచ్చాయి అని రాజు అన్నాడట. (ప్రతిపక్ష సభ్యులు చప్పట్లు) ఇప్పుడు ఇక్కడ ప్రభుత్వం వాళ్లు ఏమంటున్నారంటే ఆరోజు హామీలను మేము ఇచ్చాం ప్రజలు సంతోష పడ్డారు, ప్రజలు ఓట్లు వేశారు మేము సంతోష పడ్డాం మరి సరిపోయింది కదా అని అంటున్నారు. ప్రతిపక్షం వాళ్లు ఊరికే చెప్పిన మాటనే చెప్పి చెయ్యలేదు చెయ్యలేదు అంటూ మావెంట ఎందుకు పడుతున్నారని అధికారపక్షం వాళ్లు బాధపడుతున్నారు. మరి ఇది ఎలా అని ఒకసారి గుర్తు చేసుకుంటే...ఇది చాలా ముఖ్యమైన విషయం. Flagship Programme:

(1) **రుణమాఫీ:** రుణమాఫీ ఎలా అయిపోయింది అంటే ఊరికే నిద్రలో ఎవరిని అడిగినా టకటక ఫిగర్స్ చెప్పేస్తారు. ఏమని అంటే 1.5 కోట్లు అకౌంట్లు అని, అక్కడ నుంచి 22 లక్షల అకౌంట్లు తగ్గింపు, తర్వాత 62 లక్షల అకౌంట్లు తగ్గింపు, అక్కడ్నుంచి 42 లక్షల అకౌంట్లు తగ్గింపు మొత్తం 20 లక్షల అకౌంట్లు చిన్న పిలలు లేచి 1వ ఎక్కం, 2వ ఎక్కం, 3వ ఎక్కం చెప్పినట్టు 3x1=3, 3x2=6 అన్నట్లు అంత పర్‌ఫెక్ట్ అయిపోయారు. ఆ పర్‌ఫెక్ట్ ప్రకారం చూసినా కూడా మనం యాక్చువల్‌గా అమలు చేస్తే 82 లక్షలు కావల్సింది. సరే, ఎన్నో కారణాల వల్ల అదనీ, ఇదనీ, పాసు పుస్తకాలు అనీ, డబుల్ త్రిబుల్ ఎంట్రీలనీ రకరకాలుగా తగ్గించి, చివరకు రూ.15,000కోట్లు ఇస్తే బాగుంటుందని ఆలోచనకి వచ్చి, ఈరోజు రూ.3,000 కోట్లు కేటాయించి, రుణమాఫీ చేసేశామని అంటున్నారంటే, అసలు ప్రజలు ఎంత సంబర పడుతున్నారో, ప్రజలు ఎంత సంతోషపడుతున్నారో!

**(2) డ్వాక్రా రుణాలుః** డ్వాక్రా రుణాల విషయానికొస్తే, నిన్న వీటికి సంబంధించిన వివరాలన్నీ ఇవ్వడం జరిగింది.

(గౌరవ మంత్రిగారు శ్రీ ప్రత్తిపాటి పుల్లారావుగారు మైకు ఇవ్వమని గౌరవ సభాపతిని కోరారు)

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు (చిలకలూరిపేట)ః గౌరవ సభ్యులు రాజేంద్రనాథ్‌రెడ్డిగారు బ్రహ్మాండంగా కథలు వినిపిస్తున్నారు. పిట్ట కథలు, కర్నూలు కథలు, ఈ రాష్ట్రంలో ఎన్ని కథలున్నాయో అన్ని కథలూ బ్రహ్మాండంగా వినిపించారు. అమాయకుల్ని ఏవిధంగా క్షమిస్తారో చెప్పారు, అదేవిధంగా అహంకారానికి ప్రజలు ఏవిధంగా ట్రీట్‌మెంట్ ఇస్తారో ఇంతకుముందు గౌరవ సభ్యులు చెప్పారు. కానీ అవినీతిపరులకు ఏవిధంగా ట్రీట్‌మెంట్ ఇస్తారనేది చెప్పలేదు. ఆ ఒక్కటి చెప్తే ఈ రాష్ట్రంలో ఉన్న ఐదు కోట్ల ప్రజలూ సంతోషిస్తారు. రాజేంద్రనాథ్‌రెడ్డిగారు ఈ పిట్ట కథలు చెప్పే బదులు, ఈ అవినీతిపరులను రాష్ట్ర ప్రజలు ఏవిధంగా చిత్రీకరిస్తారో, ఏవిధంగా ప్రశ్నిస్తారో ముందు రాజేంద్రనాథ్‌రెడ్డిగారు దానికి సమాధానం చెప్పాలి.

రెండవదేమంటే రైతు రుణమాఫీ గురించి మాట్లాడుతున్నారు. ప్రభుత్వం రూ.4,660 కోట్లను రైతుల ఖాతాలలో జమ చేయడం జరిగింది. రైతుల అకౌంట్లలో జమచేసిన డబ్బులు ప్రతిపక్ష సభ్యులకు కనపడవు. గత బడ్జెట్ సమావేశాలలోనే గౌరవ ముఖ్యమంత్రిగారు చాలా స్పష్టంగా చెప్పారు. మీకు ఎక్కడైనా డౌటు ఉంటే, కేస్ స్టడీలు ఎన్ని కావాలంటే అన్ని పంపించండి. గంట లోపల సమాధానం చెబుతామని ప్రభుత్వం స్పష్టంగా చెప్పింది. ఈరోజు వరకు 40,50,000 మంది రైతుల ఖాతాలలో డబ్బులు డిపాజిట్ చేశాం. అది మీకు కనపడటం లేదు. ఎందుకు కనపడటం లేదంటే, మీకు ఎంతసేపటికీ ఆ సాక్షి పత్రికలోనో, సాక్షి టీవీలోనో అవాస్తవాలను ప్రచురించడమే ఏకైక లక్ష్యం. ఈరోజు రూ.4,660 కోట్లను ప్రభుత్వం రైతు ఖాతాలలో జమ చేయడం జరిగింది. మీరు ఇవాళ ఏ ఖాతాని తీసుకొచ్చినా, మేం వేసినవన్నీ మీకు పంపిస్తాం, మీరూ చూడండి. మీకు అవి కనపడటం లేదు. అవినీతిపరులను ఏవిధంగా ప్రశ్నిస్తారో దానికి సమాధానం రాజేంద్రనాథ్‌రెడ్డిగారు చెబితే దానికి మేం హర్షిస్తాం.

శ్రీ బి. రాజేంద్రనాథ్ రెడ్డి (డోన్)ః అధ్యక్షా, కాకిని చూపించి, ఇది తెల్లగా ఉంది, తెల్లగా ఉందంటే దీని గురించి ఏమి మాట్లాడతాము? ఏం మాట్లాడలేం. ఎందుకంటే ఎన్ని అప్పులు ఇచ్చారూ, ఎన్ని అప్పులు దిద్దారూ అనేది బయట రైతులకు తెలుసు, బ్యాంకులకు తెలుసు. రూ.50,000 లోపు ఉన్న రుణాలు పూర్తిగా మాఫీ చేస్తామని చెప్పి ఇప్పటివరకు రూ.50,000ల లోపు ఉన్నవాళ్లకి ఎంతమందికి ఇచ్చారనేదీ తెలుసు. అంత ఎందుకు? ఇన్ని లక్షల అకౌంట్లు అని అంటున్నారు గానీ, ఇంతవరకు ఖచ్చితంగా బ్యాంకులో ఎన్ని డబ్బులు డిపాజిట్ చేశామన్నది ఒకసారి చెప్పమనండి. మరి అవిలేదు గానీ ఏవో చెబుతారు.

అధ్యక్షా, నిన్న కూడా చెప్పడం జరిగింది. డ్వాక్రా రుణాలు రూ.14,200 కోట్లు ఉంటే దాంట్లో వెయ్యి కోట్లు మాత్రమే రెన్యువల్ అయ్యాయి. రూ.2,000 కోట్లు కొత్తగా వచ్చాయి. అవన్నీ వాస్తవంగా అపరాధవడ్డీతో లెక్కిస్తే దాదాపు రూ.2,500 కోట్లు కేవలం వడ్డీనే అవుతుంది. బ్యాంకు రుణాలు, డ్వాక్రా రుణాలు ఇవన్నీ కూడా కట్టొద్దు, పెట్టొద్దు అని ఎవరూ చెప్పరు. కడితే మంచిదే. కాకపోతే ఏమౌతుందంటే, ఈ కన్ఫ్యూజన్ వల్ల పాపం రైతుల ఖాతాలు, డ్వాక్రా మహిళల ఖాతాలు ఖాళీ ఖాతాలు అవుతున్నాయి. వాళ్లు ఎంత ఇబ్బందిపడుతున్నారు. ఎందుకంటే సిస్టమ్‌ను డిస్ట్రబ్ చేసినట్లే. చేసేది నిజంగా చేస్తే సంతోషం. రాష్ట్ర ప్రయోజనలే మనకందరకూ కావాలి. మంచి పని చేసిన వాళ్లని ఎవరన్నా వద్దంటారా? ఖచ్చితంగా మేమూ ఒప్పుకుంటాం.

**పెన్షన్స్:** అదేవిధంగా పెన్షన్స్‌కి సంబంధించి, వయసు పరిమితిని పెట్టారు. పెన్షన్ స్కీమ్ బాగా అమలవుతోంది. చాలా సంతోషం. మొన్న రిపోర్టులు కూడా చూశాము. కాకపోతే ఎన్నికల మేనిఫెస్టోలో చూసినట్లయితే దాంట్లో చాలా క్లియర్‌గా 60 సంవత్సరాలు నిండిన వాళ్లకి పెన్షను ఇస్తామని ఉంది. మరి ఈరోజు 65 సంవత్సరాలకు ఒక సంవత్సరం తక్కువ ఉన్నా కూడా పెన్షన్ ఎందుకు ఇవ్వటం లేదని ప్రశ్నిస్తున్నాను. ఎందుకంటే ఎన్నికల మేనిఫెస్టో ప్రకారం ఇచ్చిన మాట కాబట్టి, దాని ప్రకారం 60 సంవత్సరాలు నిండిన వాళ్లకి కూడా పెన్షన్ ఇస్తే బాగుంటుంది.

**బాబు వచ్చె – జాబు వచ్చె:** చివరగా బాబు వచ్చె – జాబు వచ్చె. ఇది చూడటానికి, వినటానికి చాలా నీటుగా, సిస్టమేటిక్‌గా ఉంది. కాకపోతే ఇప్పటివరకూ దాని శబ్దమే లేదు. బాబు వచ్చి సంవత్సరం అవుతుంది. కానీ జాబుల సంగతి ఎక్కడా కూడా కనిపించటం లేదు. ఈరోజు దీనిమీద మనం మాట నిలబెట్టుకోవాలంటే దాదాపు 1కోటి 75 లక్షల ఇండ్లు ఉన్నాయి. వీళ్లకి రూ.2,000 వేల చొప్పున నిరుద్యోగ భృతిని ఎన్నికల మేనిఫెస్టో ప్రకారం ఇవ్వాల్సిన అవసరం ఉంది. ఇవన్నీ కూడా ఎన్నికల మేనిఫెస్టోలో ఉన్నవే.

చివరిగా గవర్నరుగారి అడ్రెస్‌లో లోకల్ బాడీస్ గురించి ఉంది. లోకల్ బాడీస్‌లో జన్మభూమి ప్రోగ్రాం అని ఉంది. నాకు తెలియక అడుగుతాను. ఇప్పుడు భారతదేశమంతటా కూడా ఒక పద్ధతి ప్రకారం పార్లమెంటు, అసెంబ్లీ, లోకల్‌బాడీ, జిల్లా పరిషత్, మండల ప్రజా పరిషత్, సర్పంచ్‌లు, టూ టైర్, త్రీ టైర్ రకరకాలుగా రాజ్యాంగంలోని నిబంధనల ప్రకారం చక్కగా జరుగుతుంది. ఎక్కడా కానీ, మనకు నిజంగా లోకల్‌బాడీస్‌లో constitutionally elected people ఎవరికైనా కానీ ఈరోజు ఏమైనా హక్కులు కనపడుతున్నాయా? ప్రతీదానికి parallel administration. Parallel administration కూడా ఎలా ఉందంటే, ఏ ఒక్కదాంట్లో చూసినా జన్మభూమి ఒక కమిటీ. అంటే పక్కునుండే సర్పంచ్, మండల ప్రెసిడెంట్ నేనేమి చేయాలా అని ఈ జన్మభూమి కమిటీలను చూస్తుంటారు.

ఇవి కాకుండా ఇంకో కొత్త ఫ్యాషన్‌ను దత్తత తీసుకోవడం. ఇప్పుడు ఇది లేటెస్ట్. మొన్నటివరకూ స్మార్ట్ సిటీస్ అని ఉండేది. ఇప్పుడు ఈ నెల లేటెస్ట్ కాలెండర్‌లో దత్తత తీసుకోవడం. మనం ఊరికి వెళ్తే ఎవరిని దత్తత తీసుకోవాలి? ఎన్ని ఊళ్లను దత్తత తీసుకోవాలి, ఎక్కడికి వెళ్లి దత్తత తీసుకోవాలి, పోనీ దత్తతే తీసుకుందాం అనుకుందాం. ఇన్సెంటివ్ ఏం ఇస్తారు? అధికారులు దత్తత తీసుకున్నారు, రాజకీయనాయకులు దత్తత తీసుకున్నారు, నేను మా కలెక్టరిగారిని ఒకసారి అడిగాను. బాగానే ఉంది, ఒకరిని కాకపోతే ఇద్దరిని దత్తత తీసుకుంటాములే కాకపోతే దానికి మీరు ఏం ఇస్తారూ అని అడిగితే, చివరికి సారాంశమంతా అర్థమయింది. అది ఏంటంటే ఎన్ఆర్ఐజిఎస్‌లో పనులొస్తాయని చెప్పారు. సహజంగా వచ్చే పనులనే మళ్లీ మనకు డైవర్ట్ చేస్తారంట. మనం existing system of Local Body Governance ను ఇంత డిస్టబ్ చేసి సాధించేది ఏమిటి అని అడుగుతున్నాను.

ఇది కాకుండా మళ్లీ కొత్తగా వచ్చేది మిషన్స్. Six Missions to take the State forward. ఇప్పుడు బాగానే ఉంది. మనకు ఉత్సాహం. మన రాష్ట్రాన్ని బాగుపర్చాలని, అంతా బాగుంది. ఈ మిషన్స్ అన్నీ కూడా ఏదో ఒక రూపంలో, ఏదో ఒక మినిస్ట్రీ లో కవరు కావడం లేదా? Social Empowerment Mission - వెల్ఫేర్ మినిస్ట్రీ ఉంది కదా. దానికొక మంత్రి, సిస్టం, స్టాఫ్, డిపార్ట్‌మెంట్ అన్నీ ఉన్నాయి. ప్రతీ ఒక్కటీ మిషన్. ఈ మిషన్ యాక్చువల్‌గా Mission Mode ఇది ఒక కొత్త మోడ్.

ఈ మిషన్ మోడ్ అంటే నాకు అర్థమైందేమంటే, మిషన్ అని ఒక దానిని పెట్టి, సి.ఎస్.ఎస్.(సెంట్రల్లీ స్పాన్సర్డ్ స్కీమ్స్)లు, అంటే గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఇచ్చే స్కీమ్‌లు అన్నీ కూడా మన మిషన్ ద్వారా చేపట్టి, ఇది మనమే చేస్తున్నామని రాష్ట్ర ప్రజలకు చెప్పుకోవడానికి మాత్రమే తప్ప, నాకైతే ఈ మిషన్ గురించి వేరే ఏవిధంగానూ అర్థం కావడంలేదు.

అధ్యక్షా, **ఇక అడ్మినిస్ట్రేషన్ గురించి.** అడ్మినిస్ట్రేషన్ ఎంత చక్కగా జరుగుతోందంటే మీడియా రిపోర్ట్స్ అన్నిట్లో కూడా ఒక్క ముఖ్యమంత్రి గారే పనిచేస్తున్నారనీ, అసలు మంత్రివర్గం ఏపనీ చేయడంలేదనీ, అసలు బ్యూరోక్రాట్స్ ఏమీ పనిచేయడంలేదనీ, అసలు ఎమ్మెల్యేలే అనవసరమని. ఇక క్రింద స్టాఫ్ పరిస్థితి చూస్తే, వాళ్ళు అద్దం ముందు నిలబడి మేమెవరం? మా బాధ్యత ఏమిటి? అని ప్రశ్నించుకునే స్థాయికి వచ్చింది.

అధ్యక్షా, **వీడియో కాన్ఫరెన్స్ గురించి.** ఇక్కడున్న 175 మంది ఎమ్మెల్యేలలో, దాదాపు 174 మందికి ఈ వీడియో కాన్ఫరెన్సు గురించి తెలుసు. ఏ అధికారికి ఫోన్ చేసినా 'ఐ యామ్ ఇన్ వీడియో కాన్ఫరెన్స్' అని మెస్సేజ్ వస్తుంది. ఆ మెసేజ్‌ల పరిస్థితి ఏ స్థాయికి వచ్చిందంటే,

సహజంగా నోకియా, సామ్‌సంగ్ ఫోన్లలో టెంప్లేట్స్ అని ఉంటాయి, 'ఐ యామ్ బిజీ, ఐ విల్ కాల్ లేటర్ ' , 'సారీ, ఐ విల్ కాల్ లేటర్' వంటి టెంప్లేట్స్‌లాగా, నేను ఆ కంపెనీ వాళ్ళని రిక్వెస్ట్ చేద్దామనుకుంటున్నాను 'మా రాష్ట్రంలో అమ్మే ఫోన్లలో ఇకమీదట 'ఐ యామ్ ఇన్ వీడియో కాన్ఫరెన్స్' అనే టెంప్లేట్ కూడా పెట్టమని. ఇది అందరికీ.. ఆఖరికి అధికారపక్షం వాళ్ళు కూడా బాధ పడుతున్నారు.

మన దగ్గర ఫండ్స్ ఎంత ఉన్నాయి, ఆ ఫండ్స్‌ను మనం ఎంత డిస్ట్రిబ్యూట్ చేస్తున్నామని చూస్తే, ఫండ్స్ లేవు. పోనీ ఆ వీడియో కాన్ఫరెన్స్‌లో యాక్చ్యువల్‌గా ఏమి జరుగుతోందంటే ప్లాన్, మైక్రోప్లాన్, సబ్‌ప్లాన్ లాస్ట్‌కు ఏ స్థాయికి వచ్చిందంటే అధ్యక్షా, మండల స్థాయిలో, ఫీల్డ్ స్థాయిలో ఉండే ఎంప్లాయిస్ అందరూ కూడా పాపం అటు ఫీల్డ్‌కూ పోలేకున్నారు, ఇటు వాళ్ళ ఇంటికీ పోలేకున్నారు. వాళ్ళు కేవలం పరిమితం–టు–వీడియోకాన్ఫరెన్స్. ఎందుకంటే ఆ వీడియో కాన్ఫరెన్స్ ఎప్పుడు స్టార్ట్ అవుతుందో తెలీదు. ఒంటి గంటకు స్టార్ట్ కావలసిన వీడియో కాన్ఫరెన్స్, మూడు గంటలకు స్టార్ట్ కావచ్చు. ఈ వీడియో కాన్ఫరెన్స్ ఏ స్థాయికి వచ్చిందంటే ఒకసారి, ఎంప్లాయిస్ నా దగ్గరికి రిప్రజెంట్ చేయడానికి వస్తే వాళ్ళని ఏమయ్యా ఎప్పుడూ దొరకరు మీరు అని అడిగితే 'సార్, ఇది హైటెక్ ప్రభుత్వం. ఎట్లైనా కూడా హైటెక్ అడ్మినిస్ట్రేషనే ఉంటుంది. ఈ వీడియో కాన్ఫరెన్స్ సౌలభ్యాన్ని, మాకు కూడా అంటే మా ఇంటికీ, మాకూ, మా ఆఫీసుకీ కూడా కల్పిస్తే, అట్లైనా కనీసం మా కుటుంబ సభ్యులతో మాట్లాడుకునేందుకు మాకు అవకాశం దొరుకుతుంది' అని ఒక ఎంప్లాయ్ నాతో చెప్పిన మాటలు అధ్యక్షా, ఇవి. 'అయ్యా, నేను ఒక్కడినే కాదు, అందరూ కూడా పనిచేస్తున్నారు, మంత్రివర్గం అంతా పనిచేస్తోంది, ఎమ్మెల్యేలు పనిచేస్తున్నారు, బ్యూరోక్రాట్స్ పని చేస్తున్నారు, ప్రతీ ఒక్కరూ పని చేస్తునారు' అని ఒక్కసారి మన గౌరవ ముఖ్యమంత్రి గారు ఒక్క స్టేట్‌మెంట్ ఇస్తే, వాళ్ళలో ఒక కాన్ఫిడెన్స్ డెవలప్ అవుతుంది.

ముఖ్యమంత్రిగారి ట్రావెల్ కూడా ఎంత ఫాస్ట్‌గా ఉందంటే, అధ్యక్షా, సోషల్ ఎంపవర్ మెంట్‌కు సంబంధించిన ప్రోగ్రామ్, ఒక్కరోజు ప్రోగ్రామ్ ఆఫ్టర్ నూన్– అరైవల్ టు కర్నూలు– గంట మీటింగ్ – డిపార్చర్ టు అనంతపూర్; ఆఫ్టర్ నూన్– అరైవల్ టు అనంతపూర్ – గంట మీటింగ్ – డిపార్చర్ టు కడప; ఈవినింగ్ – అరైవల్ టు కడప – డిపార్చర్ టు తిరుపతి; తిరుపతి – ఒక గంట ప్రోగ్రాం – ప్రైవేట్ ప్లెయిన్, స్పెషల్ ఫ్లైట్ – హైదరాబాద్. అధ్యక్షా, నాకు తెలీయక అడుగుతాను అర్ధ రోజు లోపల రాయలసీమనంతా కవర్ చేయాల్సి నంత ఎమర్జెన్సీ ఏముందసలు? దానికి బదులు, హాఫ్ డే అనంతపూర్, హాఫ్ డే కడప, హాఫ్ డే కర్నూల్ ఇలా ప్రోగ్రాం పెట్టుకుంటే ఎంత చక్కగా అడ్మినిస్ట్రేషన్ జరుగుతుంది?

(అధికారపక్ష సభ్యులచే అంతరాయం)

అధ్యక్షా, ఇక **అడ్వైజర్స్** గురించి. ఈ అడ్వైజర్స్ బయటకు వచ్చి మీడియాతో మాట్లాడడాన్ని మనం మొట్టమొదటిసారిగా గమనిస్తున్నాం. ఇంతకుముందు టి.హెచ్.చౌదరి గారు, రామకృష్ణారావు గారు, రాఘవేంద్రరావు గారు వట్టి పెద్దమనుషులు మనకు అడ్వైజర్‌లుగా ఉండేవాళ్ళు. వాళ్ళు అడ్వైజెస్ ఇచ్చారు. కానీ, బయటకు వచ్చి మీడియాలో ఇప్పుడున్న అడ్వైజర్ మాదిరి ఎప్పుడూ కూడా 'వాళ్ళకు ఇది తెలీదు, ఆ అపోజిషన్ వాళ్ళకి అది తెలీదు' అన్నది లేదు. Advisors have to confine to the advice to the Government. కానీ, బయటకు వచ్చి మీడియాలో మాట్లాడడమనేది నాకు ఇంతవరకూ అర్థం కాలేదు. ముఖ్యమైన విషయానికొస్తే, సెక్షన్-6 ఆఫ్ ఆంధ్రప్రదేశ్ రీ-ఆర్గనైజేషన్ యాక్ట్ ...

(మానవ వనరుల శాఖామాత్యులు శ్రీ గంటా శ్రీనివాసరావు గారు తమకు మైకు ఇవ్వవలసిందిగా గౌరవ సభాపతిని కోరసాగారు)

(శ్రీ బి. రాజేంద్రనాథ్ రెడ్డి గారి మైకు కట్ చేయబడింది. శ్రీ గంటా శ్రీనివాసరావు గారికి మైకు కనెక్ట్ చేయబడింది)

శ్రీ గంటా శ్రీనివాసరావు (భీమిలి): అధ్యక్షా, ఇంతకు మునుపు గౌరవ మంత్రిగారు చెప్పినట్లు, గౌరవ సభ్యులు శ్రీ రాజేంద్రనాథ్‌రెడ్డి గారు చాలా చక్కగా పిట్టకథలు చెప్తున్నారు. అయితే ఆ కథలతోపాటు కొద్దిగా వాస్తవాలు కూడా మాట్లాడితే బాగుండేది. ప్రతీ ప్రోగ్రామ్‌ను కూడా వక్రీకరించి, మభ్య పెట్టి, మాయమాటలు చెప్పి సభను ప్రక్కదోవ పట్టిస్తూ ఉన్నారు. ముఖ్యంగా 'బాబు వస్తే- జాబు వచ్చే' ని గురించి చెప్పారు. ఇంతవరకు ఒక్క జాబు వచ్చిందా? అని అన్నారు. దీని మీద మానవవనరుల అభివృద్ధి శాఖామాత్యులుగా చెప్తున్నాను. డి.ఎస్.సి. ద్వారా నియామకాల కొరకు 10,319 మంది కొరకు నోటిఫికేషన్ ఇచ్చాము. మే నెలలో నియామకాలు జరుగుతాయి.

(ప్రతిపక్ష సభ్యులచే సభకు అంతరాయం)

ఒక్క నిమిషం. అదేవిధంగా, ఇండస్ట్రీస్‌కీ, వాటికి కావలసిన ఎంప్లాయ్ క్వాలిఫికేషన్‌కీ మధ్య మిస్ మ్యాచింగ్ ఏదైతే ఉందో, దానిని ఫిలప్ చేయడానికి ఫీల్డ్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాంను చేపట్టి, ఎంతో మందికి ఉద్యోగార్హత కల్పించే విధంగా ప్లాన్ చేస్తున్నాం. దాని వివరాలూ ఉన్నాయి. దానితోబాటు సభ్యులు అడ్వైజర్స్ గురించి మాట్లాడారు. ఈ ప్రభుత్వంలోనూ అడ్వైజర్స్ ఉన్నారు. వాళ్ళు ఎప్పుడైనా మాట్లాడితే మీడియాతో మాట్లాడి ఉంటారు. కానీ, గత ప్రభుత్వంలో అడ్వైజర్‌ల లాగా కాదు. సభలోని సభ్యులందకూ తెలుసు, శ్రీ కె.వి.పి. రామచంద్రరావు గారు, వారు సభలో లేరు కాబట్టి, వారి పేరు ప్రస్తావించకూడదు. మరి, అటువంటి అడ్వైజర్లు మాత్రం

ఈ ప్రభుత్వంలో లేరు. ఎవరైనా అడ్వైజర్‌లు ఉన్నారంటే వాళ్ళు ప్రభుత్వానికి సలహా ఇచ్చే వాళ్ళనే తప్ప, అటువంటి అడ్వైజర్‌లను పెట్టే సాహసం ఎవ్వరూ కూడా చేయలేరు. దయచేసి గౌరవ సభ్యులు వాస్తవ విషయాలు మాట్లాడితే బాగుంటుంది.

(భారతీయ జనతా పార్టీ సభ్యులు శ్రీ పెన్మత్స విష్ణుకుమార్ రాజు గారు తమకు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వవలసిందిగా గౌరవ సభాపతిని కోరారు)

మిస్టర్ స్పీకర్ః ఎస్. రాజు గారు.

శ్రీ పెన్మత్స విష్ణుకుమార్ రాజు (విశాఖపట్నం నార్త్)ః అధ్యక్షా, రాజేంద్రనాథ్ రెడ్డి గారు చాలా స్మూత్‌గా మాట్లాడుతూ, మధ్య మధ్యలో ఆయనకు ఆయనే స్పీడ్ బ్రేకర్‌లు వేసుకుంటున్నారు. చంద్రబాబునాయుడు గారు ఒక రోజులో మూడు జిల్లాలు కవర్ చేస్తే, అది మంచిదా? కాదా? వారు చాలా స్పీడ్‌గా పనిచేస్తున్నారు. అయన ఎప్పుడూ రాష్ట్రాభివృద్ధి గురించి స్పీడ్‌గానే పనిచేస్తున్నారు. 33,000ఎకరాలు 60రోజుల్లో ప్రభుత్వం సమీ కరించడమంటే ఆ స్పీడ్‌ను చూసి తట్టుకోలేక రాజేంద్రనాథ్ రెడ్డి గారు సెల్ఫ్ గోల్ చేసుకుంటున్నారు. ఇకనుండి రాజేంద్రనాథ్ రెడ్డి గారు మాట్లాడేప్పుడు సెల్ఫ్ గోల్స్ వేసుకో కుండా, స్పీడ్ బ్రేకర్‌లు వేసుకోకుండా నడపాద్దని నేను కోరుతున్నాను.

(అధికార, ప్రతిపక్ష సభ్యులచే సభకు స్వల్పంగా అంతరాయం)

మిస్టర్ స్పీకర్ః ప్లీజ్..

(ప్రధాన ప్రతిపక్ష నాయకుడు శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారు తమకు మాట్లాడేందుకు అవకాశమివ్వవలసిందిగా గౌరవ సభాపతిని కోరారు)

ఎస్. జగన్మోహన్ రెడ్డి గారూ.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి (పులివెందుల)ః అధ్యక్షా, గౌరవ మంత్రి గారు మాట్లాడుతూ 10,000 ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇచ్చామనీ, మే నెలలో రిక్రూట్‌మెంట్ జరుగుతుందనీ చెప్పారు. చంద్రబాబునాయుడు గారు ముఖ్యమంత్రి అయిన తరువాత, జాబు రావాలంటే, బాబు రావాలి అని ఆయన ఎన్నికల ముందు చెప్పారు.

(అధికారపక్ష సభ్యులచే అంతరాయం)

అదొక్కటే కాదు ఆయన చెప్పింది. ఒకవేళ జాబు ఇవ్వలేకపోతే, ఇంటింటికీ 2 వేల రూపాయలు నిరుద్యోగభృతి ఇస్తామని కూడా ఎన్నికల్లో హామీ ఇచ్చారు. ఆరోజుల్లో టీ.వీ. ఆన్ చేస్తే చాలు ఇదే కనిపించేది. ఇవాళ పరిస్థితేమంటే చంద్రబాబునాయుడు గారి పుణ్యాన గుండె ఆగి హెల్త్ అసిస్టెంట్ చనిపోయాడు. (ఈనాడు దినపత్రిక జిరాక్స్ కాపీని సభకు చూపిస్తూ) అధ్యక్షా, ఇది అఫీషియల్ గెజిట్ ఆఫ్ తెలుగుదేశం పార్టీ– ఈనాడు (దిన పత్రిక). చదవండి అధ్యక్షా, పదినెలల నుండి జీతం అందక హెల్త్ అసిస్టెంట్ చనిపోయిన ఘటన. చంద్రబాబునాయుడు గారు ముఖ్యమంత్రి అయిన తరువాత బాబు వచ్చాడు.. ఉన్న జాబులు ఊడబెరుకుతున్నాడు. అధ్యక్షా, ఇదే చంద్రబాబునాయుడు గారి పుణ్యాన ఇవాళ రాష్ట్రంలో దాదాపుగా రెండు లక్షల మంది కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగస్థులు, వారి పరిస్థితి ఏమిటో అర్థంకాని పరిస్థితుల్లో స్ట్రైకులు చేస్తూ ఉన్నారు. పట్టించుకునేవాళ్ళు లేరు. ఇవాళ దాదాపుగా రాష్ట్రంలో డి.ఎస్.సి. టీచర్ల ఉద్యోగాల కోసం దాదాపుగా 20,000ల మంది ఎప్పుడు పరీక్షలు పెడతారు, ఇంకా ఎన్ని రోజులు చదవాలి, అని చదువుతూ, చదువుతూ, చదువుతూనే ఉన్నారు.

(అధికార పక్ష సభ్యులచే స్వల్ప అంతరాయం)

అంతేకాదు, దాదాపుగా లక్షమంది పి.ఎస్.సి.(పబ్లిక్ సర్వీస్ కమీషన్) పరీక్ష ఎప్పుడు పెడతారు? అని ఎదురుచూస్తూ, చదువుతూ, చదువుతూ, చదువుతూనే ఉన్నారు. చివరకు ఏ స్టేజ్‌కు వచ్చిందటే, ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు ఒక సంవత్సరం అయిపోయింది. దాదాపుగా ఒక బడ్జెట్ అయిపోయింది. రెండవ బడ్జెట్ ప్రవేశ పెడుతూ ఉన్నాం. ఇంతవరకు పి.ఎస్.సి. పరీక్షకు సంబంధించి కనీసం క్యాలెండరు కూడా రిలీజ్ చేయని పరిస్థితిలో ఇవాళ ఈ ప్రభుత్వం నడుస్తోంది.

(కొందరు ప్రతిపక్ష సభ్యులు షేమ్, షేమ్ అన్నారు)

ఒకవేళ ఉద్యోగం ఇవ్వలేకపోతే, రూ.2000లు నిరుద్యోగ భృతిని ఇస్తారని ఒక కోటి డెబ్బై ఐదు లక్షల కుటుంబాలు ఎదురుచూస్తూ ఉన్నాయి. ఆ రూ.2000ల నిరుద్యోగ భృతిని 1,75,00,000ల కుటుంబాలకు ఎప్పటి నుండి ఇస్తారు అని గట్టిగా అడుగుతున్నాను. దానికి సమాధానం చెప్పండి. ఒకవేళ మీకు కన్ఫ్యూజన్ ఉంటే, మీ మేనిఫెస్టో చూపిస్తాను. చంద్రబాబునాయుడు గారు స్వయానా సంతకం పెట్టి, ప్రతీ ఇంటికీ వెళ్ళి, ఉద్యోగం ఇవ్వలేకపోతే 1,75,00,000ల కుటుంబాలకు రూ.2000లు నిరుద్యోగభృతిని ఇస్తామని చెప్పిన ఆ పాంఫ్లేట్ (కరపత్రం)ని కూడా ఒక పది నిమిషాల సమయమిస్తే ఇప్పుడే చూపిస్తాను.

(కార్మికశాఖామాత్యులు శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు గారు తమకు మాట్లాడేందుకు అవకాశమివ్వాల్సిందిగా గౌరవ సభాపతిని కోరసాగారు)

మిస్టర్ స్పీకర్ః ఎస్. అచ్చెన్నాయుడు గారూ.

...

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు (టెక్కలి)ః అధ్యక్షా, గత ప్రభుత్వ హయాంలో. . . .

(ఈ సందర్భంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు అభ్యంతరాలు తెలియజేశారు)

వ్యవస్థలన్నీ భ్రష్టు పట్టాయి. రెండు లక్షల ఉద్యోగాలు కల్పించలేదని చాలా మంది బాధపడుతున్నారని ప్రతిపక్ష నాయకుడు చెబుతున్నారు. రాజశేఖర్ రెడ్డి గారు ఔట్‌సోర్సింగ్ అనే ఒక వ్యవస్థను పెట్టి, అభ్యర్థికి ఎటువంటి అర్హతలు చూడకుండా, వారి సొంత మనుషులకు మాత్రమే ఈ వ్యవస్థ ద్వారా ఉద్యోగాలు కల్పించారు. గడిచిన పది సంవత్సరాలలో ఆటో డ్రైవర్లకు, ఒక సెంటు భూమి లేని వారికి, వ్యవసాయమంటే తెలియని వ్యక్తులను 'ఆదర్శ రైతులు'గా నియమించి రాష్ట్ర ఖజానానంతటినీ దోచుకున్నారు.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

ఆదర్శ రైతుల వ్యవస్థను రద్దు చేసి 'ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్'గా పెట్టాం. మనం కూడా మనకు కావలసిన వారిని ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్లుగా నియమించుకుందామని మా పార్టీ సభ్యులు కోరితే, దానికి ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ఒప్పుకోలేదు. ఈ విషయాన్ని మేం ధైర్యంగా ఒప్పుకుంటాం. ఆ పోస్టుకు తగిన అర్హత పెట్టి, వ్యవసాయంలో అనుభవజ్ఞులైన వారికి మౌఖిక పరీక్షలు నిర్వహించి నియమించాలని ముఖ్యమంత్రి గారు ఆదేశించారు.

ప్రతి ఇంటికి ఒక ఉద్యోగం ఇస్తామని మా మేనిఫెస్టోలో పెట్టాం. I am ready, వచ్చే నాలుగు సంవత్సరాలలో ప్రతి ఇంటికి ఉద్యోగము కల్పిస్తామని ఛాలెంజ్ చేసి చెబుతున్నాను. ఉద్యోగమంటే ప్రభుత్వ ఉద్యోగమని ప్రతిపక్షం వారు అనుకుంటున్నారు. అన్ని వ్యవస్థలను రాజశేఖర్ రెడ్డి గారు ఫీజు రీయింబర్స్‌మెంట్ క్రింద రాష్ట్రాన్నంతటిని దోపిడి చేసి, ఫీజు రీయింబర్స్‌మెంట్ చేసుకోవడానికి అవకాశం లేని వారికి, చదువంటే ఆసక్తి లేని వారికి కూడా ఇష్టానుసారంగా ఫీజు రీయింబర్స్‌మెంట్ అవకాశం కల్పించారు.

(ఈ సందర్భంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు అభ్యంతరాలు తెలియజేశారు)

ఇంజనీరింగ్ కాలేజ్‌లలో రాజశేఖర్ రెడ్డి గారికి నచ్చిన వారికి, అనుకూలంగా ఉన్న వారికి ఫీజు రీయింబర్స్‌మెంట్ అవకాశం కల్పించారు. ఇలా వ్యవస్థలను భ్రష్టు పట్టించారు. దాని ఫలితంగా నిరుద్యోగులు తయారయ్యారు.

(ఈ సందర్భంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు అభ్యంతరాలు తెలిపారు)

మా ప్రభుత్వం వచ్చిన తరువాత ఉద్యోగమంటే ప్రభుత్వ ఉద్యోగమే కాదు, నిరుద్యోగులు వారి తెలివితేటలను బయటకు తీసుకొని రావాలి. తెలుగువారు ప్రపంచంలో పేరు ప్రఖ్యాతలు ఉన్న వారు. భారతదేశంలో ఏ రంగం తీసుకున్నా 1, 2, 3 స్థానాల్లో తెలుగువారు ఉంటున్నారు. తెలుగువారిలో చాలా శక్తి సామర్థ్యాలున్నాయి. వాటిని వెలికితీయాలి, దాని కోసం ప్రత్యేకంగా 'స్కిల్ డెవలప్‌మెంట్' అనే వ్యవస్థను పెట్టి, చదువుకున్న వారి నైపుణ్యాన్ని అభివృద్ధి చేసి, ప్రతి నిరుద్యోగికి ఉద్యోగం కల్పించాలని నిర్ణయించాం.

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుంచి సభకు అంతరాయం)

మా ప్రభుత్వం కొంతమంది ఉద్యోగులను తీసివేసిందని ప్రతిపక్ష నాయకుడు విన్నవించారు. అన్ని విషయాల గురించి అచ్చెన్నాయుడు గారే సభలో మాట్లాడుతున్నారని, సాక్షి దినపత్రిలో పనిచేసే 216 మందిని ఉద్యోగాల నుంచి తీసివేశారని, ఐదు సంవత్సరాల నుంచి జీతాలు కూడా ఇవ్వడం లేదని నాకు 20 మంది ఫోన్ చేసి చెప్పారు.

(ఈ సందర్భంలో అధికారపక్ష సభ్యులు 'షేం' 'షేం' అని నినాదాలు చేయసాగారు)

మీ (ప్రతిపక్ష నాయకున్ని ఉద్దేశించి) ప్రయివేటు సంస్థలోని ఉద్యోగులు బాధపడుతుంటే, ఆ విషయం గురించి మాట్లాడకుండా. . . .

(ఈ సందర్భంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు అచ్చెన్నాయుడు గారి ప్రసంగానికి అభ్యంతరాలు తెలియజేస్తూ సభకు అంతరాయం కల్గించసాగారు)

ప్రభుత్వానికి ఇబ్బందులున్నాయి, ఆర్థిక సమస్యలను అధిగమించడానికి సలహాలు ఇవ్వాలి, రాష్ట్ర పరిస్థితిని అర్థం చేసుకోవాలి. మనకున్న బడ్జెట్‌లో 96శాతం ఉద్యోగుల జీతాలకు, పెన్షన్లకు ఇస్తున్నాం.

(అంతరాయం కొనసాగింపు)

ఈ విషయాలు మీకు (ప్రతిపక్షసభ్యుని ఉద్దేశించి) తెలియదు. 'బాబు వస్తే, జాబు వస్తుంది' బాబు వచ్చారు, జాబు ఖచ్చితంగా వస్తుంది. ప్రతి ఒక్కరినీ ముందుకు తీసుకువెళ్ళాలని ప్రయత్నం చేస్తున్నాం, సభ్యులందరూ అర్థం చేసుకోవాలని కోరుతున్నారు.

(ఈ సందర్భంగా శ్రీ   ఎస్.  అమరనాథ్ రెడ్డి గారు మైక్ లేకుండా మాట్లాడుతూ ఇన్ని అంతరాయాల మధ్య సభ జరగడం చాలా దురదృష్టకరమని, సభను ఆర్డర్‌లో పెట్టమని, సభను ప్రశాంతంగా జరపాలని, అనవసరమైన చర్చలకు తావివ్వకూడదని సభాపతిని కోరుసాగారు)

(ఈ సందర్భంగా శ్రీ బి.రాజేంద్రనాథ్ రెడ్డి గారు తన ప్రసంగాన్ని కొనసాగించే అవకాశం కల్పించాలని గౌరవ సభాపతిని కోరసాగారు)

MR.SPEAKER : Yes, Rajendranath Reddy garu.

శ్రీ బి.రాజేంద్రనాథ్ రెడ్డి (డోన్)ః అధ్యక్షా, ఈ జాబుల గురించి నేను వివరంగా తరువాత వివరిస్తాను.

(ఈ సందర్భంగా శ్రీ గంటా శ్రీనివాస రావు గారు తాను మాట్లాడడానికి అవకాశం కల్పించాలని సభాపతిని  కోరసాగారు)

MR.SPEAKER : Rajendranath Reddy garu, please wait one minute. Yes, Ganta Srinivasa Rao garu.

శ్రీ గంటా శ్రీనివాస రావు (భీమిలి)ః అధ్యక్షా, జగన్మోహన్ రెడ్డి గారు మాట్లాడుతూ నేను confusion లో ఉన్నానన్నారు. సాధారణంగా confusion ఎప్పుడు వస్తుందంటే, ఆశించినది జరగకపోతే confusion ఉంటుంది. ఆయన (ప్రతిపక్ష నాయకుడినుద్దేశించి) ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావాలని కలలు కని, అది జరగలేదు కనుక ఆయన confusionలో ఉంటారు. మేము confusion లో లేము. ప్రతి విషయంలో మేము పక్కాగా ఉన్నాం. ఎన్నికల మ్యానిఫెస్టో గురించి వారికి (ప్రతిపక్ష నాయకుడినుద్దేశించి) గౌరవం లేదేమో గాని, మాకు ఎన్నికల మ్యానిఫెస్టో అంటే ఒక బైబిల్, ఖురాన్, భగవద్గీతలాగా అనుకుంటున్నాం. ఎన్నికల మ్యానిఫెస్టోలోనున్న ప్రతి అంశాన్నీ తప్పకుండా అమలుచేస్తాం. గతంలో వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రైతులకు 7 గంటల నుంచి 8 గంటల వరకు విద్యుత్ ఇస్తానని హామి ఇస్తే, దానిని అమలు చేయకపోతే  ఆ విషయం గురించి సభలో ఆయన మాట్లాడుతూ  ఎన్నికలలో ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలని లేదు, ఐదు సంవత్సరాల కాలంలో ఎప్పుడైనా నెరవేర్చవచ్చని చెప్పారు. కాని మా ప్రభుత్వం అలా అనుకోవడం లేదు. రాష్ట్రానికి ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ఎన్నికలలో ఇచ్చిన ప్రతీ హామీని ఎంత త్వరగా పూర్తి చేస్తే అంత మంచిదని భావిస్తున్నాం. మ్యానిఫెస్టోలో ఉన్న అన్ని అంశాలను ఖచ్చితంగా నెరవేరుస్తాం.

శ్రీ బి.రాజేంద్రనాథ్ రెడ్డి (డోను)ః అధ్యక్షా, ఒకసారి మ్యానిఫెస్టోను చదివి వినిపిస్తాను.

(ఈ సందర్భంలో అధికారపక్ష సభ్యుల నుంచి సభకు అంతరాయం)

జాబుల గురించి మాట్లాడుతున్నప్పుడు ఈ మ్యానిఫెస్టోను కూడా చదివి వినిపిస్తాను. Section 6 of the A. P.Re-organization Act లోని అంశానికి సంబంధించి facts and figures ఇస్తున్నాను. ఇది మన రాష్ట్రానికి సంబంధించిన చాలా ముఖ్యమైన అంశం. రాబోయే రోజులలో ఏదైనా అవసరమైతే I am willing to submit the papers, వారికి ఈ అంశం touch subject గా అయిపోయింది. ఈ అంశాలపై మాట్లాడేటప్పుడు దయచేసి నా ప్రసంగానికి ఎవరూ అడ్డుపడకుండా ఉండాలని వేడుకుంటున్నాను. ప్రసంగం అయిన తరువాత వివరణలు ఇస్తాను. Section 6 of the A.P. Re-organization Act ఏమి చెబుతుందంటే కొత్త రాష్ట్రానికి రాజధాని కట్టుకోడానికి అన్ని వసతులు కలిగిన ప్రాంతం మరియు దానికి సంబంధించిన సమస్యలు ప్రస్తావిస్తుంది. For this purpose, the Central Government appointed a High Powered Committee under Sivarama Krishnan. ఆ కమిటీలోని సభ్యులందరూ వారి వారి సబ్జెక్ట్‌లలో నిపుణులు. రాష్ట్రంలో రాజధాని ఎక్కడ కడితే బాగుంటుందో క్షేత్రస్థాయిలో పర్యటించి, ప్రజలకు అనుకూలంగా, అన్ని సౌకర్యాలు ఉండేచోట, ఈ విషయాలను నిర్ధారించి, నిర్ణయించాల్సిన బాధ్యత ఆ కమిటీది. ఆ కమిటి రాష్ట్రంలో పర్యటిస్తుంటే, ఇంకా పర్యటించాల్సిన జిల్లాలు మిగిలి ఉంటే, అధికారపక్ష సభ్యులు వారి వారి జిల్లాలకు వెళ్ళి రాజధాని ఈ జిల్లాలకు వస్తుందనడం భావ్యం కాదు. అంత ఆత్రుత అవసరం లేదు. కమిటి పర్యటన పూర్తి కాకముందే రాజధాని ఇక్కడ, అక్కడ అని మూడుచోట్ల మార్చినపుడు ప్రజలకు ఇండికేషన్ ఏమని వెళ్తుందో, వారి ఎజెండా ఏమిటో స్పష్టంగా కనిపిస్తుంది.

కేంద్రప్రభుత్వం Section 94(4) of the Act ప్రకారంగా రాష్ట్రంలో ఎక్కడైతే డీగ్రేడెడ్ ఫారెస్ట్ ల్యాండ్ ఉంటే దానిని డీనోటిఫై చేస్తామని చాలా స్పష్టంగా చెబుతుంది. మన రాష్ట్రానికి వేల ఎకరాలలో డీగ్రేడెడ్ ఫారెస్ట్‌ల్యాండ్ ఉంటే ఉచితంగా వస్తుందని స్పష్టంగా కనపడుతుంది. శ్రీశైలానికి వెళ్ళడానికి సింగిల్ రోడ్డును డబుల్ రోడ్డు చేసుకోలేకపోతున్నాం. దానికి ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ వారు అడ్డుపడుతున్నారు. కాని కొత్త రాజధాని నిర్మాణానికి డీగ్రేడెడ్ ఫారెస్ట్‌ల్యాండ్ ఉంటే దానిని డీనోటిఫై చేస్తామని కేంద్రప్రభుత్వం స్పష్టంగా యాక్ట్‌లో పొందుపరిచింది. The power of the act గురించి నిన్ననే చెప్పడం జరిగింది. ప్రభుత్వ భూముల గురించి ఆలోచించకుండా 'ల్యాండ్ పూలింగ్' అనే పద్ధతి ద్వారా వేల ఎకరాల భూముల సేకరణకు ప్రభుత్వం పూనుకున్నది. పాత 'ల్యాండ్ అక్విజిషన్ యాక్ట్' గురించి లోతుగా చదివినట్లైతే, right to fair compensation, transparency in land acquisition, rehabilitation and re-settlement of Act అంటే మనకు fair compensation, transparency, rehabilitation అనేవి ముఖ్యమైన విషయాలుగా భూమిపై ఆధారపడి పనిచేసే

కార్మికులందరికీ rehabilitation and re-settlement వర్తిస్తుంది. ఈ యాక్ట్‌లో Food Security గురించి కూడా ఉంది.

…

మనది చాలా పెద్ద దేశం. ప్రపంచ జనాభాలో17.5 శాతం జనాభా ఉండగా భూవిస్తీర్ణం 2.3శాతం మాత్రమే ఉండడంతో సహజ నీటి వనరులు మనకి ఒక శాతం కంటే తక్కువగా ఉన్నాయి. కాబట్టి ఎప్పటికైనా మన దేశంలో ఆహారధాన్యాల కొరత ఏర్పడుతుందని చెప్పాలి. కొంత కాలానికి మనకి డబ్బులు ఉండి కూడా ఆహారధాన్యాలను దిగుమతి చేసుకోనే అవకాశం ఉండదు. ఎందుకంటే ప్రపంచంలోని అన్ని దేశాలలో కూడా వ్యవసాయాభివృద్ధి తగ్గిపోతోంది, ఆహారధాన్యాల కొరత ఏర్పడుతుంది. అందువలన ఏదేశం కూడా మనకి సహకరించదు. ప్రపంచంలోని మిగతా దేశాలలో వ్యవసాయం చేసేవారికి రకరకాల సబ్సిడీలను అందిస్తున్నారు.

నాకు 15 సంవత్సరాల క్రితం ఒక అనుభవం ఎదురయ్యింది. ఇది వాస్తవంగా జరిగిన విషయం. మాకు బంధువులు కొంతమంది మైసూరులో రియల్ ఎస్టేట్ చేస్తున్నారు. కర్ణాటక రాష్ట్రంలో ల్యాండ్ కన్‌వర్షన్ ఫీజుని చాలా కచ్చితంగా వసూలు చేస్తారు. ఎందుకంటే కర్ణాటక రాష్ట్ర బడ్జెట్‌లో అది ఒక ముఖ్యమైన అంశం. మన రాష్ట్రంలో లేఅవుట్ వేసినపుడు చాలా కాలం ల్యాండ్ కనవర్షన్ ఫీజుని వసూలు చేయలేదు. కానీ, కర్ణాటక రాష్ట్రం మాత్రం మొదటి నుంచి ఖచ్చితంగా అమలు చేసింది. మా బంధువు ల్యాండ్ కన్‌వర్షన్ ఫీజు చెల్లించడానికి అసిస్టెంట్ కమీషనర్ దగ్గరకు వెళ్లినపుడు ఆయన చాలా మంచి సంగతులు తెలిపారు. అవి ఏమిటంటే 'మైసూరుకు 15 కి.మీ దూరంలో మీరు పంటపొలాలలో లేఅవుట్‌లు వేసి మీరు వాటికి ల్యాండ్ కన్‌వర్షన్ ఫీజు ప్రభుత్వానికి 20 వేలు, 30 వేలు లేదా లక్ష రూపాయలు చెల్లించడం వల్ల ఎవరికి ఉపయోగం? అక్కడ ఉన్న వారికి ఉద్యోగాలు ఉండవు? పిల్లలకు పాఠశాలలు ఉండవు? ఎలాంటి వసతులు కూడా అక్కడ ఉండవు. అంత దూరంలో ఉన్న పంటపొలాలలో లేఅవుట్‌లు వేసి అమ్మడం వల్ల ఆ పంట పొలాలద్వారా వచ్చే పంటను నష్టపోతున్నాం. గ్రావెల్ రోడ్లు వేయడం వల్ల కనీసం పశువులకు మేత కూడా అక్కడ దొరకకుండా చేస్తున్నారని వారు చెప్పడం జరిగింది. మరి ఇది మనం గుర్తుపెట్టుకున్నట్లయితే పంట నష్టం ఎక్కువగా ఎక్కడ జరుగుతుందో చూసినట్లయితే దాదాపు 30 వేల ఎకరాలను ఒకొక్క ఎకరానికి కనీసం లక్ష రూపాయలు వేసినా............

MR.SPEAKER: One Minute Please.

శ్రీ కె.ఈ. కృష్ణమూర్తి (పత్తికొండ): అధ్యక్షా, నేను వారు ఇంతకు ముందు ప్రస్తావించిన సంభాషణలోకి వెళుతున్నాను. వారు కర్నూలు మీటింగ్ గురించి మాట్లాడుతూ చంద్రబాబునాయుడు గారు అక్కడ ఒక అరగంట మాత్రమే ఉన్నారని ప్రతిపక్షసభ్యులు చెప్పినది అబద్ధం. ఎందుకంటే సెక్టార్-2 చాలా ముఖ్యమైన మిషన్ అది 'Social Empowerment Mission'. ఆ మీటింగ్ సారాంశం ఏమిటంటే మహిళా సాధికారత. దాదాపు

50 స్టాల్స్ అక్కడ పెట్టాం. కర్నూలులో జరిగిన సభలో చంద్రబాబునాయుడు గారు పాఠశాల విద్యార్థులతో, మహిళలతో, రైతులతో దాదాపు ఒకటిన్నర నుంచి రెండు గంటల సమయం వారితో ఉన్నారు.

నిన్న వారు కొండారెడ్డి బురుజు గురించి కథ ఒకటి చెప్పారు. కొండారెడ్డిగారి శక్తి సామర్థ్యాల గురించి వారు ప్రస్తావించడం జరిగింది. వారి శక్తి సామర్థ్యాల గురించి ప్రతిపక్షనాయకులకు చాలా నమ్మకం ఉంది. శక్తి సామర్థ్యాల గురించి తెలుసుకోవడానికి చాలా పద్ధతులున్నాయి. వాటి గురించి ఇక్కడ ప్రస్తావించడం సరైనది కాదు. మనం శక్తి సామర్థ్యాల గురించి మాట్లాడేటప్పుడు చాలా జాగ్రత్తగా మాట్లాడాలి.

ప్రతిపక్ష పార్టీ నాయకులైన జగన్‌గారు ఎప్పుడు మాట్లాడాలన్నా కూడా రాజేంద్రనాథ్‌రెడ్డిగారినే మాట్లాడమని సూచిస్తారు. దానికి మేము ఏమి చెప్పగలం? వారు చెప్పిన అనవసరపు ప్రస్తావన, కథలను విని అధికార పక్షానికి తల నొప్పి వస్తోంది. 30 సంవత్సరాల అసెంబ్లీ చరిత్రలో ఇటువంటి అన్యాయపు మాటలు ఎప్పుడూ కూడా వినలేదు, ప్రతిపక్షసభ్యుల ఇటువంటి ప్రవర్తన ఎప్పుడూ కూడా చూడలేదని నేను చెబుతున్నాను.

ప్రతిపక్షసభ్యులు రాష్ట్రానికి రూ.16వేల కోట్ల లోటు బడ్జెట్ ఉందని తెలిపారు. మీరు పత్రికలలో చూశారా అని అడిగితే వారు చెప్పే సమాధానం పత్రికలు చదవడం మాకు అలవాటు లేదని, వారు ఎప్పుడూ కూడా పుస్తకాలు మాత్రమే చదువుతామని చెప్పారు. ఎందుకంటే వారు జమీందారు వంశస్థులు మరి. కానీ వారు సాక్షి పత్రిక మాత్రం చదువుతారు, వారి ఫోటోను ప్రచురించుకుంటారు. ఇది వారి చరిత్ర. వారు మాట్లాడడం మానేస్తే మాకు తలనొప్పి తగ్గుతుందని తెలుపుతున్నాను.

శ్రీ. బి.రాజేంద్రనాథ్‌రెడ్డి (డోను): అధ్యక్షా, ఒక విన్నపం, నిన్న నేను ప్రస్తావనను పొడిగించలేదు. వయస్సులో పెద్దవారని నేను వారిని గౌరవిస్తున్నాను. నాకు వారు చిన్నప్పుడు చాక్లెట్లు కొనిచ్చారు. నిజానికి చెప్పాలంటే I am deviating from the subject, but I do not want to waste the time.

(అధికారపక్ష సభ్యులచే ఆందోళన)

నేను తెలుగుదేశం పార్టీవల్ల సర్పంచ్ అయ్యానని వారు తెలిపారు. కానీ స్వాతంత్ర్యం వచ్చిన తరువాత మాతాతగారైన రావుబహదూర్ కీ.శే. శేషారెడ్డిగారు అక్కడ ఇండిపెండెట్ ఎం.ఎల్.ఏ అప్పటికి తెలుగుదేశం పార్టీ లేదని వారికి తెలుపుతున్నాను. కృష్ణమూర్తిగారు తన ప్రాణ స్నేహితుడైన మా తండ్రిగారు చనిపోయినపుడు 40 కి.మీల దూరంలో ఉండి కూడా

రాలేకపోవడానికి కారణాలు ఏమిటని అడుగుతున్నాను. ఇదేనా వారి విజ్ఞత. అదే ప్రాణస్నేహితునితో వారు మాట్లాడిన మాటలు కూడా నేను సభకు తెలుపుతాను......

MR.SPEAKER: One Minute.

శ్రీ కె.ఈ.కృష్ణమూర్తి (పత్తికొండ)ః అధ్యక్షా, వాళ్ల తాతగారు శేషారెడ్డిగారిని ఇండిపెండెట్ అభ్యర్థిగా గెలిపించింది మా నాన్నగారు అని నేను ఈ రోజు ఘంటాపథంగా చెబుతున్నాను.

(అధికారపక్షవారు బల్లలు చరిచారు)

నేను డోన్‌లో ఎం.ఎల్.ఏగా పోటీ చేసినపుడు రాజేంద్రనాథ్ రెడ్డి గారు కాంగ్రెస్‌కు మద్దతు ఇచ్చారు. కానీ నేను మెజార్టీతో గెలిచాను. నేను వేరే నియోజకవర్గంలో పోటీ చేశాను కనుక వారు డోన్‌లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసి గెలిచారు. నేను డోన్‌లో కనుక పోటీ చేసి ఉంటే వారు ఇక్కడ ఉండేవారు కాదు.

శ్రీ.బి. రాజేంద్రనాథ్‌రెడ్డి (డోను)ః అధ్యక్షా, వచ్చే ఎన్నికలలో నేను సత్తా చూపిస్తానని వారు తెలిపారు. బ్రిటీషు మాజీ మంత్రివర్యులు చెప్పిన మాటలేమిటంటే రాజకీయాలలో 15 రోజులు చాలా ఎక్కువ సమయమని, దాని గురించి నాలుగున్నర సంవత్సరములు వృథా చేయరాదని వారు తెలిపారు. వీరు మా నాన్నగారితో మాట్లాడిన మాటలను ఒక్కసారి చెబుతాను.

మిస్టర్ స్పీకర్ః మీరు మాట్లాడచ్చు కాని చైన్ రీయాక్షన్ వస్తుంది. Go to the subject.

శ్రీ.బి.రాజేంద్రనాథ్‌రెడ్డి (డోను)ః అధ్యక్షా, చివరగా ఒక మాట చెప్పిన తరువాత అంశంలోకి వెళతాను. అక్కడ వారు మా తండ్రిగారితో మాట్లాడిన మాటలు 'రామ్‌నాథ్‌రెడ్డిగారూ, కాంగ్రెస్ పార్టీలో నేను చాలా సీనియర్ సభ్యుడిని, నేను ముఖ్యమంత్రినవుతానని నా జాతకంలో ఉందని, పొరపాటున తెలుగుదేశం పార్టీలోకి వచ్చినందుకు నేను ముఖ్యమంత్రిని కాలేకపోతున్నానని' చెప్పారు. నాకు కూడా వారిని ముఖ్యమంత్రిగా చూడాలని కోరికగా ఉంది. నేను ఇప్పుడు అంశంలోకి వస్తాను. మనం నష్టం ఎంత జరుగుతోందో గమనించినట్లయితే మనం దాదాపు.........

శ్రీ కె.ఈ. కృష్ణమూర్తి (పత్తికొండ)ః అధ్యక్షా, వాళ్ల నాన్నగారు ఏమి చెప్పారో, వారి పాఠశాలలో ఏమి చెప్పారో నాకు తెలియదుగాని, నేను ముఖ్యమంత్రినవ్వాలనే కోరిక లేదు, ఈ ఉపముఖ్యమంత్రి పదవిలో నేను చాలా సంతోషంగా ఉన్నానంటే, నేను డోన్‌లో ఎప్పుడు పోటీ చేసినా కూడా ప్రజలు ఇప్పటికి ఆరు సార్లు గెలిపించారు. ఈసారి నేను డోన్‌నుంచి పోటీ

చేయకపోవడం వల్ల రాజేంద్రనాథ్‌రెడ్డిగారు పోటీ చేసి ఎం.ఎల్.ఏ. అయ్యారు, వేరొక నియోజకవర్గంలో పోటీ చేసి నేను ఉపముఖ్యమంత్రినయ్యానని ప్రతిపక్షసభ్యులకు అక్కసు ఉండకూడదు. ఆయన జమీందారు. కానీ నేను వెనుకబడిన వర్గానికి చెందిన పేదవాడిని. ఒక వెనుకబడిన వర్గానికి చెందిన నన్ను ఉపముఖ్యమంత్రిగా చూసి ప్రజలందరూ కూడా సంతోషపడుతున్నారని తెలుపుతున్నాను. వారు జమీందారు కాబట్టి ఆ మాటలు మాట్లాడుతున్నారు.

(అధికారపక్షం వారు బల్లలు చరుస్తూ తమ హర్షాతిరేకాలు తెలిపారు)

శ్రీ.బి.రాజేంద్రనాథ్‌రెడ్డి (డోను): అధ్యక్షా, జమీందారు పాత ఇన్నోవాలో, పాత బొలేరోలో తిరుగుతున్నారు. మా అంకుల్ (ఉప ముఖ్యమంత్రి శ్రీ కె.ఇ. కృష్ణమూర్తినుద్దేశించి) మాత్రం బెంజ్, ఆడి కార్లలో తిరుగుతున్నారు. అదే మాకూ, వాళ్లకు తేడా.

...

మీరు ఇప్పుడు ఏ విధంగా లాండ్ ఎక్విజిషన్ జరుగుతుందని ఒక్కసారి విచారించినట్లయితే ఎవరికీ వాలంటరీగా ఇవ్వడానికి ఆభ్యంతరాలు లేవు. మేము అక్కడ పర్యటించినపుడు కొన్ని విషయాలు గమనించాము 1.శ్రీ శ్రీనాథ్ చౌదరి, లింగయ్యపాలెం, తుళ్ళూరు మండలం. ఆయన చాలా బాధ పడ్డాడు. 2. శ్రీమతి సుధారాణి, కృష్ణయ్యపాలెం గ్రామం, తాడేపల్లి మండలం, వాలంటరీగా కమర్షియల్ బెనిఫిట్ వస్తుందంటే కూడా మనం పెద్ద మనుషులుగా దూరాలోచనలతోపాటు ఇది నిజమేనా అనిపిస్తుంది. వేలాది ఎకరాలు మనం ఎక్వైర్ చేయడం, గ్రాండాయిస్ క్యాపిటల్‌కు ప్లాన్ చేయడం, మనకు వాస్తుకు నచ్చింది కాబట్టి మనకు నది పక్కన ఉండాలి అంటూ ఈ విధంగా చేయడం కరెక్టా, కాదా అని, భావి తరాల్లో లక్షలాది మందికి ఫుడ్ సెక్యూరిటీ అనేది మనము చూడాలి. అదేవిధంగా రైతుల పరిస్థితి కూడా చూడాలి.

(అధికార పార్టీ సభ్యులు మైకు ఇవ్వమని గౌరవ సభాపతిని కోరారు)

స్పీకర్ : దయచేసి కూర్చోండి.

శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి (డోను): బ్రిటిష్ కాలం నుంచి సర్వే జరిగి రాళ్లు పాతిన తరవాత గేట్లు పెట్టి, ఈ ల్యాండ్ ఎకరా, రెండు ఎకరాలు అని ఫిక్స్ అయింది. ఈ రోజు ల్యాండ్ అంతా కూడా పూలింగ్ చేసిన తరువాత, ఒకవేళ ఇక్కడ రెండు పార్టీలు కాదు థర్డ్ పార్టీ అయిన సింగపూర్ కూడా ఉంది. సింగపూర్ వ్యాపారస్తులు ఏ కారణం వల్ల గాని ఏదైనా ప్రాబ్లమ్ వస్తే ఇక్కడ డోజింగ్ చేసిన తరువాత, రాళ్లు తీసిన తరువాత ఎవరో ఒకరు పోయి శ్రీనాథ్ చౌదరి నా భూమి ఎక్కడ ఉందంటే సమాధానం ఎవరు చెప్తారు? లా ప్రకారం చూసినట్లయితే ఇప్పటికి

మనకు అండర్ రూల్ 5 ప్రకారం కన్‌సెంట్ తీసుకున్నారు కాబట్టి అసలు అది లీగల్ డాక్యుమెంటా కాదా అని నేను అడుగుతున్నాను. సిఆర్‌డిఏ చట్టం ప్రకారం రూల్ 8.8 క్రింద ఫారమ్ 9.14 అనేది ఇర్రివోకబుల్ పవర్ ఆఫ్ అటార్నీ తీసుకుంటే తప్పా, The deed is not complete. అవన్నీ కాకుండా, పరిహారం ఇవ్వకముందే చేస్తే, రేపు ఏదైనా సమస్య వస్తే వేలాది మంది రైతుల పరిస్థితి ఏమిటి అని నేను ప్రశ్నిస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ : శ్రావణ్ కుమార్ గారూ, మీరు మాట్లాడండి. మీరు ఏమి మాట్లాడినా నాకు అభ్యతరం లేదు, but you are going into sensitivity issues, where the State is in crisis దానిని మీరు వదిలేసి వాళ్లది తప్పులాగా మీరు మాట్లాడుతున్నారు. మీరు ఏమి మాట్లాడినా నాకు ఇబ్బంది లేదు.

శ్రీ టి. శ్రావణ్ కుమార్ (తాడికొండ)ః అధ్యక్షా, ధన్యవాదాలు. రాజధాని మీద పూర్తి స్థాయి అబద్ధాలు చెప్తున్నారు. అసత్యాలు, ట్రై పార్టీ అగ్రిమెంట్ అని చెబుతున్నారు. ఎక్కడ ఉందో చెప్పాలి. కేవలం మాస్టర్ ప్లాన్ తయారు చేయడానికి మాత్రమే సింగపూర్ సహాయం తీసుకుంటున్నాము తప్ప it is not a Tri-Party Agreement. ఎక్కడ ఉందో చెప్పమనండి అబద్ధాలు చెప్పవద్దు, తప్పుదోవ పట్టించవద్దు. నేను మరియు ఇతర మంత్రులు పుల్లారావు గారు, నారాయణ గారు కలిసి 45 రోజులలో ప్రతి గ్రామానికి వెళ్లాము. రాజేంద్రనాథ్ రెడ్డి గారు ల్యాండ్ ఎక్విజిషన్ గురించి మాట్లాడుతున్నారు ఇది లాండ్ పూలింగ్ రైతుల భాగస్వామ్యంతో జరుగుతున్న రాజధాని నిర్మాణం (అధికార పార్టీ సభ్యులు చప్పట్లు చరిచారు) లాండ్ ఎక్విజిషన్ యాక్ట్ గురించి మాట్లాడుతున్నారు. It is land pooling. భూసమీకరణ ఇది భూసేకరణ కాదు. ఇది తెలుసుకోవాలి సోదరుడు. స్పష్టంగా భూసేకరణ అంటే వాన్‌పిక్, పోలేపల్లి సెజ్, విశాఖపట్నంలో రాంకీ సెజ్‌లకు చేసినది భూసేకరణ. భూసమీకరణలో రైతులకు భాగస్వామ్యం కల్పిస్తున్నాము. వివరాలు కావాలంటే నేను చెప్తాను. రైతులకు ఎంత భాగస్వామ్యం వస్తుందో ప్రతి ఒక పేదవాడికి, ప్రతి ఒక కౌలు రైతుకి 10సెంట్లు పొలం ఉన్న ప్రతి ఎకరానికి పరిహారాన్ని ఇస్తున్నాము.

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు శ్రీ రాజేంద్రనాథ్ రెడ్డి నుంచి అంతరాయం)

మిస్టర్ స్పీకర్ : రాజేంద్రనాథ్ రెడ్డి గారూ, దయచేసి కూర్చోండి. ఒకటి మాత్రం గుర్తు పెట్టుకోవాలి. I still remember, మీరు లాస్ట్ టైమ్ కూడా తెలుగు వాళ్లంతా, ఆంధ్రా వాళ్లంతా అవినీతిపరులని అన్నారు. I will go into the records. Please be seated. అలాంటి భావనలు వచ్చే విధంగా మాట్లాడారు. అలాంటి సెంటిమెంటల్ ఇష్యూస్ గురించి ఇక్కడ మాట్లాడవద్దు.

శ్రీ కె. శ్రీధర్ రెడ్డి (నెల్లూరు రూరల్): స్పీకరు గారూ, మీరు ఆ సీట్‌లో ఉండి అలా మాట్లాడటం సబబు కాదు.

శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి (డోను): అధ్యక్షా, అలా అనలేదు. Singapore offers to build Assembly, Secretariat, Raj Bhavan, Residential areas, Court and other infrastructure without taking any paisa.

(అధికార పార్టీ సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేయసాగారు)

శ్రీ వైఎస్ జగన్మోహన రెడ్డి (పులివెందుల): అధ్యక్షా, గవర్నరు ప్రసంగంలో anything underneath the sky can be spoken. సభ్యుడు ఏమి మాట్లాడాలో స్పీకరు గారు నిర్దేశించకూడదు. ఏమి మాట్లాడాలి, ఏమి మాట్లాడకూడదు అని చెప్పడానికి ఎవరికీ అధికారం లేదు. గవర్నరు స్పీచ్‌లో anything underneath the sky can be spoken. అందులో రాజేంద్రనాథ్ రెడ్డి మాట్లాడిన దానిలో తప్పేముంది? స్పీకరుగారు తెలుగుదేశం పార్టీ సభ్యుని క్రింద అక్కడ కూర్చునట్లు మాట్లాడుతున్నారు. మీరు న్యూట్రల్‌గా ఉండటం లేదు. ఏమి మాట్లాడాలో, ఏమి మాట్లాడకూడదో మీరు డైరెక్ట్ చేస్తున్నారు. శ్రావణ్ కుమార్‌కు ఇస్తున్నారు. ఏ రకంగా మీరు మైకు ఇచ్చారు? ఇంటరప్ట్ చేయడానికి కాకపోతే ఏంటి అధ్యక్షా? ఇప్పుడు కూడా ఫలానా పదాన్ని మాట్లాడకూడదు, ఫలానా పదాన్ని మాట్లాడొచ్చు అని చెప్తారా? Nobody has that right.

(అధికార పార్టీ సభ్యులచే అంతరాయం)

మిస్టర్ స్పీకర్: జగన్మోహన రెడ్డి గారూ, దయచేసి కూర్చోండి. స్పష్టంగా ఒకటి చెప్పాలనుకొంటున్నాను. మీరు under the sky you can speak anything, but తెలుగు వాళ్ల ప్రయోజనాలు, రాష్ట్ర ప్రయోజనాలకు భిన్నంగా మాట్లాడవద్దని నేను చెప్తున్నాను. I am clear, now, you can speak. దానిని మీరు చెప్పాల్సిన అవసరం లేదు. మీరు దయచేసి కూర్చోండి. నేను ఇక్కడ కూర్చున్నంత సేపు నాకు పార్టీ కాదు. రాష్ట్ర ప్రయోజనాలు ముఖ్యం. తెలుగు వాళ్లు ముఖ్యం. That cannot be ignored. రాజేంద్రనాథ్ రెడ్డి గారూ, మాట్లాడండి.

శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి (డోను): అధ్యక్షా, అది రికార్డ్సు నుండి తీసేయండి.

(మైకు ఇవ్వమని అధికార పార్టీ సభ్యులు కోరసాగారు)

మిస్టర్ స్పీకర్: దయచేసి కూర్చోండి. రాజేంద్రనాథ్ రెడ్డి గారూ, మాట్లాడండి.

(మైకు ఇవ్వమని అధికార పార్టీ సభ్యులు కోరసాగారు)

శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి (డోను): అధ్యక్షా, సింగపూర్‌కి సంబంధం లేదు అంటారు కానీ ఎక్కడ చూసినా సింగపూర్ వాళ్లే. రోజూ సింగపూర్ నుంచి దిగుతున్నారు మన వాళ్లు సింగపూర్‌కి వెళుతున్నారు. only ప్లాన్ అంటారు. Singapore offers to build అసెంబ్లీ, సెక్రటేరియట్, రాజ్‌భవన్ కట్టడానికి రెడీగా ఉన్నారు. కాకపోతే వాళ్లు అడిగేది 10వేల ఎకరాలు. 10వేల ఎకరాలు భూమి అడుగుతున్నారంటే దాని తర్వాత సింగపూర్‌కి సంబంధించిన షణ్ముగం గారు, ఈశ్వర్ గారు వచ్చి వాళ్లు మాట్లాడి చెప్పేది యివన్నీ చూస్తుంటే ఉత్త మాస్టర్ ప్లాన్ వేసే దానికి పాపం మన వాళ్లు ఇన్ని సార్లు సింగపూర్ పోయారు వాళ్ల మంత్రులు వచ్చారు. ఇన్ని రోజులు మన ముఖ్యమంత్రిగారి టైమ్ వేస్ట్. ఇంత కాలం కేవలం ఉత్త మాస్టర్ ప్లాన్ చూసే దానికి అయిందా? సింగపూర్ కంపెనీల్లో జురాంగ్ ఎవరు? సుర్బానా ఎవరు? ఐఈ ఎవరు? వీళ్లందరూ రేపు వచ్చి సిఆర్‌డిఏ నుంచి అధికారాలు ఎట్లా తీసుకోబోతున్నారు? వాస్తవానికి గ్లోబల్ టెండర్స్ పిలవాలన్న ఐడియా ఉందా? కనస్ట్రక్షన్స్‌కి పోవాలంటే అన్నీ కూడా నామినేషన్ బేసిస్ పైనే కట్టబెట్టాలని (పేపరు చూపించి ఇలా అన్నారు) in written, however, Singpore has sought about 10 thousand acres. 10వేల ఎకరాలు సింగపూర్‌కి కట్టబెట్టేదానికి వీళ్లు రెడీగా ఉన్నారు.దానికి ఏవిధంగా సమర్థిస్తున్నారంటే మాకు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా సహాయ పడడంలేదు, ముందుకు రావడం లేదు, కాబట్టి మాకు ఈ ఇబ్బంది కలుగుతుంది. అందువల్ల భూమి అమ్మి రాజధాని కట్టే దానికి వాళ్లు రెడీ అంటున్నారు. మరో పక్క గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వాళ్లేమో సెక్షన్ 933 క్రింద రెడీగా ఉన్నారు. అంతేకాకుండా వాళ్లు డీటెయిల్డ్ ప్రాజెక్టు రిపోర్టు ఇవ్వండి. మీకు కావలసిన రాజ్‌భవన్ గానీ, హైకోర్టు గానీ, సెక్రటేరియట్ గాని, ప్రతి ఒక బిల్డింగ్‌కు కేంద్రం నుంచి సహాయం అందిస్తామని సెంట్రల్ గవర్నమెంట్ చెప్తుంటే మాకు మీ డబ్బులు వద్దు, మీ భూమి వద్దు, మా భూమి మేము తీసుకుంటాము. మాకు వాస్తు నచ్చింది అంటున్నారు.

...

మాకు సింగపూర్ నచ్చింది, సింగపూర్ కంపెనీలు నచ్చాయి, మేం టెండర్ సిస్టం లేకుండా నామినేషన్ బేసిస్ మీద ఇస్తామంటే ప్రజలందరికీ తెలియదా అధ్యక్షా? ప్రతి ఒక చోట అగ్రిమెంట్స్ అయితేనేం, ఆర్‌టీఐ అయితేనేమి, పేపర్లలో అయితేనేమి ఎక్కడ రిపోర్టు లేదు? ఎన్ని చోట్ల కావాలంటే అన్ని చోట్ల నేను చూపిస్తాను. సింగపూర్ మంత్రులు షణ్ముగం గారు ఈశ్వరన్ గారు సింగపూర్‌లో ఇచ్చిన స్టేట్‌మెంట్లు కూడా వున్నాయి. అన్నీ కూడా ఎక్స్‌ప్లెయిన్ చేసుకుంటూ పోతే గంటల సేపు పడుతుంది. అవన్నీ మాకు సంబంధం లేదంటే మరి ముఖ్యమంత్రి గారు ఇన్ని రోజులూ వాళ్లతో తిరిగి, మాట్లాడి టైమ్ వేస్ట్ చేశారా?

ఇదిలా ఉంచితే భూములు కోల్పోయిన వాళ్లకు భూములిచ్చే విషయానికొస్తే భూములు కోల్పోయిన వాళ్లకు పెన్షన్లు రెండు వేల నుండి మూడు వేల వరకు ఇస్తామంటున్నారు. 20/ 30 ఏళ్ల వయసు వున్న వారికి కూడా మనం పెన్షన్లివ్వాలా? తక్కువ వయసు వున్న వాళ్లు చాలా

మంది పని చేసుకోవడానికి రెడీగా వున్నారు. అన్ని రకాలుగా కష్టపడడానికి రెడీగా వున్నారు. కేంద్ర ప్రభుత్వం అన్నీ ఇవ్వడానికి రెడీగా వున్నప్పుడు, ఇంత స్ట్రెయిన్ ఎందుకు పడుతున్నారో నాకర్థం కావడం లేదు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వ అజెండా గాని, మోటివ్ గాని, ఉద్దేశం గాని ఏమిటన్నది ప్రజల్లో డౌట్ రాదా అధ్యక్షా? ఒక వైపు కేంద్ర ప్రభుత్వం ఉచితంగా భూములిస్తామంటున్నారు. బిల్డింగులు కట్టిస్తామంటున్నారు. అలా అంటున్నా అవన్నీ వద్దంటుంటే ప్రజలకు డౌట్ రాకుండా పోతుందా?

మాట మాట్లాడితే ఈ స్థలం నచ్చలేదంటున్నారు. మా నాయకుడు జగన్మోహన్ రెడ్డి గారు మొట్టమొదటి రోజునే మీకు నచ్చిన చోట కట్టుకోండి మా కెటువంటి అభ్యంతరం లేదని హుందాగా చెప్పారు. కాకపోతే ప్రజలకు గాని, ఎవరికి గాని ఎటువంటి ఇబ్బంది లేకుండా ప్రభుత్వ భూములు అందుబాటులో వున్న చోట కట్టుకోమని చెప్పారు. అయితే ప్రస్తుత పరిస్థితులను చూస్తుంటే దాదాపుగా ఇది హ్యూమన్ రైట్స్ వయొలేషన్ కిందికొస్తుంది.

అదేవిధంగా పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించిన విషయానికొస్తే.........

MR.SPEAKER: You have taken one hour twenty minutes.

శ్రీ బి.రాజేంద్ర నాథ్ రెడ్డి (డోను)ః అధ్యక్షా, నా స్పీచ్ మధ్యల్ డిస్టర్బెన్సెస్ వచ్చాయి కదా? పోలవరం ప్రాజెక్టు గురించి, ఇంకొక రెండు మూడు విషయాల గురించి చెప్పి క్లోజ్ చేస్తాను. పోలవరం ప్రాజెక్టు గురించి భారత ప్రభుత్వం అండర్ సెక్షన్ 90 ఆఫ్ ది యాక్ట్ కింద మేమే కట్టిస్తామంటున్నది. దానికి దాదాపు రూ.20 వేల కోట్లవుతుంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆల్‌రెడీ ఐదు వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టింది. మిగతా 14, 15 వేల కోట్లలో పది శాతం వాళ్లు ఖర్చు పెట్టుకుంటే మిగతా మొత్తాన్ని మేమే పెట్టుకొని పూర్తి చేస్తామంటుంటే అది వద్దనుకుని ఇప్పుడు పట్టిసీమ ప్రాజెక్టును తీసుకొచ్చారు. పోలవరం ప్రాజెక్టు వల్ల ఎవరికి బెనిఫిట్? దానివల్ల గోదావరి ఏరియా డెల్టా స్టెబిలైజేషన్, కృష్ణా డెల్టాకు అడిషనల్ వాటర్, రాయలసీమకు కృష్ణా వాటర్ వాడుకోవడానికి అవకాశం, వైజాగ్ సిటీకి త్రాగు నీరు మరియు 960 మెగావాట్ల విద్యుదుత్పత్తి సరఫరా చేయడానికి అవకాశాలున్న ఇంత పెద్ద ప్రాజెక్టును పక్కన పెట్టి కొత్తగా పట్టిసీమ ప్రాజెక్టును తీసుకుంటున్నారు. ఈ పట్టిసీమ ప్రాజెక్టు పోలవరం ప్రాజెక్టుకంటే ఎంత పెద్ద ప్రాజెక్టో అని మనం చూస్తే అసలు పట్టిసీమలో వాస్తవంగా మనం ఏం చేయబోతున్నామో గమనించినట్లయితే గోదావరి నది ఫ్లడ్‌లో ఉన్నప్పుడు ఆ ఫ్లడ్ వాటర్‌ను ఆల్‌రెడీ ఫ్లడ్‌లో వుండి సముద్రంలో కలుపుతున్న కృష్ణా వాటర్‌కు కలిపి ఆ వాటర్ మొత్తాన్ని ఇక్కడ సముద్రంలో కలపాలన్నది ఆలోచన. దానికి రూ.16వందలకోట్లతో ఆల్‌రెడీ ఓవర్ ఎస్టిమేషన్ వేయడం జరిగింది. పైగా 22 శాతం ఎక్స్‌ట్రా. పైగా దానికి ఇద్దరే ఇద్దరు టెండరు దార్లున్నారు. ఇవన్నీ చూసినట్లయితే అందరికీ డౌట్ రాదా అధ్యక్షా? మెయిన్‌గా మన రాష్ట్రం ఉమ్మడి రాష్ట్రం కాదు. పక్కనే తెలంగాణా రాష్ట్రం కూడా ఉంది. రేపొద్దున పట్టిసీమ ప్రాజెక్టు

చేపట్టేటప్పుడు పక్క రాష్ట్రాలతో అభ్యంతరాలు వస్తే, ఆ ప్రాజెక్టు ముందుకెళ్లకపోతే దానివల్ల నష్టపోయేదెవరు? మొత్తం గోదావరి డెల్టా, కృష్ణా డెల్టా, వైజాగ్ సిటీ, రాయలసీమ ప్రాంతం మొత్తం నష్టపోతాయి. 960 మెగావాట్ల పవర్ నష్టపోతుంది. ఇటువంటి పరిస్థితుల్లో పట్టిసీమ ప్రాజెక్టును టేకప్ చేయటం అవసరమా? పైగా సెంట్రల్ గవర్నమెంటు డబ్బులివ్వటం లేదని బాధపడడం. సెంట్రల్ గవర్నమెంటు ఎందుకు డబ్బులివ్వలేదు? వాళ్లు యాగ్జిలరేటెడ్ ఇరిగేషన్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ కింద టేకప్ చేయడానికి రెడీగా వున్నామని చెప్పారు. వాళ్లు వంద కోట్ల రూపాయలు బడ్జెట్‌లో పెట్టింది, యిచ్చింది పోలవరం ప్రాజెక్టుకు కాదు. పోలవరం ప్రాజెక్ట్ అథారిటీకిచ్చారు. ఈ రోజు వరకు కూడా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పోలవరం ప్రాజెక్ట్ అథారిటీకి నామినీస్‌ని పెట్టారా, కావలసిన రికార్డులు పెట్టారా అని మీ ద్వారా అడుగుతున్నాను.

(అధికార పక్షం వైపు నుంచి అభ్యంతరాలు)

MR.SPEAKER: Please conclude.

శ్రీ బి.రాజేంద్ర నాథ్ రెడ్డి (డోను): అధ్యక్షా, ఇంకా మూడు, నాలుగు ముఖ్య విషయాలున్నాయి. వాటిని చెప్పి ముగిస్తాను. అధ్యక్షా, ఇప్పుడు కొత్తగా స్టేట్ ప్లాన్ చెబుతాను. యుకోసో..... ఓగెన్‌కీ డెసూకా..... ఆ తరువాత ఒకానే..... ఆ తరువాత అరిగటో.... ఇవన్నీ ఏంటని మేం ఆలోచించాము. ఈ మధ్య మన రాష్ట్రానికి జపనీస్ ఎక్కువగా వస్తున్నారు. అందువల్ల మేం కూడా జపనీస్ భాష నేర్చుకున్నాము. ఎందుకంటే జపనీస్ ఎవరొచ్చినా మన మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ మినిస్టర్‌గారు ఎక్కువగా వాళ్లతో తిరుగుతుంటారు. కాబట్టి ఆయన జపనీస్ భాష నేర్చుకున్నారు. ఆ జపనీస్ భాషను నేర్చుకుంటే బాగుంటుందని మేం కూడా ఒక్కొక్క అక్షరం చొప్పున నేర్చుకుంటున్నాము. అధికార పార్టీ వాళ్లు ఫాస్టుగా నేర్చుకుంటే బాగుంటుందని వాళ్లకు సలహా ఇస్తున్నాను.

డావోస్, జపాన్ పర్యటన గురించి ఒకసారి చూసినట్లయితే డావోస్ అనేది వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్. గతంలో తొమ్మిది సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పని చేసిన ప్రస్తుత మన ముఖ్యమంత్రి గారు డావోస్ వెళ్లడం జరిగింది. కేప్టెన్స్ ఆఫ్ వరల్డ్ ఇండస్ట్రీస్‌ను కలవడం జరిగింది. లక్షలాది రూపాయల పెట్టుబడులకు సంబంధించిన కమిట్‌మెంట్స్ అక్కడ్నుంచి మనకు రావడం జరుగుతుంది. ఇది సంవత్సరాలుగా జరుగుతూనే వుంది. మన రాష్ట్రానికి ఎన్నో లక్షల, కోట్ల పెట్టుబడులకు సంబంధించిన కమిట్‌మెంట్స్ జరుగుతూ వుంటే మన దేశంలోని ఎంతో మంది సీనియర్స్ ఎంత ఇంప్రెస్ అయ్యారంటే కె.వి.కామత్, హెచ్.టి. పరేఖ్ లాంటి వాళ్ల నుంచి ఎన్ని ప్రశంసలంటే వాళ్లు మన ముఖ్యమంత్రి గారిని ఏమని ప్రశంసించారంటే, Member of the world dream Cabinet, Best businessman of the year, నేనైతే ఎంతో సంతోషపడ్డాను. ఎందుకంటే మా రాయలసీమ వ్యక్తి కాబట్టి. కాకపోతే

నేను ఒకటి అడుగుతున్నాను. ఇది ఏవిధంగా వుందంటే పక్కనున్న తమిళనాడులో చూస్తే చెన్నై నుండి ఇక్కడికి వచ్చేటప్పుడు కిలోమీటర్ల కొద్దీ ఇండస్ట్రీస్, నోకియా, హ్యుందయ్, సాంసంగ్ ఫోర్డ్ లాంటి ఎన్నో ఇండస్ట్రీస్ కనిపిస్తాయి. కానీ మన ఆంధ్రప్రదేశ్ విషయానికొస్తే ఎక్కడైనా సరే ఒక రెండు వేల కోట్ల రూపాయల విలువైన మ్యాన్యుఫాక్చరింగ్ ఇండస్ట్రీ వుందా అని అడుగుతున్నాను. పైగా మనం ఎంతో విజనరీ కాబట్టి మన విజన్ దెబ్బకు పక్కనున్న రాష్ట్రాల వారు ఎంత భయపడుతున్నారంటే నాకు మొన్న కర్నాటక రాష్ట్రం నుండి ఒక మిత్రుడు చెప్పారు. ఏమనంటే అప్పట్లో కర్నాటక ముఖ్యమంత్రిగా వున్న పెద్దాయన జె.హెచ్.పటేల్ గారి దగ్గరికి పోయి మొత్తం పెట్టుబడులంతా ఆంధ్రాకు పోతుంటే మీ పరిస్థితి ఏంటని ఎవరో అడిగితే ఆయన ఏ సమాధానం చెప్పాలో చెప్పలేక చెప్పలేక ఫ్రస్టేట్ అయిపోయి అయ్యా బాబూ, ఆ ముఖ్యమంత్రి నాకంటే బాగున్నాడేమో అందుకే అక్కడ పెట్టుబడులు పెడుతున్నారేమో అన్నారట. అయినా అప్పటికే ఐటి ఇండస్ట్రీ కర్నాటకలో 40 శాతముంటే ఆంధ్రప్రదేశ్‌లో 8 శాతం వుంది. అయినా మనం మన యాక్టివిటీ బయట బాగా కనిపించేలా వ్యవహరిస్తున్నామంటే మన రాష్ట్రం ఎంత చాకచక్యంగా పోతుందో తెలుస్తుంది. అయినా మనం విజనీర్స్ కాబట్టి మనకున్న విజన్ మేరకు 6.8 శాతం ఇండ్రస్ట్రియల్ గ్రోత్ వుంది. అంతకుముందు 8.5 శాతం వుంది. ఏదియేమైనా .....

MR.SPEAKER: Please conclude

శ్రీ బి.రాజేంద్ర నాథ్ రెడ్డి (డోను)ః చివరిగా రెండు విషయాలు చెప్పి ముగిస్తాను అధ్యక్షా. ఈ రోజు మన ప్రజలు ఏం కోరుతున్నారో గమనించాలి. ఒక సామాన్య మానవుడు బ్రతకడానికి కోరేది ఒక ఇన్‌కం, ఒక సేఫ్టీ... ఒక సెక్యూరిటీ... రైతు కోరేది నాణ్యమైన పవర్, నాణ్యమైన విత్తనాలు, సులభంగా దొరికే బ్యాంక్ లోన్. కానీ మనం అన్నిరకాలుగా హైప్ క్రియేట్ చేసి వాళ్లకు లేని ఆశలు కల్పించడమెందుకు? మనం సూపర్ హ్యూమన్‌బియింగ్స్ కాదు కదా? మన దేశం ఈనాటికి కూడా మాల్ న్యూట్రిషన్డ్ దేశం. అంటే చిన్న పిల్లలకు పౌష్టికాహారం కూడా అందించలేని పరిస్థితి. ఈ రోజున కూడా రోజుకు రూ.150/-ల ఎన్‌ఆర్‌ఈజీఎస్ పనుల కోసం కష్టపడుతున్న దేశం మనది. ఇలాంటి పరిస్థితులలో మనం ఇలాంటివి క్రియేట్ చేయడం ఎంతవరకు సబబు అని అడుగుతున్నాను. ఈ దేశమే ప్రొడ్యూస్ చేసిన ఒక మహా వ్యక్తి, ఇండియన్ ఫారిన్ సర్వీస్ ఆఫీసర్, ఫార్మర్ సెక్రటరీ, ఫార్మర్ ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా డాక్టర్ కె.ఆర్.నారాయణన్ గారు చెప్పిన మాటలను ఈ సందర్భంగా నేను గుర్తు చేయాలనుకుంటున్నాను.

...

మనం సాధించినది అంతా కూడా గర్వంగా, ధైర్యంగా చెప్పుకొన్నా కూడా అప్పుడప్పుడు మనం ఒకసారి అయినా నిజాయితీగా సెల్ఫ్ అనాలసిస్ చేసుకోవాలి. ఈ విషయంలో వారు చెప్పిన విషయాన్ని ఇక్కడ కోట్ చేస్తున్నాను.

"Fifty years into our life in the Republic we find that justice – Social, economic and political – remains an unrealized dream for millions of our fellow citizens. The benefits of our economic growth are yet to reach them. We have one of the world's largest reservoirs of technical personnel, but also the world's largest number of illiterates; the world's largest middle class, but also the largest number of people below the poverty line, and the largest number of children suffering from malnutrition. Our giant factories rise from out of squalor; our satellites shoot up from the midst of the hovels of the poor. Not surprisingly, there is sullen resentment among the masses against their condition",

స్వాతంత్ర్యం వచ్చిన 50 సంవత్సరాల తర్వాత కూడా ఇప్పటికీ.........

MR.SPEAKER: Please conclude.

శ్రీ బి.రాజేంద్రనాథ్ రెడ్డి (డోను): అధ్యక్షా, చివరి పేరాకు వచ్చాను. కె.ఆర్.నారాయణన్ గారు, మహాత్మా గాంధీ గారు ఇద్దరూ మహానుభావులే కాబట్టి వారి గురించి రెండు మాటలు చెబుతున్నాను. అందుకు 5నిమిషాల సమయం కావాలి. స్వాతంత్ర్యం వచ్చి 50 సంవత్సరాలైనా కూడా మనం సామాజిక న్యాయం, ఆర్థిక న్యాయం, రాజకీయ న్యాయం పౌరులందరికీ కల్పించలేదు. కాబట్టి మనకు మన దేశంలో సముద్రాలవంటి టాలెంట్ ఉన్నా మహాసముద్రాల వంటి పేదరికం ఉంది, మహాసముద్రాల లాగా చిన్నపిల్లలు ఆకలితో అలమటిస్తున్నారని చెప్పారు.

MR.SPEAKER: Pleas conclude.

SRI B.RAJENDRANATH REDDY (DHONE): Sir, One of the greatest persons అయినా వారు ఏమన్నారంటే.........(మైక్ కట్)

(వైఎస్సార్‌సీపీ సభ్యుల నుంచి అంతరాయం)

MR.SPEAKER: Please be seated. Now Mr.Alapati Rajendra Prasad garu.

శ్రీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ (తెనాలి): అధ్యక్షా, మీరు అనుమతించిన తరవాత సభ్యులు ఏదైనా మాట్లాడవచ్చునని మీరు ఉటంకించారు. సభ్యులు ఏదైనా మాట్లాడవచ్చునని మీరు చెప్పారు. ఏ విషయమైనా మాట్లాడవచ్చు కానీ అవాస్తవాలను వాస్తవాలుగా చిత్రీకరించే ప్రయత్నం సభలో చేయడం మంచిది కాదు. ప్రజలు మనల్ని గమనిస్తున్నారు. నేను క్లుప్తంగానే చెబుతాను. ప్రత్యేకంగా జగన్మోహన్‌రెడ్డిగారు ఇందాక మాట్లాడిన విధానం గురించి చెబుతున్నాను. సభాధ్యక్షుడు ఏమి చెప్పారని గమనించకుండా రాజేంద్రనాథ్‌రెడ్డి గారు ఏదైనా మాట్లాడవచ్చు గానీ దాని ఇంపాక్ట్ వేరేగా వెళుతుంది కాబట్టి దానిని గమనించమని చెప్పిన

విధానాన్ని వారు వేరే రకంగా తీసుకొని మాట్లాడడం మంచిది కాదు, సభా సంప్రదాయం కాదని మీ ద్వారా తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ః రాజేంద్రనాథ్ రెడ్డిగారూ, తొందరగా ముగించండి.

శ్రీ బి.రాజేంద్రనాథ్ రెడ్డి (డోను)ః అధ్యక్షా, మన దేశంలో పుట్టిన మహానుభావుడు మహాత్మా గాంధీ గారు. వారు చెప్పిన మాటలు చూస్తే – నా యాంబిషన్ ఏమంటే ప్రతి ఒక్క మనిషి కంట్లో కన్నీరు తుడవాలి అన్నారు. అపుడు మరో పెద్ద మనిషి జవహర్‌లాల్ నెహ్రూ గారు చెప్పినదేమంటే, అది చాలా కష్టమైన పని గానీ ప్రతి మనిషిలో కష్టం గానీ, ప్రతి మనిషిలో కన్నీరు కాని ఉన్నంతవరకు మన కార్యం మిగిలే ఉంటుందని చెప్పారు. అటువంటి పరిస్థితుల్లో ఈ రోజు మా పార్టీ తరపున నేను చెప్పదలచుకున్నదేమంటే ఈ రాష్ట్ర ప్రయోజనాల కోసం ప్రభుత్వానికి కచ్చితంగా మా పార్టీ నుంచి మద్దతు ఉంటుంది. At the same time, I salute the spirit of democracy of this great Nation, this State, to you Sir; to this Assembly; and importantly to my leader Jagan Mohan Reddy garu.

శ్రీ రావెల కిశోర్‌బాబు (ప్రత్తిపాడు)ః అధ్యక్షా, ప్రతిపక్ష పార్టీకి చెందిన గౌరవసభ్యులు ప్రజలను తప్పుదారి పట్టించడానికి అద్దాల మేడ ద్వారా అబద్ధాలను, అవాస్తవాలను చెప్పేందుకు ఈ సభను వాడుకున్నారు. అంత కంటే దారుణం మరొకటి లేదు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి నిరోధక పార్టీ, అభివృద్ధి నిరోధక శక్తి, ప్రగతి నిరోధక శక్తి, దళితుల అభివృద్ధిని అడ్డుకున్న వ్యక్తి, ప్రజాధనాన్ని దోచుకున్న శక్తి. ప్రజలను ముఖ్యంగా గిరిజనులు, దళితులు, పేదల పొట్ట గొట్టిన పార్టీ. 16 లక్షల ఎకరాలను అప్పనంగా దోచుకొన్న వ్యక్తులు కూర్చొన్న పార్టీ.

శ్రీ పి.విష్ణుకుమార్‌రాజు (విశాఖపట్నం నార్త్)ః అధ్యక్షా, రాజేంద్రనాథ్‌రెడ్డి గారు మంచి మంచి పిట్టకథలు, పొడుపుకథలు చెబుతూ కొన్ని వాస్తవాలు కూడా చెప్పారు. కానీ నాకు పొడుపుకథలు, పిట్టకథలు చెప్పడం రాదు. అందుకనే నేను అన్నీ నిజాలే చెబుతాను. వారు చెప్పిన దాంట్లో కొన్ని వాస్తవాలు కూడా ఉన్నాయి. రాజేంద్రనాథ్‌రెడ్డి గారు చెప్పినట్లుగా ప్రతిపక్ష పార్టీ నుంచి వారు సహకారం అందిస్తున్నప్పుడు తీసుకొనడంలో తప్పేమి ఉంది? ఈ రోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్‌గారు ఉభయసభలనుద్దేశించి చేసిన ప్రసంగానికి ధన్యవాదాలు చెప్పేందుకు అవకాశం కల్పించినందుకు మీకు ధన్యవాదాలు. అధికారపక్షానికి రెండున్నర గంటల సమయం, ప్రతిపక్షానికి గంటన్నర సమయం ఇచ్చారు కాబట్టి నాకు కనీసం ఒక గంట ఇవ్వాలని కోరుతున్నాను.

మనమందరం గుర్తుంచుకోవాల్సిన విషయమేమంటే మనమంతా ఆంధ్రులం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల గురించి, రాష్ట్రాభివృద్ధి గురించి రాజకీయ నాయకులు, పార్టీలు రాజకీయాలకు, రాజకీయ స్వలాభాపేక్షకు అతీతంగా పనిచేయాల్సిన అవసరముంది.

తెలుగువారు ఎక్కడున్నా, ఎంత ఉన్నతస్థాయిలో ఉన్నా మన రాష్ట్రానికి చేయాల్సిన సహాయం చేస్తూనే ఉంటారు. అదే విధంగా మా పార్టీ నాయకులు కేంద్ర మంత్రి శ్రీ వెంకయ్య నాయుడు గారు మన రాష్ట్రానికి చేసిన మేలు ఎవరూ మరచిపోలేరు. కానీ ఇప్పుడు కొంతమంది ప్రతిపక్ష సభ్యులు తమ రాజకీయ స్వప్రయోజనాల కోసం వెంకయ్య నాయుడుగారిని విమర్శిస్తూ సభను తప్పుదోవ పట్టిస్తున్నారు. ఆ విషయంలో కొన్ని విషయాలు మీ ద్వారా సభకు తెలియజేయాల్సిన అవసరముంది. రాష్ట్ర విభజన సమయంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండి కూడా వారు సంతకాలు పెడితే అప్పుడే రాష్ట్రానికి ప్రత్యేక హోదా వచ్చేది. అప్పుడే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా కల్పించకుండా ఇపుడు రాష్ట్రంలో కాంగ్రెస్ నాయకులు మన రాష్ట్రానికి ప్రత్యేక హోదా కోసం కోటి సంతకాల సేకరణ కార్యక్రమం మొదలుపెట్టారు. ఈ విధంగా చేయడం ప్రజలను తప్పుదోవ పట్టించడమే కాకుండా ప్రస్తుత కేంద్ర ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నారు. ఆ విధంగా చేయడానికి వారికెటువంటి నైతిక హక్కు లేదు. అయినప్పటికీ వారి ప్రయత్నం వారు చేసుకుంటున్నారు  కానీ ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు. ఆంధ్ర రాష్ట్రాభివృద్ధికి భారతీయ జనతా పార్టీ నేతృత్వంలోని మోది ప్రభుత్వం కట్టుబడి ఉందని చెబుతున్నాను. ఇందులో ఎటువంటి సందేహం లేదు.

కొన్ని రాజకీయ పార్టీలు, మిత్రపక్షాలకు చెందిన కొంతమంది నాయకులు కూడా అపోహపడి ఎవరికి తోచిన విధంగా వారు మాట్లాడుతున్నారు. అలా చేయడం రాష్ట్ర ప్రయోజనాలకు ఎంత మాత్రం మంచిది కాదని మరొకసారి చెబుతున్నాను. మాకు మాటలు రాక కాదు, కానీ మిత్రధర్మాన్ని దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రయోజనాలకోసం మేం మాట్లాడే ప్రతి మాటా జాగ్రత్తగా మాట్లాడుతున్నాం. మేం మాట్లాడడంలేదని భ్రమిస్తూ దానిని మా అసహాయతగా మాత్రం ఎవరూ అనుకోకూడదు. మొన్న బడ్జెట్‌లో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి నిధులేమీ కేటాయించలేదని కేంద్రంపై దుష్ప్రచారం మాత్రం బ్రహ్మాండంగా చేస్తున్నారు. వాస్తవాలను పక్కనపెట్టి ప్రజలలోకి అవాస్తవాలను తీసుకెళుతున్నారు. ఇటీవల కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో పోలవరం ప్రాజెక్టు అథారిటీకి కేంద్రం రూ.100 కోట్లు కేటాయిస్తే, ఆ కొద్ది మొత్తాన్ని పోలవరం ప్రాజెక్ట్‌కు కేటాయించారనే విధంగా కేంద్ర ప్రభుత్వంపై, భారతీయ జనతా పార్టీపై దుష్ప్రచారం చేస్తూ మా పార్టీ మీద బురదజల్లే కార్యక్రమం చేస్తున్నందున అటువంటివి విరమించుకోవాలని మీ ద్వారా కోరుతున్నాను. వాస్తవాలు తెలుసుకొని మాట్లాడండి. కేంద్ర ప్రభుత్వం కేటాయించిన రూ.100కోట్లు పోలవరం అథారిటీకి కేటాయించినవి. పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణానికి కావలసిన నిధులను కేంద్ర ప్రభుత్వం ఎఐబిపి పథకం కింద కేటాయిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం చెప్పినట్లుగా 2018 నాటికి పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం పూర్తి అవుతుందనే నమ్మకం నాకుంది. కాకపోతే కొంచెం ఆలస్యం అయినా కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులన్నీ వస్తాయని మీ ద్వారా సభ్యులకు తెలియజేస్తున్నాను. ఇంతకు ముందు రాజేంద్రనాథ్ రెడ్డి గారు చెప్పినట్లుగా పట్టిసీమ ప్రాజెక్టు గురించి ప్రజలకు కొన్ని అపోహలున్నందున వాటిని తొలగించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే.

అవసరమైతే అఖిలపక్ష కమిటీని ఏర్పాటుచేసి కేంద్ర జలసంఘం సలహా కూడా తీసుకొని ఈ విషయంలో ముందుకు వెళ్లాల్సిందిగా నేను కోరుతున్నాను.

ఇంతకు ముందు మనకు సమైక్య రాష్ట్రంలో వేసవి కాలంలో విపరీతంగా విద్యుత్ కోతలు ఉండేవి. నాలుగు గంటలు, ఎనిమిది గంటలు, పన్నెండు గంటలు, కొన్ని సార్లు రోజంతా విద్యుత్ ఉండేది కాదు. పరిశ్రమలకైతే పవర్ హాలిడే ప్రకటించిన విషయం అందరికీ తెలిసినదే. అదే విధంగా పరిశ్రమల యజమానులు కూడా జనరేటర్ల మీద పరిశ్రమలను నడిపించి ఎన్నో కష్టనష్టాలు, నానా ఇబ్బందులు పడే పరిస్థితుల్లో కేంద్రంలో నరేంద్ర మోదీగారి నాయకత్వంలోని ప్రభుత్వం దేశంలో మూడు రాష్ట్రాలలో నిరంతర విద్యుత్ సరఫరా అందించాలన్న పథకంలో భాగంగా మూడు రాష్ట్రాలను ఎంపిక చేయగా మన రాష్ట్రాన్ని  కూడా అందులో చేర్చి 24 గంటలూ, వారం రోజులూ విద్యుత్ సరఫరా ఉండేలా కేంద్రం తన సహాయ సహకారాలు అందించింది. తప్పనిసరిగా ఈ విషయంలో ఈ సభ ద్వారా మనం కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేయాలి.

అదే విధంగా రాయలసీమ ప్రాంతానికి 2500మె.వా. సోలార్ పవర్‌ప్లాంట్, విశాఖపట్నంలో 4000మె.వా. థర్మల్ పవర్ ప్లాంటుకు కూడా కేంద్ర ప్రభుత్వం అనుమతించడాన్ని కూడా మనం హర్షించాలి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన బిల్లులో ఎక్కడా కూడా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 24 గంటలూ, వారం రోజులూ విద్యుత్ సరఫరా ఇస్తామని పొందుపరచలేదు. కానీ 24 గంటలూ, వారం రోజులూ విద్యుత్ సరఫరా అందిస్తున్న ఘనత కేంద్ర ప్రభుత్వానికి దక్కింది. ఆ విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు చేస్తున్న కృషిని  కూడా కేంద్ర ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుంది. ఎన్నో విషయాలు విభజన బిల్లులో లేనప్పటికీ రాష్ట్రానికి కేంద్రం సహాయసహకారాలు అందిస్తున్నప్పటికీ వాటిని ప్రజలలోకి తీసుకెళ్లడంలో మేం కొంత విఫలమైన మాట వాస్తవం. కొంతమంది నాయకులు జమ్మిచెట్టుపై అస్త్రాలున్నాయి, మా నాయకుడు ఆదేశిస్తే మా అస్త్రాలను తీసి సంధిస్తామని ప్రకటనలు చేస్తున్నారు. ఆ విధంగా మాట్లాడడం మన రాష్ట్రాభివృద్ధికి మంచిది కాదు. తప్పనిసరిగా అవసరమని వారు భావించి అస్త్రాలను ప్రయోగిస్తే తిరిగి ఆ అస్త్రాలు ప్రయోగించిన వారిపైనే పడతాయి,  తద్వారా రాష్ట్ర ప్రజలకు ఇబ్బంది కలుగుతుంది. దయచేసి ఇటువంటి ప్రకటనలు చేయడం మానుకోవలసిందిగా మీ ద్వారా కోరుతున్నాను.

గత 58 సంవత్సరాలలో ఎప్పుడు కూడా అవశేషాంధ్రప్రదేశ్‌లోని 13 జిల్లాలలో అత్యుత్తమమైన ఉన్నత విద్యాసంస్థలు స్థాపించలేదు. నరేంద్ర మోదీగారి నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఈ ఆరు నెలల కాలంలో ఏడు అత్యున్నత ఉన్నతవిద్యా సంస్థలను కేటాయించింది. వాటి స్థాపనకు రూ.7500కోట్లు వెచ్చిస్తున్నది.  ఐఐటి, ఐఐఎస్, ఎన్ఐటి, ఐఐఎం, కేంద్రీయ విశ్వవిద్యాలయం, గిరిజన విశ్వవిద్యాలయం తదితరాలు ఉన్నాయి. నాకు చాలా తక్కువ

సమయం ఇచ్చారు కాబట్టి తొందరగా ముగించాలి. 2014-15 సంవత్సరానికి మన రాష్ట్రానికి రెవెన్యూ లోటు ఎంత ఉందో, అందులో ఒక్క రూపాయి కూడా తగ్గకుండా కేంద్ర ప్రభుత్వం భర్తీ చేస్తుంది ఆ బాధ్యత వారిపై ఉంది. కాబట్టి కేంద్ర ప్రభుత్వం కూడా సిద్ధంగా ఉంది. కాబట్టి ప్రజలకు లేనిపోని మాటలు చెప్పి మభ్యపెట్టాల్సిన అవసరం లేదు. 14వ ఆర్థిక సంఘం సిఫార్సులను పూర్తిస్థాయిలో అంగీకరించిన కేంద్రంలో భారతీయ జనతా పార్టీ నేతృత్వంలోని ప్రభుత్వం రాష్ట్రాలకు ఎక్కువ నిధులు అందించే విధంగా కేంద్ర పన్నుల వాటాలో గతంలో రాష్ట్రాలకు 32శాతం కేటాయిస్తుండగా దానిని ప్రస్తుతం 42 శాతానికి పెంచినది. ఆ ఘనత భారతీయ జనతా పార్టీ ప్రభుత్వానికే దక్కుతుంది. ఉమ్మడి రాష్ట్రంలో 13వ ఆర్థికసంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి లక్షా 606కోట్ల రూపాయలు కేటాయించింది. రాష్ట్ర విభజన ద్వారా చూస్తే 88 శాతం జనాభా కలిగిన 13 జిల్లాలకు వచ్చినది రూ.58,357కోట్లు మాత్రమే. ప్రస్తుతం రాష్ట్రం విడిపోయిన తర్వాత 14వ ఆర్థిక సంఘం 13 జిల్లాలతో కూడిన రాష్ట్రానికి కేటాయించినది రూ.1,69,969కోట్లు. అంటే సుమారు మూడు రెట్లు ఎక్కువ కేటాయించింది. ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఎవరూ కూడా కేంద్ర ప్రభుత్వం నిధులు అందించడంలేదనే అపోహకు లోనుకావలసిన అవసరం లేదు. నరేంద్ర మోదీ గారి నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం తప్పనిసరిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రావలసిన నిధులకోసం ఏవిధమైన ఇబ్బంది పడకుండా తప్పనిసరిగా చేస్తుంది.

రాష్ట్ర రాజధాని నిర్మాణానికి కావలసిన 33వేల ఎకరాల భూసమీకరణను చంద్రబాబు నాయుడు గారు కేవలం 60 రోజులలోనే ప్రజల నుంచి సమీకరించడం సామాన్య విషయం కాదు. నిజంగా ఈ విషయాన్ని గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో పెట్టాలి. ఎందుకంటే చాలా తక్కువ సమయంలో భూసమీకరణ చేసిన ఘనత వారికే దక్కింది. ఎక్కడైనా కొద్దిగా మిగిలి ఉంటే ఆ భూమి కూడా తప్పనిసరిగా అవసరమనుకుంటే ఆ రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా సమీకరించవలసిందిగా కోరుతున్నాను. రాష్ట్ర విభజన తర్వాత మన రాష్ట్రానికి ఎంత రెవెన్యూ లోటు ఉందో, రాజధాని నిర్మాణానికి అవసరమైన నిధులన్నీ తప్పనిసరిగా కేంద్రం నుంచి నియమనిబంధనలకు అనుగుణంగా వస్తాయి. రాజధాని నిర్మాణానికి అవసరమైన నిధుల గురించి డీటైయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్టు కేంద్రానికి సమర్పిస్తే కేంద్రం నిధులు విడుదల చేయడానికి సిద్ధంగా ఉంది. రాష్ట్రంలోని 7 వెనుకబడిన జిల్లాలకు జిల్లాకు రూ.50కోట్లు చొప్పున మొదటి విడతగా రూ.350కోట్లు కేంద్రం విడుదల చేసింది.

భారతీయ జనతా పార్టీ మొదటి నుంచీ నదుల అనుసంధానానికి పెద్దపీట వేసింది. అందుకోసం కేంద్ర బడ్జెట్‌లో రూ.4,232కోట్లు కేటాయించింది. ఇందులో భాగంగా కాకినాడ, విజయవాడ, చెన్నై, పుదుచ్చేరి వరకు జలమార్గాన్ని సుమారు రూ.1000కోట్లతో పునరుద్ధరించడానికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది. పోలవరం ప్రాజెక్ట్ కింద ముంపు ప్రాంతంలోని మండలాలను, గ్రామాలను కేంద్రంలో ప్రధానమంత్రిగా నరేంద్ర మోదీ గారు

ప్రమాణ స్వీకారం చేసిన కొద్ది రోజులలోనే ఆర్డినెన్స్ జారీ చేశారంటే నరేంద్ర మోదీ గారికి దేశంలోని 29 రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పట్ల ఎంత ప్రేమ ఉందో తెలుసుకోవాలని కోరుతున్నాను. (బెల్) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్‌కు రైల్వే జోన్ రావాల్సి ఉంది. ఆ దిశలోనే కేంద్ర ప్రభుత్వం పరిశీలిస్తుందని మా ఉద్దేశం. మన రాష్ట్రానికి రైల్వే జోన్ తప్పనిసరిగా ఏర్పాటు చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వం మీద ఉంది. విశాఖపట్నం కేంద్రంగా రైల్వే జోన్‌ని ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. అదే విధంగా రైల్వే శాఖ మన రాష్ట్రంలో చేపట్టబోయే పనులకు కేటాయించిన నిధుల లిస్టు చూస్తే చాలా పెద్దది. కానీ సమయాభావంవల్ల నేను పూర్తిగా తెలియజేయలేకపోతున్నాను. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా కల్పించడానికి చాలా ఇబ్బందికర పరిస్థితులున్నాయి.

...

స్పెషల్ స్టేటస్ పైన చాలా మంది confusion లో ఉన్నారు. స్పెషల్ స్టేటస్ అంటే External Financial Assistance ద్వారా మనకు కేంద్ర నుంచి వచ్చే నిధుల్లో 90 శాతం కేంద్రం భరిస్తుంది 10 శాతం మన రాష్ట్రం భరించాలి. ఇది తప్ప, రెండోది ఇండస్ట్రియల్ ఇన్‌సెంటివ్స్‌గానీ, ఎక్సైజ్ డ్యూటీ ఎగ్జెంప్షన్స్ గానీ, సర్వీస్ ట్యాక్స్ ఎగ్జెంప్షన్స్ గానీ ఏవి కూడా ఈ స్పెషల్ స్టేటస్‌కి సంబంధం లేవు. ఇది కేవలం External Financial Assistance మాత్రమే తప్ప, వేరేదేమి లేదని తమరి ద్వారా  తెలియజేస్తున్నాను. ప్రజల్లో చాలా confusion ఉంది. ఏదో స్పెషల్ స్టేటస్ రాలేదు, మా రాష్ట్రానికి అన్యాయం జరిగిపోయిందనేది మాత్రం అవాస్తవం. మరొక ముఖ్యమైన విషయాన్ని మీకు తెలియజేసుకొంటున్నాను. ఒకవేళ 10 సంవత్సరాల క్రితం రాష్ట్రానికి స్పెషల్ స్టేటస్ వచ్చి ఉంటే  మన రాష్ట్రానికి ఎన్ని నిధులు వస్తాయో ఇప్పటి వరకు లెక్కేయండి. మన రాష్ట్రం అంటే 13 జిల్లాలకు  ఎన్ని నిధులు వస్తాయో లెక్కేస్తే  ఆ నిధులను కేంద్ర నుంచి తీసుకువచ్చే ప్రక్రియలో మేము ఉంటామని తమరి ద్వారా సభకు తెలియజేస్తున్నాను. నమస్కారం అధ్యక్ష.

శ్రీ వి. ప్రభాకర్ చౌదరి (అనంతపూరు అర్బన్)ః అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే కార్యక్రమంలో నాకు అవకాశం ఇచ్చినందుకు మీకు ప్రత్యేకమైన ధన్యవాదాలను తెలుపుతున్నాను. ఈ రోజు రాష్ట్ర గవర్నర్ గారి ప్రసంగంలో రాష్ట్ర విభజన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం యొక్క విధానాలు, రాబోయే బడ్జెట్లో ఉన్న విషయాలను, ఒక డాక్యుమెంటుగానే తీసుకోవాలని సహచర శాసనసభ్యులు చెప్పడం జరిగింది. నిజంగానే ఆ గవర్నర్ ప్రసంగంలో సారాంశానికి అనుగుణంగానే నేను మాట్లాడదల్చుకున్నాను. ఈ రాష్ట్రం విడిపోవడానికి కారణాలను అన్వేషించే తరుణంలో ఎ.ఒ.హ్యూమ్ అనే ఆంగ్లేయుని నేతృత్వంలో ఏర్పడిన కాంగ్రెస్ పార్టీ విభజించు పాలించు అనే సూక్తికి, విధానానికి అనుగుణంగా ఉన్న కాంగ్రెస్ పార్టీని, అదే విధివిధానాలతో ఈ రాష్ట్రాన్ని విభజించాలని అనుకోవడానికి అఖిల భారత కాంగ్రెస్ పార్టీ నిర్ణయించిన విషయాన్ని ఈ సభకు గుర్తు చేస్తున్నాను. దానికి కారణం ఈ రాష్ట్రంలో ఉన్న

తెలుగుదేశం పార్టీ, దేశంలో ఉన్న ప్రధాన రాజకీయ పక్షాలు, లోక్‌సభ సభ్యుల సంఖ్య పరిమితమైన పరిధిలో ఉన్న పరిస్థితుల్లో, ప్రధాన ప్రతిపక్షంగా మూడు దశాబ్దాల క్రిందట ఉన్న తరుణంలో మాధవరెడ్డి అనే వ్యక్తి ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న తరుణాన్ని నేషనల్ ఫ్రంట్, అదే విధంగా ఎన్‌డీఏ లాంటి జాతీయ మండళ్లు ఏర్పడినప్పటికీ, దేశ రాజకీయాల్లో కేంద్ర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంలో తెలుగువారి పాత్ర ప్రముఖంగా ఎన్.టి.రామారావు గారు, చంద్రబాబు నాయుడు గారి పాత్ర ఉంది. 42 లోక్ సభ స్థానాలు ఈ రాష్ట్రంలో ఉన్నాయి. ఈ యొక్క లోక్ సభ స్థానాలను విభజిస్తే మేము రాజకీయంగా పబ్బం గడుపుకోవచ్చనే కపట రాజకీయ దమన నీతి కోసం ఈ రాష్ట్రాన్ని రెండుగా విభజించిన వాస్తవాన్ని మనం గుర్తెరగాలని ఈ సభాముఖంగా తెలియజేస్తున్నాను. ఆ రోజు రాష్ట్రాన్ని విభజించారు. రాష్ట్రాన్ని విభజించడానికి రాజకీయ కారణాలు ఉన్నప్పటికీ, ఆనాడు 1937లో గానీ 1956లో గానీ కడప కోటిరెడ్డి గారు, భోగరాజు పట్టాభి సీతారామయ్య గారు, కేవీ రంగారెడ్డి గారు అదే విధంగా పప్పూరి రామాచారి వంటి ఎంతోమంది మహోన్నతులు కూర్చున్న ఆ యొక్క రాష్ట్రం తమిళనాడు నుండి విడిపోయినప్పుడు గానీ, హైదరాబాద్‌తో విలీనమైనప్పటికీ గానీ, ఆనాడు తెలుగువాళ్లు అందరూ కూర్చొని రాష్ట్ర విభజన కోసం ప్రయత్నం చేసి తెలుగు వాళ్లకు అధికారమిస్తే, తెలుగువాళ్లు కానటువంటి, తెలుగు భాషే రానటువంటి ఇతర రాష్ట్రాలలో ఉన్న కేంద్ర మంత్రులతో కమిటీని వేసి రాష్ట్రాన్ని విభజిస్తే దానిని మనం ఒక సవాలుగా, ఒక పగగా, ద్వేషంగా ఆత్మగౌరవాన్ని యినుమడించే రీతిలో రాష్ట్రాన్ని పునర్మించుకోవాల్సిన బాధ్యతను గుర్తెరిగి వ్యవహరించాల్సిన ప్రజా ప్రతినిధులుగా మనం ఏవిధంగా మన బాధ్యతను నిర్వహిస్తున్నామో సభ్యులందరూ ఆత్మవిమర్శ చేసుకోవాల్సిందిగా మనవి చేస్తున్నాను. ముఖ్యంగా ప్రధాన ప్రతిపక్ష నేత ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి కావాలని ఆరోజున కోరుకున్నారు. కానీ ప్రజలు ప్రధాన ప్రతిపక్ష నేతగా వారికి అవకాశం ఇచ్చారు. తన బాధ్యతను ఏ విధంగా నిర్వహించాలి, ప్రజల పక్షాన సముచితమైన సలహాలను ప్రభుత్వానికి ఏ విధంగా ఇవ్వాలి, ఎక్కడైనా ప్రభుత్వంలో లోపభూయిష్టంగా గానీ, అక్రమాలు గానీ, అవినీతి గానీ, ఇతర కుంభకోణాలు గానీ జరిగితే సముచితమైన సలహాలనిచ్చి ప్రజలకు మెరుగైన జీవితాలు కలగడానికి దోహదపడే రీతిలో తన విజ్ఞానం, తన వ్యాపార సంస్థల్లో తనకున్న అపారమైన అనుభవం, తన చుట్టూ ఉన్న అనేక మంది నిష్ణాతులు, సలహాదార్ల అందరితో తీసుకున్న విషయాలను ప్రభుత్వానికి, ప్రజలకు, సంక్షేమ పథకాలకు ఉపయోగపడే రీతిలో ప్రధాన ప్రతిపక్ష నేత వ్యవహరించాలి. ఆ విధంగా కాకుండా తాను కేవలం విమర్శలతోనే ఈ శాసనసభను నియంత్రిస్తామని అనుకోవడం సరైన పద్ధతా అని అడుగుతున్నాను.

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ఆనాడు ప్రతిపక్ష నాయకుడిగా ఉండి, ఒరిస్సాలో గానీ, ఉత్తరాఖండ్‌లో గానీ, వారు ముఖ్యమంత్రి కాకపోయినా, తెలుగు వారి ఆత్మ గౌరవం కోసం, తెలుగు వారు విపత్తులో ఉన్నప్పుడు వారిని ఆదుకోవాలనే ఒకే ఒక్క ఆశయంతో ఆ ప్రాంతానికి వెళ్లి తను ప్రత్యేకమైన చొరవ చూపి, తెలుగు వారి ఇబ్బందులను గుర్తించి పని

చేశారు. అదే విధంగా ముఖ్యమంత్రి గారు హుదుద్ తుఫాన్ సందర్భంలో విశాఖపట్నం వెళ్లి అక్కడ బస్సులో పడుకొని ఆ ప్రాంతంలో ఉన్న నిర్వాసితుల కోసం శ్రమిస్తే ప్రధాన ప్రతిపక్ష నేత తాను నిర్వహించిన కర్తవ్యం ఏమిటో ఒక్కసారి ఆత్మ విమర్శ చేసుకోవాల్సిన అవసరం లేదా అని తమరి ద్వారా అడుగుతున్నాను.

అంతేకాదు, ఈరోజు స్మార్ట్ సిటీ గురించి సోదరుడు చెప్పారు. స్మార్ట్ సిటీ గురించి మాట్లాడుతున్నాము, అది నరేంద్ర మోదీగారు గానీ, చంద్రబాబు నాయుడు గారు గానీ, ఎవరు చెప్పినా మంచి చెప్పినప్పుడు వినాల్సిన బాధ్యత ప్రజాప్రతిధులుగా మన మీద ఉంది. అలాంటి పరిస్థితులను ప్రక్కనబెట్టి ఏదో దత్తత తీసుకుంటున్నారంట అని మాట్లాడితే ఎట్లా? సమాజంలో మనకు ఉన్న ఆరోగ్యం, మనకున్న మేధస్సు, ఇతరత్రా సంపద, సంపాదించిన ఇతరత్రా విషయాలను కూడా సమాజంలో కొంత భాగమైన పొరుగువాడికి తోడ్పడటానికి ఉపయోగపడే విధంగా ప్రజా ప్రతినిధులుగా మానవత్వాన్ని చాటాలని గుర్తెరిగే రీతిలో ఈ స్మార్ట్ సిటీల కోసం దత్తత తీసుకోండంటే దానిని కూడా అవహేళన చేస్తూ మాట్లాడే పరిస్థితికి వస్తే ఇక ఏమని చెప్పాలి?

అదే విధంగా ఈరోజు ఒకటి గుర్తుకు వస్తుంది. It takes geis to build a city, but It takes hardly an hour to destroy it. ఒక నగరాన్ని నిర్మించాలంటే చాలా కాలం పడుతుంది. రాష్ట్ర నూతన రాజధానిని నిర్మించాలని 33 వేల ఎకరాలను ప్రజలు స్వచ్ఛందంగా ఇస్తే అందులో మిగిలేది 7 వేల ఎకరాలే. ఆ ఏడు వేల ఎకరాల్లోనే రాజధాని నిర్మాణాన్ని చేపడదామంటే వీళ్లు అంటున్నారు 33 వేల ఎకరాలు 33 వేల ఎకరాలని చెప్పిందే చెప్పి, ప్రజలను మభ్యపెట్టి ఏదో అన్యాయం చేస్తున్నారనే ఒక అపోహను కలిగించడానికి ప్రయత్నం చేయడం ధర్మమా, న్యాయమా, ప్రధాన ప్రతిపక్ష నేత ఆలోచించాల్సిందిగా కోరుతున్నాను. 33 వేల ఎకరాల్లో అర్ధ భాగం ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కి పోతుంది, మిగిలిన అర్థ భాగంలో అక్కడ ఉన్న రైతులకు ఇస్తే మిగిలేది ఏడు వేల ఎకరాలు. ఆ ఏడు వేల ఎకరాల్లో అసెంబ్లీ లేదా సెక్రటేరియట్ వంటివే కాదు. ఇతరత్రా ప్రజాప్రయోజనకరమైన కేంద్ర విశ్వవిద్యాలయాలు రావాలన్నా, అగ్రికల్చర్ యూనివర్శిటీ, అదే విధంగా విమానాశ్రయం వంటి వాటిని ఏర్పాటు చేయాలంటే నాలుగైదు వేల ఎకరాలు కావాలి. నేను ఒక్కటే తమరి ద్వారా ప్రధాన ప్రతిపక్ష నాయకుడి గారిని అడుగుతున్నాను. బ్రాహ్మణీ స్టీల్స్‌కి 4500 ఎకరాలను కడప జిల్లాలో ఇచ్చారు, అదే విధంగా 8,844 ఎకరాలను లేపాక్షి హబ్‌కి ఇచ్చారు, వ్యాన్‌పిక్‌కి 28 వేల ఎకరాలను ఇచ్చారు, అంటే వ్యక్తుల ప్రయోజనాల కోసం, తన యొక్క బంధువుల ప్రయోజనాల కోసం, ప్రైవేటు సంస్థలకు అయితే అప్పనంగా అప్పజెప్పొచ్చు, ఈ రాజధానిని చంద్రబాబు నాయుడు గారు తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో ఉన్న వ్యక్తులకు కట్టబెట్టలేదు. అయిదు కోట్ల మంది ప్రజల అవసరాల కోసం, భావితరాల భవిష్యత్తు కోసం, ఇతర రాష్ట్రాల్లో దేశాల్లో ఉన్న తెలుగు వాళ్లు కాలర్ ఎగరేసుకుంటూ ఆత్మగౌరవంతో నడవడానికి పౌరుషంతో పనిచేస్తుంటే, దానికి సహకరించాల్సిన

బాధ్యత కలిగిన ప్రతిపక్షనాయకుడుగారు ఈ విధంగా మాట్లాడటం ఏ విధంగా ధర్మమో 5 కోట్ల మంది ప్రజలు చూస్తున్నారు.

ఈ సందర్భంగా నాకు ఒక కథ గుర్తుకొస్తోంది. ఒక తండ్రికి నలుగురు కుమారులు ఉన్నారు. ఒక కొడుకు బయటకు వెళ్లి పగలూ, రాత్రి శ్రమించి కొంత సొమ్మును తెచ్చి తండ్రికి ఇచ్చేవాడు, ఆ తండ్రి ఆలోచించాడు, నీవు ఏదో చేస్తున్నావు నాయనా ఏమి చేస్తున్నావు అంటే – నేను ఒక రాజకీయ నాయకుడి దగ్గర పని చేస్తున్నాను అన్నాడు. నిజంగా అతను ఏదో పని చేస్తున్నాడని భావించిన ఆ తండ్రి ఒక ఆలోచన చేసి, ఆ రాజకీయ నాయకుడ్ని పట్టుకొని మిగిలిన ముగ్గురు కుమారులకు కూడా ఉపాధిని కల్పించమని చెప్పి, మొదటి కుమారునితో మిగిలిన ముగ్గురు కుమారులను పంపించాడు. ఆ నలుగురు కుమారులు రాజకీయ నాయకుడి దగ్గరకు వెళ్లితే, ఆ రాజకీయ నాయకుడు ఏమి చేశాడంటే, ఒక టార్చ్‌లైట్, ఒక సంచి, ఒక కత్తినిచ్చి నాలుగు ఇళ్లను దోచుకొని రమ్మని ఒక గ్రామానికి పంపించాడు. పాపం రాత్రంతా కష్టపడ్డారు, ఉదయం రాజకీయనాయకుడి దగ్గరకు వచ్చారు. పెద్ద కుమారుడేమో రక్తసిక్తమైన చేతులతో వచ్చి పెద్ద మూటను ఆ నాయకుడికి ఇచ్చాడు, రెండో కుమారుడు కొంత రక్తం చేతులతో కొంత తక్కువ మోతాదు ఉన్న మూటను ఇచ్చాడు. మూడు, నాలుగవ కుమారులు కొద్ది మోతాదు కలిగిన మూటలను ఇచ్చారు. అప్పుడు ఆ నాయకుడు అడిగాడు, ఎందుకు మూటలు తక్కువ ఉన్నాయంటే, పెద్ద కొడుకు చెప్పాడు ఒక ఇంట్లోకి వెళ్లి ఆ ఇంట్లో ఉన్న తల్లీదండ్రిని, పిల్లలను చంపేసి ఉన్నదంతా దోచుకొని వచ్చాను అన్నాడు. ఎందుకు చంపావయ్యా అంటే నేనో నువ్వో రేపు సాక్షాధారాలతో బయటపడతాము కాబట్టి సాక్ష్యాధారాలు లేకుండా మొత్తాన్ని రూపుమాపడానికి ఆ కుటుంబం మొత్తాన్ని చంపేశానని చెప్పాడు.

...

రెండవ కుమారుడు చెబుతాడు తల్లిదండ్రులను మాత్రమే చంపాను. పిల్లలను వదిలేశాను. కొంత మోతాదులో ఉన్నటువంటి బంగారు నగలను తెచ్చానని చెబుతాడు. మూడవ కుమారుడు ఏమని చెబుతాడంటే, నలుగురు చిన్న పిల్లలను మరియు ఆ కుటుంబంలో ఉన్నటువంటి పెద్దలను చితకబాది కొంత దోచుకుని వచ్చానని చెబుతాడు. ఆఖరి వాడు ఏమని చెబుతాడంటే, నేను ఎవరినీ కొట్టలేదు, ఉన్నది, దొరికింది మాత్రమే దోచుకున్నాను. చెవిలో ఉన్నటువంటి బంగారుపోగులు, ముక్కుపుడకలు, తాళిబొట్టు అడిగితే కూడా ఉదారంగా, మానవత్వంతో వెనక్కి ఇచ్చానని చెబుతూ చిన్న మూటను తీసుకువస్తే, ఆ నాయకుడికేమో మొదటి కుమారుడు మంచివాడు అయితే ప్రజలకేమో ఆఖరి కుమారుడు మంచివాడనేటటువంటి నగ్నసత్యాన్ని కూడా అందరూ గుర్తుపెట్టుకోవాలి. చివరకు ఆ నలుగురు కుమారులు వచ్చి జరిగిన విషయాన్ని తండ్రికి చెబుతారు. పెద్దవాడు ఇట్లా తప్పు చేస్తున్నాడు, తమ్ముళ్లను కూడా దొంగతనం ఊబిలోకి తెచ్చాడేమిటని ఆలోచించి తండ్రి ఒక గురువు గారి దగ్గర నలుగురు కుమారులకు ట్యూషన్ పెట్టించారు. ఎందుకంటే సభలో ట్యూషన్ గురించి ప్రస్తావన వచ్చింది కాబట్టి చెబుతున్నాను.

ఆ తండ్రి  తన నలుగురు కుమారులను ఒక వేద పాఠశాలకు తీసుకువెళ్లి ఒక గురువు దగ్గర ఉంచి పాఠాలు నేర్చుకోమని చెప్పాడు. వేద పాఠశాలకు చెందిన గురువు, పిల్లలకు పాఠాలు చెప్పడం మొదలుపెట్టాడు. వేదాల గురించి పిల్లలకు చెప్పాడు, శ్రీకృష్ణుడి గురించి గురువు చెబుతుంటే, పెద్దవాడు నిల్చొని శ్రీకృష్ణుడి గురించి కాదు నాకు నరకాసురుడి గురించి చెబితే వింటానని అంటున్నాడు.  అదే విధంగా ఇతరత్రా గురువు గారు రామాయణం గురించి చెబుతుంటే, అది కాదు నాకు రావణాసురుడి గురించి చెబితే వింటానని అంటున్నాడు. అదే విధంగా గురువు గారు పర్యావరణం గురించి చెబుతుంటే, పర్యావరణం గురించి కాదు, అడవి దొంగ వీరప్పన్ గురించి చెబితే వింటానని అంటున్నాడు. అప్పుడు గురువు గారు పిల్లల తండ్రిని పిలిచి, నేను చివరి ఇద్దరు సోదరులకైతే చదువు చెప్పగలను, పాఠాలు నేర్పగలను గానీ మిగతా ఇరువురు కుమారులను ఎవరూ మార్చలేరని చెప్పి ఎందుకు వీళ్లకు ఈ విధమైన మూఢత్వం, మూర్ఖత్వం వచ్చిందని, ఈ విధమైన చెడు ఆలోచన ఎందుకు వచ్చిందని గురువు గారు తండ్రిని నిలదీస్తే అప్పుడు ఆ తండ్రి చెబుతాడు ఫలానా  పొరుగూరులో ఉన్నటువంటి గంగారెడ్డి అనే నాయకుడి దగ్గరకు తీసుకువెళ్లి వీళ్లను చేర్చాను. అందుకే ఆ ఇద్దరు కుమారులు ఆ విధంగా తయారయ్యారని చెబుతుంటే, ఆ వేద పాఠశాల గురువు గారు స్పందిస్తూ, మీరు ఇప్పుడు చెబుతున్న గంగారెడ్డి అనే నాయకుడు ఎవరో కాదు, గతంలో ఈ ఊరిలో దొంగతనాలు చేసే  వ్యక్తి, మళ్లీ పొరుగూరుకు వెళ్లి దొంగతనాలు, దోపిడిలు చేస్తూ, రాజకీయ అవతారం ఎత్తి పోలీస్ రికార్డుల్లోకి ఎక్కాడు. కాబట్టి కనీసం మీ ఇద్దరి కుమారులకు ఇప్పుడైనా చెప్పు. ఆ ఇద్దరు పెద్ద సోదరులనైనా చేసిన నేరం ఒప్పుకుంటే, మిగిలిన ఇద్దరు కుమారులైనా కనీసం కేసుల్లో నుంచి బయటపడతారని గురువు గారు చెబితే, ఆ తండ్రి ఇద్దరు కుమారులను తీసుకువెళ్లి అప్పగించి, మిగతా ఇద్దరు కుమారులను కేసుల నుంచి ఉపశమనం చేయమని వేడుకుంటాడు. అందుకే ఆ ఇరువురు సోదరులు ఎవరో ఆలోచించుకుని, మిగిలిన చిన్న ఇరువురు సోదరులెవరైతే ఉన్నారో  వారిలోనైనా కనీసం మార్పు రావడానికి దోహదపడుతుంది.

అలాంటి పరిస్థితుల్లో తెలుగుదేశం పార్టీ ఆనాటి అధ్యక్షులు స్వర్గీయ శ్రీ నందమూరి తారకరామారావు గారు వేదాన్ని రచిస్తే, శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ఈనాడు ఒక అధ్యాపకుడిగా, ఒక  ప్రబోధకుడిగా ఈ వేద పాఠశాలను ఏర్పాటు చేశారు. మేం మీతో పాఠాలు చెప్పించుకునే పరిస్థితుల్లో లేం. మాకు ఇక్కడ సరైనటువంటి అధ్యాపకుడున్నాడు, సరైనటువంటి గురువు ఉన్నాడు. స్వర్గీయ శ్రీ నందమూరి తారకరామారావు గారు రచించిన వేదాలు మాకు ఉన్నాయి. కాబట్టి అవినీతి, అక్రమాలకు ఏ విధంగా మేం దూరంగా ఉండాలో మాకు తెలుసు. మా పాఠశాలలో మేం నేర్చుకున్నాం. మీలాగ మేం లేం. ఆ రాజకీయ నాయకుడి చెంత చేరితే మీరు కూడా ఎప్పుడో ఒకప్పుడు ఆ ఊబిలో ఇరుక్కునే పరిస్థితి వస్తుంది.  అట్లాంటి గజదొంగ నాయకత్వంలో మాత్రం పనిచేస్తే భవిష్యత్తులో మీరు కూడా జైలుకు పోయే పరిస్థితి వస్తుందని తెలియజేస్తూ  గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలియజేసే

తీర్మానం పైన మాట్లాడే అవకాశం కల్పించిన తమరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తు నా ప్రసంగాన్ని ముగిస్తున్నాను.

శ్రీ కొడాలి వెంకటేశ్వర రావు (కొడాలి నాని) (గుడివాడ): అధ్యక్షా, ముందుగా గవర్నర్ గారి ప్రసంగం పైన మాట్లాడే అవకాశం కల్పించినటువంటి మీకు, మా నాయకుడు, గౌరవ ప్రతిపక్షపార్టీ నాయకుడు శ్రీ వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి గారికి ముందుగా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

అధ్యక్షా, సమాజమే దేవాలయం, పేద ప్రజలే దేవుళ్లు అని చెప్పినటువంటి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు గారి సిద్ధాంతాలకు పూర్తి విరుద్ధంగా గవర్నర్ గారి ప్రసంగం ఉంది. అదే విధంగా మా పార్టీ ఏ సిద్ధాంతాల మీద ఆవిర్భవించిందో దానికి కారణమైనటువంటి మా దైవం, పేద ప్రజల దైవం స్వర్గీయ డా.వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారి దృక్పథానికి, సిద్ధాంతాలకు విరుద్ధంగా అంటే ప్రజలను వాళ్ల కాళ్ల మీద వాళ్లే నిలబడటానికి గాను ఏ రకమైనటువంటి కార్యక్రమాలు చేయాలో, అటువంటి కార్యక్రమాలను వారి హయాంలో ఈ రాష్ట్రానికే కాదు, యావత్తు దేశానికి చేసి చూపించినటువంటి మహానుభావుడు, స్వర్గీయ డా. వై.ఎస్.రాజశేఖరరెడ్డి గారి ఆశయాలకు కూడా విరుద్ధంగా గవర్నర్ గారి ప్రసంగం ఉంది.

అధ్యక్షా, ముందుగా ఒక విషయం చెప్పుకోవాలి. ఆనాడు శ్రీ నందమూరి తారక రామారావు గారు ఒక విషయం చెప్పాడు. పేదవాడికి పట్టెడు కూడు, ఉండటానికి గూడు, కట్టుకోవడానికి బట్ట ఉండాలనే ఉద్దేశంతో ఆయన ఆనాడు తెలుగు దేశం పార్టీని స్థాపించారు. కానీ, ఈనాటి గవర్నర్ గారి ప్రసంగంలో ఎక్కడ కూడా ఈ మూడింటికి స్థానం లేదు. గవర్నర్ గారి ప్రసంగంలో రైతులు, కోడిగుడ్ల గురించి చెప్పడం జరిగింది. దేశంలో ఉత్పత్తి అయిన ప్రతి అయిదు గుడ్లలో ఒక గుడ్డు మన రాష్ట్రం నుంచే ఉత్పత్తి అవుతుందనే మాటను వారి ప్రసంగంలో చెప్పడం జరిగింది. అదే విధంగా చేపలు, రొయ్యలు, మాంస ఉత్పత్తులు బాగా పెరిగాయని కూడా వారి ప్రసంగంలో చెప్పడం జరిగింది. చాలా సంతోషమే. తెలుగు దేశం పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొమ్మిది నెలల్లోనే వీటన్నింటినీ ఇంతటి స్థాయికి తీసుకువచ్చారనే విధంగా గవర్నర్ గారి ప్రసంగం కొనసాగింది. అయితే, వాస్తవ పరిస్థితిని గురించి మనం మాట్లాడుకోవాలి. ఈనాడు మా ప్రాంతంలో చేపలు, రొయ్యల చెరువులు ఉన్నాయి. మా ప్రాంతంలోని చేపలు, రొయ్యల చెరువులను మీరు గమనించినట్లైతే ఒక విషయం తెలుస్తుంది. రైతులు పండించినటువంటి ధాన్యానికి బయట మార్కెట్లో కొనే నాథుడే లేడు. రాష్ట్ర ప్రభుత్వమే నేరుగా రైతుల నుంచి ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని చెప్పి, కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నారు. అయితే ఆ విధంగా ధాన్యాన్ని కొనుగోలు చేసిన తరువాత కనీసం నలభై, యాభై రోజులకు కూడా రైతుకు డబ్బులు చెల్లించే పరిస్థితి కనబడటం లేదు. కేవలం చెక్కులు ఇస్తున్నారు గానీ, ఆ చెక్కులను బ్యాంకులో

వేసుకునేందుకు రైతులు వెళ్తుంటే, బ్యాంకర్లు అడ్డుకుంటూ, మీరు బ్యాంకుకు ఋణం చెల్లించాలి, చెక్కు రూపంలో ఆ సొమ్మును మేం మినహాయించుకుంటామని చెబుతూ ఆ సొమ్మును కూడా మినహాయించుకుంటున్న పరిస్థితి నెలకొంది. అదే విధంగా చేపల చెరువులకు సంబంధించి "ఫంగస్" అనే ఒక వెరైటీ చేప ఉంటుంది. అందులో కూడా ఈమధ్య కాలంలో ఎకరానికి లక్ష రూపాయల పైగానే నష్టం వచ్చే పరిస్థితి ఏర్పడింది. రొయ్యల్లో "వనామి" అనే ఒక కొత్త బ్రాండ్ వచ్చింది. తద్వారా మొన్నటి ఐదారు మాసాల వరకు ఎకరం రొయ్యల చెరువుపైన రైతుకు నాలుగైదు లక్షల రూపాయలు మిగిలే పరిస్థితి ఉంటే, ఈనాడు రొయ్యలు చెరువులో వేసిన తరువాత యాభై, అరవై రోజులకు ఆ రొయ్యలు కొత్తగా వచ్చిన వైరస్ వల్ల చనిపోతే ఎకరానికి ఐదారు లక్షల రూపాయల వరకు నష్టం వాటిల్లిన కారణంగా రొయ్యల రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్న పరిస్థితి ఈనాడు మా ప్రాంతంలో దాపురించింది. అదే విధంగా కృష్ణా, పశ్చిమ గోదావరి, గుంటూరు జిల్లాల్లో ఫిష్ ప్రాసెసింగ్ ప్లాంట్లు, రొయ్యల ప్రాసెసింగ్ ప్లాంట్లు అనేకం కొత్తవి నిర్మాణం చేసి రాష్ట్రానికి కొత్తగా స్పెషల్ క్యాటగిరి స్టేటస్ తెస్తామని, పరిశ్రమలకు కొత్త రాయితీలిస్తామని చెబితే వాటిని కనీసం ఓపెనింగ్ చేసే పరిస్థితి కూడా లేదు. నిర్మాణం పూర్తయి, ప్రారంభానికి నోచుకోని పరిస్థితి కూడా దాపురించింది. ఉత్పత్తులు పెరిగాయని ప్రభుత్వం చెబుతోంది గానీ అక్కడ ఉన్నటువంటి వాస్తవ పరిస్థితిని చూస్తే మాత్రం అందుకు పూర్తిగా విరుద్ధంగా ఉంది. అదే విధంగా శ్రీ నందమూరి తారకరామారావు గారు చెప్పినటువంటి "పక్కా ఇళ్ల నిర్మాణం". అదేవిధంగా డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి గారు చెప్పినటువంటి "ఇందిరమ్మ గృహం". రాజశేఖర రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో గత ఐదేళ్లలో ఈ దేశంలో ఎక్కడా లేనటువంటి విధంగా దాదాపుగా 45లక్షల మందికి ఉమ్మడి రాష్ట్రంలో ఇండ్ల నిర్మాణం చేసినటువంటి మహానుభావుడు ఆయన. అయితే, శ్రీ చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి ఈనాటికి తొమ్మిది నెలలు నిండాయి. కానీ, పేదవాడు ఇంటి నిర్మాణం చేసుకోవడానికి అవసరమైన ఇంటి రుణం గానీ, ఇంటి నిర్మాణానికి గాను ఒక రూపాయి కాని డబ్బు చెల్లించిన పరిస్థితి గానీ, పేదవాడికి ఒక ఇంటి పట్టా కూడా ఇచ్చినటువంటి పరిస్థితి ఈ దిక్కుమాలిన ప్రభుత్వంలో లేదు.

అధ్యక్షా, అదే విధంగా రాజశేఖరరెడ్డి గారు రైతుల కష్టాలు, రైతాంగం ఎదుర్కొంటున్న ఇబ్బందులు, పూర్తిగా రాష్ట్రంలోని పరిస్థితులన్నీ ముప్పై సంవత్సరాలకు పైబడిన తన రాజకీయ జీవితంలో అటు అధికారపక్షంలోనూ ఇటు ప్రతిపక్షంలోనూ, ముఖ్యంగా ఐదేళ్ల పాటు గౌరవ ప్రతిపక్షనాయకుడిగా ఉండి అన్నీ తెలుసుకున్నారు. ప్రజల మధ్యే ఉండి రాజకీయ అనుభవంతో, ప్రజల కష్టాలు తెలుసు కాబట్టి, కష్టపడి ముఖ్యమంత్రి స్థానంలో కూర్చునటువంటి వ్యక్తి వారు. డెల్టా అభివృద్ధికి గాను గతంలో చాలా మంది ముఖ్యమంత్రులైతే శంఖుస్థాపనలు చేశారు కానీ, డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి గారు డెల్టా అభివృద్ధికి పాటుపడ్డారు. పులిచింతల ప్రాజెక్టును ఏ ముఖ్యమంత్రి కూడా నిర్మాణం పూర్తిచేసి ప్రారంభించలేనటువంటి పరిస్థితుల్లో ఉంటే, డా.

వై.ఎస్.రాజశేఖరరెడ్డి గారు ఆ పని గావించి మా డెల్టా ప్రాంతానికి గాను 40 టి.ఎం.సి.ల నీటిని నిల్వ ఉంచుకునేందుకు గాను పులిచింతల ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తిచేశారు. కానీ, ఈనాడు కనీసం 10 టి.ఎం.సి.ల నీరు కూడా నిల్వ సామర్థ్యం ఉండే పరిస్థితి లేదు. ఆ ప్రాజెక్టు కింద తెలంగాణ ప్రాంతంలో కొన్ని భూములు ఉండటం వల్ల, పులిచింతల ప్రాజెక్టు నిర్మాణం వల్ల నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించకపోయిన కారణంగా ఆ పరిస్థితి దాపురించింది. అయితే ఇప్పటికైనా ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించినట్లైతే 40 టి.ఎం.సి.ల నీటిని నిల్వ ఉంచుకోవడానికి అవకాశం కల్గుతుంది. కానీ, ఆ విషయం గురించి కూడా పట్టించుకునే నాథుడే లేడు.

...

అదే విధంగా పోలవరం ఉంది. ఆనాటి ముఖ్యమంత్రి గారు కాలువలు తవ్వుతుండగా పోలవరం ప్రాజెక్టు నిర్మించేందుకు బోలెడు అనుమతులు కావాలి, ముందుగా పనులు మెదలుపెట్టి కాలువలు తవ్వితే అనుమతులు వస్తాయని కాలువలు తవ్వించుతుండగా ధన జల యజ్ఞం, ధనయజ్ఞం అంటూ మీరు ఏడ్చిన వారే కానీ ఏడవని వారు లేరు. పోలవరం ప్రాజెక్టు పూర్తయితే రాజశేఖరరెడ్డిగారి పేరు చరిత్రలో స్థిరస్థాయిగా నిలిచిపోతుందని ఉద్దేశ్యపూర్వకంగా కుట్రచేసి రూ.100కోట్లు మాత్రమే కేటాయించాల్సిందిగా కేంద్రప్రభుత్వంతో మీరు మాట్లాడుకున్నారు.

పట్టిసీమ ప్రాజెక్టు ద్వారా గోదావరి నీటిని కృష్ణానదిలోకి తీసుకువస్తామంటున్నారు. అందులో డబ్బుల కట్టలు ప్రవహించే పరిస్థితి తీసుకువచ్చారు. ఆనాటి ముఖ్యమంత్రి కాలువలు నిర్మిస్తుంటే, అనవసరంగా నిర్మిస్తున్నారని ఏడ్చారు. ఆయన చనిపోయి ఏడు సంవత్సరాలైంది. ఆయన చనిపోయినరోజే పోలవరం ప్రాజెక్ట్ చనిపోయింది. అదేవిధంగా ఈరోజు పట్టిసీమ ప్రాజెక్టు నిర్మాణం ద్వారా 80 టిఎంసీల నీరు తీసుకొస్తామంటున్నారు. 8,500 క్యూసెక్కుల నీరు అంటే 1టిఎంసీ లోపు నీరు ఒక రోజుమొత్తానికి ప్రకాశం బ్యారేజికి వచ్చి చేరుతుంది. 80 టిఎంసీల నీటిని తీసుకురావాలంటే దాదాపు 110 రోజుల పాటు నీరు మళ్లించాలి. గోదావరికి వరద వచ్చేది 40 నుండి 50 రోజులు మాత్రమే. ఆ సమయంలో వచ్చి చేరే నీరు ప్రకాశం బ్యారేజీలో పట్టవు. కేవలం 3టిఎంసీల నీరు మాత్రమే పడుతుంది. వరదల సమయాల్లో మూడు రోజులు మోటార్స్ ఆన్ చేయగానే కృష్ణా బ్యారేజి నిండిపోతుంది. నిరంతరం మోటార్స్ ఆన్‌చేస్తే గోదావరిలో కలపాల్సిన నీరు కృష్ణా నదిలో కలుపుతారు.

రాజశేఖరరెడ్డి గారు తెచ్చిన పోలవరం ప్రాజెక్టును ఆయన పేరును చెడగొట్టాలనే ఉద్దేశ్యంతోనే ఈనాడు పట్టిసీమ ప్రాజెక్టు మొదలుపెట్టారు తప్ప మరొకటి కాదు. అదేవిధంగా పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ సైజ్ పెంచడం ద్వారా కర్నూలు, కడప, అనంతపురం జిల్లాలకు నీరు తీసుకుపోతామని చెబితే ఆనాడు ద్రోహం జరిగిపోతుంది, అన్యాయం జరిగిపోతుందని చెబుతూ, మీరు పాదయాత్రలు కూడా చేశారు. అదేవిధంగా ఎన్‌టి.రామారావు గారు ఈ

సమాజంలోని ఆడపడుచులకు ఆస్తిలో సమాన హక్కు కల్పించారు. ఈ సంఘంలో మహిళలు తమకాళ్లపై తాము నిలబడాలనే ఉద్దేశ్యంతో మహిళలను సామాజికంగా, ఆర్థికంగా ప్రోత్సహించాలని అనేక కార్యక్రమాలు చేశారు. ఆయన పేరు చెప్పుకొని అధికారంలోకి వచ్చిన ఈనాటి ప్రభుత్వం డ్వాక్రా మహిళలకు రుణాలన్నీ రద్దు చేస్తామని ఎన్నికల ప్రణాళికలో చెప్పారు. వీరు అధికారంలోకి వచ్చే సమయానికి రూ.14,500 కోట్లు డ్వాక్రా రుణాలున్నాయి. వీరు అధికారంలోకి వచ్చిన తరువాత మళ్లీ రూ.900 కోట్లు రుణాలు ఇచ్చారు. ఈరోజు దాదాపు రూ.18,000 కోట్లు రూపాయలు డ్వాక్రా మహిళలు వడ్డీలతో సహా బ్యాంకుకు జమ చేయాల్సి ఉంది. ఈరోజుకీ డ్వాక్రా మహిళల రుణాలు రద్దు చేయలేదు. వాళ్ల అడగటం లేదు అని చెబుతున్నారు. ఏమీ చేయకుండా ఇంకెప్పుడో చేస్తామని చెప్పే ఈ ప్రభుత్వం; చంద్రబాబునాయుడు గారు పశ్చిమ గోదావరి జిల్లా కొయ్యలగూడెంలో గత ఏడు ఎనిమిది నెలల క్రితమే డ్వాక్రా మహిళలతో దండవేయించుకొని, కిరీటం పెట్టించుకొని సన్మానం చేయించుకున్నారు. అంటే రుణాలు రద్దు చేయకుండానే వీరికి సన్మానం ఎలా చేశారు అని అడుగుతున్నాను.

(అధికారపార్టీ సభ్యులు మహిళల అభిమానం అన్నారు)

అభిమానం, నమ్మకంతో ప్రజలు గెలిపించారు అని చెబుతున్నారు. వాస్తవమే అధ్యక్షా. నమ్మకం ఎక్కడుంటుందో మోసం కూడా అక్కడే ఉంటుంది. నమ్మిన వాళ్లనే మోసం చేయగలం గానీ, నమ్మని వాళ్లను ఎవరూ మోసం చేయలేరు. కాబట్టి మా భయం కూడా అదే. వీళ్లను ఎవరెవరైతే నమ్మి ఉన్నారో వాళ్లను నట్టేట ముంచుతారేమోనని మాకు భయం ఉంది. మాకున్న ఆ భయంతోనే మేము కూడా ఆందోళన చేస్తున్నాం. డ్వాక్రా మహిళలతో సన్మానం చేయించుకున్నారు కాబట్టి చెబుతున్నాను. డ్వాక్రా మహిళల్లోని ఒక్క మహిళకు కూడా రుణం రద్దు చేయలేదు. వారు ఎవరికైనా ఒక డ్వాక్రా మహిళకు అయినా గడచిన తొమ్మిది నెలల కాలంలో వారి రుణం రద్దు చేసినట్లు చూపిస్తే నా శాసనసభ సభ్యత్వానికి రాజీనామా చేస్తాను. అదేవిధంగా ఈ రాష్ట్ర విభజనకు కారణం వైఎస్ రాజశేఖరరెడ్డి గారు, జగన్మోహన్ రెడ్డి గారు అని చెబుతున్నారు. రాజశేఖరరెడ్డి గారు చనిపోకుండా ఉంటే ఈ రాష్ట్రంలోని హేమా హేమీలే కాదు, ఆ దేవుడొచ్చినా ఈ రాష్ట్రాన్ని విడిగొట్టడం సాధ్యం అయ్యేది కాదు.

ఇక్కడ మేము మోనార్కులం, మేము దిల్లీ, సింగపూర్ వెళ్లి చక్రాలు తిప్పుతామని చెబుతారు. జోగి, జోగి రాసుకుంటే బూడిద రాలుతుందని సామెత చెబుతారు. అలాగే గత శాసనసభలో శ్రీ ఎన్.కిరణ్‌కుమార్‌రెడ్డిగారు ముఖ్యమంత్రి గానూ, శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుగారు ప్రధాన ప్రతిపక్ష నాయకులు గానూ వున్నప్పుడే ఈ రాష్ట్రం రెండు ముక్కలై బూడిద రాలిందన్న విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను.

రాజధాని గురించి అనేక విషయాలు వారు చెబుతున్నారు. ఒకపక్క ఉద్యోగులకు జీతాలిచ్చేందుకు డబ్బులు లేవు. రాష్ట్ర విభజనతో మమ్మల్ని కట్టుబట్టలతో నిలబెట్టారని చెబుతూ మరొక పక్క సింగపూర్ లాంటి రాజధాని నిర్మాణం చేస్తామని చెబుతున్నారు. రాజధాని నిర్మాణం చేయాల్సింది కేంద్రప్రభుత్వం. వారు విభజన చట్టంలో చాలా స్పష్టంగా చెప్పారు. కానీ కేంద్ర ప్రభుత్వం రాజధాని నిర్మాణం చేస్తే వీరికేమీ రాదు. పోలవరం ప్రాజెక్టులోనూ రాదు, రాజధాని నిర్మాణంలోనూ రాదు. అందుకే రాజధాని నిర్మాణం సింగపూర్ కంపెనీలతో చేయించేందుకు  వీరు సిద్ధపడ్డారు. ఈరోజుకి 33వేల ఎకరాలు సమకూర్చాం. రైతులకు, మౌలిక సదుపాయల కల్పనకు సరిపోగా కేవలం 6,500 ఎకరాల భూమి మాత్రమే మిగులుతుందనే ఒక అబద్ధపు ప్రచారాన్ని చాలా విజయవంతంగా చేస్తున్నారు. 33,000 ఎకరాల భూమి ఇప్పటికి సమకూర్చారు. ఇంకా రైతులనుండి 4-5వేల ఎకరాలు సేకరించాల్సి ఉంది. అక్కడ ఉన్నటువంటి గ్రామ పంచాయితీ పోరంబోకు భూములు గానీ, దేవస్థానం భూములు గానీ, అసైన్డ్ భూములు గానీ ఇంకా 12-13వేల ఎకరాలు ఉంది. అంటే దాదాపు 50వేల ఎకరాలు సేకరించే పరిస్థితి ఉంది. అందులో 40శాతం భూమి మౌలిక సదుపాయాల కల్పనకు పోగా మిగిలిన 60శాతం అంటే 30వేల ఎకరాలు దాదాపు  మిగులుతుంది. అందులో 13వేల ఎకరాలలో ఎవరికీ గజం స్థలం కూడా ఇచ్చే పరిస్థితి లేదు. వీరు సేకరించిన 35వేల ఎకరాల భూమిలోనే మౌలిక సదుపాయాలకు పోనూ, సగం భూమి ఇవ్వాల్సిన పరిస్థితి ఉంది. ప్రభుత్వానికి 14-15వేల ఎకరాల భూమి మిగిలే పరిస్థితి ఉందని వారి పత్రికలోనే రాశారు.

(ఈ దశలో పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖా మంత్రి శ్రీ పి. నారాయణ తమ స్థానం నుండి లేచి మాట్లాడేందుకు మైకు ఇవ్వాల్సిందిగా గౌరవ సభాపతిని కోరారు.)

డా. పి.నారాయణ (పురపాలక శాఖా మంత్రి): అధ్యక్షా సభ్యులు చెప్పేది అబద్దాలు. ఇక్కడ రైతుల దగ్గర నుండి తీసుకునేది మొత్తం 33,810ఎకరాల భూమి మాత్రమే. గ్రామ కంఠంగా 2,209 ఎకరాల భూమి ఉంది.  ఆ భూమిని టచ్ చేయడం లేదు. 847ఎకరాల భూమి లే అవుట్స్ వేయబడి ఉంది. మొత్తం 36,847ఎకరాలు మాత్రమే. మిగిలిన భూమి గ్రామ కంఠంగా ఉన్నాయి. వారు చెబుతున్న మాటలు విరమించుకోవాల్సిందిగా కోరుతున్నాను.

(ఈ దశలో మంత్రులు శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు, శ్రీమతి కె.మృణాళిని, తమ స్థానం నుండి లేచి మాట్లాడేందుకు మైకు ఇవ్వాల్సిందిగా గౌరవ సభాపతిని కోరారు. )

శ్రీ కొడాలి శ్రీ వెంకటేశ్వరరావు (గుడివాడ): అధ్యక్షా, దేవాదాయ భూములున్నాయి, అసైన్డ్ భూములున్నాయి, అటవీ భూములు, మరికొన్ని ప్రభుత్వ భూములు కూడా కలిసి 29 గ్రామాలల్లో ఉన్నాయి. అవన్నీ కలిపి 50 వేల ఎకరాలు అంటే ఆయన చాలా తెలివిగా, గ్రామ కంఠాలే మేము తీసుకోవడం లేదు అవి 800 ఎకరాలే అని చెబుతున్నారు.

( ఈ దశలో పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖా మంత్రి శ్రీ పి.నారాయణ మాట్లాడేందుకు మైకు ఇవ్వాల్సిందిగా కోరుతూ తమ స్థానం నుండి లేచారు. )

అక్కడున్న 20 వేల మంది రైతులకు మేము చాలా న్యాయం చేశామని చెబుతున్నారు. మేము ఇస్తున్న ప్యాకేజీలకు వారందరూ ఆకర్షితులై వస్తున్నారని చెబుతున్నారు. వీరు ప్యాకేజీ ఇవ్వడమేమిటి సార్, వీరికి వాళ్లే దానం చేశారు. ఎవరెవరికి ప్యాకేజి ఇచ్చారంటే వారికున్న ఒక ఎకరం భూమి రాజధాని కట్టుకోవాలని అడిగితే అక్కడున్న రైతాంగం ఇష్టం ఉండో, లేకనో వారి మనసు చంపుకొని ప్రభుత్వం బలవంతంగా తీసుకుంటుందేమోనన్న భయంతో వీరికి దానం చేశారు. వారు దానం చేస్తే వారికి ప్యాకేజి ఇచ్చామని గొప్పలు చెబుతూ భూములిచ్చిన ఆ రైతాంగాన్ని వీరు అవమానిస్తున్నారు. 20 వేల మంది రైతులు పోగా అక్కడున్న 29 గ్రామాల్లో ఇంకా 50వేల మంది జనాభా ఉన్నారు. వారిలో కొంతమంది రైతు కూలీలు, కౌలు రైతులు కూడా ఉన్నారు.

...

ఆ రైతు కుటుంబాలలో ఒక్కొక్క కుటుంబానికి రూ.2,500 చొప్పున నష్ట పరిహారం ఇస్తామని అధికారపక్షం వాళ్లు చెబుతున్నారు. ఆ పరిహారం వాళ్లకి సరిపోదు. వాళ్లు నెలకు రూ.25,000 పైగా సంపాదించుకుంటారు. రైతు కూలీలు వాళ్ల పిల్లలను విజయవాడలో మంచి మంచి కాన్వెంట్లలో చదివించుకుంటున్నారు. కాబట్టి ఒక్కొక్క కుటుంబానికి రూ.15 లక్షల నుంచి రూ.20 లక్షలు పరిహారం ఇవ్వాలని మేం అడిగినా కూడా పట్టించుకోవడం లేదు.

అధ్యక్షా, గౌరవ ప్రధానమంత్రి శ్రీ నరేంద్రమోదీగారు ''మేక్ ఇన్ ఇండియా '' అని అన్నారు. గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడుగారు ''మేక్ ఇన్ ఆంధ్రప్రదేశ్'' అని అన్నారు. మంచిదే. మహాత్మాగాంధీగారు కూడా అదే చెప్పారు. ''మేక్ ఇన్ ఇండియా '' ''మేక్ ఇన్ ఎ.పి.'' అని. అంటే ఇక్కడ పండించిన పంటలను, ఇక్కడ తయారుచేసే వస్తువులను విదేశాలకు పంపించి, మన దేశాన్ని, మన రాష్ట్రాన్ని సూపర్ పవర్‌గా తయారు చేయాలని ఆయన ఉద్దేశం. కానీ ఇక్కడ ''మేక్ ఇన్ ఇండియా '' ''మేక్ ఇన్ ఆంధ్రప్రదేశ్'' అని చెప్పి ఈరోజు సింగపూర్ కంపెనీలను తీసుకొచ్చి ఇక్కడ ప్రభుత్వం అన్నీ వాళ్లకు అప్పజెప్పే పరిస్థితి ఉంది. మరి సింగపూర్‌కి, మన రాష్ట్ర ప్రభుత్వానికి ఏమి సంబంధాలున్నాయో నాకైతే తెలుసు గానీ, ఈ రాష్ట్ర ప్రజలకి కూడా చెప్పవలసిన అవసరం ఉంది.

MR. SPEAKER: Please conclude.

శ్రీ కొడాలి శ్రీ వెంకటేశ్వర రావు (గుడివాడ): అదేవిధంగా సింగపూర్ లోనూ, స్విస్ బ్యాంకుల్లోనూ ''మేక్ ఇన్ ఎ.పి.'' అవుతుంది.

MR. SPEAKER: Please conclude.

శ్రీ కొడాలి శ్రీ వెంకటేశ్వర రావు(గుడివాడ): అధ్యక్షా, మాకు పది నిమిషాలు కూడా సమయం ఇవ్వలేదు.

మిస్టర్ స్పీకర్: 20 నిమిషాల నుంచి మీరు మాట్లాడుతున్నారు.

శ్రీ కొడాలి శ్రీ వెంకటేశ్వర రావు(గుడివాడ): అధ్యక్షా, ఇప్పటికైనా ల్యాండ్ పూలింగ్‌లో అన్యాయం అవుతున్న వారి భూములు వెనక్కి ఇవ్వాలని కోరుతున్నాం. అక్కడున్న ప్రభుత్వ భూములలో భవనాలు కట్టుకోండి. అవీ కూడా సింగపూర్, జపాన్, రష్యా కంపెనీలతో కాకుండా కేంద్రప్రభుత్వం నుంచి నిధులు తీసుకొచ్చి. విభజన చట్టంలో పేర్కొన్న ప్రతీదానిని తీసుకుని కేంద్రప్రభుత్వం నిధులతోనే రాజధాని నిర్మాణం చేపట్టాలి. మీరు మాస్టర్ ప్లాన్ వేస్తే వేయండి. అక్కడున్న రైతాంగం వ్యవసాయం చేసుకుంటారో, వ్యాపారం చేసుకుంటారో, రియల్ ఎస్టేట్ చేసుకుంటారో ఆ అవకాశం వాళ్లకే కల్పించాలని కోరుతున్నాను. (బెల్స్, బెల్స్, బెల్స్)

చివరిగా, రైతులకు సంబంధించి, ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేటప్పటికి రూ.87,000కోట్లు అప్పులున్నాయి. ఈరోజు బ్యాంకులలో రూ.99,500కోట్లు అప్పులున్నాయి. అంటే రూ.12,500 కోట్లు అప్పులు పెరిగాయి. అధికారపక్షం వాళ్లు ముష్టి ఇచ్చినట్లు రూ.4,000 కోట్లు ఇచ్చి రుణమాఫీ అంతా అయిపోయిందని చెబుతున్నారు. కొత్తగా పెళ్లి అయిన వాళ్లకి పంతులుగారు అరుంధతీ నక్షత్రం చూపెట్టినట్టు ఈయన రుణమాఫీ అయిపోయిందని చెప్పి మొత్తం చూపించే పరిస్థితి ఉంది. కాబట్టి ఈ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలను, ఎన్.టి.రామారావుగారు ఏ సిద్దాంతాల కోసమైతే తెలుగుదేశం పార్టీను స్థాపించారో వాటికనుగుణంగా నడిస్తేనే ఈ ప్రభుత్వానికి మనుగడ ఉంటుంది. లేకపోతే రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ సభ్యులందరికీ కూడా ప్రజలు గట్టిగా బుద్ధి చెప్పే పరిస్థితి ఉంటుంది. చరిత్రహీనులుగా మిగిలిపోతారు. ఇప్పటికే చరిత్రహీనులుగా ఉన్నారు. శాశ్వత చరిత్ర హీనులుగా మిగిలిపోతారని తెలియజేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

(కార్మిక శాఖ మంత్రి శ్రీ కె. అచ్చెన్నాయుడుగారు మైకు ఇవ్వమని గౌరవ సభాపతిని కోరారు)

శ్రీ కె. అచ్చెన్నాయుడు (టెక్కలి): అధ్యక్షా, ప్రతిపక్ష పార్టీ సుమారుగా రెండు గంటల సమయం తీసుకుని గవర్నరుగారి ప్రసంగం మీద మాట్లాడింది. ఈ రెండు గంటలలో ప్రతిపక్ష పార్టీ అంటే రాష్ట్రం యొక్క ప్రయోజనాలన్నీ కూడా సభలో ప్రస్తావించవలసిన అవసరం ఉంటుంది. ఒకవేళ రాష్ట్ర ప్రజల మీద, రాష్ట్ర అభివృద్ధి మీద ఏమాత్రమైన విశ్వాసం ఉంటే అన్ని విషయాలనూ ప్రతిపక్ష నాయకుడు సభలో ప్రతిబింబించాలి.

(ప్రతిపక్ష సభ్యులచే అభ్యంతరం)

ఇప్పటివరకూ మీరు మాట్లాడారు కదా, ఒక్క నిమిషం ఆగండి. రెండు గంటలు ఇంతమంది ప్రతిపక్ష సభ్యులు మాట్లాడారు. అందులో ప్రతిపక్ష నాయకుడు కూడా సుమారుగా 10 నుంచి 15 సార్లు మధ్య మధ్యలో మాట్లాడారు. కొన్ని విషయాల గురించి మాట్లాడతాను. ఈ రాష్ట్రంలో ఈ 9నెలలలో ప్రధానంగా చర్చ జరుగుతున్న విషయాలలో ఒక్కరూ కూడా మాట్లాడలేదు. (1) ఎర్ర చందనం. ఈ రాష్ట్రంలో ఎర్ర చందనం ఎంత దోపిడీ జరిగిందో ప్రజలందరికీ తెలుసు. ప్రతిపక్ష పార్టీగా మీకు బాధ్యత ఉంటే దానిమీద ఒక్క విషయం కూడా మాట్లాడలేదు. దానిని మేం ఏమని అనాలి? (2) బెరైటీస్. పది సంవత్సరాల కాలంలో ఈ రాష్ట్రంలో ఉన్న మొత్తం బెరైటీస్‌నంతా దోచుకున్నారు. ఎవరు దోచుకున్నారో తెలుసు. కానీ, ఆ విషయం కూడా ఒక్క సభ్యుడైనా మాట్లాడారా అని అడుగుతున్నాను.

అదేవిధంగా గతంలో రూ.75 పెన్షన్‌ను రూ.200 లు చేసి పది సంవత్సరాలు ఇంటింటికీ వెళ్లి వరండా వరండాలో డబ్బా కొట్టి చెప్పారు. ఈరోజు రూ.200 పెన్షన్‌ను రూ.1000 లు చేశాం, రూ.500 పెన్షన్‌ను రూ.1500 చేశాం. అందులో ఏమైనా లోటుపాట్లు ఉన్నా, ఎవరైనా అర్హత కలిగిన వారికి పెన్షన్ రాకపోయినా సరే ప్రతిపక్ష నాయకుడిగా, ప్రతిపక్ష పార్టీగా ఎక్కడైనా ఒక సందర్భంలో ప్రస్తావించాలి. కానీ, ఒక్క సందర్భంలోనైనా ప్రస్తావించిన సందర్భం లేదు.

ఈరోజు రాష్ట్రం విడిపోయింది. ఈరోజు లక్షలాది మంది విద్యార్థులు ఎం.సెట్ గురించి చాలా ఆందోళన చెందారు. విద్యార్థుల భవిష్యత్తు ఏమౌతుందో తెలియని పరిస్థితి. ఆ ఎం.సెట్ గురించి ఎక్కడా ఒక్క సభ్యుడు కూడా మాట్లాడలేదు. ఎం.సెట్ గురించి మాట్లాడితే తెలంగాణలో ముఖ్యమంత్రిగారికి కోపం వస్తుందని, వీళ్ల ఆస్తుల మీద, వీళ్ల మీద ఉన్న కేసులను బయటికి తీసుకొస్తారని, ఈ విషయాలేమీ మాట్లాడలేదు. నేను ఈ విషయాలన్నీ ఎందుకు చెబుతున్నానంటే, ప్రతిపక్ష పార్టీ అయినా, అధికార పార్టీ అయినా సరే, ప్రజల సమస్యలను సభలో ప్రతిబింబించాలి. ఏదైతే ఈ రాష్ట్రానికి మేలు జరుగుతుందో, ఈ రాష్ట్రానికి కావలసిన వనరులు సంపాదించే విధంగా అందరం కలిసికట్టుగా కృషి చేయాలి. ప్రతిపక్ష సభ్యులు ఏఒక్కటీ కూడా ఈ సభలోకి తీసుకురాలేదూ అంటే ఎంత స్వార్థం. ఆ సమస్యలు అన్నిటినీ తీసుకొస్తే అవన్నీ వాళ్లమీదే పడతాయి. కాబట్టి ఈరకంగా చేయడం భావ్యం కాదు. దీనిని ఒకసారి రాష్ట్ర ప్రజలు గమనించాలని ఈ సభ ద్వారా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ః ముఖ్యమంత్రిగారు.

శ్రీ నారా చంద్రబాబునాయుడుః అధ్యక్షా, కొత్త రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఇది రెండవ Governor's Address. మొట్టమొదటిసారి మన రాష్ట్ర విభజన జరిగిన తర్వాత సంప్రదాయంగా, ఇమ్మీడియట్‌గా మనం Governor's Address పెట్టుకున్నాం. 9, 10 నెలలు ఎక్స్‌ర్‌సైజ్ చేసిన తర్వాత ఈరోజు ప్రభుత్వ విధానం ఏవిధంగా ఉండబోతుందో, భవిష్యత్తులో ఏవిధంగా ఉంటుందో చెప్పడానికి కూడా Governor's Address లో గవర్నరుగారు చెప్పే ప్రయత్నం చేశారు.

అదేవిధంగా bifurcation జరిగిన తర్వాత , ఈరోజు తెలుగు జాతి మొత్తం క్రాస్ రోడ్సులో ఉంది. అనేక ఇబ్బందులున్నాయి. కొంతమంది సభ్యులను చూశాను. ఒకవిధంగా చెప్పాలంటే బాధ్యతారాహిత్యంగా కూడా మాట్లాడారు. ఎందుకంటే బాధ్యత ఎరిగిన వ్యక్తి అయితే విభజన జరిగిన తర్వాత ఉండే ఇబ్బందులను చెబుతూనే, ఏవిధంగా సహకరిస్తారో అనేది కూడా చెప్పాలి. అది కూడా ఒక నిర్మాణాత్మకంగా ఉండే అపోజిషన్‌వాళ్లు అయి ఉండాలి. కానీ, ఈరోజు ఒకరిద్దరు చెప్పేది చూస్తే నాకు ఆశ్చర్యమనిపిస్తుంది. కొత్త రాష్ట్రానికి ఏమీ ఇబ్బందులు లేవు, ఆదాయం బ్రహ్మాండంగా ఉంది, మిగులులో ఉందీ అంటే నాకే ఆశ్చర్యంగా ఉంది. ఎందుకంటే 10 సంవత్సరాలుగా నేను అపోజిషన్‌లో పని చేశాను. మొట్టమొదటిగా ఎన్నికైన సభ్యులు స్టడీ చేయకుండా సభలో ఏదంటే అది మాట్లాడేస్తున్నారు. దీనికి కొంత బాధ కలుగుతుంది. ఇంకోవైపు ఆలోచిస్తే ఈ రాష్ట్రంలో (ప్రతిపక్ష సభ్యులు ట్యూషన్ చెప్పించుకోండి అని అన్నారు) నేను ట్యూషన్ చెప్పక్కర్లేదు, ప్రజలే మీకు ట్యూషను చెబుతారు. మీకేం బాధ లేదు. రాబోయే రోజుల్లో ప్రజలే చూసుకుంటారు. ఎందుకంటే మీరు కూడా మీ నాయకుణ్ణి బట్టే ఉంటారు. మీ నాయకుడు ఆ పద్ధతిలో ఉంటే మీరు కూడా అదే పద్ధతిలో ఉంటారు. ప్రజలు కూడా ఆలోచిస్తారు. కాబట్టి నేను ఎక్కువేమీ విమర్శించవలసిన పని లేదు. నేను ఏ ఒక్క వ్యక్తి గురించి కూడా మాట్లాడను. నాయొక్క గవర్నర్స్ అడ్రస్ విధానం చెబుతూ, పాలసీచెప్పడం.

రెండవది భవిష్యత్‌లో సమస్యలను ఏవిధంగా పరిష్కారం చేసుకోవాలి, ఏవిధంగా ముందుకు పోవాలనే దానికోసమే వస్తుంది తప్పితే ఇంకొకటి కాదు. నిన్న కూడా తెలంగాణ అసెంబ్లీలో ముఖ్యమంత్రి శ్రీ కె. చంద్రశేఖరరావుగారు మాట్లాడుతూ మాది ధనిక రాష్ట్రం, మేమంతా సర్‌ప్లస్ బడ్జెట్‌లో ఉన్నామని మాట్లాడే పరిస్థితి ఉంటే, ఇక్కడ మనం ఇబ్బందుల్లో ఉన్నాం, కేంద్రం సహకరిస్తే తప్ప మనం నిలదొక్కుకోలేమని చెప్పే పరిస్థితి ఉంది. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీకి, అదేమాదిరి నాకు కూడా ఒక హిస్టారికల్ రెస్పాన్సిబిలిటీ, బాధ్యత ఉంది. తప్పకుండా ఈ బాధ్యత నుంచి పరిగెత్తే సమస్యే లేదు.

...

ఈ రాష్ట్రాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేసే బాధ్యత, ఈ రాష్ట్రాన్ని చక్కదిద్దే బాధ్యత తెలుగు దేశం పార్టీ తీసుకుంటుంది. అధ్యక్షా, నేను కూడా 35 సంవత్సరాలుగా రాజకీయాల్లో ఉన్నాను.

1978 నుండి ఇప్పటి దాకా యాక్టివ్ పాలిటిక్స్‌లో ఉన్నాను. అయితే, గవర్నర్స్ అడ్రస్ పైన ఒక ప్రతిపక్ష నాయకుడు మాట్లాడకపోవడాన్ని నేను మొదటిసారిగా చూస్తున్నాను.

(ప్రతిపక్ష సభ్యులచే అభ్యంతరం వ్యక్తం చేయబడింది)

అంటే, మీరు ఏ పరిస్థితుల్లో ఉన్నారో, మీ నాయకత్వ దివాలాకోరుతనం ఎంతుందో, దీన్నిబట్టి అర్థమవుతోంది. అది కూడా నేను విమర్శించాల్సిన పనిలేదు.

(ప్రతిపక్ష సభ్యులచే తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేయబడింది)

(క్లారిఫికేషన్ ఇచ్చేందుకు తమకు అవకాశం ఇవ్వాల్సిందిగా గౌరవ సభాపతిని ప్రధాన ప్రతిపక్ష నాయకుడు శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి కోరారు)

మిస్టర్ స్పీకర్ః మీ క్లారిఫికేషన్‌ను ముఖ్యమంత్రిగారి స్పీచ్ అయిపోయిన తరువాత ఇవ్వచ్చు.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి (పులివెందుల)(మైకు లేకుండా) అధ్యక్షా, వారు డైరెక్ట్‌గా నన్ను ఉద్దేశించి మాట్లాడుతున్నారు.

మిస్టర్ స్పీకర్ః ముందు ముఖ్యమంత్రిగారి స్పీచ్ కంప్లీట్ కానివ్వండి. Let him complete the speech and then you can ask for clarifications at the end of the speech. No interruptions please.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి (పులివెందుల)(మైకు లేకుండా)ః అధ్యక్షా, అబద్దాలు ఆడుతున్నారు. క్లారిఫికేషన్ ఇవ్వాలి. దయచేసి మైకు ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్ః ఎస్. జగన్మోహన్ రెడ్డి గారూ.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి (పులివెందుల)ః అధ్యక్షా, చంద్రబాబునాయుడు గారిని నేను సూటిగా అడుగుతున్నాను. 2013 బడ్జెట్ సమావేశాలు జరుగుతున్నప్పుడు అప్పుడు ప్రతిపక్షంలో ఉన్న చంద్రబాబునాయుడు గారు అసలు బడ్జెట్ సమావేశాలకే అటెండ్ కాలేదు. ఇక రెండవది. ఈ ప్రభుత్వంలో మొట్టమొదటి బడ్జెట్ ప్రవేశపెట్టినప్పుడు, ఆరోజు నేను బడ్జెట్ గురించి మాట్లాడితే, బడ్జెట్ స్పీచ్ పూర్తికాక మునుపే, మీరూ, మీ పార్టీ వారు ఏమన్నారో గుర్తుందా జగన్ అసలు వేరే వాళ్ళకి మైకు ఇవ్వడమే లేదు, మొత్తం తానే మాట్లాడుతున్నాడు అని అన్నారు. ఇవాళ, హుందాగా గవర్నరు స్పీచ్‌కు ధన్యవాదాలు తెలిపే

కార్యక్రమాన్ని మా వారికి ఇచ్చి, బడ్జెట్ స్పీచ్ ఇచ్చే రోజునాడు నేను మిమ్మల్ని కడుగుతాను, మీరు కడిగించుకోండి అని చెప్తున్నాను. బడ్జెట్‌ను మీరు రేపు 12.03.2015న ప్రవేశపెడుతున్నారు. 16వ తారీఖున నేను మాట్లాడతాను. ఆరోజు మిమ్మల్ని ఎలా కడుగుతానో ఆరోజు చూపిస్తాను.

(అధికార ప్రతిపక్ష సభ్యులచే సభకు అంతరాయం)

మిస్టర్ స్పీకర్ః ప్లీజ్, నో ఇంటరప్షన్స్. లెట్ ది లీడర్ ఆఫ్ ది హౌస్ స్పీక్. ప్లీజ్ నో మోర్ ఇంటరప్షన్స్. ఎట్ ది ఎండ్ యు కెన్ ఆస్క్ ఫర్ ది క్లారిఫికేషన్స్.

(తమకు మైకు ఇవ్వాల్సిందిగా కార్మిక శాఖామాత్యులు శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు గారు గౌరవ సభాపతిని కోరారు)

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు (టెక్కలి)ః అధ్యక్షా, అందుకే నేను ప్రతిరోజూ శాసనసభలో చెప్తున్నాను. ప్రతిపక్ష నాయకుడికి ముందు రూల్స్ మీద, శాసనసభ నియమాల మీద ఒక గంట క్లాస్ తీసుకోమని చెప్తున్నాను. (ప్రధాన ప్రతిపక్ష నాయకుడు శ్రీ వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డిగారిని ఉద్దేశిస్తూ) నువ్వు అన్నింటి మీద మాట్లాడడం కాదు, దేని మీద ఎవరు మాట్లాడాలనే దాని గురించి కొన్ని కాన్‌స్టిట్యూషనల్ రైట్స్ ఉంటాయి. అది కూడా నీకు తెలియదు.

శ్రీ కొడాలి శ్రీవెంకటేశ్వర రావు(కొడాలి నాని) (గుడివాడ)ః (మైకు లేకుండా)(తమ స్థానంలోనే లేచి నిలబడి) అధ్యక్షా, వారికి మైకు ఇస్తే, మాకు కూడా మాట్లాడే అవకాశం ఇవ్వాలి.

మిస్టర్ స్పీకర్ః ప్లీజ్...

(ప్రతిపక్ష సభ్యులచే తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేయబడింది)

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు (టెక్కలి)ః అధ్యక్షా, నేను సూటిగా అడుగుతున్నాను. (ప్రధాన ప్రతిపక్ష నాయకుడు శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి గారినుద్దేశిస్తూ) బడ్జెట్‌లో నేను కడుగు తాను, కడిగించుకో అని అంటున్నావు. నువ్వు వంద తరాలైనా సరే, నీమీద పడినటువంటి మచ్చను నువ్వు కడుక్కొని, కడుక్కొని, కడుక్కొన్నా సరే నీ మీద మచ్చ తొలగదు. ఒకసారి కాదు వంద జన్మలెత్తినా సరే, వంద జన్మలెత్తి, వంద అవతారాలు ఎత్తినా సరే, నీమీద పడినటువంటి అవినీతి మచ్చ ఎన్ని సార్లు కడిగినా వదలదు, వదలదు, వదలదు అని తెలియజేస్తున్నాను.

(ప్రతిపక్ష సభ్యులచే తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేయబడింది)

శ్రీ కొడాలి శ్రీవెంకటేశ్వర రావు(కొడాలి నాని) (గుడివాడ): (మైకు లేకుండా) తమ స్థానంలోనే లేచి నిలబడి అధ్యక్షా, వారికి మైకు ఇస్తే, మాకు కూడా మాట్లాడే అవకాశం ఇవ్వాలి.

మిస్టర్ స్పీకర్: ప్లీజ్   దయచేసి కూర్చోండి.

(ప్రతిపక్ష సభ్యులచే తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేయబడింది. ఆ దశలో సభా నాయకుడు మాట్లాడడానికి లేచారు.)

మిస్టర్ స్పీకర్: నో ప్లీజ్ ... లెట్ ది లీడర్ ఆఫ్ ది హౌస్ స్పీక్. ప్లీజ్ నో మోర్ ఇంటరప్షన్స్. యు కెన్ ఆస్క్ ఫర్ ది క్లారిఫికేషన్స్ ఎట్ ది ఎండ్ ఆఫ్ హిజ్ స్పీచ్.

(ప్రతిపక్ష సభ్యులచే తీవ్ర అభ్యంతరం కొనసాగింపు)

మిస్టర్ స్పీకర్: నో ప్లీజ్... లీడర్ ఆఫ్ ది హౌస్.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు: అధ్యక్షా,

(అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది)

అధ్యక్షా, ముందు వారిని ఆర్డర్‌లో పెట్టండి.

(క్లారిఫికేషన్ ఇచ్చేందుకు తమకు అవకాశం ఇవ్వాల్సిందిగా గౌరవ సభాపతిని ప్రధాన ప్రతిపక్ష నాయకుడు శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి కోరారు)

మిస్టర్ స్పీకర్: ఎస్...

శ్రీ వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి (పులివెందుల): అధ్యక్షా, అచ్చెన్నాయుడి గారి మాటలు నిజంగా ఎవరైనా వింటే ముందు మీరు చదువు నేర్చుకోవాలి. నేర్చుకొని వచ్చి శాసనసభలో ఎలా మాటాట్లాడాలో ఆ తరువాత మీరు నాకు చెప్పండి. అసలు మీరు మాట్లాడిన తీరు నేను కాబట్టి వింటూ ఉన్నాను. ఒక్కణ్ణి చేసి, ప్రజా సమస్యలన్నింటినీ పక్కదోవ పట్టిస్తూ, మాట్లాడడం మీకు మాత్రమే చెల్లుబాటు అవుతోంది. నోరు తెరిస్తే అబద్ధాలాడతారు.

ఇదే అసెంబ్లీ సమావేశాలను 1999 నుండి 2004 వరకు తీసుకోండి. ఆనాటి రాజశేఖర రెడ్డిగారి ప్రభుత్వంలో మీరు బడ్జెట్ గురించి ఎన్నిసార్లు మాట్లాడారో, గవర్నర్ స్పీచ్ గురించి ఎన్నిసార్లు మాట్లాడారో ఒకసారి తెలుసుకోండి. ఆ తరువాత మాట్లాడండి. ప్రతిపక్ష నాయకుడైనటువంటి వ్యక్తి బడ్జెట్ గురించి అయినా మాట్లాడతారు, లేదా గవర్నర్ స్పీచ్‌పైనైనా మాట్లాడతారు. రెండింటిలో ఏదో ఒకటి ఖచ్చితంగా మాట్లాడతారన్నది సాంప్రదాయం. సాంప్రదాయం తెలిసి కూడా తెలియనట్లుగా అదేదో అబద్ధమన్నట్లుగా దానిని కూడా వక్రీకరించి మాట్లాడుతున్నది మీరు. మొత్తానికి తెలుసుకోవలసింది మీరు. ఇవాళ రూల్స్ గురించి మీరు మాట్లాడుతున్నారు. రూల్స్ గురించి తెలుసుకోవలసింది మీరు. తెలుసు కోవలసింది చంద్రబాబునాయుడు గారు. ఫస్ట్ దీని గురించి తెలుసుకున్న తరువాత మీరు మాట్లాడండి. గత చరిత్ర కూడా ఒక్కసారి తెలుసుకోండి.

(అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది)

మిస్టర్ స్పీకర్: దయచేసి ఇప్పటి నుండి ఏ సభ్యుడు కూడా లీడర్ ఆఫ్ ది హౌస్ స్పీచ్‌కు ఇంటరప్షన్ చేయకండి. దయచేసి కూర్చోండి. నో మోర్ ఇంటరప్షన్స్.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు (కుప్పం): అధ్యక్షా, ఈరోజు రాష్ట్రంలో ఉన్న ఇబ్బందులు గాని చూసినట్లయితే వాటిని అధిగమించడానికి ఈ తొమ్మిది నెలలు అనేక చర్యలు తీసుకుని, మళ్ళీ ఈ రాష్ట్రాన్ని ఏవిధంగా ముందుకు తీసుకుపోవాలి, ఏదైతే తెలుగుజాతి ఇబ్బందుల్లో ఉందో, ఈ కొత్త రాష్ట్రంలో వారిని ఏవిధంగా ఆదుకోవాలనే దానిపైన చాలా ఎక్సర్‌సైజ్ చేశాము. దాని గురించి ఈరోజు ఒక స్పష్టమైన విజన్‌ను కూడా తయారు చేశాము. 2022కి ఏవిధంగా ముందుకు పోవాలి, 2029కి ఏవిధంగా ఉండాలి, దీర్ఘకాలంలో 2050కి ఏవిధంగా విజన్ ఉండాలనే ఒక స్పష్టమైన ఆలోచన తీసుకుని చేయడం జరిగింది. అదేమాదిరిగా ఆనాడు తెలుగుదేశం ప్రభుత్వం విజన్-2020ని తయారుచేసి, హైదరాబాద్‌ను బాగా అభివృద్ధి చేస్తే ఈరోజు భారతదేశములోనే కాకుండా ప్రపంచంలో 135వ నగరంగా, ఇండియాలో నెం.1 సిటీగా తయారైందంటే, అదీ తెలుగుదేశం పార్టీకుండే విజన్, తెలుగుదేశం పార్టీ చూపించిన దూరదృష్టి. ఎప్పుడైనా ఒక వ్యక్తి, ఒక సంస్థ, ఒక దేశం బాగుపడాలంటే స్పష్టమైన ఆలోచన ఉండాలి. ఒక విజన్ ఉండాలి. దాని ప్రకారం వర్క్ చేస్తే తప్ప ఇది సాధ్యం కాదనేది తెలుగుదేశం పార్టీ యొక్క సిద్ధాంతం, దృఢసంకల్పం. అధ్యక్షా, ఈరోజు చాలా ఇబ్బందులున్నాయి. ఈ ఇబ్బందులను అధిగమించాల్సిన అవసరముంది. 2022 నాటికి భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు అవుతుంది. 75 సంవత్సరాల స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా భారత దేశంలో ఉన్నతంగా ఉన్న మూడు రాష్ట్రాల్లో ఒక రాష్ట్రంగా మన ఆంధ్రప్రదేశ్ ఉండాలనేది తెలుగు దేశం పార్టీ అభిమతం. తప్పకుండా సాధిస్తామనే సంకల్పంతో ముందుకు పోతున్నాం.

(అధికార పక్ష సభ్యులు చప్పట్లు చరచడం ద్వారా తమ హర్షాతిరేకాలను వ్యక్తపరిచారు)

2029కి భారతదేశంలోనే అత్యున్నత రాష్ట్రంగా తయారు చేయాలని, అదే మాదిరిగా పేదరికంపై దృష్టిపెట్టి, ఆర్థిక అసమానతలను తగ్గించి, పేదరికం లేని, ఆనందదాయకమైన సమాజాన్ని తయారు చేయాలనేది తెలుగుదేశం పార్టీ అభిమతం. అదేమాదిరిగా 2050కి ప్రపంచంలోనే ఒక మంచి డెస్టినేషన్‌గా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దాలనేది తెలుగుదేశం పార్టీ ఆలోచన. ఈ మూడూ సాధించడం కోసం ఒక నిర్దిష్టమైన ఆలోచనతో ముందుకు పోతున్నామని నేను మీకు తెలియజేసుకుంటున్నాను. దీనికి కావలసింది ఒకపక్క షార్ట్ టర్మ్ గోల్స్‌ను పెట్టుకున్నాం. తాత్కాలికంగా ఉన్న సమస్యల్ని ఏవిధంగా అధిగమించాలి,

మీడియం, లాంగ్ టర్మ్ గోల్స్ ఏ విధంగా ఉండాలో, ఒక విధానంతో మా ప్రభుత్వం ముందుకు వెళుతుంది. మరోపక్క రాష్ట్రాభివృద్ధి చేస్తూ, సంక్షేమ కార్యక్రమాలతోపాటు, ఇన్‌క్లూసివ్ గ్రోత్ రావాలని సిద్ధాంతపరంగా అనేక కార్యక్రమాలు చేపడుతున్నాం. ప్రస్తుతం రాష్ట్రంలో చాలా సమస్యలు ఉన్నాయి. ఈ సమస్యలు అధిగమించడానికి అనేక ఎక్సర్‌సైజులు చేస్తూ, భవిష్యత్తు ప్రణాళికలు తయారుచేసుకొని ముందుకు వెళుతున్నాం. అందులో భాగంగా ఏడు మిషన్లు, ఐదు గ్రిడ్స్ పెట్టడం, ఐదు క్యాంపెయిన్‌మోడ్స్‌తో ఈ ప్రభుత్వం ముందుకు పోతుంది.

ప్రాథమిక సెక్టార్‌ను అనంతపురం జిల్లాలో మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం గారి చేతుల మీదుగా ప్రారంభించాం. కర్నూలులో సోషల్ సెక్టార్‌ను ప్రారంభించాం. కర్నూలు జిల్లాలో పేదరికం చాలా ఉంది. ఈ నెల 13వ తేదీన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కూడా ప్రారంభిస్తున్నాం. మిగిలిన మిషన్స్‌ను కూడా ప్రారంభించి ముందుకు వెళుతున్నాం.

రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ చట్టం ప్రకారం, మన రాష్ట్ర ప్రయోజనాల విషయంలో ఐదారు విషయాలు ఉన్నాయని నిన్న నా ప్రసంగంలో చెప్పాను. మన రాష్ట్రంలో ఇండస్ట్రీస్‌కు స్పెషల్ ఇన్సెంటివ్స్ ఇస్తామని, స్పెషల్ కేటగిరి ఇచ్చి వెనుకబడిన ప్రాంతాల కోసం ఒక ప్యాకేజ్ పెట్టారు. రాయలసీమలో నాలుగు జిల్లాలకు, ఉత్తరాంధ్రలో మూడు జిల్లాలకు మొత్తం ఏడు జిల్లాలకు స్పెషల్ ప్యాకేజ్ ఇస్తామని పునర్వ్యవస్థీకరణ చట్టంలో పెట్టారు. ఇవి కాకుండా, కొత్త రాజధాని నిర్మాణానికి నిధులు, పోలవరం ప్రాజెక్టుకు నిధులు ఇస్తామన్నారు. పోలవరం ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించారు. ఈ విషయాలలో కేంద్రప్రభుత్వాన్ని మనం ప్రశంసించాలి. ప్రధానమంత్రి ప్రమాణస్వీకారం చేసిన తరువాత ఒకవేళ పార్లమెంట్ సమావేశంలో పెడితే ఏడు మండలాలు ఇవ్వడం కష్టమవుతుందననే ఉద్దేశంతో మొదటి కేబినెట్‌ను సమావేశపరచి, ఒక ఆర్డినెన్స్ ద్వారా ఏడు మండలాలు ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించిన తరవాతనే పార్లమెంట్

సమావేశాలు పెట్టడం జరిగింది. దీనికిగాను కేంద్రప్రభుత్వాన్ని మనం అభినందించాల్సిన అవసరం ఉంది.

(ఈ సందర్భంగా అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

పోలవరం ప్రాజెక్టుకు ఇటీవల కేంద్ర బడ్జెట్‌లో రూ.100 కోట్లు మాత్రమే కేటాయించారు. ఈ ప్రాజెక్టు విషయమై ప్రధానమంత్రి గారితో నేను మాట్లాడతాను. ఎట్టి పరిస్థితులలో పోలవరం ప్రాజెక్టు సాధించుకోగలిగితే ఆంధ్రప్రదేశ్‌కు కరవు ఉండే సమస్యే ఉండదు.

(ఈ సందర్భంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు శ్రీమతి రోజా మైక్ లేకుండా మాట్లాడుతూ 'బాబు వచ్చారు, కరవు వచ్చింది' అని అన్నారు)

పోలవరం నీటిని సద్వినియోగం చేసుకోవచ్చు. ఈ విషయం గురించి సభలో తరువాత మాట్లాడుతాను. విశాఖపట్టణానికి రైల్వే జోన్ ఇస్తామని హామీ ఇచ్చారు. ఇది రావలసిన అవసరం ఉంది. మా ప్రభుత్వం రాకమునుపు అంటే జూన్ 2, 2014వ తేదీన గవర్నర్ పాలన ఉన్నప్పుడు, కొత్త రాష్ట్రానికి ఆదాయం ఎంత వస్తుంది, బడ్జెట్‌లో ఖర్చులు ఎంత వస్తాయి, ఎంత రెవెన్యూ డెఫిసిట్ వస్తుందో ఆలోచించి ఈ సంవత్సరం రూ.15,350 కోట్లు రెవెన్యూ డెఫిసిట్ వస్తుందని అంచనాలు వేశారు. అప్పట్లో కేంద్రప్రభుత్వం కూడా ఈ నిధులు ఇస్తామని హామీ ఇచ్చింది. ఆనాడు పార్లమెంట్‌లో జరిగిన చర్చ ద్వారా స్పెషల్ స్టేటస్ కూడా ఇస్తామన్నారు. తరువాత ఆ ప్రతిపాదన కేబినెట్‌కు, ప్లానింగ్ కమీషన్‌కు పంపారు. ప్లానింగ్ కమీషన్ రద్దు కావడం, స్పెషల్ స్టేటస్‌కు ప్లానింగ్ కమీషన్ ఆమోదించకుండా అపరిష్కృతంగా ఉండిపోయింది.

మన రాష్ట్రానికి ఆదాయం తక్కువగాను, ఖర్చులు ఎక్కువగాను ఉన్నాయి. అదేవిధంగా రాష్ట్రానికి ఇబ్బందులు, సమస్యలున్నాయి. 14 ఆర్థిక సంఘం వారు మనం చెప్పిన వాటితో పూర్తిగా ఏకీభవించారు. 14 ఆర్థిక సంఘం నిధులు కేటాయించక ముందు రిపోర్టును పరిశీలిస్తే ఆంధ్రప్రదేశ్ ఇంకా చాలా రాష్ట్రాలు డెవొల్యూషన్‌కు మునుపు ఆర్థిక లోటులో ఉన్నాయి. కొన్ని రాష్ట్రాలు మాత్రమే మిగులు బడ్జెట్‌లలో ఉన్నాయి. డెవొల్యూషన్ కంటే ముందు మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాలు గుజరాత్, రాజస్థాన్ మరియు తెలంగాణ రాష్ట్రాలు. డెవొల్యూషన్ వచ్చిన తరువాత ఈ రాష్ట్రాలకు ఇంకా ఎక్కువ మిగులు బడ్జెట్ వచ్చింది కానీ మన రాష్ట్రానికి మాత్రం రూ.1,69,000 కోట్లు డెవొల్యూషన్‌లో వచ్చినా రూ.22,500 కోట్లు లోటు వచ్చింది. దాని కోసం ఆర్థిక లోటు క్రింద ఆ నిధులు కేటాయించారు. కానీ తెలంగాణ, మిగిలిన రాష్ట్రాలకు అప్పటికే మిగులు బడ్జెట్ ఉంది. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రానికి రూ.1,18,000 కోట్లు మిగులు బడ్జెట్ ఉంది. అలాగే కర్నాటక రూ.1,66,000 కోట్లు, తమిళనాడు రూ.82,000 కోట్లు, చివరగా పశ్చిమ బెంగాల్, కేరళ రాష్ట్రాలు కూడా మిగులు బడ్జెట్‌లో ఉండే పరిస్థితులున్నాయి. మనది కొత్త రాష్ట్రం కనుక అనేక సమస్యలున్నాయి. మన రాష్ట్రానికి స్పెషల్ అవార్డ్ ఇవ్వాలనే

ప్రతిపాదన ఉండేది. కానీ ఆ అవార్డ్ ఇవ్వలేకపోయారు. దాని వల్ల కూడా మన రాష్ట్రానికి సమస్యలు జటిలమయ్యాయి, మనం ఇబ్బందులను ఎదుర్కొంటున్నాం.

మన రాష్ట్రంలో సమస్యలతోపాటు, హుద్‌హుద్ తుఫాను కూడా వచ్చింది. వాటిపై కొంతమంది నాయకులు, శాసనసభ సభ్యులు రకరకాలుగా మాట్లాడారు. తుఫాను వచ్చినపుడు ఎనిమిది రోజులు విశాఖపట్టణంలో ఉండి, తుఫాను బారి నుంచి ప్రజలందరూ కోలుకున్న తరువాతనే హైదరాబాదుకు వచ్చాను.

(ట్రెజరీ బెంచెస్ నుండి హర్షధ్వానాలు)

ఇది తెలుగుదేశం పార్టీ సిద్ధాంతం. తెలుగుదేశం పార్టీకి ప్రజలపై ఉన్న అంకితభావం. అలాగే యూ.ఎన్.ఒ. ఒక రిపోర్టు ఇచ్చింది. కొంతమందికి యూ.ఎన్.ఒ. అంటే అర్థం కాకపోవచ్చు. యునైటెడ్ నేషన్స్ ఆర్గనైజేషన్ రిపోర్టు ఇస్తే, ఈ తుఫాను వల్ల రూ.69,000 కోట్లు నష్టం జరిగిందని, ప్రపంచంలోనే ఇదొక పెద్ద తుఫానని, ఇంత పెద్ద బీభత్సం ఎక్కడా జరగలేదని చెప్పారు. రూ.69,000 కోట్లలో రూ.61,000 కోట్లు ఆంధ్రప్రదేశ్‌కు, రూ.8,000 కోట్లు ఒరిస్సాకు కేటాయించారని స్పష్టంగా రిపోర్టు ఇచ్చారు. హుద్‌హుద్ తుఫాను సందర్భంలో ప్రభుత్వం చేపట్టిన చర్యలను యూ.ఎన్.ఒ. వారు చాలా అభినందించారు. చాలా తక్కువ సమయంలో బాగా చేయగలిగారని, ఎక్కువ ప్రాణ నష్టం జరగకుండా కాపాడగలిగారని, తగిన చర్యలు తీసుకున్నారని అభినందించారు. ఆనాడు విశాఖపట్టణానికి ప్రధానమంత్రి గారు రావడం రూ.1,000 కోట్లు మంజూరు చేయడం జరిగింది. నిధుల విడుదలలో ప్రధానమంత్రి చాలా చొరవ తీసుకున్నారు. అందులో ఇంకా కొన్ని నిధులు రావలసి ఉంది. దానిని కూడా తెప్పించుకోడానికి అన్ని విధాల ప్రయత్నిస్తున్నాం. రాష్ట్రంలో ఎప్పుడూ రానంత కరవు ఈ సంవత్సరం వచ్చింది.

(ఈ సందర్భంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు శ్రీమతి రోజా తన సీట్లో కూర్చొని మైక్ లేకుండా మాట్లాడుతూ 'బాబు వచ్చారు, కరవు వచ్చింది' అని అన్నారు)

రాష్ట్రంలో 36శాతం వర్షపాతం తక్కువగా ఉంది. ఇది చాలా బాధాకరమైన విషయం. దీనిని కూడా సమర్థవంతంగా ఎదుర్కొనడానికి ముందుకు పోతున్నాం. ఒకపక్క కరవు, ఇంకొక పక్క సమస్యలున్నా అన్నింటినీ ఎదుర్కొంటూ ముందుకు పోతున్నాం. మన రాష్ట్రానికి సమస్యలున్నా, ఇబ్బందులున్నా వాటిని అధిగమించడానికి ప్రభుత్వం ఏ విధమైన చర్యలు తీసుకోవాలో ఆలోచించుకుంటూ ముందుకు వెళుతున్నాం.

నేను పాదయాత్ర చేస్తుంటే, శాసనసభకు హాజరుకాలేదని కొంతమంది సభ్యులు నాపై విమర్శలు చేస్తున్నారు. సమైక్యాంధ్రప్రదేశ్‌లో ప్రజల సమస్యలు తెలుసుకోడానికి 208 రోజులు 2,811 కిలోమీటర్లు పాదయాత్ర చేసిన తరువాత అనేక సమస్యలు నా దృష్టికి రావడం జరిగింది.

(ట్రెజరీ బెంచెస్‌నుండి హర్షధ్వానాలు)

ఆంధ్రప్రదేశ్ విభజన జరిగిన తరువాత అపరిష్కృత పనులు చూస్తే, అపరిష్కృత పనుల బిల్లులు రూ.635 కోట్లు, ఏపీ ట్రాన్స్‌కో రూ.5,462 కోట్లు, ఏపీపీఎఫ్‌సీ రూ2,947 కోట్లు, స్కాలర్‌షిప్స్‌కు రూ.2,320 కోట్లు, ఏపీఎస్ఆర్‌టీసీ లోన్స్‌కు రూ.2,320 కోట్లు, హౌసింగ్‌కు ఇవ్వాల్సిన లోన్స్ రూ.320 కోట్లు, ఇండస్ట్రీస్ ఇన్సెంటివ్స్‌కు రూ.1,096 కోట్లు, కలామిటి రిలీఫ్‌కు రూ.1800 కోట్లు, హెల్త్ సెక్టార్ కమిట్‌మెంట్స్‌కు రూ.1,477 కోట్లు, ఎడ్యుకేషన్ సెక్టార్ కమిట్‌మెంట్స్ రూ.145 కోట్లు, మొత్తం రూ.18,522 కోట్లు పెండింగ్ బిల్స్ పెట్టి మా ప్రభుత్వానికి బాధ్యతను అప్పజెప్పారు.

...

ఒక పక్క తుపాను, ఒక పక్క విభజన, మరోపక్క కరవు, ఇంకొక పక్క పెండింగ్ బిల్లులు. వీటన్నింటినీ సమర్థవంతంగా ఎదుర్కోవాలంటే ఎన్ని ఇబ్బందులు ఉంటాయో అధ్యక్షుల వారికి తెలిసిన సంగతే. ప్రభుత్వం ఇబ్బందుల్లో ఉన్నా ప్రజలను ఇబ్బందుల్లో పెట్టరాదని అనుకొన్నాను. రాష్ట్రానికి ఇబ్బందులు ఉన్నమాట వాస్తవం. దీనిని సమర్థవంతంగా ఎదుర్కోవడానికి మా ప్రభుత్వం కృషి చేస్తోంది. గడిచిన పది సంవత్సరాలలో 2004వ సంవత్సరం కంటే ముందు నేనే పవర్ సెక్టార్‌లో సంస్కరణలు తీసుకువచ్చాను. ఆ రోజు తెచ్చిన సంస్కరణల వల్ల మిగులు కరెంటును, మిగులు బడ్జెట్‌ను గత ప్రభుత్వానికి అప్పజెప్పాం. 2014వ సంవత్సరంలో కొత్త రాష్ట్రం వచ్చేటప్పటికి చూస్తే మొదటి రోజునే 22 మిలియన్ యూనిట్ల కరెంటు లోటును గత ప్రభుత్వం అప్పజెప్పింది. ఇది కాంగ్రెస్ వారి నిర్వాకమని తెలియజేస్తున్నాను. గడచిన ప్రభుత్వాలు చేసిన తప్పుల వల్ల మళ్లీ రైతులు ఇబ్బంది పడే పరిస్థితి ఉంది. గత ప్రభుత్వం చేసిన దుర్మార్గపు పనుల వలన రాత్రి కరెంటు కోసం రైతులు పొలానికి వెళితే, పొలానికి వెళ్లిన రైతులు పాములు కరచి లేదా కరెంటు షాకు వల్ల చనిపోవడం జరిగింది. కానీ గత ప్రభుత్వం పట్టించుకోలేదు. కరెంటు లేక పంటపొలాలు ఎండిపోయాయంటే, గత ప్రభుత్వం ఎంత దుర్మార్గంగా ప్రవర్తించిందో అర్థమవుతుంది. నాకున్న అనుభవంతో నేను దీనిని స్ట్రీమ్‌లైన్ చేసి, నెలలోపున దారిలో పెట్టి, పి.ఎల్.ఎఫ్ పెంచాను. ఇంపోర్టెడ్ పోల్స్ తెప్పించాను. బయట రాష్ట్రాల నుంచి కరెంటును కొన్నాం. ఒక యూనిట్‌కి రూ.6 చెల్లించి కొని, పూర్తిగా కరెంటు కొరత తీర్చిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానిది.

(అధికారపక్షం వారు బల్లలు చరుస్తూ తమ హర్షాతిరేకాలు తెలిపారు)

ఈ రోజు దక్షిణ భారతదేశంలో ఉన్న అన్ని రాష్ట్రాలలో కరెంటు కొరత ఉంది గానీ, మన రాష్ట్రానికి కొరత లేకుండా చేశాం. భవిష్యత్తులో ఎప్పుడూ కూడా కరెంటు కొరత లేకుండా చూసే ధైర్యం, సత్తా ఒక్క తెలుగుదేశం పార్టీకే ఉందని తెలుపుతున్నాను.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

నేను నా పాదయాత్రలో చూశాను. పేదవాళ్లు చాలా ఇబ్బందుల్లో ఉన్నారు. ఆరోజు తక్కువ ఆదాయం గలవారికి రూ.75 పెన్షన్ ఇచ్చి, రూ.200 ఇచ్చామని ఇంటింటికీ వెళ్లి భుజం తట్టుకున్న సందర్భాలు చాలా చూశాం. వారి కష్టాలు చూసిన తరువాత ఎన్ని ఇబ్బందులున్నా పర్వాలేదు రూ.200 నుంచి రూ.1000 అంటే 5 రెట్లు పింఛను పెంచిన ఘనత భారతదేశంలో ఒక్క తెలుగుదేశం పార్టీదే. ఇది ఎవరైనా సరే, ఆలోచించే శక్తి ఉండేవాళ్లు తప్పకుండా ఆలోచించే పరిస్థితి ఉంటుంది. వికలాంగులకు పింఛను రూ.500 నుంచి రూ.1500 వరకు పెంచాం. ఈ 5 సంవత్సరాలలో ఒక్క పేదవాడికి ఇచ్చే పింఛను మాత్రమే రూ.30,000 కోట్ల రూపాయలు ఇవ్వగలుగుతున్నామని నేను గర్వంగా మీకు తెలియజేస్తున్నాను. It is our commitment. ఇది తెలుగుదేశం పార్టీకి పేదవాడిపైన ఉండే ప్రేమ, అభిమానం అని తెలియజేసుకుంటున్నాను. దీనికి పేరు కూడా ఎన్‌టిఆర్ భరోసా అని పెట్టాము. ఈ భరోసా కింద నేను ఆ రోజు నా పాదయాత్రలో "ఎవరూ బాధపడకండి, మీ కన్న బిడ్డలు చూసుకోలేకపోయినా మీ ఇంట్లో పెద్దకొడుకుగా ఉండి, మిమ్మల్ని ఆదుకుంటాను" అని నేను హామీ ఇచ్చాను. దానిని నిలబెట్టుకొంటున్నానని చెబుతున్నాను.

(అధికారపక్ష సభ్యుల హర్ష ధ్వానాలు)

ముసలివారు పింఛన్ల కోసం బ్యాంకులకి, పోస్టాఫీసులకి వెళ్లలేరు. అలా వెళ్లలేని వారి కోసం భవిష్యత్తులో పంచాయితీ సెక్రటరీకి ఒక ట్యాబ్ ఇచ్చి అందులోనే బయోమెట్రిక్ విధానం ద్వారా, గుర్తింపు కార్డులను చూసి వాళ్ల ఇంటికే పింఛను అందించే విధానాన్ని రాబోయే ఒకటి లేదా రెండు నెలలో అందిస్తామని తెలుపుతున్నాను. ఆ విధానంలో కూడా ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూస్తామని హామీ ఇస్తున్నాను.

రెండవ విషయం, నేను ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నప్పుడు రైతులకు హామీ ఇచ్చాను. ఈరోజు రాష్ట్ర విభజన జరిగిన తరువాత చాలా ఇబ్బందులు తలెత్తాయి. ఎన్ని ఇబ్బందులున్నా రైతుకి రుణ విముక్తి చెయ్యాలనే ఉద్దేశ్యంతో నేను ముందుకి వెళుతున్నాను. కోటయ్య కమిటీ రిపోర్టులో చూస్తే రుణమాఫీ క్రింద లక్ష రూపాయలు ఇవ్వమని చెప్పారు. లక్ష రూపాయలు కాదు, లక్షాయాభైవేల రూపాయలు (రూ.1,50,000/-) ఇవ్వాలనే నిర్ణయం తీసుకున్నది తెలుగుదేశం ప్రభుత్వం ఒక్కటే అని మీకు తెలియజేస్తున్నాను.

(అధికారపక్షం వారు బల్లలు చరుస్తూ తమ హర్షాతిరేకాలు తెలిపారు)

మాకు మిగులు బడ్జెట్ ఉంది, మాది ధనిక రాష్ట్రం అని చెప్పుకునే పక్కనున్న తెలంగాణా రాష్ట్రంలో వారు రైతు రుణమాఫీ క్రింద లక్షరూపాయలు మాత్రమే ఇస్తే, తెలుగుదేశం ప్రభుత్వం మాత్రం లక్షా యాభై వేల రూపాయలు ఇస్తోంది. అదే రైతుల పట్ల తెలుగుదేశం పార్టీకి ఉండే అభిమానం అని మీకు తెలియజేస్తున్నాను.

(ప్రతిపక్ష సభ్యులచే అంతరాయం)

పది సంవత్సరాల పాటు కాంగ్రెస్ పార్టీ ఈ రాష్ట్రాన్ని పరిపాలించింది. ఇక్కడున్న కొందరు సభ్యులు, లేదా వాళ్ళ తల్లిదండ్రులు ఆ పార్టీకి చెందిన వారున్నారు. దేశంలో 50, 53 శాతం రైతులు అప్పులపాలవుతుంటే, మన రాష్ట్రంలో మాత్రం 93 శాతం రైతులు అప్పుల పాలయ్యారంటే ఇది కాంగ్రెస్ పార్టీ చేసిన పాపం తప్ప ఇంకోటి కాదని నేను తెలియజేస్తున్నాను. రుణమాఫీ క్రింద మొదటి విడతగా ఈరోజు రూ.4,800 కోట్లు విడుదల చేశాం. రెండో విడత కూడా ఇస్తున్నాం. నేను ఒకటే హామీ ఇస్తున్నాను. నేను చెప్పినటువంటి గైడ్‌లైన్స్ ప్రకారం ఒక కుటుంబానికి తప్పకుండా రూ.1,50,000 ఇచ్చే బాధ్యత తెలుగుదేశం ప్రభుత్వానిది. రుణం రూ.50,000 మాత్రమే ఉంటే స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ వర్తించదు. ఎవరైనా ఎక్కువ తీసుకున్నా ఇప్పుడు కట్టే డబ్బులు రూ.50,000 ఉంటే వాళ్లకి పూర్తిగా రీ-యింబర్స్‌మెంట్ సౌకర్యం ఇచ్చే బాధ్యత తీసుకుంటాం. ఒకప్పుడు ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వాలంటే పెద్ద రైతులని అడ్డం పెట్టిన సందర్భం నుంచి ఈ రోజు తెలుగుదేశం ప్రభుత్వం రూ.1,50,000 వరకు ఏ రైతుకైనా సరే పూర్తిగా రుణమాఫీ చేసే బాధ్యత తీసుకున్నాం. కొంత మంది వేరే అవసరాల కోసం రూ.20 వేల కోట్లో, రూ.30 వేల కోట్లో ఇష్టానుసారంగా అప్పులు తీసుకున్నారు, తప్పులేదు. వాళ్లు వేరే అవసరాల కోసం వ్యవసాయ రుణాలు తీసుకున్నారు. కానీ నేను వాళ్లకి కూడా చెప్పాను వారికి కూడా రూ.1,50,000 ఇస్తాను, నాకు ఆర్థిక ఇబ్బందులున్నాయి, అర్థం చేసుకోమంటే వాళ్లు అర్థం చేసుకున్నారు గానీ ఈ నాయకులు అర్థం చేసుకోలేకపోతున్నారు. అదీ వీళ్ల బాధ. హార్టీకల్చర్‌లో రుణాలు తీసుకున్న రైతులకు నేను హామీ ఇవ్వలేదు. వారికి చెప్పకపోయినా రైతులు ఇబ్బందుల్లో ఉన్నారు, వారికి ఎకరానికి రూ.10,000 చొప్పున 5 ఎకరాలవరకు పూర్తిగా వారికి కూడా అందజేసే బాధ్యత తెలుగుదేశం పార్టీ తీసుకుంటుందని తెలుపుతున్నాను. ఈరోజు అప్పులు, బాధలున్నాయి. ఎఫ్.ఆర్.బి.ఎమ్ ప్రకారం మనకి డబ్బులు వచ్చే పరిస్థితి కూడా లేదు. అవసరమైతే అప్పు చేస్తాం. ఈ రాష్ట్రానికి ఆదాయాన్ని పెంచే మార్గం చూస్తున్నాను. దుర్మార్గులు కొంతమంది ప్రభుత్వ ఆదాయాన్ని పందికొక్కుల్లా మేస్తున్నారు. వాళ్ల భరతం పట్టైనా సరే పేద వాళ్లను ఆదుకుంటాను. దాంట్లో ఎటువంటి సమస్య, ఎలాంటి ఆలోచన లేదు.

డ్వాక్రా సంఘాలున్నాయి. ఆ సంఘాలను నేనే పెట్టాను. డ్వాక్రా సంఘాలకు పొదుపు ఉద్యమం నేర్పించాం. డ్వాక్రా సంఘాలు భారతదేశంలో నిలబడ్డాయంటే ఆరోజు వేసిన పునాది తప్ప వేరేది కాదు. అందుకని డ్వాక్రా సంఘాలలోని ఒకొక్క సభ్యురాలికి రూ.10,000 చొప్పున ఆర్థిక సహాయం చేసి వారు తీసుకున్న ఆర్థిక సహాయానికి వడ్డీ కూడా పూర్తిగా మాఫీ చేసి వాళ్లను ఆదుకునే బాధ్యత తెలుగుదేశం పార్టీ తీసుకుని, వారిని అన్ని విధాలా బలోపేతం చేస్తాం, ఆర్థికంగా పైకి తీసుకువస్తాం. ఈ రోజు ఇసుక అమ్మకాన్ని డ్వాక్రా సంఘాలకు అప్పజెప్పాం. ప్యాడీ ప్రొక్యూర్‌మెంట్ వాళ్లకే అప్పజెప్పాం. రాబోయే రోజులలో పెద్ద ఎత్తున స్వయం ఉపాధి కార్యక్రమాలు పెట్టి, డ్వాక్రా సంఘాలను పూర్తిగా ఆదుకునే బాధ్యత తెలుగుదేశం ప్రభుత్వానిదేనని హామీ ఇస్తున్నాను.

...

ఈరోజు ఎన్ని కష్టాలున్నప్పటికీ ఎన్‌టిఆర్ వైద్య సేవ పథకం ద్వారా రూ.2,50,000/- చొప్పున ప్రతి ఒక్క పేషెంట్‌కి వైద్య సేవలందిస్తున్నాము. అంతేగాక, ఇంతకుముందు ఉన్న రోగాల జాబితాకు, అదనంగా మరో 100 రోగాలను చేర్చి, వారిని పూర్తిగా ఆదుకునే బాధ్యత తెలుగుదేశం ప్రభుత్వం మీద ఉందని మీకు తెలియజేస్తున్నాను. మొన్ననే సంక్రాంతి పండగ వచ్చింది. ఎన్ని ఇబ్బందులు ఉన్నా కూడా పేదవారు సంక్రాంతి పండగను ఆనందంగా చేసుకోవాలనే ఉద్దేశంతో సంక్రాంతి కానుక క్రింద రూ.350కోట్లు ఖర్చు పెట్టింది ఈ తెలుగుదేశం ప్రభుత్వమని మీకు ఈ సభ ద్వారా తెలియచేస్తున్నాను. మేము ఒక పద్ధతి ప్రకారం ముందుకు పోతున్నాం.

ఈ ప్రభుత్వం అవలంభించిన విధానం వల్ల ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా, వెసులుబాటు లేకపోయినా, ఈ రోజు గ్రోత్‌ని మీరు చూసినట్లయితే, 2004-05 ఎస్టిమేట్స్ ప్రకారం growth GSDP 7.2% పెరిగింది. నేడు 2011-12 గవర్నమెంట్ ఆఫ్ ఇండియా అంచనాల ప్రకారం 8.4 శాతానికి పెరిగింది. ఎన్ని ఇబ్బందులున్నా కూడా All India Level కంటే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఒక శాతం గ్రోత్ రేటు పెంచిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానికి దక్కింది. (అధికార పార్టీ సభ్యులు చప్పట్లు చరిచారు) కొంతమంది రకరకాలుగా మాట్లాడే పరిస్థితులు వచ్చాయి. ఈ రోజు ఒక ఫోకస్ అప్రోచ్, ఒక మిషన్ అప్రోచ్ తీసుకున్నాం. కాంపెయిన్ మోడ్స్ తీసుకున్నాం. ఈ రోజు ఒక సైంటిఫిక్ అప్రోచ్ చెయ్యాలనే ఉద్దేశంతోనే తెలుగుదేశం ప్రభుత్వం ముందుకు పోతుంది. ఈ రాష్ట్రంలో 40 గ్రోత్ ఇంజన్స్ సెలక్ట్ చేసుకున్నాము. ఇందులో వరి, మొక్కజొన్న, రెడ్‌గ్రామ్, బెంగాల్ గ్రామ్, వేరు శనగ, షుగర్ కేన్, పొగాకు, పత్తి, మిరప, అరటి, మామిడి, తమలపాకులు, క్యాష్యూనట్స్, టమోటా, లెమన్, పపాయా, పాలు, మీట్, ఎగ్ మొత్తం 40 గ్రోత్ ఇంజన్స్‌ను ఎంపిక చేసుకున్నాం. 20:80 రేషియో తీసుకున్నాం. ఎందుకంటే 20 శాతం పైన ఎక్కువ శ్రద్ధ పెడితే, 80 శాతం రిజల్ట్స్ వస్తాయి. కాబట్టి నేను అందరు ఆఫీసర్లకు ఈ విధానాన్ని ఇచ్చి, దీనికి నిధులు కేటాయించి, రాబోయే సంవత్సరాలలో డబల్ డిజిట్‌కి ఎదగాలి, మొదట్లో భారతదేశంలో ఒకటి, రెండు రాష్ట్రాలు ముందున్నా ఫరవాలేదు గానీ,

రాబోయే రోజుల్లో అందరి కంటే మనం ముందుండాలనే దృఢ సంకల్పంతో మేము ముందుకు పోతున్నాం. ఇది సాధించాలనే ఉద్దేశంతో సైంటిఫిక్ అప్రోచ్‌ను కూడా తీసుకున్నాం. దీనివల్ల తక్కువ శ్రద్ధ పెట్టినప్పటికీ ఎక్కువ రిజల్ట్స్‌ను ఇచ్చే సెక్టార్స్‌కు మంచి ఉపయోగం ఉంటుంది. ఆ ఆలోచనతోనే ప్రభుత్వం ముందుకు పోతోంది.

ఒక ముఖ్యమంత్రిగా రాష్ట్ర ప్రజలకు ఈ విషయాలన్నీ చెప్పాల్సిన అవసరముంది. అధ్యక్షా భారతదేశానికి స్వాతంత్రం వచ్చినప్పటి నుండి, అంటే 1947 నుంచి 1991 వరకు ఎప్పుడో కొన్ని నెలల తప్ప, ఒకే పార్టీ అధికారంలో ఉంది. ఆరోజు గ్రోత్ 4% మాత్రమే ఉంది. 1991లో మన రాష్ట్రానికి సంబంధించిన వ్యక్తి, మన తెలుగు బిడ్డ అయిన స్వర్గీయ శ్రీ పి.వి. నరసింహా రావు గారు ఆర్థిక సంస్కరణలు చేపట్టి దేశం యొక్క దశ, దిశ మార్చే పరిస్థితికి తీసుకొచ్చారు. ఆవిధంగా ఆర్థిక సంస్కరణలు వచ్చాయి. ఈ ఆర్థిక సంస్కరణల వల్ల 1991–2004 వరకు భారతదేశం ప్రపంచ దేశాలతో ధీటుగా పోటీ చేసే పరిస్థితికి వచ్చింది.

అయితే 2004 నుంచి 2014 వరకు పరిపాలించిన కాంగ్రెస్ పార్టీ ఈ దేశాన్ని అవినీతిమయం చేసి, దోపిడి చేసి, ఎక్కడా కూడా సరైన పాలసీలు లేకుండా ఇష్టానుసారంగా అవినీతికి పాల్పడి ఈ దేశాన్ని భ్రష్టు పట్టించింది. అయితే ప్రధాన మంత్రిగా శ్రీ నరేంద్ర మోది గారు వచ్చిన తరువాత మళ్లీ 2014 నుంచి ఈ దేశానికి ఒక దిశ మార్చే పరిస్థితి వచ్చింది. ఈ ప్రపంచానికి ఒక హోప్ ఏర్పడింది. తప్పకుండా, ఈ భారతదేశం ప్రపంచ దేశాల సరసన అవసరమైతే అగ్రభాగాన ఉండే అవకాశం ఉంటుంది. ఇటీవల, మీరు చూసినప్పుడు India is on fast growing trajectory. India's economy is surging ahead. అని చాలా స్పష్టంగా న్యూయార్క్ టైమ్స్ లో రాశారు. వాళ్లు రాసిన దాని ప్రకారం భవిష్యత్తులో చైనా కంటే ఇండియానే ముందుకు వేళ్లే పరిస్థితి వస్తుందని చాలా స్పష్టంగా ప్రిడిక్ట్ చేశారంటే ఒక భారతీయుడిగా నేను గర్వపడుతున్నాను. (అధికార పార్టీ సభ్యులు చప్పట్లు చరిచారు) మొన్న యు.ఎస్. ప్రెసిడెంట్ వచ్చినప్పుడు India is not simply emerging, India has already emerged అని స్టేట్‌మెంట్ ఇచ్చాడంటే అది తెలుగు దేశం పార్టీ యొక్క శక్తి, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా శక్తి.

(వైఎస్సార్ పార్టీ సభ్యులు అభ్యంతరాలు వ్యక్తం చేశారు)

ఇక్కడ ప్రజానీకానికి ఉండే బలం గురించి ప్రపంచం మొత్తం భారతదేశం వైపు చూస్తున్నారు. అందుకే నేను కూడా తెలుగుదేశం పార్టీ తరపున చెప్తున్నాను. బీజేపితో పొత్తు పెట్టుకుని, ఈ రోజు ఎన్‌డిఏ ద్వారా ప్రపంచానికి గుర్తింపు తెచ్చే బాధ్యత తీసుకున్నందుకు నేను గర్వపడుతున్నాను. మా పార్టీ కూడా గర్వపడుతోంది. (అధికార పార్టీ చప్పట్లు చరిచారు) ఆ విషయం కూడా గుర్తు పెట్టుకోవలసిన అవసరం ఉంది.

ఈరోజు కేంద్రంలో నరేంద్రమోదీగారు ఉన్నారంటే, ఇక్కడ మేము ఉన్నామంటే తప్పకుండా ఇటు రాష్ట్రానికీ, అటు దేశానికీ దశ, దిశ మార్చే పరిస్థితి తీసుకువస్తాం. అది కూడా మీరు చూడబోతారు. ప్రపంచంలోనే భారతదేశం అగ్రదేశంగా తయారవుతుంది.

అధ్యక్షా, అదేవిధంగా మొత్తం ప్రపంచంలో ఎకానమి 75.6 ట్రిలియన్ ఉంది. ప్రపంచ ఎకానమిలో భారతదేశం 2 శాతం. అమెరికా 22 శాతం. చైనా 12 శాతం. జపాన్ 7 శాతం. ఇండియాలో మన రాష్ట్రం 8వ పెద్ద రాష్ట్రం. అదేవిధంగా 49.4 మిలియన్ల జనాభాలో 10వ రాష్ట్రం. As on today చూసినప్పుడు 70 బిలియన్ యు.ఎస్.డాలర్స్ మన ఎకానమి. మనకు ఉండే అడ్వాంటేజ్ ఏమంటే మొత్తం 974కిలోమీటర్ల పొడవైన తీర ప్రాంతంలో, దాదాపు 13 శాతం తీర ప్రాంతం మన రాష్ట్రంలో ఉంది. నేచురల్ రిసోర్సెస్, మినరల్ రిసోర్సెస్ చాలా ఉన్నాయి. మనకు కొన్ని ఇబ్బందులు ఉన్నా, ఈ రోజు అనేక వనరులున్నాయి. ఈ వనరులన్నింటినీ కూడా మనం ఉపయోగించుకుంటే తప్పకుండా మనం అనుకున్నది సాధించగలుగుతాం. 2012-13చూస్తే దేశంలో ఉండే GSDP కాంట్రిబ్యుషన్‌లో మన కాంట్రిబ్యూషన్ 4.3% ఉంది. మనం జనాభాలో చూస్తే 10వ రాష్ట్రం, ఏరియాలో 8వ రాష్ట్రం, కాంట్రిబ్యూషన్‌లో మాత్రం 4.3% అంటే ఈ రోజు కాంగ్రెసు పార్టీ 10సంవత్సరాలుగా ఏమి చేసిందో దీనిని బట్టి అర్థం అవుతుంది. 10 సంవత్సరాలలో సిఎజిఆర్ ఇన్‌ఫ్లేషన్ కలుపుకుంటే జిఎస్‌డిపి 7% పెరిగింది. దీని ప్రకారం చూసినప్పుడు మొత్తం GSDP రూ.2,50,000కోట్లు ఉంది. ఇంకొక 10సంవత్సరాలు పోతే, 2020-2029 నాటికి ఇది 6 లక్షల 90వేల కోట్ల రూపాయలకు పెరిగే అవకాశం ఉంది. కానీ, తెలుగుదేశం పార్టీ GSDP కాంట్రిబ్యుషన్‌ను 12 శాతానికి పెంచాలని, అదనంగా రూ.6,79,000 కోట్లకు పెంచే విధంగా ఒక ప్రణాళిక తయారు చేసుకున్నాము. దేనికైనా ఒక ప్రణాళిక ఉండాలి. అందుకని ఇప్పుడు పెరిగే గ్రోత్ రేటు కంటే డబల్ గ్రోత్ రేటు పెంచాలనేది తెలుగుదేశం పార్టీ దృఢ సంకల్పం. దీనికి మూడు లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడి కావాలి. అగ్రికల్చర్‌లో ఎంత పెట్టుబడి రావాలి, ఇండస్ట్రీస్‌కు ఎంత రావాలి, సర్వీస్ సెక్టార్‌కు ఎంత రావాలి, ఇవన్నీ కూడా ఎక్సర్‌సైజ్ చేసి ముందుకు పోతున్నాము. మనము అనుకున్నటువంటి పెట్టుబడులన్నీ ప్రభుత్వమే పెట్టాలని కొంతమంది అంటున్నారు. ఒక విషయం మనము గుర్తు పెట్టుకోవాలి. ప్రపంచం మొత్తంలో ఏ దేశ అభివృద్ధి అయినా ప్రయివేట్ పెట్టుబడులు, గవర్నమెంట్ సహకారం, పబ్లిక్ ప్రైవేటు పార్టనర్‌షిప్‌తోనే అభివృద్ధి చెందాయి. ఆ విషయం కూడా మీరు గుర్తు పెట్టుకోవలసిన అవసరం ఉంది. ఈ సంవత్సరం మేము చాలా స్పష్టంగా ఉన్నాము, మనం పెట్టే బడ్జెట్‌లో 10, 12వేల కోట్ల రూపాయలు కేపిటల్ ఎక్స్‌పెండీచర్‌ను మనం పెట్టుకోగలుగుతున్నామంటే ఏవిధంగా మనకు ఇబ్బందులు ఉన్నాయి, దీనిని ఏవిధంగా లిబరలైజ్ చేయాలి అనే విషయం మనం గుర్తు పెట్టుకోవల్సిన అవసరం ఉంది. ఈ సినారియోస్ అన్నీ చూసిన తరువాత ఈ రోజు రాష్ట్రంలో ప్రైమరీ సెక్టార్‌కు మనం అధిక ప్రాధాన్యమిచ్చి దానిని డెవలప్ చేసుకోవడానికే మనం ప్రాథమిక మిషన్ ఏర్పాటు

చేసుకున్నాము. అందుకే ప్రాథమిక మిషన్‌లో మనం ముందుకు పోయే పరిస్థితి వచ్చింది. దీని ప్రకారం వర్క్ అవుట్ చేశాము.

ఇందులో వ్యవసాయం, ఇరిగేషన్ రెండూ తీసుకొచ్చాం. ఇటీవల కాలంలో మన రాష్ట్రంలో కరవు బాగా వచ్చింది. అట్లాగే మన రాష్ట్రంలో కొన్ని ప్రాజెక్టులను మొదలు పెట్టి పూర్తి చేయకుండా మధ్యలోనే వదిలేశారు. ఆ ప్రాజెక్టుల ద్వారా ఎక్కడా నీరిచ్చిన దాఖలాలు లేవు. తెలుగు గంగ, నగరి-గాలేరు, హంద్రీ నీవా ప్రాజెక్టులను యన్టీ రామారావు గారు ప్రారంభించారు. వెలిగొండ, తోటపల్లి నేను ప్రారంభించాను. ఇవన్నీ మేం చేస్తే వీళ్ళొచ్చి ఇంత వరకూ ఒక్క ప్రాజెక్టూ పూర్తి చేయలేదు. కొన్ని వందల గంటలు వాటిపైన మీటింగులు పెట్టాను. వాటన్నిటినీ అధ్యయనం చేశాను. నా కొలీగ్ ఉమాగారున్నారు. వారితో కూడా నేను డిస్కస్ చేశాను. ఈ సంవత్సరం హంద్రీ నీవా ద్వారా 16.5 టిఎమ్‌సీలు అనంతపురం జిల్లాకు ఇస్తే ఆ జిల్లా ప్రజలు ఆనందభాష్పాలు రాల్చారు. అట్లాగే పులివెందుల ప్రజలు తమ దగ్గర ఆరంజ్ గార్డెన్స్ నీరు లేక ఎండిపోతున్నాయని కొద్ది నీరిస్తే పంటలు కాపాడుకుంటామని అడిగితే వాళ్ళు కోరిన విధంగా రెండు టిఎమ్‌సీలు రెండు విడతలుగా ఇస్తే వాళ్ల ఆనందానికి హద్దులు లేవు. ఇదీ ఈ తెలుగుదేశం ప్రభుత్వం చూపిన చొరవ. ఈ రోజున రాష్ట్రంలో ఉండే పరిస్థితులన్నీ చూస్తే నదీ జలాల వినియోగానికి సంబంధించి మన రాష్ట్రం చివరలో వుంది. కృష్ణా నది మహారాష్ట్రలో పుట్టి మన రాష్ట్రంలోని విజయవాడ వరకు వచ్చి అవనిగడ్డ దగ్గర సముద్రంలో కలుస్తుంది. అట్లాగే గోదావరి మహారాష్ట్రలో పుట్టి చత్తీస్‌గఢ్, ఒడీషాలలో ప్రవహించి చివరిగా రాజమండ్రి దగ్గర సముద్రంలో కలుస్తుంది. వంశధార, నాగావళి నదులు మన రాష్ట్రంలో ప్రవహిస్తున్నాయి. దక్షిణ భారతదేశంలో ఏ రాష్ట్రానికి లేని అవకాశం మన రాష్ట్రానికి ఉంది. ఒకపక్క నీటియెద్దడి వుంది. రాయలసీమలో శాశ్వత కరువుంది. ఒకప్పుడు రత్నాలసీమగా ఉన్నా ప్రస్తుతం రాళ్లసీమగా మారిపోయింది. అనంతపురం జిల్లా దేశంలోనే అత్యల్ప వర్షపాతమున్న జిల్లాలలో రెండవది. ఆ జిల్లాను చూస్తే చాలా బాధేస్తుంది. ఆ జిల్లానే కాదు చిత్తూరు జిల్లాలోని మదనపల్లి, పుంగనూరు, కుప్పం, పలమనేరు తదితర ఎగువ ప్రాంతాల్లో అయితే భూగర్భజలాల లభ్యత బాగా తగ్గిపోయి 14/15 వందల అడుగుల లోతుకు బోరు వేయాల్సిన పరిస్థితి వుంది. వీటన్నిటినీ చూసి అధ్యయనం చేసి ఈ రాష్ట్రాన్ని కరవు రహిత రాష్ట్రంగా తయారు చెయ్యాలనే లక్ష్యంతో, కరవును చూసి మనం భయపడడం కాక మనలను చూసి కరువు భయపడేవిధంగా మన రాష్ట్రాన్ని తీర్చిదిద్దాలని సంకల్పించాం. మన రాష్ట్రంలో గోదావరిలో మూడు వేల టిఎమ్‌సీలు సముద్రంలో కలిసిపోతున్నాయి. అందులో కనీసం వెయ్యి టిఎమ్‌సీలను మనం వాడుకోగలిగితే ఆంధ్ర రాష్ట్రంలో కరవు వుండదు. మనకు 1500 టిఎమ్‌సీల నీటిని నిల్వ చేసుకునే రిజర్వాయర్లున్నాయి. వాటిని ఒకసారి నింపుకోగలిగితే, వాటిని ఒకటిన్నర, రెండుసార్లు వాడుకోగలిగితే 2250 టిఎమ్‌సీల నీరు మనం ఉపయోగించుకోగలుగుతాము. దీనివల్ల రెండు కోట్ల ఎకరాలకు నీరిచ్చే అవకాశం కలిగితే యిక రాష్ట్రంలో కరవు వచ్చే సమస్యే ఉండదు. అందువల్ల పోలవరం ప్రాజెక్టు రావాలని కేంద్రంతో మాట్లాడుతున్నాము. వాళ్లు కూడా

సానుకూలంగా ఉన్నారు. పోలవరం ప్రాజెక్టు కనుక వస్తే దాన్ని ఎట్టి పరిస్థితుల్లోనైనా కేంద్ర ప్రభుత్వ సహకారంతో నాలుగైదు సంవత్సరాల్లో పూర్తి చేసే బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకుంటుంది. పోలవరం ప్రాజెక్టు కనుక పూర్తయితే తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, విశాఖపట్నం, కృష్ణా, గుంటూరు జిల్లాలలో నీటియెద్దడి సమస్య ఉండదు. పోలవరం ప్రాజెక్టు పూర్తయితే ప్రాజెక్టు కాలువ ద్వారా క్రిష్ణా డెల్టాకు, కృష్ణా నదికి నీళ్లొస్తాయి. ఇది నాలుగైదు సంవత్సరాలు పడుతుంది. కానీ ఈ సంవత్సరం అక్కడ భూగర్భ జలాలు 14 నుండి 15 వందల అడుగుల లోతుకు వెళ్లిపోయాయి. అందుకనే ఈ ప్రాజెక్టు గురించి ఆలోచించాము. పోలవరం కింద వుంది. అందువల్ల ఆయా జిల్లాలకు నష్టమొచ్చే పనులు చెయ్యం. మా పార్టీని తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, అనంతపురం జిల్లాలలో బాగా ఆదరించారు. అధికారంలోకి తెచ్చారు. అందువల్ల మేం వాళ్లకు అన్యాయం చేసే సమస్యే లేదు. అలాగే కరవు ప్రాంతమైన రాయలసీమను ఆదుకునే బాధ్యత కూడా మేం తీసుకుంటాము. అందుకనే పట్టిసీమ ప్రాజెక్టును చేపట్టాలనుకుంటున్నాము. దానికి దాదాపుగా రూ.1300 కోట్లు ఖర్చవుతుంది. ఆ నీళ్లు దాదాపు 60/70 టిఎమ్‌సీలు కృష్ణా డెల్టాకు తీసుకొచ్చి, కృష్ణా డెల్టాలో పొదుపైన నీటిని నేరుగా శ్రీశైలం ద్వారా హంద్రీనీవా, గాలేరు -నగరి ద్వారా రాయలసీమను సస్యశామలం చేస్తాము. అందుకనే ఈ హౌస్‌లో హామీ ఇస్తున్నాను. ఏది ఏమైనా సరే ఇది జరిగి తీరాలి. హంద్రీనీవా ద్వారా రాబోయే సంవత్సరంలో రెయినీ సీజన్‌లో ఎట్టి పరిస్థితుల్లోనూ పుంగనూరు, మదనపల్లి ప్రాంతాలకు నీరు తీసుకెళ్లే బాధ్యతను ఈ ప్రభుత్వం తీసుకుంటుందని ఈ సభ ద్వారా ఈ సందర్భంగా ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాను. నగరి - గాలేరుకు సంబంధించి కొన్ని చిన్న చిన్న రీచెస్ వున్నాయి. వాటిని పూర్తి చేసి గండికోటకు ఈ సంవత్సరం నీరు తీసుకుపోగలిగితే ఒక్క కడపలో 70 టిఎమ్‌సీల నీరు స్టోర్ చేసే పరిస్థితి వస్తుంది. కర్నూలులో 40/50 టిఎమ్‌సీలు పెట్టొచ్చు. నిప్పు వాగు దగ్గర కాలువలన్నీ కరెక్ట్‌గా చేయగలిగితే నెల్లూరుకు 150 టిఎమ్‌సీలు పంప్ చేసే పరిస్థితి వస్తుంది. మీరెందుకు చేస్తున్నారని ఈ రోజు కొంతమంది ఇక్కడ మాట్లాడుతున్నారు. గతంలో నేను వందల సార్లు చెప్పాను. ఇదే చట్టసభలో పోరాడాను. మీరు ప్రాజెక్టులు ఏమైనా చేసేటప్పుడు ప్రాధాన్యతా క్రమంలో తీసుకోండి. ఒక ప్రాజెక్టు పూర్తయిన తరువాత రెండవ ప్రాజెక్టు టేకప్ చేయమన్నాను. ఒక సంవత్సరంలో లేదా ఒకటిన్నర సంవత్సరంలో పూర్తయ్యే ప్రాజెక్టులను ముందుగా టేకప్ చెయ్యండి. దానిని కంటిన్యూగా చేయండి అని చెప్పాను. కాని నా మాట ఎవ్వరూ పట్టించుకోకుండా ప్యారలల్‌గా ముందుకు పోయారు. పోలవరం లెఫ్ట్, రైట్ వస్తే పుష్కర, తాటిపూడి రెండు కాలువలు తవ్వి ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేశారు. ఈ రోజున మేము ఒక ప్రాధాన్యతా క్రమంలో పోతున్నాము. తోటపల్లి ఎట్టి పరిస్థితుల్లోనైనా ఈ సంవత్సరంలో పూర్తి చేసి విజయనగరం జిల్లాలో లక్షా 20 వేల ఎకరాలకు నీరిచ్చే బాధ్యతను ఈ ప్రభుత్వం తీసుకుంటుందని ఈ సభ ద్వారా హామీ ఇస్తున్నాను. అదేమాదిరిగా హంద్రీనీవా వల్ల అనంతపురం, చిత్తూరు జిల్లాలు బాగుపడే పరిస్థితి వస్తుంది. ఈ రోజు అనంతపురం జిల్లా ఎంత ఇబ్బందుల్లో ఉందో చిత్తూరు జిల్లా కూడా అంతే ఇబ్బందుల్లో ఉంది. జిల్లా మొత్తం నీళ్లు

లేవు. ప్రజలు సమస్యల సుడిగుండంలో ఉన్నారు. ఆ జిల్లా ప్రజలను చూస్తే బాధేస్తుంది. ఈ సంవత్సరం హంద్రీనీవా తీసికెళతాం. వచ్చే సంవత్సరంలో చిత్తూరు వరకు హంద్రీనీవాను తీసుకెళతాం. కుప్పం వరకు కూడా తీసికెళ్లే ప్రయత్నం చేస్తాం. ఇంకోపక్క నగరి -గాలేరును ఈ సంవత్సరం గండికోటకు తీసికెళ్లి రాబోయే రెండు మూడు సంవత్సరాల్లో నగరికి కూడా తీసుకుపోయి పూర్తిగా ఆ ప్రాజెక్టును పూర్తి చేసే బాధ్యతను కూడా మా తెలుగుదేశం ప్రభుత్వం తీసుకుంటుంది. సోమశిల, స్వర్ణముఖి వచ్చినట్లయితే కనీసం గ్రావిటీతో ఈస్టర్న్ తాలూకాలకు నీరిచ్చే పరిస్థితి వస్తుంది. వెలిగొండ ప్రాజెక్టుకు ఆ రోజు నేనే ఫౌండేషన్ వేసినా అది ఇప్పటివరకు పూర్తి కాలేదు. వెలిగొండను కూడా పూర్తి చేసే బాధ్యతను తీసుకుంటాం. శ్రీకాకుళం జిల్లాలో వంశధార, నాగావళి నదులున్నాయి. కాని అక్కడున్న నీటిని వినియోగించుకోలేకపోయారు. శ్రీకాకుళం జిల్లాకు కూడా ప్రాధాన్యతనిస్తాం. నాగావళి, వంశధార ప్రాజెక్టులను కూడా పూర్తి చేసే బాధ్యతను మా ప్రభుత్వం తీసుకుంటుందని హామీ ఇస్తున్నాను. వీటన్నిటినీ ఒక పక్క చేస్తూనే ఇవే కాకుండా ఇవాళ నీరు చెట్టు కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తున్నాం. మన రాష్ట్రంలో 800 మిల్లీ మీటర్ల వర్షపాతం ఉంటుంది. 800 మిల్లీ మీటర్ల వర్షపాతాన్ని భూగర్భజలాల పెరుగుదలకు వినియోగించుకోవడం ఒక మార్గంగా, నదుల అనుసంధానాన్ని రెండో మార్గంగా, మనకున్న నీటి వనరులను సమర్థవంతంగా ఉపయోగించుకోవడం మూడవ మార్గంగా మలచుకొని డ్రిప్ ఇరిగేషన్, స్ప్రింక్లర్ ఇరిగేషన్‌లను చేపట్టడం ద్వారా మనం చాలా వరకు మనకున్న నీటి సమస్యను పరిష్కరించుకునే దిశగా ఈ ప్రభుత్వం కృషి చేస్తుంది. ఈ తెలుగుదేశం ప్రభుత్వానికి మొదటి ప్రాధాన్యత త్రాగు నీరు, సాగు నీరు. తప్పకుండా ఈ రాష్ట్రాన్ని, ప్రత్యేకంగా రాయలసీమ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసే బాధ్యతను తెలుగుదేశం ప్రభుత్వం తీసుకుంటుంది.

...

చేస్తాం, చేసి చూపిస్తాం. ఇన్ని సంవత్సరాలుగా ఎన్నో ఇబ్బందులు పడినందున వారిని పూర్తిగా ఆదుకొనే బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకుంటుంది. ఈ మధ్య కాలంలో నేను సాగునీరు అందిస్తానని చెబితే ఎలాగూ వస్తాయి కదా అని ఆమరణ నిరాహార దీక్షలు, పాదయాత్రలు చేస్తున్నారు. అందుకు చాలా సంతోషం. వారిలో ఇప్పటికైనా కనువిప్పు కలిగింది. మీ పాదయాత్రలకు భయపడి నేను నిర్ణయాలు తీసుకోవడంలేదు, ప్రజల కష్టాలు చూసిన తరవాత భగీరథ ప్రయత్నం చేస్తున్నాం, చేసి తీరతామని ప్రజలకు మీ ద్వారా హామీ ఇస్తున్నాను.

ఇప్పటిదాకా రైతులు చాలా ఇబ్బందులలో ఉన్నారు. ఇంతకు ముందు చెప్పినట్లుగా రైతులను రుణవిముక్తి చేస్తే కొంతవరకు ఉపయోగపడుతుంది. సరిగా వ్యవసాయం చేయకపోతే సమస్యలు మరలా వస్తాయి. అందుకని వ్యవసాయంతోబాటు పండ్లతోటలు, పశుపోషణ, చేపల పెంపకంపై ప్రత్యేక దృష్టి పెడుతున్నాం. మన దేశంలో వ్యవసాయం ద్వారా ఎంత ఆదాయం వస్తుందో దానికంటే ఎక్కువ ఆదాయం పండ్లతోటల ద్వారా వస్తుంది. పండ్లతోటల ద్వారా వ్యవసాయంలో ఎంత ఆదాయం వస్తుందో అంత కంటే ఎక్కువ ఆదాయం

పాడిపరిశ్రమ, కోళ్ల పరిశ్రమలో వస్తుంది. మన రాష్ట్రంలో ఎంత ఆదాయం వస్తుందో అంతకంటే ఎక్కువ ఆదాయం చేపలు, రొయ్యల పెంపకంలో వస్తుంది. ఇవన్నీ కూడా శాస్త్రీయంగా పరిశీలించాలని అనుకొంటున్నాం. అందుకోసం "పొలం పిలుస్తోంది" అనే కార్యక్రమం ప్రారంభించాం. ఇక్రిశాట్‌తో సమన్వయం చేసుకొంటే భూసార పరిరక్షణ కోసం, వ్యవసాయోత్పత్తులకు విలువ జోడింపు కోసం చర్యలు తీసుకుంటున్నాం. భూసారాన్ని పరిరక్షించడంకోసం, పెంచడంకోసం తీసుకోవలసిన చర్యలన్నీ తీసుకుంటున్నాం.

గత సంవత్సరం వరకు రైతులకు సకాలంలో సాగునీరు అందేది కాదు, కరెంటు కూడా సకాలంలో ఉండేది కాదు, ఎరువులు కూడా అందేవి కావు. ఎరువుల కోసం మేం ప్రతిపక్షంలో ఉండగా ఎన్నో సార్లు పోరాడాం. చివరకు ఎరువుల కోసం షాపుల దగ్గర రాత్రిపూట పడుకొని, ఉదయాన్నే క్యూలో నిలబడి బస్తా ఎరువుకోసం పోలీసు లాఠీఛార్జ్‌లో పది దెబ్బలు తినాల్సిన పరిస్థితి అప్పుడు రైతులకుంది. ఈ సంవత్సరం ఎక్కడా ఎరువుల కొరత లేకుండా నూరు శాతం సమస్యను పరిష్కరించగలిగాం. (అధికారపక్ష సభ్యుల చప్పట్లు) సమస్యలు పరిష్కరించడం ప్రభుత్వ బాధ్యత. ఇంతకు మునుపు పది సంవత్సరాలలో బాధ్యతలేని ప్రభుత్వాలు రాష్ట్రంలో అధికారంలో ఉన్నందున రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించాయి. రైతులను బాగా ఇబ్బంది పెట్టాయి. అందుకని విత్తనాల విషయంలో కూడా తగు చర్యలు తీసుకున్నాం .

గత ప్రభుత్వాలు "ఆదర్శ రైతులు" అనే పేరు పెట్టి బ్రాందీ షాపులో పని చేసేవారిని ఆదర్శ రైతులుగా నియమించారు తప్ప, వారికి వ్యవసాయం గురించి తెలిసిన దాఖలాలు లేవు. ఆదర్శ రైతులను తొలగించి వ్యవసాయ విస్తరణాధికారులను నియమిస్తున్నాం. గత ఐదారు సంవత్సరాలుగా రైతులు పండించిన సెనగపంటను కొనుగోలు చేయక, రైతులకు కనీస మద్దతు ధర చెల్లించక, సెనగ పంట గోదాముల్లో, శీతల గోదాముల్లో నిల్వ ఉంటే ఆ నిల్వ అంతటినీ కేంద్ర ప్రభుత్వంతో కొనిపించి ప్రకాశం జిల్లాలో రైతులకు ఇబ్బంది లేకుండా చేసిన ఘనత ఈ ప్రభుత్వానిది. వరి ధాన్యం సేకరణలో కూడా 75శాతం బయటి మార్కెట్‌లో అమ్ముకొనేలా, 25శాతం లెవీ కింద సేకరించేలా కేంద్ర ప్రభుత్వం అనుమతిచ్చింది. గతంలో కూడా ఈ విషయంలో రైతులు చాలా ఇబ్బందులు పడ్డారు. వచ్చే సంవత్సరంలో ఆ నిబంధన కూడా తీసివేస్తామంటున్నారు. ప్రభుత్వం అందుకు కట్టుబడి ఉంది. సమర్థవంతమైన చర్యలు తీసుకొని రైతులకు ఏ విధమైన ఇబ్బందీ లేకుండా అనగా రైతులకు కనీస మద్దతు ధర అందించడమే కాకుండా అంతకంటే మెరుగైన ధర వచ్చేలా చేస్తామని చెబుతున్నాను.

ఈ ప్రభుత్వం రైతులకోసం సాధికార సంస్థను ఏర్పాటు చేసి రైతులను రుణ విముక్తులను చేయడానికి, అవసరమైతే భవిష్యత్తులో సాధికార సంస్థ ద్వారా వనరులు సమీకరించి వ్యవసాయాన్ని లాభసాటిగా చేయడం కోసం తీసుకోవలసిన చర్యలన్నీ తీసుకుంటాం. వ్యవసాయంలో రైతులకు నష్టాలు సాధారణంగా వస్తాయి. రాష్ట్రంలో 93శాతం

రైతులు అప్పుల ఊబిలో చిక్కుకుపోయారు. ప్రస్తుత సంవత్సరం కూడా కరవు ఉండడంతో చాలా మంది రైతులు అధైర్యపడ్డారు. వ్యవసాయంలో నష్టాలు రావడంతో అక్కడక్కడా కొంత మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. ఏ రైతూ ఆత్మహత్య చేసుకోవద్దని, హెల్ప్‌లైన్ పెట్టామని గత ప్రభుత్వాలు గొప్పగా చెప్పాయి. కానీ హెల్ప్‌లైన్ వేస్ట్‌లైన్‌గా తయారయ్యాయి. గత పది సంవత్సరాలలో 20వేల మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. దీనిని సవాలుగా తీసుకొని రైతులెవరూ చనిపోవడానికి వీళ్లేదని రైతులందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను. ఇది రైతుల ప్రభుత్వం, రైతులను తప్పకుండా ఈ ప్రభుత్వం ఆదుకుంటుంది. అయినా కొంతమంది రైతులు అధైర్యపడి ఆత్మహత్యలకు పాల్పడ్డారు. భారతదేశంలో ఏ రాష్ట్రమూ కూడా ఇవ్వని విధంగా చనిపోయిన రైతు కుటుంబాలకు రూ.5లక్షల రూపాయలు పరిహారంగా ఇస్తున్నాం. మిగులు బడ్జెట్ ఉన్న తెలంగాణ, మహారాష్ట్రలు కూడా అంత మంచి పరిహారం అందించలేదు. ప్రభుత్వం అందించే రూ.5లక్షలలో లక్షా 50వేలు అప్పులు తీర్చడానికి, రూ.3.5లక్షలు రైతు కుటుంబాలకు అందించి వారిని రిహాబిలిటేట్ చేయడానికి ఖర్చు చేస్తున్నాం. రేపు ఆర్థికమంత్రి బడ్జెట్ ప్రవేశపెట్టగానే తరవాతి రోజు వ్యవసాయ శాఖ మంత్రి వ్యవసాయ బడ్జెట్ ప్రవేశపెడతారు. వ్యవసాయ బడ్జెట్ ప్రత్యేకంగా ప్రవేశపెట్టడం మన రాష్ట్ర చరిత్రలో రెండోసారి అని తెలియజేస్తున్నాను. ఇలా రైతు సంక్షేమ కార్యక్రమాలు చేస్తూ రైతులను పూర్తిగా ఆదుకోవడంకోసం, కరవు నివారించడంకోసం, రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోకుండా ఉండడంకోసం, వ్యవసాయం లాభసాటిగా తీర్చిదిద్దడంకోసం ఎలాంటి కార్యక్రమాలు చేయాలో అన్ని కార్యక్రమాలూ చేస్తున్నాం. ఈ చర్యలన్నీ రాబోయే రోజుల్లో మంచి ఫలితాలు అందిస్తాయని ఆశిస్తున్నాను. రైతులకు ఈ ప్రభుత్వం అండగా ఉంటుందని విజ్ఞప్తి చేస్తున్నాను. రైతులందరూ ప్రభుత్వం అందించే సహాయాన్ని పొందుతూ, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ, వ్యవసాయంలో ఆధునిక పద్ధతులు పాటిస్తూ, యాంత్రీకరణకు మొగ్గుచూపుతూ వ్యవసాయంలో మంచి ఫలితాలు సాధించాలి.

వ్యవసాయ పరికరాలకు చాలా ఎక్కువ మొత్తంలో సబ్సిడీ ఇస్తున్నాం. హార్వెస్టర్స్, వరినాట్లు వేసే యంత్రాల కొనుగోలుకు 60 నుంచి 70 శాతం సబ్సిడీ ఇస్తున్నాం . డ్రైయర్స్‌కు అధికంగా 75 శాతం సబ్సిడీ ఇస్తున్నాం. నీటివసతి తక్కువగా ఉన్న చిత్తూరు, అనంతపురం, పశ్చిమ గోదావరి జిల్లాలోని మెట్ట ప్రాంతాలలో డ్రిప్ ఇరిగేషన్, స్ప్రింక్లర్ ఇరిగేషన్‌కు 90శాతం సబ్సిడీతో డ్రిప్, స్ప్రింక్లర్ పరికరాలు అందిస్తున్నాం. 5 ఎకరాల నిబంధన లేకుండా రైతులందరికీ డ్రిప్ ఇరిగేషన్, స్ప్రింక్లర్ ఇరిగేషన్ పరికరాలు అందించి పొలాలకు నీరందించే కార్యక్రమం చేపడుతున్నాం. నేను ఈ సభ ద్వారా రైతులందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను. ఎత్తిపోతల పథకాల కింద నీటివసతి కల్పిస్తున్నందున ఆ ఎత్తిపోతల పథకం కింద డ్రిప్ ఇరిగేషన్, స్ప్రింక్లర్ ఇరిగేషన్‌కు వెళ్లాలి. తద్వారా నీరు ఆదా అవుతుంది, తక్కువ ఖర్చుతో నీరందించినచో ఉత్పాదకత పెరుగుతుంది. దీనివలన అనేక లాభాలున్నాయి. రైతులు ఎంత మంది ముందుకు వచ్చినా వారిని పూర్తిగా ఆదుకొనే విధంగా డ్రిప్ ఇరిగేషన్, స్ప్రింక్లర్ ఇరిగేషన్ పరికరాలు అందించే

విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకొంటుంది. మన రాష్ట్రంలో ఇప్పటివరకు 5లక్షల ఎకరాలకు డ్రిప్ ఇరిగేషన్, స్ప్రింక్లర్ ఇరిగేషన్ సౌకర్యం కల్పించగా, ఈ సంవత్సరం 5లక్షల ఎకరాలకు డ్రిప్, స్ప్రింక్లర్ ఇరిగేషన్ కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది. తప్పకుండా అమలుచేస్తాం.

సోషల్ సెక్టార్‌కు సంబంధించి నేను ఇప్పటికి మూడు, నాలుగు సమావేశాలను నిర్వహించాను. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలతోబాటు పేద మహిళలు కూడా ఉన్నారు. ఈ రంగంలో విద్య, ఆరోగ్యం ఉన్నందున ఫోకస్ అప్రోచ్‌తో ముందుకు వెళుతున్నాం. ఈ మిషన్ వల్ల ఆయా శాఖల మధ్య సంబంధాలు ఉన్నందున కన్వర్జెన్స్‌తో  అనేక లాభాలున్నాయి. రెండూ కలిసి పనిచేస్తే మంచి ఫలితాలు వస్తాయి. ఎస్సీలకు విద్య అందించడంకోసం విద్యాశాఖతో, వైద్యం అందించేందుకు వైద్య శాఖతో కలిసి పనిచేయాలి కాబట్టి  కన్వర్జెన్స్ తీసుకురావడానికి సోషల్ సెక్టార్ మిషన్ పెట్టాం. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులను వారికి ఉపయోగపడేలా వినియోగిస్తామని ఎస్సీ, ఎస్టీలకు నేను హామీ ఇస్తున్నాను. ఇంతకు మునుపు ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులను హుస్సేన్‌సాగర్ అభివృద్ధికి ఖర్చు పెట్టారు. అలాంటి తప్పులు ఈ ప్రభుత్వం చేయదు. ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఎస్సీ సబ్‌ప్లాన్‌ను అమలుచేస్తుందని హామీ ఇస్తున్నాను. ఎస్సీ విద్యార్థులలో డబ్బులున్నవారు విదేశాలకు ఉన్నత విద్యకోసం వెళుతున్నారు కానీ, పేద ఎస్సీ విద్యార్థులు మాత్రం వెళ్లలేకపోతున్నారు. అందుకోసం ప్రభుత్వం ఎస్సీ విద్యార్థులను ఉన్నతవిద్య కోసం పది దేశాలకు పంపించే విధంగా ఎన్టీఆర్ విద్యా పథకం పేరుతో వారికి ఆర్థిక సహాయం చేసే విధంగా ఈ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది.

...

అదే విధంగా మొట్టమొదటిసారిగా బి.సి. సబ్ ప్లాన్‌ను కూడా తీసుకువస్తున్నాం. బి.సీ. లందరికీ కూడా నేను ఒకటే హామీ ఇస్తున్నాను. బి.సి. కులాలు చిన్న చిన్న పనిముట్ల కొనుగోలు నిమిత్తం చిన్న  చిన్న అప్పులు చేశారు. కానీ ఆ అప్పులను తీర్చే పరిస్థితిలో లేరు.  కొంత మంది చేనేత కార్మికులైతే పాపం చాలా ధీనావస్థలో ఉన్నారు.  నేను వాళ్లందరికీ హామీ ఇస్తున్నాను. ఎవరు కూడా మీరు తీసుకున్న రుణాలను చెల్లించాల్సిన పనిలేదు. మీరు తీసుకున్న రుణాలన్నీ ఈ ఫైనాన్షియల్ ఇయర్‌లోనే పూర్తిగా మాఫీ చేసే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుంది. తప్పకుండా రుణాలను మాఫీ చేస్తామని నేను హామీ ఇస్తున్నాను.  అది సత్వరమే అమలు చేస్తాం.

అదే విధంగా ఈరోజున బి.సి.ల కోసం ఒక ప్రత్యేకమైన ప్లాన్ పెట్టడం జరిగింది. ఒకప్పుడు విధానాన్ని మీరు చూస్తే ఒక విషయం తెలుస్తుంది. ఆధునికమైన పనిముట్లను ఆనాడు తెలుగు దేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు "ఆదరణ" అనే కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి తద్వారా  బి.సి. వర్గాలకు చేయూతనిచ్చి ఆదుకోవడం జరిగింది. కానీ, ఆ తరువాత అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలు  అలాంటి కార్యక్రమమేది బి.సి.వర్గాలకు ఏర్పాటు చేసే పరిస్థితి కల్గలేదు. మన రాష్ట్రంలో మత్స్య కార్మికులున్నారు, చేనేత కార్మికులున్నారు. అదే విధంగా

యాదవులు, గౌడ, శెట్టిబలిజ, బోయ, రజక వంటి చాలా బి.సి. కులాలు, ఉప కులాలున్నాయి. ఆయా కులాలు చాలా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. మళ్లీ ఆదరణ వంటి కార్యక్రమాలను ఏర్పాటు చేసి, ఆయా వర్గాల వృత్తులను గౌరవిస్తూ, వారికి అవసరమైన, ఆధునికమైన పనిముట్లను ఇప్పించి వాళ్ల ఆదాయాన్ని కూడా పెంచే మార్గాలను అన్వేషిస్తాం. అన్ని విధాలుగా వాళ్లను ఆదుకుంటాం. అందులో కూడా తెలుగు దేశం పార్టీకి, వెనుకబడిన కులాలకు అవినాభావ సంబంధం ఉంది. గత 35 సంవత్సరాలుగా తెలుగు దేశం పార్టీని ఆయా వర్గాలు గౌరవించారు. ఈరోజున ప్రభుత్వంలో ఉండే నేను వాళ్లను పూర్తిగా ఆదుకోవాల్సిన బాధ్యత నాది, ఈ ప్రభుత్వానికి ఉంది. తప్పకుండా బి.సి.లను ఆదుకుంటాం. అన్ని విధాలుగా వెనుకబడిన కులాలను పైకి తీసుకువచ్చే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుంది.

అదే విధంగా మైనారిటీ సోదరులున్నారు. వాళ్లకి కూడా చాలా ఇబ్బందులున్నాయి. అందుకే ఈనాడు మైనారిటీ సంక్షేమానికి కూడా బడ్జెట్‌లో నిధులను పెంచడం, మైనారిటీలను ఏ విధంగా ఆదుకోవాలో ఆ విధంగా పూర్తిగా ఆదుకోవడానికి ప్రభుత్వం ముందుకు వస్తుంది. డ్వాక్రా సంఘాల విషయంలోనైతే అవసరమైతే బడ్జెట్‌లో వారి సంక్షేమం కోసం నిధులను ప్రభుత్వం పెంచుతుంది. నిధులను పెంచడమే గాకుండా వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను కూడా తొలగిస్తాం.

అధ్యక్షా, ఏ పేదవాడు ఇబ్బందుల్లో ఉన్నా ప్రభుత్వం ముందుకు వచ్చి ఆదుకోవడం జరుగుతుంది. ఆ విషయాన్ని నేను ఇదే హౌస్‌లో చెప్పాను. మొన్న గవర్నర్ గారు కూడా ఆ విషయం గురించి చెప్పారు. వెనుకబడిన వర్గాలకు ఇబ్బంది లేకుండా, వాళ్లకు ఏ మాత్రం నష్టం జరగకుండా చూస్తాం. నేను ఎన్నికల్లో చెప్పినట్టుగానే కాపు కులం విషయంలో కూడా స్టడి చేసి, ఆ కులాన్ని కూడా బి.సి.కులాల్లో చేర్చే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుంది. తప్పకుండా ప్రభుత్వం కాపులను బి.సీ.ల్లో కలుపుతుంది. ఇచ్చిన మాటను తెలుగు దేశం పార్టీ ప్రభుత్వం నిలబెట్టుకుంటుంది.

అధ్యక్షా, నేను చెప్పినట్టుగానే డ్వాక్రా సంఘాలకు పది వేల రూపాయల చొప్పున వడ్డీ మాఫీ, అవసరమైతే అప్పు చేసి వాళ్లకిచ్చి ఆర్థికంగా వాళ్లను ఆదుకోవడం జరుగుతుంది. ఆర్థికంగా వాళ్లను పైకి తీసుకువచ్చే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుంది. సభలో డ్వాక్రా సంఘాల గురించి జరిగిన చర్చలో కొన్ని విషయాలను నా దృష్టికి సభ్యులు తీసుకురాకపోయినా నేను జిల్లాల్లో పర్యటించిన సందర్భంగా కొన్ని విషయాలను నా దృష్టికి తీసుకువచ్చారు. కుటుంబంలోని ఒకరిద్దరు నిరుపేదలు కొన్ని టెక్నికల్ ప్రాబ్లమ్స్ వల్ల పెన్షన్ పొందలేని పరిస్థితి కల్గింది. సత్వరమే ఆ సమస్యను అధిగమించడం జరుగుతుంది. అర్హులైన ప్రతీ నిరుపేదకు ఏప్రిల్ మాసం నుంచి పెన్షన్ అందించడం జరుగుతుంది. ఏ పేదవాడూ ఇగ్నోర్ కాకుండా

పూర్తిగా "ఎన్.టి.ఆర్.భరోసా" పథకం క్రింద పెన్షన్ ఇచ్చే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుంది. సత్వరమే ఆ కార్యక్రమం క్రింద పెన్షన్లను అందించడం జరుగుతుంది.

అధ్యక్షా, ప్రతీ నిరుపేదకు ఐదు కేజీల చొప్పున బియ్యాన్ని ప్రభుత్వం ఇవ్వడం జరుగుతోంది. కుటుంబంలో ఐదు మంది ఉంటే, ఐదు మందికి ఒక్కొక్కరికి ఐదు కేజీల బియ్యం చొప్పున మొత్తం 25 కేజీల బియ్యాన్ని, ఏడు మంది కుటుంబంలో ఉంటే అదే ప్రకారం 35 కేజీల బియ్యాన్ని, 20 కేజీల బియ్యం అనే సీలింగ్ లేకుండా ప్రతి నిరుపేదకు నెలకు రూపాయకే కేజీ బియ్యం చొప్పున మొత్తం ఐదు కేజీల బియ్యాన్ని ప్రభుత్వం సరఫరా చేయడం జరుగుతుంది. అదే విధంగా అర్హులైన ప్రతి పేదవాడికీ రేషన్ కార్డులిచ్చే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుందనే విషయాన్ని నేను మీకు తెలియజేస్తున్నాను. నిన్నా, మొన్నా మేం నిర్వహించుకున్న సమావేశాల్లో కూడా చర్చకు వచ్చినప్పుడు కొన్ని సలహాలను, సూచనలను కొంత మంది చేశారు. వేరే రకమైన కార్డు ఒకటి అర్హులైన వారికి ప్రభుత్వం ఇవ్వగల్గితే తద్వారా విద్య కోసం, ఆరోగ్యం కోసం సహాయం చేయగల్గితే వాళ్లు రేషన్ బియ్యం కూడా తీసుకోరనే విధంగా ఒక సలహా ఇచ్చారు. ఆ అంశాన్ని కూడా నేను ఎగ్జామిన్ చేస్తున్నాను. అలాంటిదే మరొక క్యాటగిరి నందు కొత్తగా కార్డ్ క్రియేట్ చేసి తద్వారా మిగిలిన నిత్యావసర సరుకులను ప్రభుత్వం సరఫరా చేస్తుంది. రేషన్ బియ్యం మాత్రం కచ్చితంగా పేదవాడికే అందే విధంగా బాగుంటుందనే విషయాన్ని నా దృష్టికి తీసుకువచ్చారు. ఆ అంశాన్ని కూడా ఎగ్జామిన్ చేయడం జరుగుతుందనే విషయాన్ని నేను మీకు తెలియజేస్తున్నాను.

ఇంకో వైపున ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం కోసం ప్రభుత్వం ఆర్టీసి డ్రైవర్లందరికీ ఐదు లక్షల రూపాయల ఇన్సూరెన్స్ సదుపాయాన్ని కల్పించాం. యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ క్రింద ఐదు లక్షల రూపాయలుగా సొమ్ము చెల్లించే విధంగా నిర్ణయించడం జరిగింది. ఆ పథకం కూడా సత్వరమే అమలయ్యే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని నేను మీకు తెలియజేసుకుంటున్నాను.

విద్యకు సంబంధించి చేయాల్సింది చాలా ఉంది. ఒక్కోసారి చాలా బాధేస్తోంది. ఎంత అన్యాయమంటే.............

(ఆ సందర్భంగా ప్రతిపక్షపార్టీ సభ్యుల వైపు నుంచి నవ్వులు వినిపించాయి.)

అధ్యక్షా, నేను చాలా సంవత్సరాలుగా ఈ హౌస్‌లో సభ్యుడిగా ఉన్నాను. కానీ, ఇటీవలి కాలంలో మొట్టమొదటిసారిగా సభలో విచిత్రమైన ప్రతిపక్షాన్ని నేను చూస్తున్నాను. నేను మాట్లాడటం కాదు. సభలో ఇంకా ఎక్కువ గొడవ చేస్తారు. నాకు తెలుసు. శ్రీ జలగం వెంగళరావు గారు ముఖ్యమంత్రిగా పనిచేసిన కాలంలో, శ్రీ మర్రి చెన్నారెడ్డి గారు, శ్రీ కోట్ల

విజయభాస్కర రెడ్డి గారు ముఖ్యమంత్రులుగా పనిచేసిన కాలంలో, శ్రీ నందమూరి తారకరామారావుగారు ఆ తరువాత శ్రీ నేదురుమిల్లి జనార్ధనరెడ్డి గారు, డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి గారు, శ్రీ కె.రోశయ్య గారు, శ్రీ ఎన్.కిరణ్‌కుమార్ రెడ్డి గారు ముఖ్యమంత్రులుగా సభలో ఉన్నారు. అలాంటి వాళ్ల ముందు సభ్యుడిగా సభలో కూర్చోవాలంటే చాలా గౌరవంగా, గర్వంగా ఉండేది. సభలో కూర్చోవాలంటే చాలా ప్రైడ్‌గా ఉండేది. ముఖ్యమంత్రి గారు మాట్లాడినా, ఇంకొకరు సభలో మాట్లాడినా అందుకు ఒక పద్ధతి ఉండేది. మొట్టమొదటి సారిగా నేను చింతిస్తున్నాను. నాకు ఒకటి అనిపిస్తుంది. నా లాంటి అనుభవం ఉన్న వ్యక్తే ఇలాంటి సఫకేషన్‌కు ఫీలవుతున్నానంటే వేరొక వ్యక్తి ఏ విధంగా సఫకేషన్‌కు ఫీలౌతాడో ఆ విషయాన్ని కూడా ప్రజలు అర్ధం చేసుకోవాల్సిన అవసరముంది. అయితే ఒక విషయం ఉంది. డ్యూటీ ఆఫ్ డెమాక్రసీ అనేది ఒక్కొసారి ఇబ్బందులు, సమస్యలను సృష్టిస్తుంది. నాకు ఎంతటి అనుభవం ఉన్నా, ఎంత నీతి నిజాయితీగా ఉన్నా ఒక్కోసారి అవతలి వ్యక్తి యొక్క స్టాండర్డ్‌ను బట్టి నేను అవతలి వ్యక్తికి కూడా సమాధానం చెప్పే పరిస్థితి ఉందంటే ఒక్కోసారి మనసు కూడా చివుక్కుమంటుంది, బాధ కల్గుతోంది. వాళ్లు ఎందుకు నవ్వుతున్నారో నాకు తెలియడం లేదు. నా సబ్జెక్ట్ అర్ధం కాక నవ్వుతున్నారా? కావాలని నవ్వుతున్నారా? ఎందుకు వెకిలి చేష్టలు చేస్తున్నారు? లేకుంటే వాళ్లకు ఒక మానసిక రోగమా? నాకైతే అర్ధం కాలేదు.

(సభకు అంతరాయం)

ఎందుకంటే, ఎప్పుడైనా ఒక వ్యక్తి బాడీ ల్యాంగ్వేజ్ చూస్తే మనకు అర్ధం అయిపోతుంది. మిమ్మల్ని కూడా నేను చూస్తున్నాను. ఆ సీట్లో కూర్చున్నంత సేపు ముళ్లకంప మీద కూర్చున్నట్టుగా మీరు ఫీలౌతున్నారు. ఇదేమిటి అధ్యక్షా?

ఇదొక చట్ట సభ. ప్రజా సమస్యలను తెలియచెప్పే సభ. ఎప్పుడైనా సరే ప్రతిపక్షమంటే ఒక మాట ప్రభుత్వాన్ని అనొచ్చు. ఒకసారి కామెంట్ చేయొచ్చు గానీ ఈ విధంగా ప్రసంగానికి అడ్డు తగిలేలా ప్రయత్నించడం సబబుగా లేదు. నేనైతే ఒకటి ఆలోచించాను. ఇది నా బాధ్యత, నేను నిర్వర్తించాల్సిన కర్తవ్యం. కాబట్టి సభలో ఎలాంటి వాళ్లుంటే అలాంటి వాళ్లతో డీల్ చేయాల్సి ఉంటుంది. అందులో భాగంగానే నా కర్తవ్య నిర్వహణలో నేను ముందుకు పోతున్నాను తప్ప వీళ్ల కోసం కాదు. సభలో వీళ్లందరినీ చూస్తున్నాను. వీళ్లల్లో చాలా మంది సభకు మొదటి సారి సభ్యులుగా వచ్చారు. అందరూ గుర్తు పెట్టుకోవాలి. నేను, కృష్ణమూర్తి గారు, నారాయణస్వామి గారు సీనియర్ సభ్యులుగా సభలో ప్రస్తుతం ఉన్నాం. మా పార్టీ సభ్యుడు, శ్రీ నారాయణ స్వామి గారు నీతి, నిజాయితీతో ఏడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. అలాంటి సీనియర్‌గా ఉన్న నాకే వీళ్లెందుకు నవ్వుతున్నారో అనుమానం వస్తోందంటే ఏమైనా మనం తప్పు చేస్తున్నామా అనే అనుమానం వస్తోంది. నేను అంతటితో సరిపెట్టుకున్నాను. (ప్రతిపక్ష సభ్యులనుద్దేశించి) వీరి కొక మానసిక రోగం ఉంది కాబట్టి ఆ రోగానికి ట్రీట్‌మెంట్ ఇవ్వాల్సి ఉంది. ఆ ట్రీట్‌మెంట్ ఇవ్వాలి తప్ప ఇక లాభం లేదు. ఏ రోగానికి ఆ ట్రీట్‌మెంట్ ఇవ్వాలి. అప్పుడే బెస్ట్ డాక్టర్

అవుతారు. అలాంటి ట్రీట్‌మెంట్లన్నీ నేను మీకు (ప్రతిపక్ష సభ్యులనుద్దేశించి)ఇప్పిస్తాను. మీరేమి భయపడనక్కర్లేదు.

అధ్యక్షా, ఈరోజున రాష్ట్రం ఎంత అధ్వాన్నమైన పరిస్థితిలో ఉందంటే, గత పది సంవత్సరాలుగా వీళ్లు రాష్ట్రాన్ని పరిపాలించిపుడు ఆల్ ఇండియా లెవెల్‌లో 73% అక్షరాస్యత ఉంటే, మన రాష్ట్రంలో అక్షరాస్యత 67% గా ఉంది. అంటే ఆల్ ఇండియా లెవెల్ కంటే 6% తక్కువ అక్షరాస్యతను మన రాష్ట్రం సాధించింది. అదే విధంగా ఆరోగ్యం విషయంలో మన రాష్ట్రం ఎక్కడుందో ఆ విషయం మనకే తెలియదు. ఎంత అన్యాయమంటే, ఆరోగ్యం విషయంలో మన రాష్ట్రం సౌత్ ఇండియాలో అన్ని రాష్ట్రాలకంటే వెనుకబడి ఉంది. ఈరోజున మీరు చూసినట్లైతే "infant mortality" అంటే శిశు మరణాల సంఖ్య విషయానికొస్తే 2003 వ సంవత్సరం సర్వే ప్రకారం ఆల్ ఇండియా లెవెల్‌లో 40% ఉండగా మన రాష్ట్రం 39%. అదే విధంగా కర్ణాటక రాష్ట్రం 31%, తమిళనాడు రాష్ట్రం 21%, కేరళ రాష్ట్రం 12%గా నమోదైంది. ఇంకోవైపున "maternity mortality" అంటే ప్రసూతి మరణాల విషయానికొస్తే మన రాష్ట్రం 92% కాగా, తమిళనాడు రాష్ట్రం 79%, కేరళ రాష్ట్రం 61%గా నమోదైంది. అందులో మాల్ న్యూట్రీషియన్, ఎస్.ఎం.ఆర్. ప్రాబ్లమ్స్ ఉన్నాయి. అదే విధంగా ఐ.ఎం.ఆర్. ప్రాబ్లమ్ కూడా ఉంది. చదువు కూడా ప్రాబ్లమ్ ఉంది. అన్నింటినీ చూస్తే, ఆల్ పేరామీటర్స్‌లో ఈ పది సంవత్సరాల్లో రాష్ట్రాన్ని చాలా క్రింది స్థాయికి తీసుకుపోయే పరిస్థితికొచ్చారు. శ్రద్ధలేకుండా పోయింది. డబ్బులు ఖర్చు పెట్టారు కానీ ఫలితాలు మాత్రం రాకుండా పోయాయి. కానీ, ఒక విషయంలో మాత్రం రాష్ట్రానికి ప్రయోజనం చేకూరింది. హయ్యర్ ఎడ్యుకేషన్ విషయంలో ఆరోజున తెలుగుదేశం పార్టీ వేసిన ఫౌండేషన్ గానీ, number of colleges open చేయడం వల్ల ఈరోజున ప్రపంచంలో ఎక్కడికెళ్లినా ఐ.టి. ప్రొఫెషనల్స్‌గా మన రాష్ట్రానికి చెందిన వ్యక్తులు పనిచేస్తున్నారంటే అది గర్వించదగ్గ విషయమని కూడా నేను మీకు తెలియజేస్తున్నాను. అదే విధంగా ఈరోజున ఆరోగ్యం విషయంలో శ్రద్ధ పెడుతున్నాం. ఎడ్యుకేషన్ విషయంలో గవర్నమెంట్ ఆఫ్ ఇండియా మనకు పన్నెండు విద్యాసంస్థలను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకున్నారు.

...

ఐఐఎం, ఐఐటి, అగ్రికల్చర్ యూనివర్శిటీ, సెంట్రల్ యూనివర్శిటీ, గిరిజన యూనివర్శిటీ, నిట్, ట్రిబుల్ ఐటి ఇవన్నీ వచ్చాయి. వీటన్నింటిలో రాబోయే సంవత్సరంలో అడ్మిషన్లు జరుగుతాయి. ఎన్ఐటి అయితే స్థలం దొరక్కపోయినా వెస్ట్ గోదావరి జిల్లాలోనే పెడతాం. సెంట్రల్ యూనివర్శిటీ ఎట్టి పరిస్థితుల్లో అనంతపురంలో వస్తుంది. కర్నూల్‌లో ఎట్టి పరిస్థితుల్లో ట్రిబుల్ ఐటి వస్తుంది. ఇప్పటికే ఐఐటి, ఐఐఎం విశాఖపట్నంలో వచ్చింది, ఐఐటి, ఐఐఎస్ఈఆర్ తిరుపతిలో వస్తుంది. పెట్రోలియం యూనివర్శిటీ తూర్పు గోదావరి జిల్లాలో వస్తుంది. ఇవన్నీ కూడా వస్తే మళ్లీ ఒక ఊపు వస్తుంది. వీటన్నింటి వల్ల మనకు చాలా మంచి ఫలితాలు వచ్చే పరిస్థితి వస్తుంది.

(అంతరాయం)

అదే మాదిరిగా ఈరోజు నేను అన్నాను.(అధికార పార్టీ సభ్యులను ఉద్దేశించి) వాళ్లకొక మానసిక రోగం ఉంటే మనమెందుకు దాని గురించి మాట్లాడటం? ఎంత సేపైనా మీరు అరవొద్దండి. అరుచుకుంటే వాళ్లనే అరుచుకోనివ్వండి వాళ్ల సభ్యత అది, ఒదిలిపెట్టండి. మీరు ఏ మాత్రం కూడా దయచేసి రెస్పాండ్ కావొద్దండి. ఎందుకంటే, ఒకసారి రెండు సార్లు తమాషాగా ఉంటుంది. గానీ నేను కూడా రాజకీయాల్లో 35 ఏళ్ల అనుభవం ఉన్న వ్యక్తిని. ఇష్టానుసారంగా ఈ హౌస్‌లో ఎవరు ప్రవర్తించినా, దానిని చూస్తూ ఉండటానికి నేను సిద్ధంగా లేను. సభ హుందాతనాన్ని కాపాడాల్సిన అవసరం ఉంది. మీరు అరవొద్దండి. స్పీకర్ గారికి ఒదిలిపెడదాం. ఇదే మాదిరిగా కామెంట్ చేస్తే ఏమి చేయాలో స్పీకర్ గారు ఆలోచిస్తారు. మనం కూడా ఆలోచించుకునే పరిస్థితి ఉంది. వాళ్లు ఎంత అరచినా మనం మాట్లాడొద్దండి.

అదే మాదిరిగా ఈరోజు మీరు చూస్తే హెల్త్ విషయంలో చాలా రిఫామ్స్‌ను తీసుకురావాలి. డబ్బులు ఖర్చు పెడుతున్నాం, పేదవాడి ఆరోగ్యాన్ని మాత్రం కాపాడలేకపోతున్నాం. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు గానీ, రెఫరల్ ఆసుపత్రులు గానీ, ఇవన్నీ కూడా చాలా ఇబ్బందులు ఉన్నాయి. దీని పైన కూడా ఒక ప్రత్యేకమైన కార్యక్రమాన్ని ఆలోచించి ముందుకు పోతున్నామని తెలియజేస్తున్నాను.

అదే మాదిరిగా ఉద్యోగుల కోసం కూడా ఈ ప్రభుత్వం చాలా పనులు చేసింది. పదవీ విరమణ వయస్సును 58 నుండి 60 సంవత్సరాలకు పెంచాము. రెండోది, సమైక్య రాష్ట్రం కోసం పోరాడిన 85 రోజులకు లీవ్ మంజూరు చేశాము. మూడోది, హెల్త్ ఇన్సూరెన్స్‌ను ఇచ్చాము. నాలుగవది మన దగ్గర డబ్బులు లేకపోయినా నిన్నటి వరకు ఒకే బెంచ్‌లో పని చేశారు. అటు తెలంగాణ ఇటు ఆంధ్రప్రదేశ్‌లో పని చేశారు కాబట్టి అక్కడ 43 శాతం ఫిట్‌మెంట్‌ను ఇచ్చారు కనుక మనం కూడా 43 శాతం ఇవ్వాలని, ఇబ్బందులు ఉన్నా ఉద్యోగస్తులను ఆదుకోవాలి, వారి గౌరవాన్ని కాపాడాలని, ఈ ప్రభుత్వం ముందుకు పోయింది. కాబట్టి అది కూడా మనం గుర్తు పెట్టుకోవాలి. వారికి అన్నీ చేశాము. నేను ఉద్యోగస్తుల నుండి ఒకటే కోరుకుంటున్నాను. రాష్ట్రం ఇబ్బందుల్లో ఉంది, సమస్యల్లో ఉంది, మీరు కూడా ముందుకు రండి, ఒక నీతివంతమైన, సమర్థవంతమైన పాలనను ఇద్దాం, మీ సమస్యలన్నింటినీ పరిష్కరించడానికి ఈ ప్రభుత్వం ముందుకు వస్తుంది, మీరు కూడా ప్రజలకు మెరుగైన సేవలను అందించడానికి ముందుకు రావాల్సిందిగా ఈ సభ ద్వారా ఉద్యోగస్తులందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను. వారు వస్తారని కూడా నాకు ఆశాభావం ఉంది. తప్పకుండా వస్తారని ఆశిస్తున్నాను.

ఇంకోపక్కన అర్బన్ సెక్టార్ ఉంది. 30 శాతం జనాభా ఈరోజున అర్బన్ సెక్టార్‌లో ఉన్నారు. వారిని చూసినప్పుడు, వారికి కూడా మెరుగైన సేవలను అందించాల్సిన అవసరం ఉంది. ఈరోజు మీరు చూస్తే రెండు విషయాలు ఇక్కడ ఉన్నాయి. ఒకటి పూర్తిగా అర్బన్ ఏరియాల్లో మెరుగైన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను తీసుకురావడం, వారికి మెరుగైన సౌకర్యాలను కల్పించడం. వాళ్లు కోరుకునేది పెద్దగా ఏమీ ఉండదు. అక్కడ గార్బేజీ క్లీన్ చేయడం, సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ చేయడం, మురికి కాలువలను పరిశుభ్రంగా ఉంచడం, మంచి వాతావరణాన్ని క్రియేట్ చేయడం, కరెంట్, మంచి నీటిని సరఫరా చేయడం, లా అండ్ ఆర్డర్‌ను మెయింటెయిన్ చేయాలి. ఇలాంటి కనీస వసతులను అక్కడ కల్పించాల్సిన అవసరం ఉంది. దాని పైన కూడా చాలా హోమ్ వర్కు చేస్తున్నాం. ఇండియాలో ఉన్న బెస్ట్ సాంకేతిక పరిజ్ఞానాన్ని తీసుకురావడం. అవన్నీ తీసుకొచ్చి గార్బేజీని ఏ విధంగా కన్వర్ట్ చేయాలి, ఏ విధంగా రీయూజ్ చేయాలి, సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంటు ఎట్లా చేయాలో అవన్నీ వర్కవుట్ చేసే పరిస్థితి వస్తోంది.

అదే మాదిరిగా ప్రధానమంత్రి గారు స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని ఇచ్చారు. ఈ ప్రభుత్వం కూడా అందులో ముందుండాలని స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ అనే కార్యక్రమాన్ని ఇచ్చాం. దీనికి ఒక సాధికారత సంస్థను ఎస్టాబ్లిష్ చేశాము. అవసరమైతే డబ్బులు గానీ, టెక్నాలజీస్ గానీ ఎక్కడి నుంచైనా తెప్పిస్తాం. అన్ని మున్సిపాలిటీస్‌ని ఒక స్థాయికి తీసుకువచ్చే విధంగా, ఈ స్వచ్ఛ భారత్‌లో నేను చాలా స్పష్టంగా మంత్రి గారికి ఆదేశాలు ఇచ్చాను. అన్ని ఇళ్లకు లెట్రిన్స్‌ను ఇవ్వాలి. గ్రామాల్లో కూడా రాబోయే వంద రోజుల్లో ఒక్కొక్క జిల్లాకు లక్ష మరుగుదొడ్లు చొప్పున 13 లక్షల మరుగుదొడ్లను నిర్మించమని ఆదేశాలను జారీ చేయడం జరిగింది. అందులో ఒక్కొక్క మరుగుదొడ్డికి రూ.15 వేలు చొప్పున ఇస్తున్నాం. పట్టణ ప్రాంతం – గ్రామీణ ప్రాంతం ఎక్కడైనా సరే రూ.15 వేలు చొప్పున ఇస్తాం. డబ్బు పరంగా లోటు ఉండదు. ఎట్టి పరిస్థితుల్లో దీనిని పూర్తి చేయాల్సిన అవసరం ఉంది. దానికి ముందుకు రావాల్సిందిగా అందరినీ కోరుతున్నాను. రెండోది ఎక్కడైతే కమ్యూనిటీ లెట్రిన్స్ ఉంటాయో వాటికి కూడా ప్రాధాన్యతను ఇవ్వాల్సిన అవసరం ఉంది. ఎక్కడైనా సరే మలమూత్రవిసర్జనకు బయటకు పోయే పరిస్థితి ఉండకూడదు. దీనిపైన శ్రద్ధ పెట్టాల్సిన అవసరం ఉంది. ఈ సందర్భంగా మీ నియోజకవర్గంలో చూశాము అధ్యక్షా. మీరు చాలా బాగా చేశారు. కేవలం ఇరవై ముప్పై రోజుల్లోనే 20 వేల మరుగుదొడ్లను మీరు కట్టించారు. అదే స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరు ముందుకు రావాల్సిందిగా మరొక్కసారి కోరుతున్నాను. అది చేస్తారని ఆశిస్తున్నాను.

ఈరోజు మరొక ముఖ్యమైన అంశం నూతన రాజధాని నిర్మాణం. నేను ఆ విషయం పైన చాలా స్పష్టంగా చెప్పాలి. ఎందుకంటే రకరకాలుగా న్యూస్ పేపర్లలో రాయడం, కొంత మంది రకరకాలుగా మాట్లాడటం, ఇది మంచిది కాదు. ఎందుకు అంటున్నానంటే ఈరోజు హైదరాబాద్ ఉంది. హైదరాబాద్‌ను మనం చూస్తే ఆ రోజున మనం డెవలప్ చేశాము. ఈరోజు

హైదరాబాద్ ఇండియాలోనే నెంబర్ వన్‌గా ఉంది. పక్కన్నే చెన్నై, బెంగళూరు ఉన్నాయి. ఇంకొక పక్కన ముంబాయి, దిల్లీ ఉన్నాయి. ఈ నగరాలన్నీ ఎంత ఏరియాను కలిగి ఉన్నాయో మనం ఒక్కసారి చూసుకోవాల్సిన అవసరం ఉంది. ముంబాయి 1,49,005 ఎకరాలు, ఢిల్లీ 3,66,704 ఎకరాలు, చెన్నై 1,05,267 ఎకరాలు, బెంగళూరు 1,83,105 ఎకరాలు, హైదరాబాద్ 1,54,441 ఎకరాలు, జైపూర్ 1,60,000 ఎకరాలు, ఇండోర్ 1,30,000 ఎకరాలు. ఈరోజు మనం గుర్తు పెట్టుకోవాల్సిందేమంటే ఎప్పుడూ కూడా ఒక సిటీ అనేది ఎలా వుండాలనే దాని గురించి కొంత మంది మాట్లాడుతున్నారు, అవి వాళ్ల అభిప్రాయాలు, ఏదో ఒక ఆఫీసు కట్టండి, కేంద్రం డబ్బులిస్తుంది, సెక్రటేరియట్‌ను కట్టిండి, ఎమ్మెల్యే క్వార్టర్స్‌ని కట్టండి అది సరిపోతుందనే విధంగా మాట్లాడుతున్నారు.

మనం ఉన్న ఈ బిల్డింగును నిజాం కట్టాడు. నిజాం కట్టిన తర్వాత ఇక హైదరాబాద్‌లో బిల్డింగులను కట్టాల్సిన పని లేదు. ఆ రోజున నేను ఆలోచించాను. హైదరాబాద్‌లో ఎకనామిక్ యాటిట్యూడ్ తక్కువగా ఉంది. దీనికి ఎకనామిక్ యాటిట్యూడ్ రావాలి. అప్పట్లో జూబ్లీహిల్స్ డెడ్ ఎండ్. ఆ పక్కకు వెహికల్స్ పోవడానికి రోడ్లుకూడా లేని పరిస్థితి. అక్కడ నుంచి మేము చాలా మీటింగ్స్‌ను పెట్టుకొని ఆలోచించాం.ఏ విధంగా డెవలప్ చేయాలి అని ఆలోచించినప్పుడు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీకి చాలా ప్రాధాన్యత వస్తోంది. దీనికి ప్రాధాన్యతను ఇద్దామని, మొదట హైటెక్ సిటీని నిర్మించాం, హైటెక్ సిటీని నిర్మించిన తర్వాత ఒక ఐడియా వచ్చింది, అక్కడ నుంచి మొత్తం ఐటీ కంపెనీలన్నీ వచ్చాయి, బ్రహ్మాండమైన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను క్రియేట్ చేశాము. ఒక్క హైదరాబాద్ ఎయిర్‌పోర్టుకు ఆ రోజున 5000 ఎకరాలు ల్యాండ్ అక్విజిషన్ చేశాము. ఒక ఉర్దూ యూనివర్శిటీకి 250 ఎకరాలు ఇచ్చాము. ఐఎస్‌బీకి కూడా 250 ఎకరాలు ఇచ్చాం. 250 ఎకరాల పైన బయో టెక్నాలజీ పార్కుకు ఇచ్చాం, బొటానికల్ గార్డెన్‌కి 1,000 ఎకరాలు ఇచ్చాము.

అదే మాదిరిగా మీరు చూస్తే హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్శిటీ కింద కొన్ని వేల ఎకరాలు, అగ్రికల్చర్ యూనివర్శిటీ కింద కొన్ని వేల ఎకరాలు ఉంది. చివరకు నిజాం ల్యాండ్ ఏదైతే చిరాన్ ప్యాలెస్‌ని నేను చూసినప్పుడు దానికి ఒక చరిత్ర ఉంది. కొంత మంది దానిని కొట్టేయ్యాలనుకుంటే దానిని కాపాడి నేషనల్ మాన్యుమెంటు క్రింద ఒక పాత్‌వేని క్రియేట్ చేయడం జరిగింది. 7 కిలో మీటర్ల పాత్ వే అది. దాని వల్ల ఈరోజు హైదరాబాద్‌లో లాంగ్ స్పేస్ పెరిగింది. ఎకనామిక్ యాటిట్యూడ్ వచ్చింది. తెలంగాణా రాష్ట్రంలో ఆదాయం పెరిగిందంటే హైదరాబాద్ వల్ల వచ్చింది తప్ప తెలంగాణా జిల్లాల వల్ల కాదు. ఆ విషయాన్ని మనం గుర్తు పెట్టుకోవాల్సిన అవసరం ఉంది. దానికి ఒక ఎకనామిక్ యాటిట్యూడ్ కావాలి. ఎంప్లాయిమెంట్ జనరేషన్‌గా ఉండాలి. అట్లా కాకుండా మీరేదో గవర్నమెంటు ల్యాండ్‌లో కట్టుకోండి అంటే కట్టొచ్చు అధ్యక్షా తప్పులేదు. గవర్నమెంటు ల్యాండ్‌లో కట్టుకుంటే మన ఊర్లో ఎమ్మార్వో ఆఫీసు మాదిరిగా, ఎక్కడో ఊరికి దూరంగా ఎమ్మార్వో ఆఫీసును కట్టి సాయంత్రం అయితే ఎమ్మార్వో

లాక్ చేసుకొని వెళ్లితే ఈయన పోయేంత వరకు మరలా దానికి గతి ఉండదు. ఎవరూ ఆ పక్కకు పోరు, మానవ సంచారం ఆ ప్రాంతంలో ఉండదు. అందుకనే నేను ఒక అప్పీల్ ఇచ్చాను. నేను ఆ రోజు చెప్పాను. ఏ ఏ జిల్లాలకు ఏమేమి చేస్తాననేది చెప్పాము. నేను ఆ రోజున చెప్పిన పనులన్నీ చేస్తున్నాను. అన్నీ ప్రాసెస్‌లో ఉన్నాయి. నేను ఆరోజు ముఖ్యమంత్రిగా ఈ సీట్లో ఉండి ఏమి చేస్తానని చెప్పానో అవన్నీ తూచా తప్పకుండా చేసే బాధ్యత తెలుగుదేశం ప్రభుత్వం తీసుకుంటుంది. అదే మాదిరిగా నేను ఒక అప్పీల్ ఇచ్చాను. ఈ రోజు మనం ఇబ్బందుల్లో ఉన్నాం. కష్టాల్లో ఉన్నాం. ఎక్కడో అడవుల్లో రాజధానిని నిర్మించుకోవడం కరెక్ట్ కాదు. కొంత మంది అన్నారు, ఫలానా దగ్గర ఫారెస్ట్ ల్యాండ్ ఉంది, ఈ పక్కన ఫారెస్ట్ ల్యాండ్ ఉందంటే నేను ఒక మాట చెప్పాను. మంచి పని అది, అక్కడే పెడదాం, ఒక వెటర్నరీ హాస్పటల్, ఇంకో పక్కన ఒక వెటర్నరీ కాలేజీని పెట్టి పశువులకు ట్రీట్‌మెంటు ఇచ్చుకుందామని చెప్పాను.

...

నాగరిక ప్రపంచంలో మీరు ఆలోచించాల్సింది, ప్రతీ ఒక్కరూ ఆలోచించాల్సింది రాజకీయాలు శాశ్వతం కాదు. ప్రజలకు మనం ఏమి చేస్తున్నామో అది శాశ్వతం. ఆ విషయం మనమందరం గుర్తు పెట్టుకోవలసిన అవసరం ఉంది. దానికోసం నేను ఒక పిలుపు ఇచ్చాను. ముందు రాజధాని నిర్ణయించడానికే చాలా ఇబ్బందులు వచ్చాయి. మీరు అవన్నీ చూశారు. అయినా ధైర్యంగా ముందుకు పోయాము. ఈరోజు ఈ రాష్ట్రంలో రాజధాని ఫలానా ప్లేసులో రావాలి, సెంట్రల్ ప్లేసులో రావాలని చాలా నిర్మొహమాటంగా చెప్పిన పార్టీ తెలుగుదేశం పార్టీ. నేను దానికి గర్వపడుతున్నాను.

(ట్రెజరీ బెంచెస్ నుంచి సభ్యుల హర్షధ్వానాలు)

రాజధాని ఎందుకు రావాలంటే అది సెంట్రల్ ప్లేసు. ఇది చరిత్ర. మా ఊరికో, మీ ఊరికో రావాలంటే అది రాజధాని కాదు. కావాలంటే మీ ఊరిలో సిమెంటు రోడ్డు వేసుకోండి. ఒక వెటర్నరీ హాస్పిటల్ పెట్టుకోండి, ఒక కాలేజీ పెట్టుకోండి గానీ రాజధానినే డిస్ట్రబ్ చేయడం కరెక్ట్ కాదని పెట్టాము. రైతులు కూడా స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు. ల్యాండు ఇచ్చారు. మేము ఎవర్ని బెదిరిస్తాము? మేము ఇక్కడ నుంచి మిమ్మల్నే బెదించలేక పోతున్నాం. ఈరోజుల్లో ఎవర్ని ఎవరు బెదిరిస్తారు? ఎవర్నీ ఎవరూ బెదిరించలేరు. కాబట్టి బెదిరింపులతో పని లేదు. నేను స్వచ్ఛందంగా ఒక పిలుపు ఇచ్చాను. మూడు, నాలుగు రోజుల తరువాత కొంత కన్‌ఫ్యూజన్ వచ్చింది. మరలా నేను పిలుపు ఇచ్చాను. ఆ పిలుపుతో రైతులు స్పందించి నా దగ్గరకు వచ్చారు. నేను మాట్లాడాను. మేమందరం స్వచ్ఛందంగా ఇస్తామన్నారు. అది అయిన తరువాత మరలా జరీబు ల్యాండ్ వాళ్లు వచ్చి "మాది ఖరీదైన ల్యాండు, మీ వలన వాళ్లకు ల్యాండు విలువ పెరిగింది, మాది పెరగలేదు" అన్నారు. నేను నవ్వుతూ వాళ్లను ఒక విషయం అడిగాను. "మీరు ఇన్ని చెబుతున్నారు, హైదరాబాద్‌లో ఒకప్పుడు ఎన్‌టి రామారావు గారు అబిడ్స్‌లో కాపురం ఉండేవాళ్లు. అబిడ్స్‌కి విలువ బాగా పెరిగింది. నిద్రలేస్తే అబిడ్స్‌కి అందరూ వచ్చేవాళ్లు. నేను

వచ్చిన తరువాత సైబరాబాద్ నగరాన్ని నిర్మాణం చేశాను. హైదరాబాద్, సికింద్రాబాద్‌లో ఎవరూ లేరు. అందరూ సైబరాబాద్‌కు వెళ్లారు. ల్యాండు విలువ అక్కడ పెరిగింది, ఇక్కడ తగ్గిపోయింది. ఆ విధంగా మీ ల్యాండుకు కూడా విలువ పెరుగుతుంది" అని అంటే వాళ్లు ఒప్పుకున్నారు. ల్యాండు విలువ గురించి వాళ్లు అడిగితే నేను ఒప్పుకున్నాను. "మీరు అడుగుతున్నారు కదా, మీరే చెప్పండి. రేపొద్దున్న మీకు అనుమతి ఇవ్వము మీరు శాశ్వతంగా వ్యవసాయమే చేసుకుంటారా" అని అడిగాను. దానికి వాళ్లు "అట్లా ఎట్లా చేసుకుంటాం సార్, మేము మరలా రియల్‌ఎస్టేట్‌కు వెళతాం, మేము ఇళ్లు కట్టుకుంటాం, కాబట్టి మీరు ఆలోచించండి" అంటే నేను ఆలోచించి తరువాత వాళ్లకు 450 గజాల కమర్షియల్ ప్లేసు ఇచ్చాను. That is our commitment. ఎవరికీ ఇబ్బంది కలగకూడదని ఇచ్చాను. అదేవిధంగా డికెటి పట్టాలు ఉన్నవాళ్లకు కూడా ఇచ్చాము. ఈరోజు మనం గుర్తు పెట్టుకోవలసిన విషయం ఏమిటంటే అక్కడ నగరం ఏర్పడితే, రాజధాని వస్తే, పెద్ద పెద్ద కంపెనీలన్నీ వస్తే రియల్ ఎస్టేట్ వ్యాపారం పెరుగుతుంది. వాళ్ల ల్యాండుకు విలువ పెరుగుతుంది.

అధ్యక్షా, ఇదే హైదరాబాద్‌లో 1991-92 లో హైటెక్ సిటీ పక్కన ఎకరా ఖరీదు లక్ష రూపాయలు ఉంది. అదే 2004వ సంవత్సరంలో రూ.30 కోట్లు ఉంది. అంటే మూడువేల రెట్లు విలువ పెరిగింది because of development. ఒకప్పుడు ఆ ఏరియా అంతా నిజామ్ హార్స్ రేసింగ్‌కు ఉపయోగించే ల్యాండు. నీళ్లు కూడా లేవు. అలాంటి ల్యాండుకి విలువ వచ్చిందంటే అక్కడ వ్యాపారం జరిగింది. బిల్డింగులు వచ్చాయి. ఐటీ కంపెనీలు వచ్చాయి. హోటళ్లు వచ్చాయి. ఆ విధంగా విలువ పెరిగింది. ఇప్పుడు కూడా కొంత మంది మాట్లాడారు. సింగపూర్ గవర్నమెంటు చాలా స్పష్టంగా చెప్పింది. సింగపూర్ గవర్నమెంటు నేను ప్రతిపక్షంలో ఉండగా, అధికారంలో ఉండగా కూడా నన్ను గౌరవించే వారు. ఎందుకంటే ఆ దేశంలో నీతి, నిజాయితీ ఉంది. మనం ఏ దేశానికైనా వెళ్లినప్పుడు దేశంలో రాజకీయాల గురించి మాట్లాడుతుంటాం, అధికారం గురించి మాట్లాడుతుంటాం. కానీ వాళ్లు వాళ్ల దేశంలో అవినీతి జరగనివ్వరు. వేరే దేశంలో అవినీతి చేసే పరిస్థితి ఉండదు. ట్రాన్స్‌పరెంట్‌గా ఉంటారు. మీరేమైనా అవినీతి చేయాలంటే ఆ దేశానికి వెళ్లి అవినీతి చేయండి. మరలా మీరు తిరిగి వస్తే అప్పుడు మాట్లాడదాం.

(అధికార పక్ష సభ్యుల నవ్వులు)

నేను మంత్రిగా ఉన్నప్పుడు ఒక టీమ్‌ని సింగపూర్‌కు తీసుకెళ్లాను. మా అశోక్‌గారు అందులో ఉన్నారు. సింగపూర్ వెళ్లగానే ఆయన సిగరెట్ త్రాగడం మానేశారు. ఆయనకు సిగరెట్ అంటే బాగా పిచ్చి. నేను "ఏమి అశోక్ గారు సిగరెట్ ఎందుకు మానేశారు, పక్కకు వెళ్లి తాగొచ్చు కదా" అంటే "ఇక్కడొద్దు సార్, పొరపాటున సిగరెట్ తాగి రోడ్డు మీద వేస్తే 500 డాలర్లు ఫైన్ వేస్తారు, నా దగ్గరుండేది 500 డాలర్లు. దానితో నా దగ్గరున్న డబ్బులన్నీ అయిపోతాయి, అప్పుడు ఏమి

చేయాలో నాకే తెలియదు" అని భయపడ్డారు. అలాంటి దేశాన్ని పట్టుకుని ఆరోపణలు చేయడం, కొంత మంది పేపర్‌లో రాయడం చేస్తున్నారు.

సింగపూర్ వాళ్లు చాలా స్పష్టంగా చెప్పారు. "మీకుండే విశ్వసనీయత గానీ, మీతో మాకు మంచి సంబంధం ఉంది. మీరు కూడా కొత్త రాష్ట్రాన్ని కడుతున్నారు. మా వంతు కర్తవ్యంగా మేము కూడా సహాయం చేస్తాము, మాది చిన్న దేశం, పెద్ద దేశం కాదు. మీ రాష్ట్రం మొత్తం మేము అభివృద్ధి చేయలేము. ఆ శక్తి కూడా మాకు లేదు. మాకుండే చిన్న మేనేజిమెంటుతో మేము ఏమేమి చేయాలో ఆలోచిస్తాం. మొత్తం మాస్టర్‌ప్లాను కూడా మేము చేయలేము, కోర్ మాస్టర్ ప్లాను కేవలం 40,000 ఎకరాలు అందులో కూడా సగం. ఆ 40,000 ఎకరాల్లో మేము రాజధాని ప్రణాళిక తయారు చేస్తాం, బ్రాడ్‌గా ఒక మాస్టర్ ప్లాన్ ఇస్తాం, దానిని మీరు ఇంప్రూవ్ చేయండి, మేము కూడా సహకరిస్తాం, మాకు దీనికి ఒక్క రూపాయి కూడా అవసరం లేదు, ఇది పూర్తైన తరువాత మీరు ఒక ఏజెన్సీని పెట్టుకోండి. అందుకు మేము కూడా సహకరిస్తాం, మీకు సహాయం చేస్తాం. ఆ ఏజెన్సీ ద్వారా ఏ విధంగా ఎలాట్ చేయాలి, అంటే ట్రాన్స్‌పరెంట్‌గా ఎట్లా ఎలాట్ చేయాలో ఆ విధంగా చేయండి, అప్పుడు ఏ కంపెనీలు వస్తాయో అవి వస్తాయి" అని సింగపూర్ వాళ్లు అన్నారు. దానికి ఒకాయన రాత్రి కల వచ్చినట్లుగా రాస్తాడు. 7,000 ఎకరాలు వాళ్లకు ఇచ్చేశారు, hidden agenda అంటాడు. ఇంకొకాయన సింగపూర్‌కే అమ్మేసానని అంటాడు. సింగపూర్‌కి మనం అమ్మితే వాళ్లు కొనుక్కోవాలి కదా? మీకు అలవాట్లు ఉండవచ్చు. కానీ కొన్ని కొన్ని దేశాలు అవినీతితో పైకి రాలేదు. ఆ దేశంలో కొంత దేశ భక్తి ఉంది. మీకు దేశ భక్తి లేకపోవచ్చు. నేను కాదనను. జపాన్‌లో ఎంత డిసిప్లిన్ ఉంది. అక్కడ రోడ్డు మీద కాగితం కూడా ఎవరూ, ఎప్పుడూ వేయరు. ఒక పైసా అవినీతి చేయమనండి. వాళ్లు చేయరు. ఎందుకంటే వాళ్ల కల్చర్‌లో ఇవన్నీ వచ్చాయి. మనకు అలవాటయింది కాబట్టి ప్రతీ ఒక్కదానికి ఆరోపణ చేస్తున్నారు.

జపాన్ వాళ్లు "మేము మాస్టర్ ప్లాను తయారు చేస్తాం, మా జైకా సంస్థకు చెప్పి మేము తయారు చేస్తాం, మాస్టర్ ప్లాను తయారు చేసిన తరువాత ఎవరికి కావాలంటే వాళ్లకు ఇవ్వండి. చైనా కంపెనీలు వస్తే వాళ్లకివ్వండి, ఇండియన్ కంపెనీలు వస్తే వాళ్లకివ్వండి, మాకు కూడా ఇవ్వండి. మీ రాష్ట్రాన్ని ఒక preferred destination గా మేము ఎంచుకున్నాం. ఎందుకంటే మీ దగ్గర ట్రాన్స్‌పరెన్సీ ఉంది, మీ దగ్గర డెసిషన్ వేగంగా ఉంటుంది అందుకనే మేము వచ్చాము" అని చెబుతున్నారు. మొన్న మొదటిసారిగా వంద మంది ఇండస్ట్రియలిస్టులు వచ్చారు. రెండోది, ప్రపంచంలోనే జపాన్ ఒక రాష్ట్రంతో ఎంఒయు చేసుకుందంటే అది ఒక్క ఆంధ్రప్రదేశ్‌తోనే చేసుకున్నారు. అందుకు నేను గర్వపడుతున్నాను.

(అధికార పక్ష సభ్యులచే హర్షధ్వానాలు)

నేను మిమ్మల్ని మభ్యపెట్టడానికి చెప్పడం లేదు. మనకు కష్టాలున్నాయి. ఏవిధంగా ఇవన్నీ తీసుకురావాలో ఆలోచించి తీసుకువస్తున్నప్పుడు వాళ్లు కూడా కొన్ని ఆలోచనలు ఇస్తున్నారు. ఈరోజు మీరు ఆలోచిస్తే గ్రేటర్ హైదరాబాద్, గ్రేటర్ ముంబాయి, గ్రేటర్ బెంగళూరు ఇవన్నీ మీరు చూస్తే ఎక్కడికక్కడ తయారు చేసుకున్నారు. నేను సింగపూర్‌కి వివరాలు ఇచ్చినప్పుడు వాళ్లు కొన్ని ప్రణాళికలు తయారు చేశారు. కోర్ క్యాపిటల్ ఆ ఏరియాకు వస్తే, పక్కన 225 కిలోమీటర్ల మేర ఒక రింగురోడ్డు వస్తే తెనాలి, గుంటూరు, గన్నవరం, విజయవాడ ఇవన్నీ కలుస్తాయి. దానిపైన వాళ్లు చేసింది కొన్ని పెరిఫెరల్‌గా తీసుకున్నారు. రింగురోడ్డు అవతల ఏవైతే నూజివీడు, ఈ పక్కన పొన్నూరు, ఇంకొక పక్కన సత్తెనపల్లి, మరొక పక్కన గుడివాడ ఇలాంటి శాటిలైట్ టౌన్స్ తీసుకున్నారు. వాళ్ల ఉద్దేశం ఆ టౌన్స్‌ని కలపలేము. కానీ అక్కడే టౌన్‌షిప్పులు తయారు చేద్దాం, ఒక్కొక్క దగ్గర ఒక్కొక్క యాక్టివిటీ పెడదాం, దీనివలన మెయిన్ ఏరియాకు కూడా బ్రహ్మాండంగా ఫలితాలు వస్తాయని చెప్పారు. ఈరోజు మీరు చూస్తే నందిగామలో ఫార్మాస్యుటికల్ హబ్ పెట్టాలని, నూజివీడులో రబ్బర్ అండ్ ఫ్యాబ్రికేషన్ హబ్, గుడివాడలో ఆక్వాకల్చర్ హబ్, తెనాలిలో మ్యాన్యుఫ్యాక్చరింగ్ హబ్, గుంటూరులో అగ్రికల్చర్ ట్రేడింగ్ హబ్, సత్తెనపల్లిలో హెవీ ఇండస్ట్రీస్ హబ్ ఇలాంటి ఆలోచనలన్నీ ఇచ్చారు. ఈ ఆలోచనలన్నీ ఎక్స్‌ప్లోర్ చేస్తున్నాం. మన ఎక్స్‌పర్ట్స్‌తో కూడా సమావేశాలు ఏర్పాటు చేస్తున్నాం. ఏమి డెవలప్ చేస్తే ఉద్యోగాలు వస్తాయో, ఎకానమీ బిల్డప్ అవుతుందో ఆలోచిస్తున్నాం. ఎకానమీలో ఒక ఎకో సిస్టమ్ రావాలి.

హైదరాబాద్‌లో ఐటీ వచ్చింది. నేను రహేజాకు వంద ఎకరాలు ఇచ్చాను. నేను ముఖ్యమంత్రిగా బాంబేలో వాళ్ల ఆఫీసుకు వెళ్లి మీరు రండి ట్రాన్స్‌పరెంట్‌గా ఇస్తానని వందెకరాలు ఇస్తే లక్ష మందికి ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. ఆ లక్ష మంది కోసం ప్రయత్నం చేశారు. తరువాత రూల్స్ మార్చారు. ఇబ్బందుల్లో పడ్డారు అది వేరే కథ. ఆరోజు ట్రాన్స్‌పరెంటుగా ఇచ్చాం. 3.5 లక్షల మంది ఐటీ ప్రొఫెషనల్స్ వచ్చారు. దాని వలన 1: 4 other employment వచ్చింది. హోటళ్లు, హెల్తు, ట్రాన్స్‌పోర్టేషన్, అకామిడేషన్, టూరిజమ్ వీటన్నింటిలో ఉద్యోగాలు వచ్చాయి. దాని వలన 15 లక్షల మంది జీవితాలు బాగుపడ్డాయి. This is economy. ఇవన్నీ వచ్చాయి. ఇటీవలి కాలంలో సరిగా చేయకపోయినా ఇది కంటిన్యూ అవుతోంది. ఎక్కడా ఇబ్బందులు లేవు. అందుకే నేను ఒకటే హామీ ఇస్తున్నాను. రాష్ట్ర ప్రజానీకానికి కూడా విజ్ఞప్తి చేస్తున్నాను. ఎట్టి పరిస్థితుల్లో ఇది ఒక క్రైసిస్. ఇది ఒక ఆపర్చ్యూనిటీ. మీలో కొంత మందికి బాధ ఉండవచ్చు. నాకు ఇదొక అవకాశం. ఎందుకంటే కష్టంలో కూడా ఒక అవకాశాన్ని వెతుక్కునే వ్యక్తిని నేను. రాబోయే రోజుల్లో కొత్త రాజధాని వరల్డ్ క్లాస్– one of the best Capital in the world. ఇది నేను చెప్పడం కాదు.

…

ఆనాటి ప్రధానమంత్రి తిరుపతి పర్యటన సందర్భంలో మీరు బాధల్లో ఉన్నారు, ఢిల్లీ కంటే మెరుగైన రాజధాని కట్టుకుందామని ఆయన హామీ ఇచ్చారు. ఆయన తప్పకుండా సహకరిస్తారన్న నమ్మకం నాకు ఉంది. రాజధాని నిర్మాణానికి భూములిచ్చి ప్రభుత్వానికి సహకరించిన ఈ ప్రజాస్వామ్య దేశంలోని రైతులకు నా మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. వారికి ఎంతమంది ఎన్ని మాటలు చెప్పినప్పటికీ రాజధాని నిర్మాణానికి భూములిచ్చిన ఆ రైతుల్ని నేను నా జీవితంలో మరచిపోను. ఏది వచ్చినా మొదటి ప్రాధాన్యత అక్కడ రైతులకు వస్తుంది. వారిని ఆర్థికంగా, అన్ని విధాలుగా ఆదుకుంటాను. వారికి ఇంకేదైనా మేలు చేయాల్సి ఉందో అది ఆలోచిస్తాను. నామీద నమ్మకం పెట్టుకొన్నారు, ఇది ఒక చరిత్ర. ఇలాంటి చరిత్రలో వారు భాగస్వాములు అయ్యారు. మంత్రులందురూ వెళ్లినప్పుడు ఊరుకి ఊరు రాత్రి12 గంటల సమయంలో వచ్చారు. స్వచ్ఛంధంగా భూములిచ్చేందుకు సంతకాలు పెట్టారు. మరోక విషయాన్ని విజ్ఞప్తి చేస్తున్నాను ఎవరైనా ఏదైనా చెప్పిన మాటలు విని నమ్మితే నష్టపోయేది మనమేనన్న విషయాన్ని గుర్తుంచుకోవాలి.

అక్కడ ఎంత economic activity జరిగితే అంత land value పెరుగుతుంది. ఎంత land value పెరిగితే అంత ఆదాయం వచ్చే పరిస్థితి వస్తుంది. మీకు ఉద్యోగాలొచ్చే పరిస్థితి వస్తుంది. ఈ విషయాన్ని కూడా గుర్తుంచుకోవాలని కోరుతున్నాను. రెండవదేమంటే ఈ రాష్ట్రంలో పరిశ్రమలు వస్తే తప్ప మనం ఇబ్బందులను అధిగమించలేము. మనకు పరిశ్రమలు స్థాపించుకునే అవకాశాలు చాలా ఉన్నాయి. ఒకపక్క సహజ వనరులున్నాయి. ఒకపక్క mineral wealth ఉన్నాయి. సహజ నిక్షేపాలున్నాయి. ప్రభుత్వం కూడా ట్రాన్స్‌పరెన్సీగా ఉంది. ట్రాన్స్‌పరెంట్ పాలసీ తీసుకువస్తున్నాం. ఎవరైనాసరే ఇండ్రస్టీస్ తీసుకురాగలిగితే తీసుకురండి. మరోపక్క Tourism Policy తీసుకువస్తున్నాం. Industrial Water Policy తీసుకువచ్చాం. Innovation Start up Policy తీసుకువచ్చాం. Textile Agro processing Sector Policy తీసుకువచ్చాం. Port and Marine board కూడా ఏర్పాటుచేస్తున్నాం. Electronic Policy తీసుకువచ్చాం. IT Policy తీసుకువచ్చాం. Solar Wind Policy తీసుకువచ్చాం. పారిశ్రామికంగా అన్ని పాలసీలు తీసుకువచ్చాం. ఏదైనా ట్రాన్సపరెంట్‌గా ఉంటుంది. మెగా ప్రాజెక్టు మాత్రం one to one discuss చేసి ప్రాసెస్ చేసి finalise చేస్తాం. ట్రాన్స్‌పరెంట్ పాలసీస్ ఉంటాయి. ఎక్కడా అవినీతికి చోటు లేకుండా పూర్తిగా ఈ పనులు చేసే బాధ్యత తీసుకుంటాం. Ease of doing business కింద E-Biz పెడతాం అంటూ ఎవరన్నా అనుమతులు కోరుతూ దరఖాస్తులు చేసుకుంటే మన అధికారులే దానిని ప్రాసెస్ చేసి సింగిల్ డస్క్ విధానంలో అన్ని అనుమతులు ఇప్పించే బాధ్యత తీసుకుంటాం. సహజంగా దరఖాస్తు చేసుకున్న 21రోజుల్లో అనుమతులు ఇస్తాం. స్పెషల్ లేదా మెగా ప్రాజెక్టు అయితే మాత్రం one to one క్యాబినెట్‌లో డిస్కషన్ చేసిన తరువాత ఫైనలైజ్ చేసి అది కూడా పూర్తిగా నిర్ణీత కాలపరిమితితో time bound

programme ప్రకారం పూర్తిచేసే బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకుంటుందని కూడా మీకు తెలియజేసుకుంటున్నాను.

కావలసిన మౌలిక సదుపాయాలన్నీ కూడా కల్పిస్తాం. ఈరోజు రాష్ట్రంలో పెద్దఎత్తున భూమిని సేకరిస్తున్నాం. శ్రీకాకుళం నుండి చిత్తూరు అనంతపురం, కడప వరకు ఎక్కడెక్కడ భూములున్నాయో పరిశీలించాం. ప్రభుత్వ భూములున్నాయి. డికేటీ పట్టాలున్నచోట వారికి కొంత డబ్బులిచ్చి తీసుకుంటున్నాం. ఈ ప్రకారం మొత్తం భూమిని లెక్కించి ఎక్కడికక్కడ భూ బ్యాంకును ఏర్పాటు చేసుకోవలసిన అవసరం ఉంది. భూమి ఉన్నచోటుకు నీరు ఇస్తాం, విద్యుత్, రహదారి ఏర్పాటు చేస్తాం అందుకు పాలిసీ ఉంది. కేంద్రప్రభుత్వం పై నాకు నమ్మకం ఉంది. రేపో ఎల్లుండో కేంద్రం నుండి మన రాష్ట్రానికి అదనంగా ప్రోత్సాహకాలు ప్రకటించే అవకాశం ఉంది. అవి మనకు అందితే India లో best preferred destination Andhra Pradesh అవుతుంది. మనకున్న advantage ఏమిటంటే Sea coast ఉంది. Best Ports మనదగ్గరనే ఉన్నాయి. మన ఏరియాను logistic hubగా ఏర్పాటు చేసుకునే అవకాశం ఉంది. South Eastern Countries కు చాలా దగ్గరగా ఉటుంది. Infrastructureను develop చేసుకుంటే logistic hubగా తయారు చేసుకోగలిగితే చాలా వరకు ఫలితాలు వచ్చే పరిస్థితి వస్తుంది. మన దగ్గర ఉన్న పోర్ట్ సదుపాయాలను అభివృద్ధి చేసుకోగలిగితే మనకు చాల పోర్ట్‌లు ఏర్పాటౌతాయి. నేను పెట్టిన పోర్టులు controversy అయ్యాయి. విశాఖపట్నంలో 19మీటర్స్‌తో deep water గంగవరం పోర్ట్ ఉంది. కృష్ణపట్నం 18మీటర్లు, వేరేపోర్టులు చూస్తే చాలా తక్కువగా ఉన్నాయి. అదే సింగపూర్ 16 మీటర్లుతో, దుబాయ్ పోర్టు 16 మీటర్లుతో, కొలంబో 16 మీటర్లుతో ఇవన్నీ ప్రపంచ స్థాయి పోర్టులగా తయారై ఉన్నాయి. అందుకే పోర్టులకు ఎక్కువ ప్రాధాన్యతను ఇచ్చాం. ఇటీవల విశాఖపట్నం భావనపాడు tenders ఇవ్వాలనుకొన్నాం మంచి enquiries వస్తున్నాయి. అందుకు చాలా మంది ముందుకురానున్నారు. 13ఎయిర్‌పోర్టులు, సాగర్‌మాల, 18పోర్టులు, రోడ్స్, 13 రైల్వే లైన్స్, Inland water way, గ్యాస్ కానీ, energy projects Infrastructure – 6, Fiber Grid -1 Urban and Social Infrastructures - 47 క్యాపిటల్ రీజియన్‌లో బోలెడన్ని అవకాశాలుంటాయి.

విశాఖపట్నం – చెన్నై పారిశ్రామిక కారిడార్‌లో 14, చెన్నై – బెంగళూరు పారిశ్రామిక కారిడార్‌లో చాలా అవకాశాలున్నాయి. మరోపక్క టూరిజం అండ్ కల్చర్‌లో వందల అవకాశాలున్నాయి. అందులో ఇప్పటికే గుర్తించింది 20వరకు ఉంటాయి. ఈ అవకాశాలన్నీ కూడా మౌలిక సదుపాయాల కల్పనలపై ఎక్కువ శ్రద్ధ పెడుతున్నాం.

24x7 విద్యుత్ సరఫరా గురించి ఇంతకు మునుపే నేను చెప్పాను. భవిష్యత్‌లో విద్యుత్‌తో ఇబ్బందులు రాకుండా ఉంచే బాధ్యత తీసుకుంటాం. 7గంటలు రైతులకు విద్యుత్

ఇస్తాం. ఇంకా వీలైతే 7 గంటలపాటు పగటి పూట విద్యుత్ ఇచ్చేందుకు ప్రయత్నం చేస్తాం. అది ఇవ్వగలిగితే చాలావరకు ఉపయోగపడుతుంది. గృహాలకు, పరిశ్రమలకు 24గంటలు విద్యుత్ సరఫరా చేస్తాం. మన రాష్ట్రంలో కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ చౌర్యం చాలా తక్కువగా ఉంది. ఈరోజు దేశంలో విద్యుత్ చౌర్యం తక్కువ ఉండే రాష్ట్రాల్లో మన రాష్ట్రం 2వ స్థానంలో ఉంది. తరువాత మనం మొదటి స్థానంలోకి వెళతాం. భవిష్యత్‌లో ప్రపంచ స్థాయిలో చూస్తే జపాన్‌తో పోటీ పడే పరిస్థితి వస్తుంది. పూర్తిగా టెక్నికల్, కమర్షియల్ లాసెస్ నియంత్రించగలిగితే విద్యుత్ కాస్ట్ కూడా బాగా తగ్గే పరిస్థితి వస్తుంది.

మరోపక్క రోడ్ నెట్‌వర్క్ మనకు ఇప్పటికే ఇచ్ఛాపురం నుండి తడ వరకు ఉంది. కర్నూలు నుండి కొత్త రాజధానికి నాలుగు లైన్స్ గానీ, అయిదు లైన్స్‌తో గాని రహదారి నిర్మించుకోనేందుకు ఆలోచిస్తున్నాం. ఆరోడ్డుకు కనెక్ట్ చేస్తూ అనంతపూర్ నుండి కూడా మరో రోడ్ తీసుకు వస్తాం. రోడ్ వ్యవస్థ చాలా పూర్తిగా అధ్వాన్నం అయిపోయింది. మన దగ్గర డబ్బులు తక్కువుగా ఉన్నాయి. దీనివలన అనేక నష్టాలు వస్తున్నాయి. అందుకోసం భారతదేశంలో ఉన్న రహదారి వ్యవస్థను పరిశీలించాను. మధ్యప్రదేశ్‌లో 20వేల కిమి. పలు రహదారులకు పరిశీలించాం. BOOT, BOT, TOLL, annuity పెట్టడం అనేక మార్గాల్లో వెళ్లారు. మన దగ్గర 3వేల కోట్లు ఉంటే దీనికి అది కూడా add చేస్తే అటువంటివన్నీ వచ్చే అవకాశం ఉంటుంది. అవసరమైతే చిన్న చిన్న రోడ్లకు annuity మనమే డబ్బులు తిరిగి ఇవ్వడం వంటి మార్గాలు ఆలోచిస్తే బాగుంటుందని అన్నారు. various options work out చేస్తున్నాం అది కూడా త్వరలోనే కేంద్రప్రభుత్వం ఎలా ముందుకు పోతుందో మనం కూడా ఆ విధంగానే ముందుకు పోయే పరిస్థితి వస్తుంది. ఇది కూడా ఆలోచిస్తామని మీకు తెలియజేస్తున్నాను.

విమానాశ్రయాల ఏర్పాటు విషయానికొస్తే, భోగాపురం ఇంటర్‌నేషనల్ ఎయిర్‌పోర్ట్, నాగార్జున సాగర్, ఓర్వకల్లు, దొనకొండ, కుప్పం వీటన్నింటిపై కసరత్తు చేస్తున్నాం. ఇవే కాకుండా fiber optic connectivityతో కూడా ఈ ప్రభుత్వం ముందుకు వెళుతుంది. ప్రభుత్వ, మరియు ప్రైవేటు కలయికతో ప్లాన్ చేసుకొని చివరికి ప్రతీ ఒక్క ఇంటికీ ఇటువంటి సదుపాయాల్ని కల్పించేందుకు కృషి చేస్తున్నాం.

ఇదే కాకుండా మనకు తెలియకుండానే ఎక్కువ ఆదాయం వచ్చేది సర్వీస్ సెక్టార్. పరిశ్రమలు, వ్యవసాయం అభివృద్ధి చెందిన తరువాత ఎక్కువ ఆదాయం సర్వీస్ సెక్టార్‌లో వస్తుంది. టూరిజం, ట్రేడింగ్, రెస్టారెంట్స్, కల్చరల్ యాక్టివిటీస్, బ్యాంకింగ్, insurance, ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ ఇవన్నీ ఉన్నాయి. వీటన్నింటిపై ఎక్కువ శ్రద్ధ పెడుతున్నాం. అందుకనే నేను చెప్పాను 40 growth engines తో 80శాతం growth వచ్చేట్లుగా గుర్తించాం. తప్పకుండా పరిశీలిస్తాం. ఇవన్నీ జరగాలంటే స్కిల్ డెవలప్‌మెంట్ కావాలి. మనం స్కిల్

డెవల్‌మెంట్‌లో చాలా తక్కువగా ఉన్నాం, ఆ కారణంతోనే ఇటీవల కాలంలో స్కిల్ డెవలప్‌మెంట్ మిషన్ కార్పోరేషన్ పెట్టాం. పబ్లిక్ ప్రైవేట్ భాగస్వామ్యంతో చేస్తున్నాం. అందుకు ఇటీవల siemen వారు ముందుకు వచ్చారు. 90శాతం వారు డబ్బులు తీసుకు వచ్చారు, 10 శాతం మనం పెడుతున్నాం. రూ.2500 కోట్లు వాళ్లు పెడితే మనం రూ.400 నుండి 350 కోట్లు ఖర్చుపెట్టి కొన్ని లక్షలమంది మందికి ట్రైనింగ్ ఇచ్చేందుకు ముందుకు వస్తున్నారు. కొంతమంది CSRలో, చారిటీలో వస్తున్నారు. కొంతమంది కమర్షియల్‌గా వస్తున్నారు. ఇవన్నీ సమీక్షిస్తున్నాం. ఏవిధంగా ముందుకు తీసుకుపోవాలో ఆలోచిస్తున్నాం. ఇటీవల కాలంలో ఎన్ని ప్రయత్నాలు చేయాలో అన్ని ప్రయత్నాలూ చేస్తున్నాం. మన రాష్ట్రంలోని ప్రాజెక్టుల నిర్మాణం కోసం 8నుండి 9సార్లు వెళ్లి కేంద్రంలో అందరినీ కలిశాం.

నిన్న, మొన్నా ఆర్థిక శాఖామంత్రిగారు ఢిల్లీలో కూర్చుని చర్చించారు. రాత్రి కూడా చర్చించారు. ఈరోజు కూడా మళ్లీ చర్చిస్తామని హామీ ఇచ్చారు. ఆర్థిక శాఖ మంత్రిగారు ఒక అవగాహనకు వచ్చి, మన రాష్ట్రానికి చేయవలసింది చేస్తామని కూడా చెప్పడం జరిగింది. అదేవిధంగా సింగపూర్, జపాన్, దావోస్ దేశాలకు వెళ్లాను. అంబాసిడర్స్ మొత్తం 130 దేశాలనుంచి ఇండియాకు వస్తే వాళ్లను అడ్రెస్ చేసి, మనకుండే అవకాశాల గురించి వాళ్లకి చెప్పాను.

రెండవదేమంటే డిఫెన్స్, స్పేస్, ఏరో స్పేస్ మీటింగ్ పెడితే దాని ఎగ్జిబిషన్‌కు బెంగుళూరు వెళ్లాను. మొన్ననే ముంబయిలో సిటీ బ్యాంకు, హెచ్.ఎస్.బి.సి. బ్యాంకు వాళ్లకు కూడా అడ్రెస్ చేశాను. పెట్టుబడులు రావడానికి అన్ని ప్రయత్నాలూ చేస్తున్నాం.

ఇంకో విషయం ఏమంటే, మన రాష్ట్రంలో వనరులను పెంచుకోవడానికి అన్ని విధాలా ప్రయత్నం చేస్తున్నాం. వనరులు లేకుండా ఏమీ చేయలేం. ఒక వేళ కేంద్ర ప్రభుత్వం ముందుకొస్తే చేయగలం. నేను ముందే చెప్పాను. ఈరోజు మనం గుర్తు పెట్టుకోవలసిందేమంటే అన్ని రాష్ట్రాలలో కొత్తగా devolution ఇచ్చిన తర్వాత, వాళ్లు comfortable positionలో, మనకంటే మెరుగైన పొజిషన్‌లో ఉన్నారు. మనం ఐదు సంవత్సరాల తర్వాత కూడా రెవెన్యూ డెఫిషిట్‌లో ఉంటాం. ఈరోజు తెలంగాణకు రూ.1లక్షా18,000 కోట్లు వస్తే, మనకు అయిదు సంవత్సరాల తర్వాత కూడా మళ్లీ మనం డెఫిషిట్‌లో ఉంటామూ అంటే ఏవిధంగా ఖర్చు పెట్టగలమో ఆలోచించండి. ఇంకోవైపు చూస్తే, capital expenditure కి, plan expenditure కి నిధులు లేని పరిస్థితి వచ్చింది. మొత్తం జీతాలకు, పెన్షన్లకు, వెల్ఫేర్ ప్రోగ్రామ్స్‌కి, రొటీన్ అడ్మినిస్ట్రేషన్‌కే ఖర్చు పెట్టే పరిస్థితి వచ్చింది. కాబట్టి దీనిని కూడా మనం గుర్తు పెట్టుకోవాలి.

ఇసుక మీద చాలా కఠినంగా నిర్ణయం తీసుకుని, ఏ ఒక్క వినియోగదారునికీ ఇబ్బంది లేకుండా ఇసుకను డ్వాక్రా సంఘాల ద్వారా అమ్మడం, అవసరమైతే స్ట్రీమ్‌లైన్ అయిన తర్వాత, వీలైతే ఇంకా రేటును కూడా తగ్గించి వినియోగదారులకు ఇబ్బంది లేకుండా చూస్తాం. ఇసుక అమ్మకం ద్వారా వచ్చిన ప్రతీ ఒక్క రూపాయి ప్రభుత్వానికి రావాలి. ఈ వచ్చిన డబ్బును రైతుల కోసం, డ్వాక్రా సంఘాల కోసం, పేదవారి కోసం ఖర్చు పెట్టాలని ఆలోచిస్తున్నాం.

ఇక బెరైటీస్ విషయానికొస్తే ఎన్నో సంవత్సరాలుగా అందులో పెట్టిన కండిషన్‌కు నాకైతే ఒక్కొక్కసారి అనిపిస్తుంది. మామూలుగా ఎవరైనా మినిమమ్ పది శాతం కంటే తక్కువ అమ్మకుండా ఎక్కువ అమ్మాలని కండిషన్ పెడతారు. విచిత్రం ఏమంటే ఐదు శాతం మించి ఎవరికీ ఇవ్వడానికి వీలు లేదు. ఈ ఐదు శాతమే సీలింగ్, ఇక్కడికే అమ్మండి అని ఉండేది. ఇది ఎక్కడి అన్యాయం? నేనెప్పుడూ చూడలేదు. అలాంటిది ఈరోజు రివైవ్ చేశాం. టెండర్లును పిలుస్తున్నాం. ఎవరైనా సరే ఒక పద్ధతి ప్రకారం చేసే పరిస్థితి రావాలి. అందుకనే ఎప్పుడూ రాని విధంగా రాబోయే సంవత్సరంలో కనీసం రూ.1,000 నుంచి రూ.2,000 కోట్లు ఒక్క బెరైటీస్ నుంచే రాబోతున్నాయి అంటే అది తెలుగుదేశం పార్టీ తీసుకున్న చర్యే. (అధికార పార్టీ సభ్యులచే చప్పట్లు) నాకు కూడా అధికారం ఉందని నా మనిషికి దోచి పెట్టుకోవచ్చు. అది కాదు ఇక్కడ. ఇది ఒక రాష్ట్ర ప్రభుత్వం. ప్రజలకు న్యాయం జరగాలి. ఇన్ని డబ్బులు ఇన్ని సంవత్సరాల నుంచి ఎవరు తిన్నారో కూడా మనం అర్థం చేసుకోవలసిన అవసరం ఉంది.

ఇంకో అంశం రెడ్ శాండల్ స్మగ్లింగ్. రెడ్ శాండల్ అనేది ప్రధానంగా శేషాచలం అడవుల్లో తిరుమల టెంపుల్ చుట్టూ విస్తరించి ఉన్న ఊరు మరియు అడవుల్లో దొరికే దానిని స్మగ్లింగ్ చేస్తున్నారు. పేపర్లలో కూడా చూస్తున్నారు. ఏంటి అధ్యక్షా ఇది? దేవుని చుట్టూ ఈ పని చేస్తున్నారు. తిరుపతి నుంచి చైనా వరకు, తిరుపతి నుంచి జపాన్ వరకు ఎక్కడికక్కడ కారిడార్లు పెట్టి, వయా సింగపూర్, వయా దుబాయ్ ఇలా పంపించే పరిస్థితికి వచ్చారు. గ్రేట్ డిఫికల్టీ. నాకైతే 9 నెలలు పట్టింది. ఇప్పుడు దీనికోసం టాస్క్‌ఫోర్స్ వేశాను. అవసరమైతే దీనికి సంబంధించి బిల్లుని కూడా తీసుకొస్తాం. ఎవరైతే ఇలాంటి తప్పుడు పనులు చేస్తారో, వాళ్ల ఆస్తుల్ని కూడా జప్తు చేసి, వాళ్లని శిక్షింపజేసే బాధ్యతను తీసుకుంటామని చాలా స్పష్టంగా చెప్పాను. దానివల్ల కొంతవరకు కంట్రోలు అయింది. రెడ్ శాండల్‌ను మొదటివిడత అమ్మకానికి పెట్టాం. రూ.850 కోట్లకు అమ్మకానికి పెడితే ఒక్క పార్టీ కూడా ముందుకు రాలేదు. అది కూడా అవుతుంది. ఇంకో 8,000మెట్రిక్ టన్నులను దొంగతనంగా తీసుకుపోయిన దాంట్లో, మనం పట్టుకున్న దాంట్లో అది కూడా ఒక భాగం. పట్టుకుంటే ఒక శాతం పట్టుకుంటారు. అలాంటిది 10,000 మెట్రిక్ టన్నులు దాంట్లోనే పట్టుకున్నారంటే, ఎంత సంపదను దోచుకున్నారో మీరు ఆలోచించవలసిన అవసరం ఉంది. అలాంటి విషయంలో మీరు కూడా సహకరించవలసిన అవసరం ఉంది. అందుకనే నేను ఒకటే చెబుతున్నాను. రాష్ట్ర ప్రయోజనాలకు విఘాతం కలిగించే ఏవ్యక్తినైనా సరే ఈ ప్రభుత్వం స్పేర్ చేయదు. నిన్న ఇదే

హౌస్‌లో ఒక మాట వచ్చింది. రాజధాని దొనకొండలో కావాలని అన్నారు. దొనకొండకి రాజధాని కావాలంటే నేనేదో అనుకున్నాను. కొంతమంది రాజధాని దొనకొండలో వస్తుందని ముందుగానే ప్రణాళికలు తయారుచేసుకొని, అక్కడ భూమిని కొనుక్కున్నారు. కొనుక్కుంటే ఫర్వాలేదు. బినామీ ట్రాన్సేక్షన్‌లో తీసుకున్నారు. అవన్నీ కూడా ఎస్టాబ్లిష్ చేస్తారు. తీసుకున్న తర్వాత ఒకరు ఇవ్వనూ అని అంటే ఫోర్జ్‌డు డాక్యుమెంట్లు పెట్టి తీసుకున్నారు. ఇదెక్కడి చోద్యం? తీసుకున్న తర్వాత ఒకరు ఇవ్వను అని అంటే ఆయన్ని చంపేశారు. ఇదెక్కడి న్యాయం? ఇంత దారుణంగా చేస్తుంటే మనం ఎక్కడికి పోతున్నాం? కాబట్టి ఇలాంటి విషయాల్లో కఠినంగా ఉంటాం.

అదేవిధంగా స్మార్ట్ విలేజ్ – స్మార్ట్ వార్డ్‌ని కూడా తీసుకొచ్చాం. దీనికి కూడా ఒక కార్యక్రమం పెద్ద ఎత్తున చేశాం. ఇప్పటికే 2008 అప్లికేషన్స్ వచ్చాయి. 664 అప్లికేషన్స్‌ను ప్రాసెస్ చేసి పూర్తి చేశాం. భవిష్యత్‌లో ప్రతీ ఒక్క గ్రామాన్ని ఎవరో ఒకరు పార్టనర్‌షిప్ చేసుకోవాలని కోరుతున్నాం. దీనివలన ఒక టెక్నాలజీనే కాకుండా, మేనేజ్‌మెంట్ బ్రాండ్, గైడెన్స్ వస్తుంది. 20 మినిమమ్ Non negotiable conditions పెట్టాం. అవన్నీ చేయమని చాలా స్పష్టంగా కోరుతున్నాం.

జన్మభూమి – మా ఊరు స్ఫూర్తితో ఈ ప్రోగ్రాం కూడా టేకాఫ్ అయితే తక్కువ వనరులతో ఎక్కువ ఫలితాలు వచ్చే పరిస్థితి ఉంటుంది. అది కూడా ఆలోచిస్తున్నామని మీకు తెలియజేస్తున్నాను.

అంతేగాకుండా నేడు ఈ ప్రభుత్వం టెక్నాలజీకి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తుంది. ఆధార్‌కి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నాం. ఎక్కడా ఫ్రాడ్ జరగడానికి వీలు లేకుండా అన్ని చర్యలూ తీసుకుంటాం. ఫైనల్‌గా ఆధార్ సీడింగ్ చేసి ఆధార్ బేస్డ్ ట్రాన్‌శాక్షన్స్ ఉంటాయి. ఆధార్ ద్వారా ప్రతి ఒక్కరికీ బెనిఫిట్స్ ఇవ్వాలీ అంటే వాళ్లయొక్క బయో మెట్రిక్స్, ఫింగర్ ప్రింట్స్, ఐరిస్. ఈ మూడూ ఉంటే వాళ్ల ఇంటికే నేరుగా ట్యాబ్‌ని తీసుకుని వెళ్తే వాళ్ల ఇంటిదగ్గరే పెన్షన్ తీసుకునే అవకాశం ఉంటుంది. కాబట్టి, ఒక్క రూపాయి కూడా ఎవ్వరూ మానిప్యులేట్ చేయకుండా, పూర్తిగా అకౌంటిబిలిటీ తీసుకొచ్చే బాధ్యతను ఈ ప్రభుత్వం తీసుకొంటుంది. అన్ని ట్రాన్‌శాక్షన్స్‌లో టెక్నాలజీని ఉపయోగిస్తాం. జెన్యూన్ పర్సన్స్‌కిస్తాం. వందశాతం అక్యురసీ ఉంటుంది. స్పీడీనెస్ ఉంటుందని కూడా మీకు తెలియజేస్తున్నాను.

ఇంకా కొన్ని న్యూ ఇనిస్టిట్యూషన్స్ గురించి కూడా ఆలోచిస్తున్నాం. మనమంతా ఏదో డిగ్రీలు పెట్టుకోవడమే కాకుండా, ప్రయోజనం ఉండేవి కావాలి. ఎనర్జీకి ఒక ఇనిస్టిట్యూట్ గానీ, ఒక యూనివర్సిటీ గాని కావాలి. Energy is a live. ప్రతీ ఒక్క నాగరిక ప్రపంచంలో కరెంటు ఎంత వాడుతున్నామో, ఎనర్జీ ఎంత వాడుతున్నామో తెలుసుకోవలసిన అవసరం ఉంది. దీంట్లో కూడా various options ఆలోచిస్తున్నాను. Cost effective

energies. థర్మల్ పవర్, హైడల్ పవర్, విండ్, సోలార్ ఉన్నాయి. అదేవిధంగా various areas లో ట్రాన్స్‌మిషన్ లాసెస్ ఉన్నాయి. ఇవన్నీ కూడా కంట్రోలు చేయవలసిన అవసరం ఉంది. కాబట్టి ఎనర్జీ కోసం ఒక యూనివర్శిటీ ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన ఉంది. ఆవిధంగా ముందుకు వెళ్తాం.

రెండవది కరవు. కరవు వల్ల రాష్ట్రంలో చాలా సమస్యలు వస్తున్నాయి. మన రాష్ట్రంలో వాటర్ రీసోర్స్ యూనివర్శిటీ ప్రారంభిస్తే ఎలా ఉంటుందన్న ఒక నూతన ప్రయోగం చేస్తున్నాం. ఇంతకుముందు WALAMTARI లాంటివి పెట్టారు. వాటివల్ల పెద్దగా ఫలితాలు రాలేదు. కాబట్టి వాటర్ రీసోర్స్ యూనివర్సిటీని పెట్టి, దీని వల్ల ప్రపంచంలో బెస్ట్ ప్రాక్టీస్‌గాని, విద్య, టెక్నాలజీస్‌ని, మ్యాన్‌పవర్‌ను తయారు చేయడానికి ఉపయోగపడుతుంది.

మూడవది స్పోర్ట్స్. ఇంత పెద్ద భారతదేశంలో ఒలింపిక్స్‌లో గెలవలేకపోతున్నాం. ఆనాడు నేను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నేషనల్ లెవెల్స్‌లో మన రాష్ట్ర క్రీడాకారులు గేమ్స్ ఆడడానికి గచ్చిబౌలి స్టేడియంను కట్టాం. దానివల్ల నేషనల్ లెవెల్స్‌లో కొంతమంది క్రీడాకారులు తయారయ్యారు. స్పోర్ట్స్ యూనివర్శిటి పెట్టాలనే ఆలోచన ఉంది. ప్రపంచంలోని ఉత్తమ స్పోర్ట్స్ యూనివర్శిటీల సహకారంతో పెట్టాలనే ఆలోచన ఉంది.

నాలుగవది లాజిస్టిక్స్. లాజిస్టిక్స్‌లో నెంబర్ వన్ స్థానంలో మన రాష్ట్రం ఉంది. ఇండియాకే లాజిస్టిక్స్‌లో మన రాష్ట్రం కేంద్రంగా, ముఖ ద్వారంగా అవుతుంది. సౌత్‌ఈస్ట్ ఏషియాకు బ్రహ్మాండంగా ఉపయోగపడుతుంది. ఇన్‌ల్యాండ్‌ను అనుసంధానం చేసే పరిస్థితి వస్తుంది.

తరువాత హాస్పిటాలిటీ, ఫ్యూచర్ టూరిజం. పెద్ద ఎత్తున టూరిస్టులు వస్తున్నారు. దేశంలో ఎక్కడా లేని యాత్రా స్థలాలు, పర్యటన ప్రదేశాలు మన రాష్ట్రంలో ఉన్నాయి. విశాఖపట్టణం చాలా అందమైన ప్రదేశం. అలాగే కోనసీమ, ఇటువంటి అందమైన ప్రదేశం దేశంలో ఎక్కడా ఉండదు. కోనసీమలో నీరు, పచ్చదనం, కొబ్బరిచెట్లు దేశంలో ఏ ప్రదేశంలో కనిపించవు. ఇంకోపక్క ఎకోటూరిజం, పెద్ద ఎత్తున టెంపుల్ టూరిజం, బీచ్‌లు ఉన్నాయి. తిరుపతికి ప్రతిరోజూ లక్షమంది పైగా యాత్రికులు వస్తారు. హాస్పిటాలిటీ కోసం ఒక ఇనిస్టిట్యూట్ ఏర్పాటు చేయాలని అనుకుంటున్నాం.

చివరగా ఆక్వాకల్చర్. ఈ రంగంలో దేశంలోనే ప్రధాన కేంద్రంగా ఉన్నాం. ప్రపంచంలోనే ముఖ్య కేంద్రంగా ఉండే అవకాశముంది. ప్రస్తుతం రూ.20,000 కోట్లు లేదా రూ.25,000 కోట్లు టర్నోవర్ చేస్తున్నాం. దీనిని దాదాపు రూ.2లక్షల కోట్ల టర్నోవర్‌కు తీసుకునిపోయే అవకాశముంది. దీనిపై ఎక్కువ శ్రద్ధ చూపిస్తున్నాం.

ఇవి కాకుండా, రాయలసీమ జిల్లాల అభివృద్ధిపై ప్రత్యేకమైన శ్రద్ధ పెట్టాలి. ఈ జిల్లాలలో ఇప్పటికే కొన్ని పరిశ్రమలు వచ్చాయి. ప్రభుత్వ మరియు ప్రైవేటు పరిశ్రమలు వస్తున్నాయి. ఇంకా మరికొన్ని పరిశ్రమలు పెట్టాలి. ఈ ప్రదేశాలలో నీటి వనరులు తీసుకురాగలిగితే, ఇనిస్టిట్యూషన్స్ ఏర్పాటు చేయగలిగితే, ఇన్‌ఫ్రాస్టక్చర్ అభివృద్ధి చేయగలిగితే రాయలసీమ పూర్తిగా సస్యశ్యామలం అవుతుంది. ప్రస్తుతం రాయలసీమలో ముఠా కక్షలు, హత్యలు జరిగేటట్లు మభ్యపెట్టడం, రెచ్చగొట్టడం, స్వార్థ ప్రయోజనాల కోసం వాడుకుంటున్నారు. ఇటువంటి వాతావరణాన్ని పూర్తిగా తొలగించి, రాయలసీమను సస్యశ్యామలంగా చేసే బాధ్యతను మా ప్రభుత్వం తీసుకుంటుంది. దాని కోసం ఇండస్ట్రియలైజేషన్, ఇన్‌ఫ్రాస్టక్చర్, వాటర్ ఇచ్చే బాధ్యతను తీసుకొన్నట్లయితే వాటి వల్ల మెరుగైన ఫలితాలు వస్తాయి. రాయలసీమపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి అభివృద్ధి చేస్తాం.

తరువాత, ఉత్తరాంధ్రలో విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలు చాలా వెనుకబడి ఉన్నాయి. ఆ జిల్లాల అభివృద్ధికి చాలా ప్రత్యేక శ్రద్ధ పెడతాం. పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తాం. అభివృద్ధి చేయాడానికి అన్ని విధాల చర్యలూ తీసుకుంటాం.

ఈనాడు భారతదేశానికి ప్రధానమంత్రి గౌరవం తీసుకొనివచ్చారు. ఆయన నాయకత్వంలో మన దేశం ముందుకు వెళ్ళాల్సిన అవసరం ఉంది. మన రాష్ట్రానికి సమస్యలు ఉన్నాయి. సమస్యలు పరిష్కరించడంలో నేను రాజీపడడం లేదు. సమస్యల విషయంలో ప్రధానమంత్రితో గట్టిగా మాట్లాడతాను. వాటిని సాధించుకోడానికి అన్ని విధాలా ప్రయత్నం చేస్తాం.

...

ఈరోజు చాలామంది ఎప్పుడు రాజీనామా చేయిస్తారు? ఎప్పుడు లాగేస్తారు (కేంద్రంలోని బి.జె.పి.ప్రభుత్వాన్ని) అని అడుగుతున్నారు. కానీ తరువాత వచ్చే లాభాలేంటి? ఈరోజు మన దేశంలో 29 రాష్ట్రాలున్నాయి. అందులో విభజన కాబడిన మన రాష్ట్రం కూడా ఉంది. కొన్ని ఇబ్బందులు కేంద్రంలో ఉన్నాయి. కేంద్రమంత్రి అరుణ్‌జైట్లీ గారి వైఫ్‌కు ఆరోగ్యం బాగాలేకపోతే, అమెరికాకు వెళ్ళి నిన్ననే వచ్చారు. నిజంగా ఆయనకు అభినందనలు చెప్పాలి. అమెరికా నుండి వస్తూనే వెంటనే కూర్చుని, మన రాష్ట్ర విషయమై ఎక్సర్‌సైజ్ చేస్తున్నారు. ఇప్పటికే దాదాపు ఒక సంవత్సరం కావస్తోంది కాబట్టి, మనం కూడా వారితో మాట్లాడతాం.

మన రాష్ట్ర విషయమై మనకెంత బాధ్యత ఉందో, వాళ్ళకు కూడా అంత బాధ్యత ఉంది, ఉంటుంది. అందుకని వారితో మాట్లాడి వీలైనంత తొందరలో మనకు రావలసినది రప్పించు కుంటాం. మనమేమీ ఔట్ ఆఫ్ ది వే అడగడం లేదు. ఆల్ ఇండియా లెవల్‌లో ప్రతి ఒక్కరికీ మేము విజ్ఞప్తి చేసేది ఒక్కటే, రాష్ట్ర విభజన విషయంలో మీరందరూ కూడా భాగస్వాములే, అన్ని

రాజకీయ పార్టీలు కలిసి ఆరోజు సహకరించారు. అయిపోయిన దానిగురించి మనం ఇప్పుడు మాట్లాడడం లేదు. ఆరోజే చర్చించి ఉంటే బాగుండేది. చర్చించలేకపోయారు.

కానీ, ఈరోజు నేను కోరేది మనకు ఒక లెవల్ ప్లేయింగ్ ఫీల్డ్ వచ్చే వరకు, అంటే అన్ని రాష్ట్రాలతో సమానంగా మనం కూడా అభివృద్ధి చెందేవరకు మనకు వాళ్ళు(కేంద్ర ప్రభుత్వం) చేయూతనివ్వాలి. నేనడిగే దానిలో అన్యాయం ఉందని నేననుకోను. ఒక 5 ఏళ్ళలో గానీ, 10 ఏళ్ళలో గానీ, కర్నాటకతో సమానంగా, తమిళనాడుతో సమానంగా, తెలంగాణతో సమానంగా మనం కూడా పైకి రావలసిన అవసరముంది. మన ప్రజల అభిమతం ఇది. మన ప్రజల తప్పు లేదు. విభజన జరిగింది. దానిని ఆమోదించాం. విభజన జరిగిన తరువాత అందరితో సమానంగా పైకి తీసురావలసిన బాధ్యత వాళ్ళకు (కేంద్రప్రభుత్వానికి) ఉంది. కష్టపడేతత్వం మనకుంది. అవసరమైతే నేను కష్టపడతాను. మన ప్రజలు కష్టపడతారు. కానీ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా సహకారం ఇవ్వకపోతే  ఈ పోటీ ప్రపంచంలో మనం ముందుకు పోలేము. తప్ప కుండా వాళ్ళు సహకరిస్తారనే ఆశ, నమ్మకం నాకు ఉన్నాయి. దాని కొరకు తప్పకుండా ప్రయత్నాలు చేస్తాము.

అధ్యక్షా, నేను మొదటి నుండి కూడా ఒకటే లైను చెప్తున్నాను. ఆరోజు విభజన సమయంలో కూడా నేను తీసుకున్న లైను ఒక్కటే, మీరు డిబేట్ చేయండి, చర్చించండి, వాస్తవాలు ప్రజలకు చెప్పండి, ఇద్దరికీ న్యాయం చేయండి. న్యాయం చేసిన తరువాతే మీరు ఏమైనా చేయండి. ఆంధ్ర, తెలంగాణ ప్రాంతాల ప్రజలకు న్యాయం చేసి, మీరు ముందుకు వెళ్ళండి అని చెప్పాను. విభజన చేసిన విధానం వల్ల చాలా వ్యతిరేకత వచ్చింది. పార్లమెంట్‌లో తలుపులు వేసేసి, టీ.వీ.లు కట్ చేసి, ఏకపక్షంగా ఇష్టానుసారంగా  రాష్ట్ర విభజన చేశారు. దానితో ప్రజల యొక్క మనోభావాలు దెబ్బతిన్నాయి. హ్యుమిలియేషన్ ఫీల్ అయ్యారు.  అవమానం ఫీల్ అయ్యారు. ఆరోజు అలా చేయకుండా ఉండుంటే, మనకు ఇలా ఇబ్బందులు వచ్చేవి కాదు.

నేను మొదటి నుండి ఒకే మాట చెప్తున్నాను. నేను ఈ సభలో కూడా చెప్తున్నాను. తెలుగుజాతి ఒక్కటే. అధ్యక్షా, అందులోనూ మామీద ఒక చారిత్రకమైన బాధ్యత ఉంది. ఎందుకంటే, స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు గారు తెలుగుజాతి కోసం, తెలుగువాడి ఆత్మగౌరవాన్ని కాపాడేందుకే తెలుగుదేశం పార్టీని స్థాపించారు. స్థాపించి ఇప్పటికి 35 సంవత్సరాలయ్యింది. 1982 నుండి ఇప్పటి వరకు మమ్మల్ని ఈ రెండు తెలుగు ప్రాంతాల ప్రజలూ గౌరవించారు. నేను 9 ఏళ్ళు అధికారంలో ఉన్నాను. 10 ఏళ్ళు ప్రతిపక్షంలో ఉన్నాను. ఈ దేశంలో, ఈ సమైక్య ఆంధ్రప్రదేశ్‌లో కనుక ఒకసారి చూసినట్లైతే, ఇంత పెద్ద ఎత్తున అధికారంలోనూ, ప్రతిపక్షంలోనూ ఉన్న నాయకుడు ఎవ్వరూ లేరు. ఆ గౌరవం నాకే దక్కింది. ఆ గౌరవాన్ని ప్రజలు నాకు ఇచ్చారు.

అందుకే అధ్యక్షా, కొంతమంది రోజుకొక మాట మాట్లాడినా, నేను మాత్రం ఒకే మాట ఖచ్చితంగా చెప్పాను. మీరు సమస్య పరిష్కారం చేయండి. సమస్య పరిష్కారం చేసేటప్పుడు, ఇద్దరికీ న్యాయం చేయండి అని నేను వారిని కోరాను. నిన్న కూడా నేనొక మాట చెప్పాను. పవర్ విషయం ఉంది. నీళ్ళ విషయం ఉంది. నీళ్ళ విషయంలో ఒక ఇష్యూ వచ్చింది. మీరందరూ కూడా గుర్తు పెట్టుకోవాలి. ఈరోజు శ్రీశైలం ఉంది. శ్రీశైలం మధ్యలో బౌండరీస్ వస్తాయి. సగం ఆంధ్రప్రదేశ్ లోకి, సగం తెలంగాణలోకి వస్తుంది. నాగార్జున సాగర్ డ్యామ్ మధ్యలో బౌండరీస్ వస్తాయి. దాని గేట్లు కూడా చెరిసగం వస్తాయి. ఒక పక్క పవర్ వస్తుంది. ఒకప్రక్క నీళ్ళు వస్తాయి. పులిచింతల పవర్ మాత్రం తెలంగాణకు వెళ్తుంది, మరొకపక్క నీళ్ళు మాత్రం ఆంధ్రప్రదేశ్‌కు వస్తాయి. ఇలాంటివి వచ్చినప్పుడు దీనిని సామరస్యంగా పరిష్కారించాలే తప్ప, విభేదాలు, కొట్లాటలు రాకూడదనేదే నా ఉద్దేశం. ఆరోజు కూడా నీళ్ళు ఇవ్వడం కోసం రెండు పక్కల పోలీసులకూ గొడవ జరిగితే, తెలంగాణ పోలీసులు ఆంధ్రా బౌండరీస్‌కు వెళ్ళి అక్కడ గొడవ జరిగితే, నేనే తెలంగాణ ముఖ్యమంత్రికి ఫోన్ చేసి, చంద్రశేఖర్ రావుగారూ పరిస్థితి ఇలా ఉంది. ఎందుకు దీన్ని కొనసాగించడం. సమస్య పరిష్కారం చేసుకుందాం అని అడిగాను. చంద్రశేఖర రావు గారు నాకేమీ కొత్త కాదు. మా పార్టీలో ఉన్న వ్యక్తే. నాకు సన్నిహితంగా ఉన్న వ్యక్తే. ఇద్దరు పోలీసులు కొట్టుకోవడం ద్వారా ఎలాంటి అగ్లీ సీన్‌ను మనం క్రియేట్ చేస్తున్నాం. ఇది సబబా. ఇది కరెక్టు కాదని నేనే చొరవ తీసుకున్నాను. మరుసటి రోజు గవర్నరు గారి దగ్గర కూర్చున్నాం. ఆ సమస్యకు పరిష్కారం చేశాం. తరువాత ఎన్నోసార్లు కరెంటు విషయం అన్నారు. నేను ఆ మాట కూడా చెప్పాను. చట్టంలో ఏదైతే ఉందో, చట్టం యొక్క స్ఫూర్తితో అన్నీ పరిష్కారం చేసుకుందామని చెప్పాను. మనిద్దరం కూర్చుందామంటే అభ్యంతరం లేదు. మన వల్ల కాదు, పెద్ద మనుషులకు అప్పజెప్పుదామంటే దానిక్కూడా అభ్యంతరం లేదు. కేంద్ర ప్రభుత్వానికి అప్పజెప్పుదామన్నా కూడా నాకు అభ్యంతరం లేదు. కానీ, చట్టాన్ని ఉన్నదున్నట్లుగా అమలు చేసి, ఒకవేళ మీకు నష్టం వచ్చినా, మాకు నష్టం వచ్చినా, ఇద్దరికీ న్యాయం చేసే బాధ్యత తీసుకోమని కేంద్రాన్ని రిక్వెస్ట్ చేద్దాం. సమస్యని పరిష్కరించుకొని సామరస్యంగా ముందుకు పోతేనే మనం అభివృద్ధి చెందుతామని చెప్పాను.

తెలుగుజాతి కొన్ని కారణాల వల్ల విడిపోయినా, నేను ఈ ఇద్దరినీ కలుపుతాను అని అంటుంటే, మీరు మళ్ళీ రెండు రాష్ట్రాలనీ కలుపుతారా అని కొంతమంది అడుగుతున్నారు. రెండు రాష్ట్రాల్ని కలపడం జరిగే పని కాదు. భౌగోళికంగా తెలుగు రాష్ట్రం విడిపోయినా, రెండు రాష్ట్రాలైనా కూడా, మానసికంగా తెలుగుజాతి కలిసి ఉండవలసిన అవసరముంది. ఆ విషయమే నేను పదే పదే చెప్తున్నాను. (అధికార పక్ష సభ్యులు చప్పట్లు కొడుతూ తమ హర్షాతిరేకాలను తెలియపరచారు) ఇప్పుడుకూడా చెప్తున్నాను. నా మీద ఒక బాధ్యత ఉంది. రెండు ప్రాంతాలూ అభివృద్ధి చెందాలి. మన దేశం కూడా అభివృద్ధి చెందాలి. అదేమాదిరిగా ఆంధ్రప్రదేశ్‌కు నష్టం జరిగింది. దాన్ని కూడా భర్తీ చేయాలి.

నిన్న కూడా మనం కరెంటు ఇస్తామంటే, వాళ్ళు మేము తీసుకోము అన్నారు. ఇంకొకాయనైతే నీళ్ళ కోసం నేనేదో వాళ్ళ కాళ్ళబేరానికి వచ్చానని అంటున్నారు. నాకు ఎలాంటి ఈగో ప్రాబ్లమ్స్ లేవు. ఎలాంటి పట్టింపులు లేవు. ఈరోజు నేను ఒకటే చెప్తున్నాను. ప్రజలకు సేవకుడిలా నేను ప్రవర్తిస్తా. తెలుగుజాతి కోసం, ప్రజల కోసం అనునిత్యం పనిచేస్తా. మంచి జరుగుతుందనుకుంటే ఎవరితో మాట్లాడమన్నా మాట్లాడతాను. కానీ, హక్కుల విషయంలో నేను రాజీ పడను.

అధ్యక్షా, ఇంకొక విషయం కూడా నేను విజ్ఞప్తి చేస్తున్నాను. నా మనస్తత్వం మీకు తెలుసు. పట్టుదలగా ఉండాలంటే మాత్రం, నాకంటే పట్టుదలగా ఉండేవాళ్ళు ఇంకొకరు ఉండరు. ఆ విషయం కూడా గుర్తుపెట్టుకోవాల్సిన అవసరముంది. తప్పకుండా ఇవన్నీ చేస్తాం.

అధ్యక్షా, ఈ సందర్భంలో నేనొక విషయం చెప్పదలచాను. మన నాగరికతకు చిహ్నమైన నృత్యం కూచిపూడి నృత్యం. అందుకే కూచిపూడి కొరకు రూ.100కోట్లతో వన్ ఆఫ్ ది బెస్ట్ కల్చరల్ సెంటర్‌గా తయారు చేయాలని అనౌన్స్ చేశాం. కూచిపూడి నృత్యాన్ని ఈ రాష్ట్ర ప్రభుత్వం తరపున పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తాం. దీన్ని ప్రపంచం మొత్తం తీసుకువెళ్లడానికి అన్ని రకాల ప్రయత్నాలూ జరుగుతాయి.

రెండవది గోదావరి పుష్కరాలు. సుమారు రూ.1500 కోట్లు ఖర్చు పెట్టి గోదావరి పుష్కరాలను బ్రహ్మాండంగా జరిపే బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకుంటుంది. గోదావరి పుష్కరాలను మనమందరం గుర్తుపెట్టుకోవలసిన అవసరం ఉంది. పుష్కరాలు 12 సంవత్సరాలకు ఒకసారి వచ్చినా దీనికి కారణం ప్రకృతితో మనుషులు అనుసంధానం కావాలి. అలా అనుసంధానం కావడానికి ఈ పుష్కరాలను తీసుకువచ్చారు. దీనికి చాలా పవిత్రత ఉంది. తప్పకుండా ప్రకృతిని గౌరవించడం, ప్రకృతితో అనుసంధానం కావడం చాలా అవసరమని తెలియజేస్తూ, పుష్కరాలను బ్రహ్మాండంగా చేస్తామని చెబుతున్నాను. చివరగా నేను రాష్ట్రంలో ఉండే ప్రజానీకానికి ఒకటే విజ్ఞప్తి చేస్తున్నాను. మనం కష్టాల్లో ఉన్నాం. ఈ కష్టాలు శాశ్వతం కావు. కష్టాలలో ఉన్నపుడు అందరం ఆలోచించుకుని సమిష్టిగా పనిచేసి ఎప్పటికప్పుడు నేను అనుకొన్న విధానాలను గాని, వేరే వాళ్లు ఇచ్చిన మెరుగైన సూచనలను తీసుకుని వాటిని తప్పకుండా అమలు చేస్తాం. ఈ రోజు నాకొక నమ్మకం కలిగింది. హైదారుబాదు నగరాన్ని ఎవ్వరూ గుర్తించకపోతే, 20సంవత్సరాల్లోనే భారత దేశంలోనే నెం.1 సిటీగా తయారయ్యింది. చాలా మందికి అనుభవం లేకపోవచ్చేమోగానీ, నేను ఎప్పుడూ కూడా ఒక విజన్‌తో ముందుకు పోయాను.

ఎవరెన్ని విమర్శించినా, ఎన్ని అడ్డంకులు పెట్టినా, ఒక పద్ధతితో ముందుకు పోయాను. ఇంజినీరింగ్ కాలేజీల మంజూరు ఇచ్చేటప్పుడు నన్ను ఎన్ని ఇబ్బందులు పెట్టాలో అన్ని

ఇబ్బందులు పెట్టారు. ఆ ఇబ్బందులును అధిగమిస్తూ ముందుకు పోయాను కాబట్టే ఈరోజు ప్రపంచమంతా మనవారికి ఉద్యోగాలు వచ్చే పరిస్థితులు వచ్చాయి. అదేమాదిరిగా మెడికల్ కాలేజీల మంజూరు విషయంలోనూ చాలా సమస్యలు వచ్చాయి. ఎప్పుడు అభివృద్ధి చేయాలనుకున్నా ఏదో ఒక సమస్య. అభివృద్ధి జరిగితే పట్టు కోల్పోతామని కొంతమంది చేయనీయరు. అభివృద్ధి జరిగితే ప్రజలు మన మాట వినరు. కాబట్టి శాశ్వతంగా మన మాట వినాలంటే అభివృద్ధి జరుగకుండా ఉండాలనీ అప్పుడే మన మాట వింటారని లాజిక్ థియరీలు కొంతమందికి ఉన్నాయి. ఆ థియరీ ఏమాత్రం కూడా ఉపయోగపడదు. ఈరోజు ప్రపంచం అంతా కూడా ముందుకు పోతూ ఉంది.

భారతదేశానికి కూడా మంచి భవిష్యత్తు ఉంది. నాకు ఏమాత్రం అనుమానం లేదు. అందుకే 2050కి నేను విజన్ తయారు చేసుకున్నాను. కొంతమంది 2050 సంవత్సరానికి ఎవ రెవరుంటారని అడుగుతున్నారు. ఉదాహరణకి మనం ఒక చెట్టు నాటుతాం. చెట్టు నాటిన వాళ్ళు ఆ చెట్టు పళ్ళు తినకపోయినా, భవిష్యత్ తరాలు ఆ ఫలితాలు అనుభవిస్తారు. ఈరోజు నేను హైదరాబాద్ ఎయిర్‌పోర్టుకు వెళ్ళినా, హైటెక్ సిటీకి వెళ్ళినా, ఐ.ఎస్.బి.కి వెళ్ళినా కూడా నాకు చాలా సంతోషంగా ఉంటుంది. ఈ మాన్యుమెంట్‌ను నేను క్రియేట్ చేశాననే ఒక సంతోషం ఉంటుంది. నా కోసం కాదు. సమాజం కోసం చేశాం. ప్రజల కోసం చేశాం. అదే తృప్తి.

ఈ రాష్ట్రంలో ఉండే ప్రతి ఒక్కరికీ విజ్ఞప్తి చేస్తున్నాను. పోలవరం కట్టి తీరుతాం. ఎవ్వరికీ అనుమానాలు అవసరం లేదు. అవసరమైతే పదిహేను రోజుకొకసారి అక్కడికే వెళ్ళి సమీక్షలు చేస్తాను. అవసరమైతే రెండు, మూడు రోజుల అక్కడే ఉంటాను. అవసరమైతే కేంద్ర ప్రభుత్వం దగ్గరికి కూడా 10 సార్లు వెళతాను. అన్ని విధాలా ప్రయత్నం చేస్తాం. డబ్బులు తీసుకువస్తాం. పోలవరం ప్రాజెక్టు కడతాం. పెండింగ్ ప్రాజెక్టులు కడతాం. అదేకాదు, ఎట్టి పరిస్థితులలో విజయవాడలో నూతన రాజధానిని, ప్రపంచ స్థాయి రాజధానిగా తయారు చేస్తాం.

(అధికారపక్ష సభ్యులు చప్పట్లు చరచడం ద్వారా తమ హర్షాతిరేకాలను వ్యక్త పరచారు)

...

We can make Visakhapatnam is one of the best city. దానికి గాను అమెరికా నిపుణులు స్మార్ట్ సిటీగా తయారుచేయడానికి ముందుకొచ్చారు. తిరుపతిని కూడా ఆధ్యాత్మిక కేంద్రంగా తయారుచేస్తాం. రాష్ట్రంలో 14 కార్పోరేషన్లు ఉన్నాయి. ప్రతి జిల్లా హెడ్‌క్వార్టర్‌ని అభివృద్ధి చేస్తూ వికేంద్రీకరిస్తాం. ప్రజలందరకూ, చదువుకున్న విజ్ఞానులకు, సభలో ఉండే (ప్రతిపక్ష సభ్యులనుద్దేశించి) మాట వినని సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను, భావితరాలను దృష్టిలో పెట్టుకొని, సభలో హుందాగా ప్రవర్తించి ప్రతి రోజూ ఒకే ఎజెండాతో వస్తే ప్రజలు విసుగు చెందుతారు. కష్టాల్లో ఉండే ఈ రాష్ట్రాన్ని అభివృద్ధిపరచడానికి దయచేసి ప్రతిపక్ష

సభ్యులందరూ సహకరించి మీ వంతు సహకారాన్ని ఇవ్వండి. అందరం కలిసి రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుందామని తెలియజేస్తూ అందరికీ నమస్కారాలు, జైహింద్, జై జన్మభూమి.

(ఈ సందర్భంలో ప్రతిపక్ష నాయకుడు జగన్మోహన్ రెడ్డి గారు తను మాట్లాడడానికి అవకాశమివ్వాలని సభాపతిని కోరుసాగారు)

MR.SPEAKER: Yes, Jagan Mohan Reddy garu,

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి : అధ్యక్షా, చంద్రబాబు నాయుడు గారు సుదీర్ఘంగా దాదాపు రెండున్నర గంటలు మాట్లాడారు. నేను, మళ్లీ అంతే సుదీర్ఘంగా వివరణలు అడిగితే విసుగు చెందుతాం. 16వ తేదీన నా బడ్జెట్ ప్రసంగంలో ఈ రోజు మాట్లాడిన అన్ని విషయాలపై చంద్రబాబు నాయుడు గారిని గట్టిగా అడుగుతాం.

MR. SPEAKER: Now the question is:

"That the Members of Andhra Pradesh Legislative Assembly assembled in the Fourth Session are deeply grateful to the Governor for the address which he has been pleased to deliver to the Legislative Assembly on 07.03.2015."

(Pause)

The Motion was unanimously adopted.

The House stands adjourned to meet again tomorrow at 9.00 AM.

**(The House then adjourned at 02.42 p.m. to meet again at 9.00 a.m. on Thursday, the 12th of March, 2015).**

* * *